

RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్



17 వ వసంతంలోకి దిగ్విజయంగా

అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను..

తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణపత్రిక" కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 8106910774



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 344 | ఎడిటర్ : బి. వెంకటేశం | శుక్రవారం, మార్చి, 21, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## ఉద్యోగులకు అమెజాన్ భారీ షాక్..!

### 14వేల మంది తొలగింపునకు రంగం సిద్ధం..?

న్యూఢిల్లీ,మార్చి ,20 : ప్రముఖ ఈ కామర్స్ సంస్థ అమెజాన్ తమ ఉద్యోగులకు భారీ షాక్ ఇచ్చేందుకు రెడీ అయింది. మొత్తం 14 వేల మంది ఉద్యోగుల తొలగింపునకు సిద్ధమైంది. సంస్థ తాజా నిర్ణయంతో ఏడాదికి రూ. 210 కోట్ల నుంచి రూ. 360 కోట్ల వరకు ఆదా అవుతాయని భావిస్తోంది. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా అమెజాన్ ఈ నిర్ణయం తీసుకుంది. తొలగింపులన్నీ మేనేజర్ స్థాయిలోనే ఉంటాయని సమాచారం. కంపెనీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా అమెజాన్ ఇటీవల కమ్యూనికేషన్స్, సస్టెయిన్‌బిలిటీ విభాగాల్లో ఉద్యోగులను తొలగించింది. ఇప్పుడు మరో 14 వేల మందిపై వేటుకు రంగం సిద్ధం చేసింది.

## పవర్ ఫుల్ కేంద్రాలుగా డీసీసీలు..!

### సత్ఫలితాలు ఇస్తున్న మీనాక్షి నటరాజన్ ట్రీట్మెంట్..

- డీసీసీ అధ్యక్షులకు పెరగనున్న ప్రాధాన్యం
- డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియలో మార్పులు
- నామినేటెడ్ పదవులు, టికెట్లు కేటాయింపు ప్రక్రియలో డీసీసీ అధ్యక్షుల భాగస్వామ్యం
- జిల్లాకు ముగ్గురు పేర్లతో కూడిన ప్యానల్
- స్థానిక నేతల మద్దతుతోనే డీసీసీ పదవుల నియామకం
- మీనాక్షి నటరాజన్ ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన ఏఐసీసీ

12లో..



### యూకే పార్లమెంటులో చిరంజీవికి

## అపురూప సన్మానం..

- నా హృదయం కృతజ్ఞతాభావంతో నిండిపోయింది: చిరంజీవి
- లైఫ్ టైమ్ అచీవ్ మెంట్ అవార్డు అందించిన బ్రిడ్జ్ ఇండియా గ్రూప్

హైదరాబాద్,మార్చి,20,తెలంగాణ పత్రిక: యూకే పార్లమెంట్‌లో జరిగిన ప్రత్యేక కా ర్యక్రమంలో టాలీవుడ్ మెగాస్టార్ చిరంజీవికి ఘన సన్మానంలభించింది. ఎంతో మంది పార్లమెంటు సభ్యులు, మ ంత్రులు, సహాయ మంత్రులు, దౌత్యవేత్త లు ఈకా ర్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా బ్రిడ్జ్ ఇండియా బృందం ఆయన కు జీవితకాల సాఫల్య పురస్కారాన్ని అందజేసింది. దీనిపై చిరంజీవి సోషల్ మీడియాలో పోస్టుపెట్టారు. "ఇంతమంది ప్రముఖుల సమక్షంలో ఈ గౌరవం పొ ందడం పట్ల నాహృద యంకృతజ్ఞతతో నిండిపోయి ంది. నాఅభిమానులు, రక్తదా నంతో నారక్త సోదరులు, రక్తసోదరీమణులుగా మారిన ప్రతిఒక్కరికీ, సినీకుటు ంబం,శ్రేయోభిలా షులు,స్నేహితులు, నాకుటుంబ సభ్యులు, నాప్రయాణానికి సహకరించిన ప్రతి ఒక్క రికీ, నేను చేపట్టిన మానవతా వాద కార్య క్రమాల్లో పాల్గొన్న వారందరికీ నా హృద యపూర్వక ధన్యవాదాలు.

## తిరువణ్ణామలై కొండపైకి ధ్యానానికి వెళ్లిన విదేశీయురాలిపై గైడ్ అఘాయిత్యం

తమిళనాడులోని తిరువణ్ణామలై కొండపై ధ్యానానికి వెళ్లిన విదేశీయురాలిపై గైడ్ లైంగిక దాడికి పాల్పడ్డాడు. నిందితుడిని అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు. పోలీసుల కథనం ప్రకారం.. ఫ్రాన్స్‌కు చెందిన 40 ఏళ్ల మహిళ గత జనవరిలో తిరువణ్ణామలైను సందర్శించారు. ఈ క్రమంలో గిరి ప్రదక్షిణ దారిలోని ఓ ప్రైవేటు ఆశ్రమంలో బస చేశారు. ఆలయం వెనుక ఉన్న కొండపైకి వెళ్లి ధ్యానం చేస్తూ వచ్చేవారు. ఇందుకోసం గైడ్ సాయం తీసుకునేవారు.

### తెలంగాణ ఉద్యమంలో...

## నిరుద్యోగుల పాత్ర మరువలేం



### ముఖ్యమంత్రి పదవి కంటే జెడ్పీటీసీగా గెలిచినప్పుడే ఆనందం కలిగింది : సీఎం


- మొదటిసారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్న ముఖ్యమంత్రి
- తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిదన్న: సీఎం రేవంత్ రెడ్డి
- నిరుద్యోగులను నిర్లక్ష్యం చేయడం వల్లే బీఆర్ఎస్ ఓడిపోయిందని వ్యాఖ్య..!

హైదరాబాద్, మార్చి,20,తెలంగాణ పత్రిక : ముఖ్యమంత్రి పదవిని చేపట్టడం కంటే జెడ్పీటీసీగా గెలి చినప్పుడే తనకు ఎక్కువ ఆనందం కలిగిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మొద టిసారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. హైదరాబా ద్‌లోని రవీంద్ర భారతి లో 'ప్రజాపాల నలో కొలువుల పండుగ' కార్యక్రమంలో ఆయన పాల్గొ న్నారు. కారుణ్యనియామకాలు క్రమంతప్పకుండా చేప ట్టాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు. కారుణ్య నియామకాలు చేపట్టకపోవడం వల్ల చాలామంది పదేళ్లు నష్టపోయారని ఆయన విమర్శించారు. జాబ్ క్యాలెండర్‌తో పాటు కారుణ్య నియామకాలు కూడా ఇవ్వాల్సిందేనని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగుల పాత్ర మరువలేనిదని ఆయన గుర్తు చేశారు. స్వరాష్ట్రం వచ్చినా నిరుద్యోగుల కల నెరవేరలేదని ఆయన ఆవేద నవ్యక్తం చేశారు. పేదలు,బడుగుబలహీన వర్గాలవారే పోటీ పరీక్షలకు సిద్ధమ వు తారనిఆయన అన్నారు. నిరుద్యోగుల బాధలను ప్రజా ప్రభుత్వం గుర్తించిందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. అందుకే ఏడాదిలో 59వేల ఉద్యోగాలను ఇచ్చామని తెలిపారు. నిరుద్యో గులను నిర్లక్ష్యంచేయడం వల్లే గత ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిపోయిందని ఆయన అన్నారు.

### రానా, విజయ్ దేవరకొండ సహా

## పలువురు నటులపై కేసు..!

- బెట్టింగ్ యాప్స్ ప్రమోషన్ వ్యవహారంపై పోలీసులు సీరియస్
- మొత్తం 25 మందిపై కేసు నమోదు చేసిన మియాపూర్ పోలీసులు



హైదరాబాద్, మార్చి,20,తెలంగాణ పత్రిక: తెలుగు రాష్ట్రాల్లో బెట్టింగ్ యాప్స్ వ్యవహారం మరింత ముదురుతోంది. ఈ యాప్స్ ను ప్రమోట్ చేసిన వారిపై తెల ంగాణ పోలీసులు సీరియస్ గా దృష్టి సారించారు. ఇప్ప టికే పదకొండు మంది సెలబ్రిటీలు, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్లపై కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నా రు. తాజాగా మియాపూర్ పోలీసులు మరో 25 మంది సె లబ్రిటీలపై కేసు నమోదు చేశారు. ప్రదీప్ శర్మ అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు టాలీవుడ్ హీరోలు దగ్గుబాటి రానా, విజయ్ దేవరకొండలతో పాటు మొత్తం 25 మందిపై కేసు నమోదు చేశారు. ఇందులో నటీనటులు, యూట్యూబర్లు ఉన్నారు. కేసు నమోదైన ప్రముఖులలో ప్రకాశ్ రాజ్, మంచు లక్ష్మి, ప్రణీత, శ్రీముఖి, రీతూ చౌదరి, యాంకర్ శ్యామల, నీతూ అగర్వాల్, విష్ణుప్రియ, వర్షిణి, అనన్య నాగళ్ల, సిరి హనుమంతు, వసంతి కృష్ణన్, శోభాశెట్టి, అమృత చౌదరి, నయని పావని, నేహా పఠాన్, పద్మావతి,పండు, ఇమ్రాన్‌ఖా న్, హర్ష సాయి, బయ్యా సన్నీ యాదవ్, టేస్టీ తేజ, బండారు సుప్రీత తదితరులు ఉ న్నారు. వీరిలో టేస్టీ తేజ మంగళవా రం పంజాగుట్ట పోలీసుల ఎదుట విచారణకు హాజరయ్యా రు. గురువారం యాంకర్ విష్ణుప్రియ పంజాగుట్ట పోలీస్ స్టేషన్ కు వెళ్లారు. యూట్యూబర్లు హర్ష సాయి, పరేషాన్ భాయ్స్ ఇమ్రాన్ అరెస్టు భయంతో దుబాయ్‌కి పారిపో యారని ప్రచారం జరుగుతోంది.

### ఛత్తీస్‌గఢ్‌లో


## భారీ ఎన్‌కౌంటర్లు...

## - 22 మంది నక్సల్స్ మృతి..!

### ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు

- బీజాపూర్, కాంకెర్ జిల్లాలో రెండు ఎన్‌కౌంటర్లు 22 మంది మావోల హతం
- నక్సలైట్ల దాడిలో ఓ జవాను మృతి
- ఘటనాస్థలి నుంచి తుపాకులు, భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం

కాంకెర్,మార్చి,20: ఛత్తీస్‌గఢ్ బీజాపూర్-దంతెవాడ జిల్లాల సరిహద్దుల్లో మరోసారి భారీ ఎన్‌కౌంటర్లు జరిగాయి. బీ జాపూర్, కాంకెర్ జిల్లాలో జరిగిన రెండు ఎన్‌కౌం టర్లలో 22మంది నక్సల్స్ హతమయ్యారు. మావోల దాడిలో ఓజవాను మృతి చెందినట్లు అధికారులు తెలి పారు. బీజాపూర్-దంతెవాడ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో పెద్దఎత్తున మావో యిస్టులు ఉన్నారనే సమాచారంతో భద్రతా బలగాలు అడవుల్లో గురువారం ఉదయం నుంచే కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో మావోలు ఎదురుపడి కాల్పులుజరిపారు. దాంతో వారిపై భద్రతా బలగాలు ఎదురుకా ల్పులు జరిపాయి. ఈ కాల్పుల్లో మావో యిస్టులకు భారీ నష్టం వాటిల్లినట్లు అధి కారులు వెల్లడించారు. ఘటనాస్థలి నుంచి 18 మంది మావోయిస్టుల మృతదేహాలతో పాటు తుపాకులు, భారీగా పేలుడు పదార్థాల ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఎదు రుకాల్పులు కొనసాగుతున్నాయని, భద్రతా సిబ్బంది వచ్చిన తర్వాతే పూర్తి వివ రాలు వెల్లడిస్తామని అధికారులు చెప్పారు.



### ఈ నెల 29న

## సూర్యగ్రహణం..!

### కొత్త ఏడాదిలో తొలి సూర్యగ్రహణం



న్యూఢిల్లీ,మార్చి,20: కొత్త ఏడాదిలో తొలి సూర్యగ్రహణం ఈ నెల 29న ఏర్పడనుందని నాసా శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఇది సంపూర్ణ సూర్యగ్రహణం అయిన ప్పటికీ భూమిపై నుంచి చూస్తే పాక్షికంగానే కనిపిస్తుందని వివరించారు. అదేవిధం గా ప్రపంచంలో కొన్ని దేశాలలో మాత్రమే గ్రహణం కనిపిస్తుందని చెప్పారు. భారతీయులు ఈ గ్రహణాన్ని చూసే అవకాశం లేదన్నారు. నార్త్ అమెరికా, యూరప్, ఆఫ్రికా, నార్తర్న్ ఆసియా, సౌత్ అమెరికాలోని కొన్ని ప్రాంతాలు, గ్రీన్ లాండ్, ఐలాండ్ వాసులు గ్రహణాన్ని పాక్షికంగా చూడవచ్చని తెలిపారు.

## గజ్వేల్‌లో బీజేపీ, కాంగ్రెస్ నేతల నిరసన

### కేసీఆర్ క్యాంప్ ఆఫీసుకు టులెట్ బోర్డు తగిలించి నిరసన వ్యక్తం చేసిన బీజేపీ నేతలు

హైదరాబాద్,మార్చి,20,తెలంగాణ పత్రిక: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత కేసీఆర్ ఫాంహౌస్ కే పరిమితమైన విషయం విదితమే. గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటికీ అటు నియోజకవర్గానికి కానీ, ఇటు అసెంబ్లీకి కానీ వెళ్లడంలేదు. ఇప్పటి వరకు అసెంబ్లీ సమావేశాల దాదాపు అరవై రోజులు జరగగా మాజీ సీఎం కేవలం రెండుసార్లు మాత్రమే సభకు హాజరయ్యారు. దీనిపై ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి శాసన సభలో విమర్శలు గుప్పించారు. ఇదిలా ఉండగా గజ్వేల్ ఎమ్మెల్యేగా గెలిచిన కేసీఆర్ ఇప్పటికి పదిహేను నెలలు గడిచినా ఒక్కసారి కూడా నియోజకవర్గంలో పర్యటించలేదని కాంగ్రెస్, బీజేపీ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# బహుజనుల బందువు సి. యం. రేవంత్ రెడ్డి

## తెలంగాణ అసెంబ్లీలో బీసి బిల్లు ఆమోదం చారిత్రాత్మకం



వరంగల్ జిల్లా మార్చి 20 (తెలంగాణ పత్రిక) ఏడు దశాబ్దాల బహుజనుల కల సాకారమైన వేల తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ శాసనసభలో బీసిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల తో పాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% రిజర్వేషన్ల అమలు కోసం బిల్లు ప్రవేశపెట్టడం దాన్ని ఆమోదించడం చారిత్రాత్మకం బీసీ బిల్లుకు ప్రతిపక్షాలు సైతం మద్దతునివ్వడంతో తెలంగాణలోని బీసి కుల సంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. తెలంగాణలో గత డిసెంబర్ 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నాటి పి.సి.సి అధ్యక్షులు, నేటి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి బీసి డిక్లరేషన్ ద్వారా బీసి లకు 42% రిజర్వేషన్స్ అమలు పరుస్తామని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు హామీ ఇచ్చిన విషయం విదితమే. ఆ ఎన్నికల హామీలలో భాగంగా గద్దెనెక్కిన రేవంత్ ప్రభుత్వం మాట తప్పని మడమ తిప్పని ప్రజాప్రభుత్వంగా నిలిచిందని చెప్పడంలో సందేహం లేదు. సమాజంలో 56 శాతం ఉన్న తెలంగాణలో సుమారు 137 కులాలు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ వ్యాపార రంగాలలో నూటికి నూరు శాతం వెనుకబడి కేవలం ఉత్పత్తి కులాలుగా మిగిలాయన్నది నగ్న సత్యం. మేమెంతో మాకంతా" వాటా కోసం గత ఆరు దశాబ్దాలు బీసి సంఘాలు పోరాడుతూనే ఉన్నాయి. డా. బాబాసాహెబ్ అంబేద్కర్ రచిం చిన రాజ్యాంగం ప్రకారం బీసి లకు దక్కాల్సిన వాటా దక్కడం లేదు. 77 సంవత్సరాల స్వాతంత్ర భార తదేశంలో కులగణన ఏ ప్రభుత్వం చేపట్టలేదు. ఆర్థిక వనురులన్ని అగ్రవర్ణాల చేతుల్లో వుండడం వలన రాజ్యాధికారం కేవలం నూటికి 10 శాతం కూడా లేనివారి చేతుల్లో వుండడం మూలంగా ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీలు కేవలం ఓట్లు వేసే ఓటర్లుగానే రాజ్యాధికారానికి ఆమడ దూరంలో మిగిలిపోయారు. కాగా రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను సైతం 60 శాతం ఉన్న బీసిలు పొంద లేకపోయారు. అందుకు రాజ్యాధికారం లేకపోవడమే ప్రధాన కారణం అని భావించిన బీసి మేధావులు కుల సంఘాల పెద్దలు తమ జనాభా ధామాషా ప్రకారం వాటా దక్కాలని నినదిస్తూ వస్తున్నారు. గతంలో బీసి మండల్ కమిషన్ సూచించిన సిఫారసులను సైతం పాలకులు తుంగలో త్రొక్కారు. దేశంలో అట్టడుగు వర్గాలకు అన్ని రంగాల్లో వాటా దక్కాలనే బీసి కులాలు సమరం చేస్తున్న నేపథ్యంలో దేశ వ్యాప్తంగా కులాల లెక్కలు తేలాలి. కులగణన జరగాలనే లక్ష్యంతో కాంగ్రెసు పార్టీ అధినేత రాహుల్ గాంధీ గత పార్లమెంటు ఎన్నికల సందర్భంగా దేశంలో తాము అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేపడతామని హామి ఇచ్చిన నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెసు పార్టీ మేనిఫెస్టోలో బీసిలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని కామారెడ్డిలో జరిగిన ఎన్నికల బహిరంగ సభలో ప్రకటించి నేడు బీసి బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి ఆమోదించడంతో బీసిలకల సాకారమైంది. కాగా ఇట్టి బిల్లును కేంద్రానికి పంపి పార్లమెంటులో ఆమోదింప చేసేందుకు తెలంగాణ సి. యం. రేవంత్ రెడ్డి ముందదుగు వేస్తున్న నేపథ్యంలో సి. యం. రేవంత్ రెడ్డి బీసిల పక్షపాతిగా నిలిచారు అని అనడంలో అతిశయోక్తి కాదు. దేశంలో ఏ రాష్ట్రం చేయని సాహసం తెలంగాణ కాంగ్రెసు ప్రభుత్వం సి. యం. రేవంత్ రెడ్డి టీం చేయడంతో దేశానికి తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచింది. తెలంగాణ రాష్ట్రం తీసుకున్న నిర్ణయం అన్ని రాష్ట్రాలు తీసుకొని కేంద్రంపై ఒత్తిడి తేవాలి. అప్పుడే దేశవ్యాప్తంగా కులగణన జరుగుతుంది దేశంలో సగానికిపైగా వున్న బీసి కులాలకు రాజ్యాధికారం దక్కుతుంది. స్థానిక సంస్థలే కాకుండా, అసెంబ్లీ, పార్లమెంటు, విద్యా, ఉద్యోగ రంగాలలో జనాభా ధామాషా ప్రకారం అవకాశాలు కల్పిస్తే దేశంలో ఆర్థిక అసమానతలు తొలిగిపోతా యని బీసి మేధావులు కుల సంఘాల నేతలు భావిస్తున్నారు. తెలంగాణ సి. యం. రేవంత్ రెడ్డికి బీసి కుల సంఘాలు కృతజ్ఞతలు తెలుపడం - హర్షం వ్యక్తం చేయడం చారిత్రాత్మక ఘట్టం - మరి తెలంగాణ మాదిరిగా దేశవ్యాప్తంగా కులగణన జరగాలని ఆశిద్దాం - జై తెలంగాణ జై జై బీసి- జైసీఎం రేవంత్ రెడ్డి .సోమిడి అంజన్న (సీనియర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు)బీసి కులాల ఐఖ్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు- 8309827882

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చ్ 20 తెలంగాణ పత్రిక: వనపర్తి పట్టణం 9వ వార్డ్ మాజీ కౌన్సిలర్ భాషా నాయక్ తల్లి ఆంగోత్ లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రతి వ్యక్తి జీవితంలో మాతృవియోగం తీరని లోటనీ ఆ తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు



భద్రాచలం మార్చి 20 (తెలంగాణ పత్రిక) భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు పాల్గొన్నారు. భద్రాచలం పట్టణానికి చెందిన వారు ఆరోగ్య పరిస్థితి బాగొలేక ప్రైవేట్ హాస్పిటల్లో ట్రీట్మెంట్ పొంది, వాటికి సంబంధించిన బిల్లులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి సీఎం రిలీఫ్ ఫండ్ కి అప్లై చేయగా వారికి చెక్కులు వచ్చాయి. ఈ చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు చేతుల మీదుగా చర్ల మండలం ఆర్ కొత్తగూడెం గ్రామానికి చెందిన లంక నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు రూ 60, 000లు అందజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఎక్కడ లేని విదంగా అండర్ డ్రైనేజీ

**- మాజీ సర్పంచ్ ని అభినందించిన ఎం పీ ఓ**

**- భావితరాల కోసం అండర్ డ్రైనేజ్ నిర్మాణం**



వట్టిపల్లి సంగారెడ్డి తెలంగాణ పత్రిక మార్చ్ 20 మరవెల్లి గ్రామంలో అండర్ డ్రైనేజ్ పనులను పరిశీలించిన మండల ఎం పి ఓ మండల కేంద్రం లో ఎక్కడ లేనివిదంగా అండర్ డ్రైనేజీ పనులు మరవెల్లి గ్రామం లో జరుగుతున్నవి.రాబోయే తరాలకు ఇబ్బంది కలగకుండా అండర్ డ్రైనేజ్ అనే వినూత్నమైన ఆలోచన చేసిన మరవెల్లి గ్రామ మాజీ సర్పంచ్ పట్ల పట్లోళ్ల శివచరణ్, మరియు మాజీ ఉపసర్పంచ్,నీ అభినందించిన వట్టిపల్లి మండల ఎంపి ఓ ఖాజా నజీరుద్దీన్ రాబోయే తరాలకు మురికి కాలువలు తీసే పని లేకుండా అండర్ డ్రైనేజ్ నిర్మించడం ఎంతో బాగుంది గ్రామ అభివృద్ధికి ఇలాంటి వినూత్న ఆలోచనలు చేస్తేనే గ్రామం అభివృద్ధి బాటలో నడుస్తుంది.మండల ఎం పి ఓ ఖాజా నజీరోద్దీన్ చెప్పుకొచ్చారు

## రైతు నిరసన దీక్షలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి....

పాలకుర్తి/దేవరుప్పుల మార్చి 20(తెలంగాణ పత్రిక):ఎండిన పంట పొలాలలకు ఎకరానికి 25 వేల రూపాయల నష్టపరిహారం చెల్లించాలని దేవరుప్పుల మండల కేంద్రంలోని చౌరస్తా ప్రాంగణంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి రైతు నిరసన దీక్షలో పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు.లి ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, బబ్బూరి శ్రీకాంత్ గౌడ్,దేవరుప్పుల,పాలకుర్తి మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్,పసునూరి నవీన్ కుమార్,మాజీ జెడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాస రావు,మాజీ మండల అధ్యక్షుడు బస్వ మల్లేశ్,మాజీ జీసీసీ చైర్మెన్ ధరావత్ గాంధీ నాయక్,మాజీ ఎంపిపి కొల్లూరి సోమయ్య,మండల ముఖ్య నాయకులు,ఆయా గ్రామాల అధ్యక్షులు,ఆయా గ్రామాల మాజీ ప్రజాప్రతి నిధులు,మండలాల నాయకులు,యువజన నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాల అభివృద్ధి, సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి**



గరిడేపల్లి,మార్చి 20(తెలంగాణ పత్రిక):గ్రామాల అభివృద్ధి,సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు త్రిపురం అంజన్ రెడ్డి అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో ఇరవై లక్షల రూపాయల సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో మండలం అన్ని రంగాలలో ముందుంటుందని,పదవులు లేకున్నా ప్రజా శ్రేయస్సు ధ్యేయంగా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా పాలనలో మండల అభివృద్ధికి కృషి జరుగుతుందన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం పది సంవత్సరాల కాలంలో అభివృద్ధిలో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందన్నారు. ప్రతి గ్రామంలో బీటీ,సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ క్లియర్ చేయడం జరుగుతుందన్నా రు.మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు రామంజిగౌడ్,రాయినిగూడెం పిఎసిఎస్ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ,మాజీ ఎంపీటీసీలు షేక్ మున్నిషా చాంద్ మియా,బాల్తూరి సందీప్,పాకాల పరమేష్, నాయకులు కీత సోమయ్య, షేక్ మీరా,పెండెం ముత్యాల గౌడ్,నర్సింగ్ వెంకటేశ్వర్లు, సాగి నరసింహారావు,భానోత్ వెంకటేశ్వర్లు,బొల్లపల్లి సైదులు, సాంబయ్య, వెంకన్న,బండారు అంజయ్య,సైదులు,టి. కృష్ణమూర్తి,బొమ్మకంటి వెంకయ్య, గుండు సైదులు, వరికుప్పల శ్రీను,నర్సింగ్ వెంకన్న,నాగుల్ మీరా, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి ప్రభుత్వం 20 శాతం నిధులను కేటాయించాలి

**- డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ డిమాండ్**



మద్దూరు, మార్చి 20,(తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025- 2026 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రవేశపెట్టిన 3.04 లక్షల కోట్ల రాష్ట్ర బడ్జెట్లో విద్యాశాఖకు గత సంవత్సరం కంటే కాస్త మెరుగైనప్పటికీ ఆ నిధులు విద్యా వ్యవస్థకు సరిపోయే విధంగా లేవని డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బాకీ చంద్రభాను మద్దూరు మండలంలోని రేబర్తి ఉన్నత పాఠశాలలో డిటిఎఫ్ మండల బాధ్యులతో కలిసి విలేకరుల సమావేశంలో అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో 12 శాతంపైగా రాష్ట్ర బడ్జెట్లో విద్యాశాఖకు కేటాయించారని, గత ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెట్లో విద్యాశాఖకు నిధులనుపెంచగ పోగా తగ్గిస్తూ తగ్గిస్తూ ఆరు శాతానికి చేర్పించారని, అది విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసి, ఉన్నత ప్రాథమిక పాఠశాలలకు కనీస సౌకర్యాలు లేకుండా నిధుల కొరత ఏర్పడిందని, అలాంటి తప్పిదం మళ్లీ ప్రభుత్వం చేయకుండా వారి మేనిఫెస్టోలో 15 శాతం నిధులు విద్యాశాఖ కేటాయిస్తారని హామిఇచ్చి ఇప్పుడు 7.57 శాతం నిధులు కేటాయించడం ఇది చాలా విడ్డూరంగా ఉందన్నారు. విద్యా వ్యవస్థ బాగుపడాలి అని అంటే రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లో నిధుల కేటా యింపు సక్రమంగా ఉంటే తెలంగాణ రాష్ట్రం విద్యా వ్యవస్థలో ముందుంటుందన్నారు. అదేవిధంగా నాణ్యమైన విద్యను అందించడానికి వీలవుతుందని తెలియజేశారు. విద్యాశాఖను పెడచెవిన పెట్టినట్లయితే రాబోయే తరాలకు బంగారు భవిష్యత్తు ఉండదని విద్యా వ్యవస్థను సక్రమంగా చూసినప్పుడే ఆరోగ్యకరమైనటువంటి సమాజం ఉంటుందన్నారు. ప్రాథమిక, ఉన్న విద్యలకు సరియైన కేటాయింపులు కేటాయించి విద్యా వ్యవస్థను కాపాడవలసినటువంటి బాధ్యత ఈ ప్రభుత్వం పైన ఉందని ప్రగాఢంగా విశ్వసిస్తున్నారు. తెలియజేశారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్లో 20 శాతం నిధులను కేటాయించి విద్యా వ్యవస్థకు మంచి బలమైన పునాదిని వెయ్యవలసినటువంటి బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన, ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క పైనా ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిటిహెఫ్ బాధ్యులు నర్సింలు, మల్లేశం, సంపత్ కుమార్, రఫత్ ఉమర్, పి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంత బడ్జెట్ కేటాయించిన ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల అభివృద్ధికి అభద్రతే

**రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల అభివృద్ధిపై దృష్టి పెట్టి ఆదుకోవాలి**

**షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు. బొమ్మరి శ్రీనివాస్ మాదిగ**

కొత్తగూడెం ఆర్ సి మార్చి 20 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:- తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ అభివృద్ధి దిశగా ఎంత కేటాయించిన ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాల అభివృద్ధికి దోహద పడటం లేదని అన్నారు. షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాసు సింగరేణి ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల కార్యాలయం నుండి గురువారం మాట్లాడారు.ఏజెన్సీ ప్రాంతం పేరుతో ఎస్సీ కులాల రైతుల అభివృద్ధికి బడ్జెట్ నిధులు ఉపయోగపడటం లేదని,అదేవిధంగా నిరుద్యోగ యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు లేవని ఆందోళన వ్యక్తం చేశారు.ఇందిరమ్మ రాజ్యం ప్రజాపాలన ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనముల రేవంత్ రెడ్డి దృష్టి పెట్టి ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలను అన్ని విధాల ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.తెలంగాణ రాష్ట్రానికి ఎస్సీ,ఎస్టీల అభివృద్ధికి బడ్జెట్ కేటాయించిన ఏజెన్సీ ప్రాంత ఎస్సి కులాలు అభివృద్ధి అభద్రతో బతుకుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.



## రాజీవ్ యువ వికాసం'కు దరఖాస్తుల చేసుకోండి

**-మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి**



సంగారెడ్డి జిల్లా మార్చి 20 (తెలంగాణ పత్రిక): రాజీవ్ యువ వికాసం'కు అర్హులందరూ దరఖాస్తు రాయికోడ్ మునిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాజీవ్ యువ వికాసం పథకం కింద ప్రభుత్వం ఈనెల 17 నుండి దరఖాస్తులను స్వీకరింస్తుదని తెలిపారు. క్యాటగిరీ-1 కింద రూ.లక్ష వరకు రుణం అందించి 80 శాతం రాయితీ ఇస్తుందని.. క్యాటగిరీ-2 కింద రూ.లక్ష నుంచి రూ.2 లక్షల వరకు రుణాలను మంజూరు చేసి 70 శాతం రాయితీ కల్పిస్తుంది... క్యాటగిరీ-3 కింద రూ.2 లక్షల నుంచి రూ.3 లక్షల లోపు రుణాలను అందజేసి 60 శాతం రాయితీ ఇవ్వనుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఈ కార్యక్రమాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువత అర్హులైన వారందరూ వచ్చేనెల ఏప్రిల్ ఐదవ తారీకు వరకు దరఖాస్తు వెబ్సైట్ టీజీ ఓబి ఎంఎంఎస్. సిజిజి. జి ఓ వి. ఐఎన్ (tgobmms.cgg.gov.in) ద్వారా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## క్రీడా ప్రాంగణాల- హరిత వనాల



చేర్యాల , మార్చి 20 ( తెలంగాణ పత్రిక)చేర్యాల మండలంలో తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత యువతి యువకులకు చిన్ననాటి నుండి క్రీడల్లో ప్రతిభ కనబడుచాలని ఉద్దేశంతో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసినారు . విద్యార్థుల గాని యువకులు గాని క్రీడలు మానసికంగా శారీరకంగా ఎంతో ఉపయోగపడతాయి చదువుతోపాటు క్రీడలు ఎంతో అవసరం. అలాంటిది క్రీడలకు అనుకూలంగా లేకుండా పోయినాయి. మైదానాల్లో ఏర్పాటు చేసిన క్రీడల పనిముట్లు తుప్పు పట్టి పోతున్నాయి. ముండ్ల పొదలతో చెట్టు చేమలతో క్రిమి కీటకాలకు నివాసాలుగా మారాయి మద్యం ప్రియులకు అడ్డాగా నిలిచినాయి గ్రామాలలో గ్రామపంచాయతీ అధికారులు గానీ, మున్సిపాలిటీలో అధికారులు గానీ, క్రీడా ప్రాంగణాలపై దృష్టి పెట్టి క్రీడలకు అణువుగా తయారు చేసే మనుడు లేడు.ప్రతిభవంతులైన క్రీడాకారులు నైపుణ్యాన్ని వె లుగులోకి తెలేక పోతున్నారు. ఈ ప్రభుత్వం క్రీడా మైదానాలపై దృష్టి పెట్టి క్రీడలకు అనువు గా చేసి క్రీడా అభిమానులను ప్రోత్సహించాలని పలువురు క్రీడా కారులు కోరుకుంటున్నారు

## నేటి యువత కామ్రేడ్ ఠాను నాయక్ ను ఆదర్శంగా తీసుకోవాలి సేవలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ నాయక్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 20): సేవలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు కిషన్ నాయక్ ఆధ్వర్యంలో కామ్రేడ్ ఠాను నాయక్ వర్ధంతి సందర్భంగా లకారం ట్యాంక్ బండపై ఉన్న ఠాను నాయక్ విగ్రహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూమికోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన నేపథ్యంలో ఠాను నాయక్ కుటుంబం తెలంగాణ రైతంగ సాహిత్య పోరాటంలో ముందుండి దున్నేవాడికే భూమి అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లి భూ పోరాటంలో మరణించిన మహనీయుడని కొనియాడారు . ఈ కార్యక్రమంలో ఏఐబిఎస్ఎస్ అధ్యక్షులు ధారావత్ రామ్మూర్తి నాయక్ , రాంబాయి , భూక్య కృష్ణ నాయక్ , తులసి , సిపిఎం జిల్లా నాయకులు దొంగల తిరుపతిరావు , కొట్టే సుధాకర్ , రవీంద్ర నాయక్ , వంశీ నాయక్ , గణేష్ , అరవింద్ , రాఘవేంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు .

# సంపాదకీయం

## సౌత్ సొమ్ములతో నార్త్... సోకులు!

జనాభా తగ్గడం వల్ల దక్షిణ భారత రాష్ట్రాలకు సమీప భవిష్యత్ లో చాలా రకాలుగా నష్టాలు, సవాళ్లు ఎదురవబోతున్నాయి. ఇక్కడి వ్యాపార గ్యాప్, ఉద్యోగాల గ్యాప్ ను ఉత్తరాది రాష్ట్రాలు ఫిలప్ చేసే ఛాన్సెస్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఇప్పటికే అది చాలా స్పష్టంగా కనిపిస్తోంది. ప్లంబింగ్ దగ్గర్నుంచి హౌస్ కన్స్ట్రక్షన్, ఐటీ దాకా నార్త్ జనమే సౌత్ లో పెరుగుతున్నారు. ఇక సౌత్ స్టేట్స్ లో వ్యాపారాలు చేసేందుకు రాజస్థాన్, యూపీ సహా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున వలస వస్తున్నారు. మంచి పొజిషన్ కు వెళ్తున్నారు. కారణం ఇక్కడ భారీ గ్యాప్ ఉండడమే. వాళ్ల రాష్ట్రాల్లో పోటీ ఎక్కువుండడం, జనాభా ఎక్కువుండడంతో సౌత్ కు తరలి వస్తూనే ఉన్నారు.రైట్ ఈ ఏడాది జనగణన జరగబోతోంది. ఇది 2026 దాకా కొనసాగుతుంది. ఆ లెక్కల ప్రకారమే నియోజకవర్గాల పునర్విభజన ఉండబోతోంది. అంటే జనం ఎక్కడ ఎక్కువుంటే అన్నేసి నియోజకవర్గాలు పెరుగుతాయన్న మాట. అదే జరిగితే జనం తక్కువగా ఉన్నసౌత్ లో నియోజకవర్గాల్లో పెద్దగా మార్పు ఉండదు. అదే టైంలో నార్త్ లో ముఖ్యంగా యూపీ, బిహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ వంటి చోట్ల విపరీతమైన జనాభాతో ఎక్కువ సీట్లు పెరిగే అవకాశం ఉంటుంది. సీట్లు ఒక్కటే కాదు? నిధుల పంపిణీ కూడా జనాభా ఆధారంగానే జరుగుతుంది. ఇప్పుడు కూడా అలాగే నడుస్తోంది. అందుకే సౌత్ స్టేట్స్ చాలా టెన్షన్, అటెన్షన్ తో ఉన్నాయి. కేంద్రం నుంచి అందాల్సిన నిధులపై తీవ్ర ప్రభావం చూపిస్తాయని దక్షిణాది రాష్ట్రాలు ఆందోళన చెందుతున్నాయజనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాదికి తీరని అన్యాయం జరుగుతుందని, దక్షిణాది-ఉత్తరాది అనే చర్చ వచ్చే ఆస్కారం ఉంది కాబట్టి కేంద్ర ప్రభుత్వమే దీనికి స్పష్టమైన విధాన రూపకల్పన చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ఎప్పటి నుంచో చెబుతున్నారు. దేశ జనాభాలో సౌత్ స్టేట్స్ 18 శాతమే ఉన్నా.. జీడీపీలో వాటా 35శాతంగా ఉంది. అంతెందుకు తలసరి ఆదాయం విషయంలో జాతీయ సగటు కంటే దక్షిణాది రాష్ట్రాలే టాప్. కానీ ఏం లాభం? కేంద్ర నిధుల పంపిణీ మాత్రం జనాభా ఎక్కువున్న రాష్ట్రాలకే ఎక్కువ అన్న ఫార్ములా టోటల్ గా ఎఫెక్ట్ చూపుతోంది.1 970ల్లో కేంద్ర ప్రభుత్వం జనాభా నియంత్రణ కార్యక్రమాలు చేపట్టింది. వీటిని సౌత్ స్టేట్స్ పక్కాగా అమలు చేసి అభివృద్ధికి బాటలు వేశాయి. కానీ ఉత్తరాది రాష్ట్రాలు జనాభాను కంట్రోల్ చేయలేకపోయాయి. అదుపు చేసుకోకుండా పెంచుకుంటూ వెళ్లాయి. ఇదే ఇప్పుడు సమస్యగా మారుతోంది. జనాభాను నియంత్రించుకుని ఇప్పుడు ఏపీ, తెలంగాణ, తమిళనాడు, కేరళ, కర్ణాటక నష్టపోవాల్సిన పరిస్థితి వచ్చింది. జన సంఖ్య అదుపు చేసుకోలేకపోయిన ఉత్తరాది రాష్ట్రాలు లాభపడే సీన్ ఏర్పడింది. అందుకే జనాభా ప్రాతిపదికన నిధుల బట్వాడా కాకుండా ఆర్థికంగా మంచి పర్ఫార్మెన్స్ చూపే ఆధారంగా ఇవ్వాలంటున్నారు. అది జరగాలంటే రాజ్యాంగంలోని ఆర్టికల్ 81కు సవరణ చేయడం ద్వారా దక్షిణ భారత రాష్ట్రాలు నష్టపోకుండా కొత్త ఫార్ములా తీసుకురావాలి. కానీ ఇది చేసేదెవరు? దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల వాదన వినేదెవరన్న చర్చ జరుగుతోంది.. జనవరి నెలకు గానూ కేంద్రపన్నుల్లో రాష్ట్రాల వాటాను ఎలా పంచిందో? మొత్తం లక్షా 73 వేల 30 కోట్లను 28 రాష్ట్రాలకు డిస్ట్రిబ్యూట్ చేసింది. ఇందులో బిమారూ స్టేట్స్ అని నాలుగు రాష్ట్రాలకు పేరుంది. అవి బిహార్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్. ఇందులో బిహార్ కు ఏకంగా 17 వేల 403 కోట్లు, మధ్యప్రదేశ్ కు 13,582 కోట్లు,రాజస్థాన్కు 10 వేల 426 కోట్లు, ఇక ఉత్తరప్రదేశ్ కు ఏకంగా 31 వేల 39 కోట్లు పంచింది కేంద్రం. ఇది 2025 జనవరి పన్నుల వాటా లెక్కలు. ఇందులో టాప్ త్రీలో బిమారూ రాష్ట్రాలైన యూపీ, బిహార్, మధ్యప్రదేశే ఉన్నాయి. మరి ఆ రాష్ట్రాల నుంచి కేంద్రానికి వెళ్లింది గోరంత. తీసుకున్నవి కొండంత.నిన్న మొన్నటిదాకా భారత్ కు యువతే బలం, యువశక్తి ఎక్కువున్న దేశం అంటూ అంతా మాట్లాడుకునే వారు. కానీ ఇప్పుడు అది తగ్గుతోంది. ఇకపైనా తగ్గుముఖమే పడుతుందని పరిస్థితులు చెబుతున్నాయి. అందుకే గతంలో జనాభా నియంత్రణ అన్న వారే ఇప్పుడు కనండి బాబూ కనండి అంటున్నారు. కథ మార్చాల్సిన టైం వచ్చిందంటున్నారు. లేకపోతే పెను నష్టం తప్పదంటున్నారు. జనాభా పెరగకపోతే నిజంగానే అంత పెద్ద నష్టం ఉందా?జనాభా లెక్కల విషయంలో చైనా నుంచి మొదలు పెడుదాం. ఒకప్పుడు చైనా ప్రపంచంలోనే ఎక్కువ జనాభా ఉన్న దేశంగా ఉండేది. కానీ భారత్ దాన్ని అధిగమించింది. సీన్ కట్ చేస్తే ఇప్పుడు వరుసగా మూడో ఏడాది చైనాలో జనాభా తగ్గిపోయినట్లు లెక్కలు రిలీజ్ చేసింది. దీంతో అక్కడ భయాలు పెరుగుతున్నాయి. ఎందుకంటే ఓవైపు వృద్ధుల జనసంఖ్య పెరుగుతోంది. అదే సమయంలో పని చేసే యువత సంఖ్యలో తగ్గుదల స్పష్టంగా కనిపిస్తోంది. చైనా ఒక్కటే కాదు తూర్పు ఆసియాలో, జపాన్, సౌత్ కొరియా, హాంకాంగ్ లోనూ జనాభా పడిపోయింది. ఇందుకు కారణం పెరుగుతున్న ఖర్చులు, విద్య, ఉద్యోగం అనే సరికి పెళ్లిళ్లు, ఆ తర్వాత సంతానాలు వాయిదా పడుతున్నాయి. చైనాకు బలం ఆ దేశ జనాభానే. ప్రపంచంలో ప్రస్తుతం రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉంది. ఇది ఫస్ట్ ప్లేస్ కు రాకముందే వృద్ధుల సంఖ్య పెరిగి రివర్స్ అవుతుందన్న భయాలు వారిని వెంటాడుతున్నాయి. 2100 నాటికి చైనా జనాభా 73 కోట్లు ఉంటుందన్న అంచనాలు ఆ దేశ ఆర్థికవ్యవస్థకు పెను సవాళ్లే.ఇప్పుడు మనదేశం విషయానికొద్దాం. కొన్ని రాష్ట్రాల్లో విపరీతంగా జనాభా ఉంటే ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో మాత్రం తగ్గుతోంది. సో ఆటోమేటిక్ గా జనాభా ఎక్కువున్న రాష్ట్రాల్లో విద్య, ఉపాధి, ఉద్యోగ, వ్యాపార అవకాశాలు లేని వారంతా దక్షిణ భారత రాష్ట్రాలకు విపరీతంగా వలసవస్తున్నారు. ఇక్కడున్న జనాభాగ్యాప్ ను వలసలతో ఫిల్ చేస్తున్నారు. ఇది శాశ్వత పరిష్కారం కాదు. ఒకప్పుడు కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా సౌత్ ఇండియన్ స్టేట్స్ కట్టుదిట్టంగా ఆ రూల్ ను ఫాలో అయ్యాయి. ఇంటికి ఒకరు లేదా ఇద్దరి వరకే సంతానాన్ని సరిపెట్టారు. కానీ ఇప్పుడు అలాగే ఉంటే కుదిరే పరిస్థితి కనిపించడం లేదు. అందుకే ఏపీ సీఎం చంద్రబాబు ప్రతి సందర్భంలోనూ ఇదే మాట మాట్లాడుతున్నారుజనాభానే అసలైన ఆస్తి అన్నది ప్రస్తుతం డౌన్ ట్రెండ్ లో ఉన్న చైనా ఆందోళన చూస్తే అర్థమవుతోంది. ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రుల ఆందోళన చూస్తే అర్థం చేసుకోవచ్చు. ఎందుకంటే జనాభా లేకపోతే ఏ పనీ చేయలేని పరిస్థితి. సంపద సృష్టి, మ్యాన్ పవర్ జెనరేషన్ ఇవన్నీ తగ్గి మ్యాటర్ లేకుండా పోతుంది. ఇద్దరు పిల్లలకు మించి ఉన్న వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులనే నిబంధనను కుటుంబ నియంత్రణ చర్యల్లో భాగంగా 1994లో ఉమ్మడి ఏపీలో తీసుకొచ్చారు. కానీ ఇప్పుడు దాన్ని తీసేస్తామని పిల్లలు లేని వారికి పోటీకి అనర్హత విధిస్తామంటున్నారు చంద్రబాబు. భారత జనాభా 2060ల నాటికి గరిష్ట స్థాయికి చేరుకుంటుందని, ఆ తర్వాత అది క్రమంగా తగ్గుముఖం పడుతుందని అంచనా వేస్తున్నారు.ఒక్కరిద్దరినే కనాలి. వారికి మంచి చదువు,మంచి ఆరోగ్యం, మంచి భవిష్యత్ కల్పించేలా చూసుకోవాలన్న కాన్సెప్ట్తో చాలా మంది ఉంటున్నారు. రోజుల్లో కాస్ట్ ఆఫ్ లివింగ్ చాలా పెరిగింది. ఎంత సంపాదించినా డైలీ ఖర్చులకే సరిపోతుండడంతో మధ్యతరగతి జనం చాలా వరకు ఒకరిద్దరు సంతానంతోనే సరిపెడుతున్నారు.

## కనుమరుగు అవుతున్న పిచ్చుక జాతిని కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిదీ

- అంతరించిపోతున్న పిచ్చుకలు- పంట చేల్లలో చిన్న చిన్న పురుగుల తిని రైతుకు మేలు చేసే పిచ్చుకలు - జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం





సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20 (తెలంగాణ పత్రిక ):ఉదయం లేవ గానే కీచ్ కీచ్ మంటూ రాగాలు తీసె పిచ్చుక జాతి అంతరించి పోవడం బాద కరం అని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోలి పద్మ తెలిపారు.గురువారం సూర్యాపేట జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ పిచ్చుకల దినోత్సవం సందర్భముగా విద్యార్థులకు అవగాహన కల్పించారు. . ఈ సందర్భముగా ఆమె చిన్నప్పటి జ్ఞాపకాలను గుర్తుచేశారు. గత 30 సంవత్సరాల క్రితం రోజులను గుర్తు చేసుకుంటే పిచ్చుకలు మన ఇళ్లలో ఇంటి వాసాల లోపల, చెట్లకు గుళ్ళు కట్టుకొని నివాసం ఉంటు సందడి చేశేవి అని గుర్తు చేశారు.పంట పొలాలలో గుంపులు గుంపులుగా తిరుగుతూ చిన్న చిన్న పురుగు లను తింటు రైతులకు ఎంతో మేలు చేస్తాయనీ అన్నారు. ఇంటిలో చెరిగిన బియ్యం గింజలను, పప్పు ధాన్యాలను తిని కిచకిచ రాగాలతో ఆనందపరుస్తూ జనాల్లో కలిసిపోయే పక్షి ఏదైనా ఉందంటే అది పిచ్చుక అని అన్నారు. జనవాసాలలో నివసించే పిచ్చుకలు ఇప్పుడు కంటికి కన్పించకుండ పోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పుడు ఉన్న పిచ్చుకలనైనా మన వంతుగా కాపాడుకోవాలని,వాటికి నీరు, తినడానికి గింజలు సమకూర్చి అంతరించి పోకుండా చూసుకోవాలని విద్యార్థులకు తెలిపారు.అవగాహన కార్యక్రమం నిర్వహించిన కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంస్థకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిజిఆర్ జిల్లా కో. ఆర్డినేటర్ మామిడి శంకర్, మెంటర్ టీచర్ విశ్వజ్ఞ చారి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు స్కూల్ ఎర్త్ లీడర్స్, ఎంగ్ ఎర్త్ లీడర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలి

### ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



వరంగల్ జిల్లా మార్చి 20 (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిరుద్యోగ యువత కొరకు చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకాన్ని అర్హులైన నిరుద్యోగులు దరఖాస్తు చేసుకోవాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి కోరారు .గురువారం హనుమకొండ భవాని నగర్ ఎమ్మెల్యే నివాసంలో పరకాల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మాదాసి శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాజీవ్ యువ వికాసం పథకంపై అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....పరకాల నియోజకవర్గ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకొని ఉద్యోగ ఉపాధి అవకాశాలు సాధించాలని అన్నారు.నూతనంగా ఎన్నికైన యూత్ సభ్యులకు ఎంఎల్ఏ శుభాకాంక్షలు తెలిపారు. కష్టపడి పని చేసినప్పుడే గుర్తింపు లభిస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను యువత ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలని, అలాగే టిఆర్ఎస్ బిజెపి నాయకులు చేస్తున్న అసత్యపు ప్రచారాలను తిప్పి కొట్టాలని సూచించారు.రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రాష్ట్రంలో 5 లక్షల మంది యువతకు స్వయం ఉపాధి అవకాశం కల్పించబోతున్న సందర్భంగా ధన్యవాదాలు తీర్మానం తెలుపుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ,ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కి పరకాల నియోజకవర్గ యువత తరఫున ఎంఎల్ఏ రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అర్హులైన నిరుద్యోగులు రాజీవ్ యువ వికాసం పథకంను సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మంచి ఉద్యోగం పొంది సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని కోరారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అంచలవారిగా ప్రాధన్యత క్రమంలో అమలు చేస్తున్నామని, అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ కార్యక్రమాల రూపంలో పథకాలను అందజేస్తున్నామని, రాజీవ్ యువ వికాసం పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తామన్నారు.రాజీవ్ యువవికాసం పథకం ద్వారా 5 లక్షల మందికి రూ. 6 వేల కోట్ల రాయితీ రుణాలు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ మంజూరు చేస్తుందని,ఒక్కో లబ్దిదారుడికి రూ. 4 లక్షల వరకు రుణంను మంజూరు చేస్తామని అన్నారు.60 నుంచి 80 శాతం వరకు రాయితీతో,ఏప్రిల్ 5వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని,ఏప్రిల్ 6వ తేదీ నుంచి మే 31వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన జరుగుతుందనీ, జూన్ 2వ తేదీన రాయితీ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయనుంది అని తెలిపారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ హాయంలో ఇప్పటి వరకే 56వేల పైచిలుకు ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించామని, జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు విడుదల చేస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తు, ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో నియోజకవర్గంలో మెగా జాబ్ మేళాను నిర్వహించబోతున్నామని, అలాగే మహిళల సంక్షేమమే ధ్యేయంగా నియోజకవర్గంలో పాల డైరీల ఏర్పాటు కోసం ముల్కనూర్ డైరీలో ట్రైనింగ్ ఇప్పించే కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నామన్నారు.

## డిబిఆర్పి ఆధ్వర్యంలో రెవెన్యూ అధికారికి వినతి



నర్సంపేట మార్చి 20 (తెలంగాణ పత్రిక) దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జి రాపర్తి జగన్నాథం వారి సంఘం ఆధ్వర్యంలో నర్సంపేట రెవెన్యూ అధికారి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సంపేట పట్టణములోని మాదన్నపేట రోడ్డు 111 ప్రభుత్వ భూమి సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేసి ప్రభుత్వ భూమిలో బోర్డు పెట్టాల నీ డిమాండ్ చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు ఆ భూమిని కబ్జా చేయాలని చూస్తూ ఒకరి మీద ఒకరు విమర్శలు చేసుకుంటూ రాళ్లదాడి దాకా వెళ్ళిందన్నారు. ఈ సందర్భంగా ఆ ఏరియా మీదికి నర్సంపేట పోలీసులు నర్సంపేట మండల తాసిల్దార్ ఆర్డీవో సందర్శించడం జరిగింది కానీ . ఆ ప్రభుత్వ భూమిలో ఇప్పటివరకు బోర్డులు ఏర్పాటు చేయాలని మండిపడ్డారు, ప్రభుత్వ భూములు ధనికుల చేతుల్లో కబ్జాలకు గురి అవుతుంటే అధికారులు చూసి చూడనట్టు వెళుతున్నారు. ప్రభుత్వ భూమిని ప్రభుత్వ అధికారులు వెంటనే సర్వే చేసి హద్దులు ఏర్పరిచి అందులో ప్రభుత్వ బోర్డు పెట్టాలని డిబిఆర్పి సంఘం నుండి మేము డిమాండ్ చేస్తున్నాము ఈ కార్యక్రమంలో గండికోట సమ్మక్క మొగిలి రాపోలు వెంకన్న తోట విజయ భాగవత శక్తులు జిలకర యాకయ్య అల్లం రాజక్క నాగవెల్లి రోహిత్ యాదగిరి సంధ్యారాణి ఇమ్మడి చెందను తదితరులు పాల్గొన్నారు

## లా అండ్ ఆర్డర్ అమలులో వనపర్తి జిల్లా ముందుండాలి

### - ఆరోగ్యవంతమైన పోలీసు వ్యవస్థ ఎంతో అవసరం



వనపర్తి జిల్లా ప్రతినిధి మర్చ్ 20 తెలంగాణ పత్రిక: మెగా వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి లా అండ్ ఆర్డర్ అమలులో వనపర్తి జిల్లా ముందుండాలని, ఆరోగ్య మంత్రమైన పోలీస్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాపోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన కలెక్టర్, ఎస్పీలతో కలిసి ప్రారంభించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరు, వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యవంతంగా ఉండాలని కోరుకుంటూ ఈ మెఘ వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన జిల్లా పోలీస్ శాఖను ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం, పోలీసు వైద్య సదుపాయాలపై, ప్రజా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించారని అందుకు అనుగుణంగానే వనపర్తి జిల్లాకు 502 బెడ్డెడ్ హాస్పిటల్ ను మంజూరు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి జిల్లా ఆస్పత్రిలో అందించే వైద్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పీ రావుల గిరిధర్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇండ్ల స్థలాల కోసం కదం తొక్కిన విలేకరులు

### మద్దతు తెలుపుతున్న వివిధ సంఘాల నాయకులు



కొత్తగూడెం టౌన్ మార్చి 20 ( తెలంగాణ పత్రిక): కొత్తగూడెం జర్నలిస్టు కాలనీ , కొత్తగూడెం పట్టణంలోని గంగా బీషన్ బస్తి రైతు వేదిక సమీపంలో జర్నలిస్టులకు గతంలో కేటాయించిన స్థలాన్ని జర్నలిస్టు లకు అప్పగించాలని ఇళ్లస్థలాల పోరాట ఉద్యమం ప్రారంభమైంది... మండు టెండను సైతం లెక్కచేయకుండా జర్నలిస్టు మిత్రులు తమ పోరాటాన్ని కొనసాగిస్తున్నారు.. జర్నలిస్ట్ ఇండ్ల స్థలాల కోసం నిరసన దిక్ష చేస్తున్న జర్నలిస్ట్ లు సాక్షి జునుమాల రమేష్, ఆంధ్ర జ్యోతి కాల్లోజీ శ్రీను, సాక్షి శేఖర్, ఈనాడు కుమార్, ఆంధ్ర జ్యోతి తారక్, సీనియర్ రిపోర్టర్ లోగాని శ్రీనివాస్, టీ న్యూస్ రవి, నమస్తే తెలంగాణ ప్రవీణ్, ఆంధ్రప్రభ లక్ష్మణ్, సాక్షి కృష్ణారావు, జీ తెలుగు న్యూస్ శేఖర్, మనతెలంగాణ రాజశేఖర్, నమస్తే తెలంగాణ వీరు నాయక్, ప్రజాప్రశ్న అఫ్జల్ పఠాన్, ఆంధ్రజ్యోతి ఏలూరి శ్రీనివాస్, నమస్తే తెలంగాణ ఈశ్వర్, ఆదాబ్ హైదరాబాద్ శ్రీనివాస్, భారత్ టుడే పిట్టల రమేష్, రాజ్ న్యూస్ ఆనంద్, విజన్ ఆంధ్ర చిరంజీవి, బీర రవి, దిశ ఖాజా , సూర్య నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన పొంగులేటి, మట్టా



పెనుబల్లి , మార్చి 20, (తెలంగాణ పత్రిక):పెనుబల్లి మండలం, రంగం బంజర్ గ్రామం లో సీనియర్ నాయకులు సోమరాజు సీతారామరాజు కుమార్తె వివాహం ఇటీవల జరగ్గ నూతన దంపతులను తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు ఆశీర్వదించారు. సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 5 మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ మహిళా కాంగ్రెస్ నాయకులు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, రామచంద్ర పురం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా పదవ తరగతి పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు:ఎంఈఓ రావూరి బాలు



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 20: పకడ్బందీగా పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు 144 సెక్షన్ అమలు. ఎంఈఓ లావూరి బాలు మాట్లాడుతూ మిర్యాలగూడ మండల పరిధిలో పదవ తరగతి విద్యార్థులకు 12 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయనైనది పరీక్ష కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు.12 మంది చీఫ్ సూపరింటెండెంట్ 12 మంది డిపార్ట్మెంట్ ఆఫీసర్స్ , 150 మంది ఇన్విజిలేటర్లను నియామకం.ప్రతి సెంటర్ లో హెల్త్ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్ సేవలను అందుబాటులో....విద్యార్థులకు మంచి నీటి వసతి విద్యుత్ సౌకర్యం ఇబ్బంది లేకుండా కల్పించడం జరుగుతుంది.మండలంలో బాలురు1417 బాలికలు1320 మొత్తం 2737 విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నారు ఆన్లైన్ ద్వారా డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్ తో విద్యార్థులు పరీక్షలకు హాజరు కావచ్చు ఎగ్జామ్స్ సెంటర్లో సెల్ ఫోన్, ఎలక్ట్రానిక్ పరికరాలు పూర్తిగా నిషేధం విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని అన్నారు.

## ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం కు శుభాకాంక్షలు వెల్లువ

### సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 20: ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికైన భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం ను వేములపల్లి సిపిఐ పార్టీ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి ఆద్వర్యంలో శాలువతో సత్కరించారు, ఎమ్మెల్సీగా ఎన్నికైన సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కమిటీ సభ్యులు జడ భీమయ్య బసక పరమేష్ పాల్వాయి సుధాకర్ పెద్దపంగా ఆనందం తదితరులు ఉన్నారు.



## అన్ని వర్గాల ప్రజలకు సంతృప్తినిచ్చే తెలంగాణా రాష్ట్ర బడ్జెట్

### రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



కొత్తగూడెం ఆర్ సి మార్చి 20 (తెలంగాణ పత్రిక ):రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,అభివృద్ధి, సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్ర బడ్జెట్ ప్రవేశపెట్టారని రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. బుధవారం,అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లి పై,కొత్వాల,స్పందిస్తూ తెలంగాణా రాష్ట్రంలో గట్టు ఆర్థిక పరిస్థితులు వున్నప్పటికీ, వాటిని అధికమించే విధంగా,3,04,965 కోట్ల ప్రణాళికతో బడ్జెట్, ప్రవేశపెట్టారన్నారు. బడ్జెట్ మహిళలకు, విద్యార్థులకు, నిరుద్యోగులకు, ఎస్సీ ఎస్టీ బీసీ. మైనార్టీలకు లబ్ది చేకూరేలాలి ప్రవేశపెట్టారని కొత్వాల, అన్నారు. వ్యవసాయ రంగానికి, రైతు భరోసాకు, నీటిపారుదల శాఖలకు పెద్దపీటలి వేసి రైతుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వానికి వున్నా చిత్తశుద్ధిని, తెలిపింది అని,కొత్వాల,తెలిపారు

# 25 లక్షల ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణమే లక్ష్యం

## ఉగాది నుండి మహిళలకు సన్నబియ్యం-మంత్రి పొంగులేటి



పెనుబల్లి, మార్చి 20 (తెలంగాణ పత్రిక)ఈ నెలలో వచ్చే ఉగాది పర్వదినం రోజు నుండి రాష్ట్రంలోని ప్రతి రేషన్ కార్డు మహిళలకు ఉచితంగా సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. గురువారం పెనుబల్లి మండలం రామచంద్రాపురం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ళ గృహ సముదాయానికి ఆయన శంకుస్థాపన, భూమి పూజ చేశారు. పెనుబల్లి మండలం రామచంద్రాపురం గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడంతో ఈ గ్రామంలోని 28 ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అలాగే గ్రామంలోని డ్రైనేజి పనులకు శంకుస్థాపన చేశారు. మంత్రి రాకతో రామచంద్రాపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు షేక్ కరీముల్లా ఆధ్వర్యంలో గ్రామస్థులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, మేళ తాళాలతో ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ పేదల కోసం ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో నిర్మించిన ఇండ్లు తప్ప బీఆర్ఎస్ పది సంవత్సరాల కాలంలో పేదలకు ఇళ్ళు రానివ్వలేదని నేడు మరలా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు 5 లక్షల రూపాయలతో నిర్మిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో వచ్చే 3 సంవత్సరాల కాలంలో 25 లక్షల ఇండ్లు నిర్మించడమే లక్ష్యం అని అన్నారు. చదువుకున్న యువత కోసం రాజీవ్ యువ వికాసం క్రింద 4 వేల కోట్లతో 4 లక్షల మందికి చేయుతనిచ్చేందుకు ఋణాల కోసం దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రం అని, లంకె బిందెలు ఉంటాయి అనుకుంటే లంకె బిందెలలో నీళ్ళు తప్ప ఏమి లేవు అన్నారు. రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో నెట్టిపోయిన బీఆర్ఎస్ పార్టీ మరలా పగటి కలలు కంటుందని అన్నారు. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని దశల వారీగా అమలుచేసుకుంటూ వస్తున్నామని, రాష్ట్ర రాబడి మొత్తం అప్పులు కట్టడానికి సరిపోతుందని, అప్పులకు వడ్డీ కట్టుకుంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో పయనించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషిచేస్తున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. రామచంద్రాపురం గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తామని, ఈ గ్రామానికి సీతారామ ప్రాజెక్టు నీరు అందేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి ఆదేశించారు. అలాగే గ్రామంలో ప్రతి ఒక్కరికి పట్టాదారు



పాస్ పుస్తకం అందజేయాలని, అటవి, రెవెన్యూ శాఖలు సంయుక్తంగా గ్రామంలో భూములు వివరాలు సేకరించి కలెక్టర్ ద్వారా పాస్ పుస్తకాలు అందజేయాలని ఆదేశించారు. రామచంద్రాపురం గ్రామంలో సమస్య అనే మాట రాకుండా మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలని అధికారులను మంత్రి పొంగులేటి ఆదేశించారు. ఈ సభలో మంత్రి వెంట జిల్లా కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, టిజిఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, షేక్ కరీముల్లా, చీకటి రామారావు, పంది వెంకటేశ్వరరావు, చీకటి చిన్న నరసింహారావు, రాజబోయిన కోటేశ్వరరావు, కీసర శ్రీని వాసరెడ్డి, బుక్యా కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు. ఎ

## రాష్ట్ర బడ్జెట్ తీపి, చేదు కలగలిపి

# ఉగాది పచ్చడిగా ఉన్నది

**- గొప్పలకు పోకుండా ఉన్నంతలో బడ్జెట్ పెట్టారు- కేంద్రం నుండి రావాల్సిన నిధులు రాకుంటే రాష్ట్రాన్ని నడపడం కష్టమే- బిజెపి పాలిత రాష్ట్రాలకు కేంద్రం ఎక్కువ డబ్బులు ఇస్తున్నారు- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.**

కొత్తగూడెం ఆర్ సి మార్చి 20 (తెలంగాణ పత్రిక ) కొత్తగూడెం:- భారీ రుణ భారం, సంక్లిష్ట ఆర్థిక పరిస్థితుల మధ్య ఉపముఖ్యమంత్రి, ఆర్థిక శాఖామాత్యులు సాహసోపేతమైన బడ్జెట్ ప్రవేశపెట్టారు. బడ్జెట్ తీపి, చేదు కలగొలుపు ఉగాది పచ్చడిలాగా ఉన్నది. సంక్షేమం, అభివృద్ధి, హామీల అమలు పట్ల సమతుల్యత కోసం ప్రభుత్వం ప్రయత్నించినట్లు కనిపించింది. గొప్పలకు పోయి బడ్జెట్‌ను పెంచకుండా, పన్నుల భారం మోపుకుండా, ఉన్నంతలో బడ్జెట్ ప్రవేశపెట్టారు. తొలి పూర్తి స్థాయి బడ్జెట్ తరువాత అనుభవంతో వాస్తవికంగా బడ్జెట్ ప్రవేశపెట్టారు. మొత్తం పథకాలకు లక్ష కోట్లు ఉండగా అందులో ఆరు వాగ్దానాలకు అమలుకు 56 వేల కోట్లు సహా, సంక్షేమ పథకాలకు రూ.1.04 లక్షల కోట్లు కేటాయించడాన్ని ఆహ్వానిస్తున్నాం. అయితే, వారసత్వంగా వచ్చిన అప్పులతో పాటు, తిరిగి చెల్లించేందుకు చేస్తున్న అప్పులు, బడ్జెటేతర రుణాలు కలిపి అప్పులు రూ.8లక్షల కోట్లకు చేరుకోవడం, జిఎస్‌డిపిలో రుణ నిష్పత్తి పరిమితి మించి 28.1 చేరడం కొంత ఆందోళనకరం. కేంద్ర ప్రభుత్వం జిఎస్‌టి ద్వారా ఆర్థిక వనరులను కేంద్రీకృతం చేసిన ప్రభావం రాష్ట్ర బడ్జెట్‌లపై పడుతున్నది. నిధుల సమీకరణకు భూముల విక్రయం, మద్యం ద్వారా సుమారు రూ.60 వేల కోట్లు సమీకరించాలని భావించడం సమంజసం కాదు. నీటిపారుదలకు రజూ23,354 కోట్లు మాత్రమే కేటాయించారని ఆ నిధులు ఏమాత్రం సరిపోవు. కాళేశ్వరం ప్రాజెక్టు పునర్నిర్మాణం చేయాలంటే ఇంకా ఎక్కువ నిధులు అవసరం అవుతాయి.





యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కి రూ.2900 కోట్లు మాత్రమే కేటాయించారని వాస్తవానికి రూ.11,600 పెట్టాలని, వైద్యరంగానికి 4.5శాతం మాత్రమే కేటాయింపులు చేశారు. , విద్యారంగానికి 7.5 శాతం మాత్రమే కేటాయించారు. ఇంకా పెంచాల్సి ఉంది. కనీస బడ్జెట్ విద్యా, వైద్యరంగాలకు ఇంకా 20 శాతం వరకు కేటాయింపులు చేయవచ్చు. జర్నలిస్టులకు పని భద్రత లేదని, ప్రతి వర్గానికి ఆర్థికంగా, ఉద్యోగ భద్రత ప్రభుత్వం కల్పించాలని అన్నారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల భద్రత, వేతనాల పెంపుదల ప్రస్తావన లేదని అన్నారు. ఉన్నంతవరకు ఇది మంచి బడ్జెట్ అని, ఈ స్థితిలో ఇంతకంటే సాధ్యం కాదని సాంబశివరావు తెలిపారు.

## ఎస్సీ ఎస్టీ బీసీ యువతకు చేయూతను

# అందించడం సంతోషకరం

**- ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు అన్యాయం- గోరు బంజారా పోరాట సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు, దుర్గాప్రసాద్ డిమాండ్**



కొత్తగూడెం ఆర్సి మార్చి 20 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల కేంద్రంలోని. జూలూరుపాడు ఎంపీడీవో కి వినతి పత్రం అందజేసి. మాట్లాడుతూ.ట్రైకార్ లోన్లకు ఎంపికై గతంలో డిడి కట్టిన గిరిజనుల పరిస్థితి ఏమిటి? గతంలో డిడి కట్టిన వారికి ట్రైకార్ లోన్లు ఇచ్చి తర్వాతనే కొత్తగా వచ్చిన లోన్లు ఎస్సీ బీసీ ఎస్టీలకు ఇవ్వాలని భారతీయ గోర్ బంజారా పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ డిమాండ్ చేస్తూ ఈరోజు జూలూరుపాడు ఎంపీడీవో డి కరుణాకర్ రెడ్డికి వినతిపత్రం అందించడం జరిగినది అనంతరం ఇదే కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ. మండల వ్యాప్తంగా ఉన్న గిరిజనులకు గతంలో ట్రై కాల్ లోన్లు ప్రభుత్వం ద్వారా సర్వే చేసి ఎంపిక చేయడం జరిగినది. అతి పేదవారిని ఎంపిక చేసి లిస్టును పైకి పంపించి ఆ లిస్టు ప్రకారంగా ఎవరి పేర్లు వచ్చాయో వారు డీడీలు కట్టి సిద్ధంగా ఉన్న టైంలో అనూర్య కారణాలవల్ల ఆ లోన్లు ఆగిపోవడం జరిగినది. ఇదిగో వస్తాయి అదిగో వస్తాయి అంటూ కోటి ఆశలతో డీడీలు కట్టిన వారు ఎదురుచూస్తున్న సమయంలో రాజీవ్ యువ వికాస్ అనే పథకం ద్వారా ఎస్సీ బీసీ ఎస్టీల యువత వారి కాళ్లపై వారు నిలబడాలని లోన్లకు అప్లై చేసుకోండి అని ప్రభుత్వం అనగా దీనిపై మేము ఎటువంటి ఎలివేషన్ పెట్టట్లేదు మాతో పాటుగా ఇక్కడే దశాబ్దాల కాలం నుంచి జీవిస్తున్నటువంటి బీసీ ఎస్సీల యువతకు ప్రాధాన్యత కల్పించడం సంతోషకరమైన విషయం గతంలో ట్రైకాల్ లోన్ కోసం ఎంపికైన గిరిజనులకూ అన్యాయం జరుగుతుంది కావున తక్షణమే గతంలో ఎంపికైన గిరిజనులకు ట్రైకాల్ లోన్స్ అందించేలాగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో డి కర్ణాకర్ రెడ్డి కోరుతూ వినతిపత్రం అందించడం జరిగినది

## నిండు గర్భణి కి రక్తదానం చేసి అదుకున్న రాంజీ నాయక్ చౌహాన్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 20 :రాజపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు మాడోత్ రాంజీ నాయక్ ప్రజా సేవలో మునిగిపోయారు. బుధవారం రాత్రి పుట్టగుడెం తండాకు చెందిన 9 నెలల గర్భిణి భూక్యా సరితకు పురిటి నొప్పులతో బాధపడుతుడగా తన భర్త భూక్యా నరేష్ ద్వారా తెలుసుకున్న రాంజీ నాయక్ చౌహాన్ డెలివరీ కోసం తన సొంత కారులో హుటాహుటిన గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాడు. అపరేషన్ కి సరిపడా రక్తము లేదని వెంటనే రక్తం అందించి తల్లి బిడ్డను కాపాడుకోవాలని డాక్టర్ సూచన ఇవ్వగా గమనించిన రాంజీ నాయక్ ముందుకు వచ్చి రక్తదానం చేశారు.అంతే కాకుండా



పేషెంట్ కి ఆసుపత్రి ఖర్చులు కూడా అందించాడు. గ్రామంలోని ఎవరికి ఏ ఆపద వచ్చినా రాత్రి పగలు తేడా లేకుండా తన కారుని ఒక అంబులెన్స్ లాగా ఉపయోగిస్తూ ప్రజలకు రాంజీ నాయక్ సేవ చేస్తున్నాడని గ్రామస్తులు చెప్పారు. ఈ సందర్భంగా పుట్టగూడెం వాసులు రాంజీ నాయక్ ను అభినందిస్తూ కృతజ్ఞతలు చెప్పారు.

# విద్యార్థులే కేంద్రంగా విద్యా బోధన జరగాలి

**- జిల్లా కలెక్టర్ ఎం.మను చౌదరి**





సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 20 (తెలంగాణ పత్రిక): విద్యార్థులే కేంద్రంగా విద్యా బోధన జరగాలని జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి అన్నారు. గురువారం కోహెడ మండలకేంద్రంతో పాటు మండలంలోని శనిగరం, అక్కన్నపేట మండలం అంతక్కపేట జెడ్పి ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ లను జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 50 లక్షల రూపాయలతో శనిగరం, కోహెడ, అంతక్కపేట జెడ్పి హై స్కూల్ లలో ల్యాబ్ లను ఏర్పాటు చేసేందుకు సహకరించిన టిఎస్ ఐజీ డైరెక్టర్ అర్చన సురేష్, సేల్స్ ఫోర్సెస్ సంస్థ ప్రతినిధి కిరణ్మై, నిర్మాన్ ఎన్జీఓ ప్రతినిధి మధురీ కనకాల లకు ధన్యవాదములు తెలిపారు. విజ్ఞానాన్ని అందించడంలో వార్త పత్రికలు ముందుంటాయని... ప్రతిరోజూ ఒక తెలుగు లేదా ఇంగ్లిష్ వార్త పతికాను ప్రతిరోజూ కనీసం 15 నిముషాలు చదువాలని సూచించారు. మీరు చెప్పదలుచుకున్నది ఏ భాషలోనైనా కాన్ఫిడెన్స్ గా చెప్పాలని... మీరు చెప్పే దానిని బట్టి మీ వ్యక్తితత్వాన్ని అంచనా వేస్తారని విద్యార్థులకు తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులను ఎక్కువగా స్టేజ్ మీద మాట్లాడించాలని, విద్యార్థులతో స్టేజ్ మీద మాట్లాడిస్తే వారిలో ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. విద్యార్థులు కేంద్రంగా విద్యా బోధన జరుగాలని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులకు సూచించారు. రేపటినుండి ప్రారంభమవుతున్న 10వ తరగతి పరీక్షల పరీక్షలలో అందరు పాసై 10 జీపి సాధించాలని పదవ తరగతి విద్యార్థులకు సూచించారు. తెలంగాణ సోషల్ ఇంపాక్ట్ గ్రూప్ డైరెక్టర్ అర్చన సురేష్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ మా జిల్లాలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ నాలెడ్జ్ అందించడంతో సహకారం కోరడంతో సేల్స్ ఫోర్సెస్ మరియు నిర్మాన్ ఎన్జీఓ ల సహకారంతో డిజిటల్ కంప్యూటర్ ల్యాబ్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, హుస్నాబాద్ ఆర్డిఓ రామ్మూర్తి, కోహెడ తహసీల్దార్ సురేఖ, ప్లానింగ్ అండ్ ఎంఐఎస్ కో ఆర్డినేటర్ రామస్వామి, ఎంఈఓ పద్మయ్య, పాఠశాల హెచ్‌ఎం, నిర్మాన్, సేల్స్ ఫోర్సెస్ ఆర్గనైజేషన్స్ ప్రతినిధులు కిరణ్మై, మాధురి, పాఠశాల, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మవిశ్వాసంతో పరీక్ష వ్రాయండి

నంగునూరు, మార్చి 20 (తెలంగాణ పత్రిక): శుక్రవారం నుండి ప్రారంభం అయ్యే పదవతరగతి పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు శుభాశీస్సులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ "సిద్దిపేట జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేట్ పాఠశాలాల్లో 100% ఉత్తీర్ణత సాధించాలని ఆశిస్తున్నా. సిద్దిపేట నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలలల్లో ప్రత్యేక తరగతులు నిర్వహించాం. ఇందుకు విద్యా శాఖ యంత్రాంగంతో కలసి సమీక్ష నిర్వహించి, అన్ని వసతులు కల్పించాం. మీరూ కష్ట పడి చదివారు. మీ కష్టం వృధా కాదు. మీ భవిష్యత్తు పునాది పదవ తరగతి. ఇష్టపడి... ఆత్మవిశ్వాసం తో పరీక్షలు వ్రాయండి... ఉత్తమ ఫలితాలు సాధించి సిద్దిపేట నియోజకవర్గం 100శాతం ఉత్తీర్ణత సాధించాలి. మీ అమ్మ నాన్నల ఆశయాలను నెరవేరుస్తారని ఆశిస్తున్నాను. మీరు విజేతలుగా నిలవాలని ఆశీర్వాదిస్తూ నేను ఉత్తరాలు పంపించాను. టెలి కాన్ఫరెన్స్ నిర్వహించాను. దీనికి మీ నుంచి, మీ తల్లిదండ్రుల నుంచి విశేషమైన స్పందన రావడం నాకు ఆనందాన్ని కలిగించింది. ప్రతి రోజు సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించి అల్పాహారం ఏర్పాటు చేయించాను. డిజిటల్ కంటెంట్ బుక్స్ పంపించాను. మీరు మంచి



ఉత్తీర్ణత సాధించేలా ఎప్పటికప్పుడు విద్యా అధికారులతో మాట్లాడాను. మంచి మార్కులు సాధించిన వారు బాసర ట్రిపుల్ ఐటీలో సీట్లు పొంది ఉన్నత విద్య చదువుతున్నారు. గత రెండేళ్లలో ఉత్తీర్ణత లోనూ, ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించడంలో మన జిల్లా అగ్రస్థానంలో నిలిచింది. ఈ స్థానాన్ని నిలబెట్టుకొని ముందు తరాలకు ఆదర్శంగా నిలవాలి. మీరంతా ఏకాగ్రత తో పరీక్షలు రాసి అద్భుతమైన ఫలితాలు సాధించాలని కోరుతూ శుభాశీస్సులు.-"అల్ ది బెస్ట్".

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ



సదాశివపేట, మార్చి 20,(తెలంగాణ పత్రిక): సదాశివపేట మండలంలోని నందికంది గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరించడం జరిగింది . ఈ కార్యక్రమంలో అంబేద్కర్ వారసులైన విద్యార్థి యువజన ఉద్యోగ ఉపాధ్యాయ మహిళా మేధావులు కవులు కళాకారులు వరుణ్ కుమార్, సమంత ఎడిటర్ జాతీయ కోఆర్డినేట్ ఆఫ్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం యాదయ్య,ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ సిద్దార్థ చౌదరి, బ్లూ క్రాఫ్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వీర ప్రజ్వలిత్ గౌడ్,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింతా గోపాల్, కుందెన రాజు, సిహెచ్ గోపాల్, దుర్గాప్రసాద్,కొండాపురం జగన్, నందకిషోర్,ప్రకాష్ రాథోడ్, గ్రామ వాసులు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# నీళ్ల మంత్రి, నల్లగొండలోనే ఉన్నా చుక్కనీరు తేలేకపోవడం సిగ్గుచేటు

- తెలంగాణ వ్యాప్తంగా పంటలు ఎండిపోవడానికి కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువే కారణం -కెసిఆర్ మీద ఉన్న గుడ్డి ద్వేషంతో మేడిగడ్డ చిన్న పర్రెను రిపేరు చేయించకుండా గోదావరి నీళ్లను ఆంధ్రకు వదిలేస్తున్నారు- ఎస్ఎల్బిసి ప్రమాదం జరిగితే ఒక మంత్రి పోయి చాపల కూర చేపించుకొని తిన్నాడు- ప్రతీ గ్రామం నుంచి వరంగల్ సభకు కార్యకర్తలు తరలి రావాలి-గులాబీ జెండా కప్పుకున్న ప్రతి బిడ్డ వరంగల్ రావాలి

## -సూర్యాపేట కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20(తెలంగాణ పత్రిక) : కాంగ్రెస్ కంచర గాడిదలను చూసిన తర్వాతనే ప్రజలకు కేసీఆర్ గొప్పతనం తెలిసి వచ్చిందన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. కర్కశంగా పాలిస్తున్న కాంగ్రెస్ నుంచి విముక్తి కల్పించేందుకు మళ్లీ బిఆర్ఎస్ అధికారంలోకి రావాలని ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. గురువారం సూర్యాపేటలో జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ మాట్లాడుతూ అధికారం పోయినా ప్రజల్లో మాత్రం టన్నుల కొద్ది అభిమానం అలాగే ఉందన్నారు. ప్రతీ తెలంగాణ బిడ్డకు గుండె ధైర్యంగా గులాబీ జెండానే ఉందన్నారు. ఈ సంవత్సరం అంతా బీఆర్ఎస్ పోరాటనామ సంవత్సరమే అన్న కేటీఆర్, అందుకు ఏప్రిల్ 27న తొలి అడుగు పడబోతుందన్నారు. దశాబ్దాల పాటు తెలుగు వాళ్ళను మదరాసీలు అని పిలిచేది. దాన్ని మార్చిన నాయకుడు ఎన్టీఆర్ అని చెప్పారు. ఒక పార్టీ పెట్టి భారత దేశంలో తెలుగు వాళ్ళు కూడా ఉన్నారని చెప్పిన నాయకుడు నందమూరి తారక రామారావు అని వివరించారు ఈ దేశంలో తెలంగాణకు ఒక ప్రత్యేక అస్తిత్వం ఉందనీ, తెలంగాణ అనే పౌరుషాల గడ్డ ఉందని ఎలుగెత్తి చాటిన నాయకుడు కేసీఆర్ అని స్పష్టం చేశారు. భారతదేశ స్వాతంత్ర చరిత్రలో 25 ఏళ్లు విజయవంతంగా కొనసాగుతున్న అతికొద్ది పార్టీల్లో బిఆర్ఎస్ ఒకటి అని వెల్లడించారు. కెసిఆర్ మోకాలు ఎత్తుకు కూడా సరిపోనీ వాళ్ళు ఆయన గురించి అవాకులు చెవాకులు మాట్లాడుతున్నారని విమర్శించారు. వాన పాములు నాగుపాముల లెక్క బుసలు కొడుతున్నాయని, తమ స్థాయి మరచి గ్రామ సింహాలు కూడా కేసీఆర్ మీద మాట్లాడుతున్నాయని, 100 సంవత్సరాల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ ఒకవైపు, దేశాన్ని నడుపుతున్న భారతీయ జనతా పార్టీ ఒకవైపు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు ముఖ్యమంత్రిగా ఉంటూ ఢిల్లీలో చక్రం తిప్పుతున్న చంద్రబాబు నాయుడు ఇంకోవైపు ఉన్న రాజకీయ పరిస్థితుల నేపథ్యంలో కేసీఆర్ పార్టీ పెట్టి నడపడం ఆషామాషీ విషయం కాదన్నారు. తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలను కాంగ్రెస్ పార్టీకి తాకట్టు పెట్టిన తెలంగాణ ప్రజా సమితి ని చూసిన ప్రజలకు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడుతుందన్న నమ్మకం చచ్చిపోయిందని, కానీ 2001లో ఒక్కడిగా బయలుదేరి శూన్యం నుంచి సునామీ సృష్టించి తెలంగాణ సాధించిన మహా నాయకుడు కేసీఆర్ అని, ఇదే చరిత్ర అని స్పష్టపరిచారు. కెసిఆర్ లేకపోతే గులాబీ జెండా లేకపోతే తెలంగాణ వచ్చేదే కాదని, ప్రజలు, ప్రజా సంఘాలు, విద్యార్థుల పోరాటాలకు కేసీఆర్ నాయకత్వం తోడై విజయం సాధించాం అని చెప్పారు. 25 ఏళ్ల పార్టీ చరిత్రలో మొదటి 14 ఏళ్ల ఉద్యమ పార్టీగా విశ్వరూపాన్ని చూపించాం అని, ప్రజాస్వామ్య బద్ధంగా తమ డిమాండ్లను నెరవేర్చుకోవచ్చని దేశ ప్రజలకు నిరూపించిన పార్టీ బిఆర్ఎస్ అని వెల్లడించారు అధికారంలోకి వస్తే పేదల కోసం ఎలా పనిచేయవచ్చో పదేండ్ల పాట్లు చూపిస్తూ దేశంలోనే తెలంగాణను నెంబర్వన్ చేసిన నాయకత్వం కేసీఆర్ ది అని కొనియాడారు. ఇప్పుడు ప్రతిపక్ష పాత్రలో ప్రజల పక్షాన ఎలుగెత్తి పోరాడుతున్న ఒకే ఒక్క పార్టీ బీఆర్ఎస్ అని, ప్రతి తెలంగాణ బిడ్డకు గుండె ధైర్యం ఈ గులాబీ జెండా అని ధీమా వ్యక్తం చేశారు. మాకు ఉద్యమం కొత్త కాదు అధికారం కొత్త కాదు ప్రతిపక్ష పాత్ర కొత్త కాదన్నారు. తిరిగి అధికారంలోకి రావాలని కోరుకోవడం మాకోసం కాదు ప్రజల కోసం అని, చరిత్రలో ఒక అనివార్యమైన సందర్భంలో బీఆర్ఎస్ పుట్టిందని, తెలంగాణ బాగు కోసం మాత్రమే మళ్ళీ అధికారం కోరుకుంటున్నాం అని తెలిపారు. కర్కశంగా పాలిస్తున్న కాంగ్రెస్ పీడ నుంచి తెలంగాణ ప్రజలను కాపాడేందుకే మళ్లీ బి ఆర్ ఎస్ అధికారంలోకి రావాలని, ఫీనిక్స్ పక్షిలాగా బిఆర్ఎస్ క్యాడర్ కదం తొక్కుతున్నారు. ప్రభుత్వం పెడుతున్న అక్రమ కేసులకు భయపడకుండా పోరాడుతున్న గులాబీ సైన్యానికి శిరస్సు వంచి నమస్కరిస్తున్న అన్నారు. ముఖ్యమంత్రి ది ఒక వికృతమైన మనస్తత్వంఅని, చిన్న వయసులో ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డికి పర్సనాలిటీ పెంచుకోవడం మీద కంటే పర్సంటేజీలు పెంచుకోవడం మీదనే ఎక్కువ ఇంట్రెస్ట్ ఉందని ధ్వజమెత్తారు. ఢిల్లీకి మూటలు పంపి పదవిని కాపాడుకునే ధ్యాస తప్ప రేవంత్ కు ఏం లేదని, అసూయ, ద్వేషం, ఆశ ఈ మూడు అంశాలే బిఆర్ఎస్ ఓటమికి కారణం అని, యూట్యూబ్ ను అడ్డం పెట్టుకొని ముఖ్యమంత్రి అయిన సన్నాసి రేవంత్ రెడ్డి ఇవాళ అదే యూట్యూబ్ జర్నలిస్టులను బట్టలూడదీసి కొడతా అంటున్నాడన్నారు. 100కు 100 శాతం రుణమాఫీ చేశామని నిరూపిస్తే మా పదవులను వదిలిపెడతామని చెప్తే ఇప్పటిదాకా ఆ సవాల్ ని కాంగ్రెస్ నాయకులు ఎవరు స్వీకరించలేదని, రైతులకు రావాల్సిన 37 వేల కోట్ల రూపాయలు ఢిల్లీలో రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఖర్గే ఖాతాల్లో టింగు టింగు మనీ పడుతున్నాయని దుయ్యబట్టారు. కెసిఆర్ కాంగ్రెస్ సన్నాసులను నమ్మితే రైతుబంధుకి రామ్ రామ్ అయితదని ముందే చెప్పిండని, నీళ్ల మంత్రి , నల్లగొండలోని ఉన్నా చుక్కనీరు తేలేకపోతున్నారని, ఎస్ ఎల్ బి సి ప్రమాదం జరిగితే ఒక మంత్రి పోయి చాపల కూర చేపించుకొని తిన్నాడని, అధికారం మాత్రమే పోయింది ప్రజల్లో అభిమానం మాత్రం అలాగే ఉందని, చీకటిని చూస్తేనే వెలుగు విలువ తెలుస్తుందని, గాడిదని చూస్తేనే గుర్రం విలువ తెలుస్తుందని వివరించారు. అట్లనే కాంగ్రెస్ కంచర గాడిదలను చూసిన తర్వాతనే ప్రజలకు కేసీఆర్ గొప్పతనం తెలిసి వచ్చిందన్నారు. కెసిఆర్ ఉన్నప్పుడు వచ్చిన నీళ్లు కాంగ్రెస్ ఉన్నప్పుడు ఎందుకు రావడం లేదని అడిగితే ఏ ఒక్క కాంగ్రెస్ నేత సమాధానం చెప్పడం లేదని మండిపడ్డారు. కెసిఆర్ కట్టిన కాళేశ్వరం నుంచి నీళ్ళు రాకపోతే మరిప్పుడు కాంగ్రెస్ కట్టిన ఎస్సారెస్పీ నుంచి నీళ్లు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. కెసిఆర్ మీద ఉన్న గుడ్డి ద్వేషంతో మేడిగడ్డ చిన్న పర్రెను రిపేరు చేయించకుండా గోదావరి నీళ్లను ఆంధ్రకు వదిలేస్తున్నారని, ఇవాళ తెలంగాణ వ్యాప్తంగా పంటలు ఎండుతున్నాయి అంటే కాలం తెచ్చిన కరువు కాదు కాంగ్రెస్ తెచ్చిన కరువే కారణం అని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాపమే రైతన్నకు శాపంలా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. కృష్ణానదిలో 36% నీళ్లను కేసీఆర్ ప్రభుత్వం వాడుకుందని, కానీ ఈ కాంగ్రెస్ సన్నాసుల ప్రభుత్వం 24% నీళ్లను కూడా వాడుకోలేదని, నీళ్లు వాడుకునే తెలివి లేదని, నీటిని పొదుపు చేసుకునే తెలివి లేదని చెరువులనునింపే తెలివి, భూగర్భ జలాలను పెంచే తెలివి లేదని ఎద్దేవా చేశారు కాంగ్రెస్ వైఫల్యాలను బిజెపి ప్రశ్నించదని, బడే భాయ్ మోడీ చోటే బాయ్ రేవంత్ మధ్య ఆ అండర్స్టాండింగ్ ఉందని అన్నారు. తెలంగాణకు గొంతుగా బిఆర్ఎస్ ఉండొద్దని కాంగ్రెస్ బిజెపిల ఉమ్మడి లక్ష్యం అని, కెసిఆర్ తెలంగాణ పక్షం కాంగ్రెస్ బిజెపి ఢిల్లీ పక్షంఅని, రేవంత్ రెడ్డి అవినీతిని ఆధారాలతో సహా కేంద్ర ప్రభుత్వానికి సమర్పించిన ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోవడం లేదని, ఒక్కొక్క గ్రామం నుంచి బండ్లు కట్టుకుని వరంగల్ సభకు సూర్యాపేట, ఉమ్మడి నల్గొండ జిల్లా నుంచి ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ బిజెపి గుండెల్లో రైళ్లు పరిగెత్తించాల్సిన సందర్భం ఏప్రిల్ 27. మరొక్కసారి గులాబీ సైన్యం కదం తొక్కాలని కోరారు జగదీశ్వర్ రెడ్డి చెప్పిన ఏతుల వెంకటయ్య కథ విని కాంగ్రెస్ ప్రభుత్వానికి బర్దాష్ కాలేదని,అందుకే ఆయనను సస్పెండ్ చేశారని, స్పీకర్ పదవికి కుల, మత పట్టింపులు ఉండవని, స్పీకర్ పదవి అంటే బిఆర్ఎస్ కు ఎంతో గౌరవం అని, .ప్రసాద్ కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడంలో మా పాత్ర కూడా ఉందనీ చెప్పారు. శాసనసభ మన అందరిదీ అన్న జగదీశ్వర్ రెడ్డిని సస్పెండ్ చేస్తే, గాంధీభవన్ లెక్క సభను నడుపుతున్నారని అన్న అక్బరుద్దీన్ ఓవైసీ మీద చర్యలు ఎందుకు తీసుకోలేదనీ ప్రశ్నించారు. మజ్లిస్ మీద చర్య తీసుకునే దమ్ము కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా, పంచ పాండవుల మాదిరి ఆ కౌరవసభలో 100 మందిని ఎదుర్కొంటున్నది కేసీఆర్ గులాబీ దండు మాత్రమే అన్నారు. ప్రతి గ్రామం నుంచి వరంగల్ సభకు కార్యకర్తలు తరలి రావాలనీ గులాబీ జెండా కప్పుకున్న ప్రతి బిడ్డ వరంగల్ రావాలనీ, వరంగల్ సభ తర్వాత మే నెలలో పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభమవుతుందనీ, కొత్త కమిటీలను పటిష్టంగా నిర్మించుకుందా మని, గ్రామస్థాయి వార్డు స్థాయి , బూత్ స్థాయి ,రాష్ట్ర కమిటీ దాకా అద్భుతంగా కమిటీలను ఏర్పాటు చేసుకుందామని వివరించారు. కష్టకాలంలో పార్టీనే నమ్ముకొని ఉన్న వారికే పెద్దపీట వేస్తాం అని, వారికే అవకాశాలు ఇస్తామని,చిన్న పెద్ద అనే తేడా పార్టీలో లేదన్నారు. పార్టీ ఆఫీసులను చైతన్య కేంద్రంగా మార్చుకొని కార్యకర్తలకు అద్భుతంగా శిక్షణ ఇస్తాం అని, చివరి సంవత్సరంలో ఏదో ఒక పథకం ఇచ్చినట్టు చేస్తే ప్రజలు తమనే



మళ్లీ గెలిపిస్తారన్న నమ్మకంతో కాంగ్రెస్ నేతలు భ్రమల్లో ఉన్నారన్నారు. ఈ విషయాలను ప్రజలకు అర్థమయ్యేలా గులాబీ కార్యకర్తలే చెప్పాలినీ విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ పార్టీ తిరిగి అధికారంలోకి రావాలంటే కెసిఆర్ లాగా ప్రతీ కార్యకర్త కథానాయకుడు లాగా విజృంభించాలనీ, ఏప్రిల్ 27 నాడు దానికి తొలి అడుగు పడాలనీ,ఈ సంవత్సరం అంతా టిఆర్ఎస్ పోరాటనామ సంవత్సరం అని కేటీఆర్ వెల్లడించారు. ఇంకా ఈ సమావేశంలో మాజీ మంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్ రెడ్డి, జిల్లా పార్టీ అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే లు డాక్టర్ గాదరి కిషోర్, నల్లమోతు భాస్కరరావు, బొల్లం మల్లయ్య యాదవ్, నోముల భగత్ జెడ్పి మాజీ చైర్మన్ జడ్పీ చైర్మన్ గుజ్జ దీపిక, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, నరసింహారెడ్డి, బిక్షం, నిమ్మల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశాన్ని ముందు ఉమ్మడి నల్గొండ జిల్లాలోని చౌటుప్పల్ వద్ద కేటీఆర్ కు మొదటగా స్వాగతం పలికారు. తదుపరి సూర్యాపేటలో ప్రధాన వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వహించారు.



# ట్రాఫిక్ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ..ఫ్లైఓవర్ అండర్ గ్రౌండ్లో అత్యాధునిక మార్కెట్

## - శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి-తోపుడు బండి చిరు వ్యాపారులకు ఊరట



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 20:మిర్యాలగూడ పట్టణంలోని ట్రాఫిక్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పట్టణంలోని ఫ్లైఓవర్ అండర్ లో ఉన్న కాళీ స్థలాన్ని బైక్స్,పార్కింగ్ ఫ్రూట్, వెజిటేబుల్ మార్కెట్ ఏర్పాటు చేసి ప్రధాన రహదారి పై ఉన్నటువంటి చిరువ్యాపారులను మార్కెట్ కి తరలించే ప్రయత్నంలో భాగంగా సబ్ కలెక్టర్ నారాయణ అమిత్,డీఎస్పీ, ఎమ్మార్వో మున్సిపల్ కమిషనర్, తదితర అధికారులతో కలసి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవు. హౌసింగ్ బోర్డ్ నుండి హనుమాన్ పేట ఫ్లైఓవర్ వరకు ముఖ్యంగా సాగర్ రోడ్లో విపరీతమైన ట్రాఫిక్ పెరిగినందువలన వీధి వ్యాపారులతోపుడు బండ్లతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక తప్పదం లేదు తోపుడుబండ్ల వార్లి చేయక తప్పదం లేదు తోపుడుబండ్ల వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఫ్లైఓవర్ కింద అన్ని సౌకర్యాలతో ప్రత్యన్న ఏర్పాట్లు చేసేందుకు నిశ్చయించాం.కొన్ని ఖానాలలో డీసీఎంలు, బొలెరోలు, జెసిబి లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాం..సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఫ్లైఓవర్ కింద అన్ని సౌకర్యాలతో ప్రత్యన్న ఏర్పాట్లు చేసేందుకు నిశ్చయించాం.కొన్ని ఖానాలలో డీసీఎంలు, బొలెరోలు, జెసిబి లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నాం...మిర్యాలగూడ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వా ములు అయ్యేలా ప్రభుత్వ నిర్ణయానికి సహకరించాలని కోరుతున్నాం ప్రతి అంశాన్ని రాద్ధాంతం చేయడమే పనిగా ప్రతిపక్షాలు ఉండటం శోచనీయం విపరీతంగా పెరిగిన పట్టణ ప్రజల సౌకర్యం కోసం విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలని తాను అసెంబ్లీలో ప్రస్తావించగా, దానిని తప్పుడు ప్రచారం చేయటం ప్రతిపక్ష పార్టీల విజ్ఞతకే వదిలేస్తున్నాం..మిర్యాలగూడ అభివృద్ధి కోసం తమ అనుభవంతో ఎలాంటి సలహాలు ఇచ్చిన పాటించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# 6 గ్యారంటీలు ప్రజలకు అందించాలి

## ఇంటింటి సర్వేలో పాల్గొన్న జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఆయూబ్



తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 20:ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీ ల హామీలను అమలు చేసి వెంటనే పేదలకు అందించాలని సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భవాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఆయూబ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని బంగారి గడ్డ లో 29 వార్డు నుంచి 33 వార్డు ల వరకు పోరు బాటలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రతి ఇంటికి వాళ్ళ ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని కానీ అందులో ఒకటి రెండు మాత్రమే అమలు చేసి మిగతా వాటిని నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న పేద ప్రజలకు హామీలు అమలు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పేదలకు వెంటనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, స్థలమున్నవారికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేయాలని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు 2500 ప్రతినెల ఇవ్వాలని, నిలిచిపోయిన గ్యాస్ సబ్సిడీలు వెంటనే మంజూరు చేయాలని కోరారు. అదే ఇండ్లలో ఉంటున్న వారికి 200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు అందించాలని కోరారు. సర్వీస్ నెంబర్లు మార్చుకునేందుకు కొత్తగా ఉచిత కరెంటు కోసం అప్లై చేసుకున్నందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలని కోరారు. అదేవిధంగా పెంచుతా మన్న ఆసరా పెన్షన్ వెంటనే పెంచి ఇవ్వాలని కోరారు. అనేక వార్డులలో రోడ్లు డ్రైనేజీ వీధి దీపాల సమస్య తీవ్రంగా ఉందని వెంటనే వాటిని పరిష్కరించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24, 25, 26 తేదీలలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని పేద ప్రజలు అధిక సంఖ్యలో హాజరై దీక్షలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సీనియర్ నాయకురాలు గాదె పద్మ, పాదూరీ గోవర్ధనా, బీబమ్మ, పథాని శ్రీను, సోమయ్య, నక్క లక్ష్మమ్మ, అనిల్, సాలమ్మ, దుర్గమ్మ, సరస్వతి, స్పందన తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

## వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పాలు

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 20 :ఆలేరు మండలం గుండ్లగూడెం గ్రామంలో గ్రామీణ ఉపాధి పని చేస్తున్న కార్మికుల తో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జూకంటి పౌల్ పనిచేస్తూ వారిని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గ్రామీణ ఉపాధి హామీ పనులకు కేంద్ర ప్రభుత్వం డబ్బులు తగ్గించి ఇబ్బంది చేస్తూ ఒక వ్యక్తికి వంద రోజులు పని మాత్రమే ఇచ్చుకుంటూ కుటుంబానికి 200 రోజుల పని కల్పించాలని, అదే విధంగా పని ప్రదేశంలో మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు,ఫస్ట్ ఎయిడ్ గాని అందుబాటులో లేకుండా ఇబ్బంది పడే పరిస్థితి ఉన్నది.ఎండ తీవ్రత చూసి వెంటనే సమయాన్ని మార్చవలసిందిగా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్,పిడి నాగిరెడ్డి ని విజ్ఞప్తి చేస్తున్నాం.పనిని సమయాన్ని తగ్గించి ఉదయమున పని జరిగేటట్టు చూడాలని, ఇంతకుముందు రాజపేటలోనూ చౌటుప్పల్ లోను ఇద్దరు మహిళలు వడదెబ్బతో చనిపోవడం జరిగింది దీన్ని కూడా వారికి గుర్తు చేయడం జరిగింది.కావున వెంటనే ఈ సమస్యను




పరిష్కరించాలని, రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని,అదేవిధంగా సంవత్సరం రెండు వందల రోజులు పని కల్పించాలని సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మిట్ట శంకరయ్య కోల సద్వంతంగా మిట్ట నరసయ్య బిక్షపతి వీరసరుపు భాగ్య వీరసరపు జయం మరియు తీరగాని పుష్పమ్మ వాడి నెంబర్ రాజు జయమ్మ ఎలగందుల చక్రపాణి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్,గంజాయి మాదక ద్రవ్యాలను తరిమికొట్టాలి

## డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్-మిర్యాలగూడ లో 2 కే రన్

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ మార్చి 20:డ్రగ్స్,గంజాయి వంటి మాదకద్రవ్యాలను నేటి యువత తరిమికొట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ కోరారు. భగత్ సింగ్ స్మారక విద్యార్థి యువజనోత్సవాలలో భాగంగా గురువారం మిర్యాలగూడ పట్టణంలో ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు నిర్మూలించాలని 2 కే రన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత ఇక చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వాటిని అధిగమించి చదువులో,సేవా కార్యక్రమాల్లో,క్రీడా రంగాల్లో ముందుండాలని అన్నారు. మాదక ద్రవ్యాల వలన యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని ఆ మత్తులో ఎవరూ పడకూడదన్నారు. విద్యార్థులను,యువతను చైతన్యపరచడంలో ఎస్ఎఫ్ఐ,డివైఎఫ్ఐ సంఘాలు ఎల్లప్పుడూ ముందుంటాయని ఆయన అన్నారు. భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లకు నిజమైన నివాళి అంటే యువత ప్రభుత్వ విధానాలను,మతోన్మాదం మీద పోరాటం చేయటమే అని వారు అన్నారు. భగత్ సింగ్ మతోన్మాదం మీద ఆనాడే పోరాటం చేశారని,అందుకే నేటి యువత వారి ఆశయాలు ముందు తీసుకు పోవాలంటే మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని వారు అన్నారు. అవినీతి, మతోన్మాదం, డ్రగ్స్,గంజాయి,అశ్లీల సినిమాలు, కార్పొరేట్ క్రీడలు, అత్యాచారాలు,ఈవ్ టీజింగ్,ర్యాగింగ్, మద్యం, కల్తీ,




ఇవే కాక రాజకీయ రంగంలో,ఆర్థిక రంగంలో రుగ్మతల మీద,దేశంలో విద్య కషాయికరణకు, మతోన్మాదానికి,డ్రగ్స్,మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు,యువకులు పోరాడాలని, ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను,ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు జగన్ ,సైదా నాయక్,డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పల్ల భిక్షం,ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న,రమేష్,శివ,వంశీ,రాజు,అఖిల్,మహేష్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత, జౌళి శాఖకు రెండు వేల కోట్లు కేటాయించాలి

**- సి ఐ టి యు పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ డిమాండ్**
**- సిరిసిల్ల నేతన్న చౌక్ ముందు ప్లకార్డులతో నిరసన**



సిరిసిల్ల టౌన్ మార్చి 20 (తెలంగాన పత్రిక )అసెంబ్లీలో ప్రవేశపెట్టిన 2025 26 బడ్జెట్లో చేనేత, పవర్ లూమ్ రంగాలకు అతి తక్కువగా కేవలం 371 కోట్ల నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ బడ్జెట్ను సవరించి, ఈ రంగాలకు రెండు వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిరిసిల్ల లో సిఐటియు పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్ల కార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. నేతన్న చౌక్ వద్ద జరిగిన కార్యక్రమంలో నేతన్నలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐటియు పవర్ లూమ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కోడం రమణ మాట్లాడుతూ వ్యవసాయ రంగానికి బడ్జెట్లో 25 వేల కోట్లు కేటాయించాలని ఇతర శాఖలకు వేలాది కోట్ల రూపాయలు నిధులు కేటాయించారన్నారు. వ్యవసాయ రంగం తర్వాత అత్యధిక మందికి ఉపాధిని అందించే చేనేత పవర్ లూమ్ రంగానికి బడ్జెట్లో కేవలం 371 కోట్లు మాత్రమే కేటాయించి మొండి చేయి చూపెట్టారని మండిపడ్డారు. అలాగే ప్రభుత్వానికి వివిధ రకాల పన్నుల రూపకంగా వందల కోట్ల రూపాయలు ఈ రంగాల ద్వారా అందిస్తోందని గుర్తు చేశారు. గత 15 నెలలుగా చేనేత పవర్ లూమ్ రంగాలలో పెద్ద ఎత్తున సంక్షోభం నెలకొందని, ఉపాధి కరువై రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 30 మంది వరకు నేతన్నలు బలవన్మరణం పొందార ని అన్నారు. రాష్ట్రంలోని చేనేత పవర్ లూమ్ రంగాలలో నెలకొన్న సంక్షోభాన్ని నివారించి ఈ పరిశ్రమలపై ఆధారపడ్డ కార్మికుల సమస్యలను పరిష్కరించి, వారి ఉపాధి సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తమ యూనియన్ వివిధ రూపాలలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంలో ప్రభుత్వం ఈ రంగాల కార్మికుల ఉపాధి, సంక్షేమానికి అనేక హామీలు ఇచ్చిందని అన్నారు . ఈ హామీలన్నీ అమలు కావాలంటే ప్రస్తుత బడ్జెట్లో 2000 కోట్లు కేటాయించాలని గత వారమే తమ యూనియన్ ప్రతినిధుల బృందం ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కను కలిసి లేఖ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. అయినా బడ్జెట్లో 371 కోట్లు మాత్రమే కేటాయించి, మనుషుల మానాలను కాపాడే నేతన్నలకు అన్యాయం చేశారని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి బడ్జెట్ను సవరించి చేనేత, పవన్ రంగాలకు 2000 కోట్లు నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నేతన్నలను ఐక్యం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అన్నల్దాస్ గణేష్, పవర్లూమ్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు నక్క దేవదాస్, వార్పిన్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు సిరిమల్లె సత్యం, వైపని వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కుమ్మరి కుంట కిషన్, పవర్ లూమ్ అనుబంధ రంగాల నాయకులు జిందం కమలాకర్, సబ్బని చంద్రకాంత్, బూట్ల వెంకటేశ్వర్లు, గడ్డం రాజశేఖర్, బింగి సంపత్, చింతకింది మధుసూదన్, అడిచర్ల రాజు, చందుపట్ల పోచమల్లు, ప్రభాకర్, దత్తు పాల్గొన్నారు.

## వన్ నేషన్ వన్ ఎలక్షన్ అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్



మార్చి 20 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణ ఎస్ కె ఎన్ ఆర్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల లో వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ 2025 వన్ నేషన్ వన్ ఎలెక్షన్ కార్యక్రమం లో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ అదనపు కలెక్టర్ బి ఎస్ లత.ఈ కార్యక్రమంలో కమిషనర్ చిరంజీవి ప్రిన్సిపాల్ అశోక్ విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి



వెల్గటూర్ మార్చి 20(తెలంగాణ పత్రిక ) ఉమ్మడి వెల్గటూర్ మండలంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను 103 మందికి 38.07 లక్షల చెక్కులను పంపిణి చేయడం జరిగింది. ఈ సందర్భంలో శైలందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకలలో అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సందీప్ రెడ్డి, మెరుగు నరేష్, బందెల ఉదయ్, శ్రీకాంత్ రావు,అనుమల మంజుల, గుమ్ముల వెంకటేష్,గెల్లు శ్రీనివాస్, నరేష్, వివిధ గ్రామశాఖ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగం పై ఎందుకు ఇంత చిన్నచూపు...



**- గజ్జెల శ్రీకాంత్ ఎస్ ఫ్ ఐ జిల్లా కార్యదర్శి.**

కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 20:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్యారంగానికి తక్కువ ప్రాధాన్యత ఇస్తూ కేటాయించిన బడ్జెట్ ను నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ కరీంనగర్ జిల్లా కమిటీ తెలంగాణ చౌరస్తా లో బడ్జెట్ పత్రాలను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి పూర్తిగా విద్యారంగాన్ని విస్మరిస్తున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో కనిపిస్తుంది. రోజురోజుకు విద్యారంగం పూర్తిగా సమస్యలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకుండా రాష్ట్ర బడ్జెట్ లో కేవలం విద్యారంగానికి రూపాయలు 23108 కోట్లు మాత్రమే కేటాయించారు, ఇప్పటికే పెండింగ్ లో దాదాపు 8,000 కోట్లకు పైగా స్కాలర్షిప్, పీజు రియంబర్మెంట్ విద్యార్థులకు రావాల్సి ఉంది. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి, గురుకులాల్లో ఫుడ్ పాయిజన్ రోజురోజుకు పెరిగిపోయి చాలామంది విద్యార్థులు అవస్థకు గురై చనిపోతున్న పరిస్థితి ఈ రాష్ట్రంలో చాలా ఘటనలు చూసాం. అదేవిధంగా సంక్షేమ హాస్టళ్లు అద్దె భవనాలలో కొనసాగుతూ అరకొర వసతులు మూత్రశాలలు మరుగుదొడ్లు సరిగా లేని పరిస్థితి ఉంది. పాఠశాలల్లో, జూనియర్ కళాశాలలో సరియైన అధ్యాపకులు, ప్రయోగ శాలలు లేని పరిస్థితి ఈ రాష్ట్రంలో ఉంది. వీటన్నిటిని పట్టించుకోకుండా విద్యారంగాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుప్పిట్లో పెట్టుకొని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్న పరిస్థితి కనిపిస్తుంది. అదేవిధంగా కరీంనగర్ జిల్లాలో చదువుకొని ఈరోజు బీసీ సంక్షేమ మంత్రిగా ఉన్న పొన్నం ప్రభాకర్ అసెంబ్లీ సమావేశాల్లో కనీసం సంక్షేమ హాస్టళ్లపైన మాట్లాడిన పరిస్థితి లేదు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్ లు అన్ని అద్దె భవనాల్లో కొనసాగుతున్నా సంక్షేమ మంత్రి పట్టించుకున్న పరిస్థితి లేదు. అదేవిధంగా అసెంబ్లీ సమావేశంలో ఉన్న ఎమ్మెల్యేలు మంత్రులు కనీసం విద్యార్థుల సమస్యల పైన మాట్లాడిన పరిస్థితి కనబడలేదు. కావున ఇప్పటికైనా రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐగా డిమాండ్ చేయడం జరుగుతుంది లేనియెడల రానున్న రోజుల్లో ఎమ్మెల్యేల, మంత్రుల కార్యాలయాలు, సెక్రటేయట్ ముట్టడిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆసంపల్లి వినయ్ సాగర్, సహాయ కార్యదర్శి ఇషాక్క, దుర్గం బొగేశ్వర్ జిల్లా కమిటీ సభ్యులు రత్నం సురేష్, తిప్పరపు రోహిత్ , సందేశ్, రాకేష్, మానస , నాయకులు అక్షయ్, రాకేష్, విష్ణు, అజయ్, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్టులో చలివేంద్రాన్ని ప్రారంభించిన జడ్జి జ్యోతిర్మయి





వేములవాడ,మార్చి,20, తెలంగాణ పత్రిక వేములవాడ కోర్టులో న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం జూనియర్ సివిల్ జడ్జి జ్యోతిర్మయి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోర్టుకు వచ్చే కక్షి దారుల దాహార్తించడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమని అన్నారు. ఈ సందర్భంగా చలివేంద్రాన్ని ఏర్పాటుచేసిన న్యాయవాదుల సంఘాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం సీనియర్ సివిల్ కోర్టు ఏజీపీ బొడ్డు ప్రశాంత్ కుమార్ , ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, విద్యాసాగర్ రావు, గడ్డం సత్యనారాయణ రెడ్డి, గోగికారి శ్రీనివాస్, పెంట రాజు, నక్క దివాకర్, బీమా మహేష్, గొంటి శంకర్, మాదాసు దేవయ్య, రేగుల రాజ్ కుమార్, బొడ్డు గంగరాజు, బొజ్జ మహేందర్, మహేష్, నాగేంద్రబాబు, మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ సుజాత తదితరులున్నారు.

## గుండం పల్లిలో ఉచిత పశు వైద్య శిబిరం



మల్లాపూర్ మార్చి 18 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మల్లాపూర్ వారి అధ్వర్యంలో ఉచితంగా పశువైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆవులు, గేదెలకు చూడి పరీక్షలు, గర్భకోశ వ్యాధి చికిత్సలు మరియు దూడలకు నట్టల నివారణ మందులు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు హాజరై రైతులకు ఇలాంటి వైద్య శిబిరాన్ని ఉపయోగిచుకోవాలనీ తేలిపారు. ఈ కార్యక్రమము లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీమతి అంతడ్పుల పుష్పలత, ఉపద్యక్చులు ఎత్తడి నారాయణ రెడ్డి, ముత్యంపేట పశువైద్యాధికారి డాక్టర్ జి. అశోక్, కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ సురేష్, డాక్టర్ డి.వెంకటేష్, డాక్టర్ జె.వెంకటేష్ మరియు కళాశాల విద్యార్థులు పశువైద్య సిబ్బంది ఇక్బల్, రవీందర్,రవి, సాయన్న, గ్రామస్తులు మరియు పాడిరైతులు పాల్గొన్నారు.%ణతీ%.అచ్చే శ్రీనివాస్.త్రైసిన్ సిబ్బంది పాల్గొన్నారు.


## ఉగాది పురస్కారానికి ఎంపికైన డా. చిటికెన



సిరిసిల్ల టౌన్ మార్చు 20 (తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ సాహితీవేత్త ఐ.బి.ఆర్.ఎఫ్ సభ్యులు డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పురస్కారానికి ఎంపికయ్యారు. తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ పాలమూరు, ప్రమీల శక్తిపీఠం హైదరాబాద్ ల సంయుక్త ఆధ్వర్యంలో ఉగాది అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కారాలను వివిధ రంగాలలో విశిష్ట సేవలు అందించిన వారికి ప్రధానం చేయనున్నట్లు సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ తెలిపారు. దీనిలో భాగంగా ఈనెల 23వ తేదీ ఆదివారం మహబూబ్ నగర్ భారత స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా సంఘ భవనంలో సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమంలో ఉగాది పురస్కారాన్ని డాక్టర్ చిటికెన కిరణ్ కుమార్ అందుకోనున్నారు. ప్రముఖ రచయిత్రి అవధాని చుక్కయపల్లి శ్రీదేవి అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు ఆచార్య మసన చెన్నప్ప, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలా చారి వంటి ప్రముఖుల చేతుల మీదుగా పురస్కారాలను ప్రదానం చేయనున్నారు. సమన్వయంగా సంస్థ అధ్యక్ష కార్యనిర్వాహకవర్గం రావూరి వనజ, జి శాంతారెడ్డి మేకల అనురాధ, మంత్ర సక్కుబాయి లు వ్యవహరించనున్నారు.

## టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్...

**- యుఫ్ టీవీ సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి..**



తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 20.వీణవంక మండల పరిధిలోని 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు మార్చి 21 నుండి 04 ఏప్రిల్ వరకు మీకు బోర్డ్ ఎగ్జామ్స్ నిర్వహించడం జరుగుతున్నాయని, యుఫ్ టి వి సీఈవో పాడి ఉదయ నందన్ రెడ్డి మాట్లాడుతూ..10 వ తరగతి పరీక్షల గురించి ఆందోళన చెందకండి, మీ జీవితంలో ఇలాంటి ఎన్నో బోర్డు పరీక్షలు వస్తాయి మీరు హాజరవుతారు కావున ఒత్తిడిని విద్యార్థులు అడగమించాలి. విద్యార్థులు మీరు సంవత్సరం పాటు ఎదురుచూస్తున్న పరీక్షలు వచ్చేసాయి ఇదంతా సంతోషంగా జరుపుకునే పండుగ లాంటిది అని మీరు భావించాలి. ఈ పరీక్షల్లో గొప్ప మార్కులు సాధించాలి. ఇది మీ పరీక్షల సమయాన్ని సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఆత్మవిశ్వాసం పెంచుకోండి వ్యూహాత్మక ప్రణాళికను అనుసరించి పేపర్ యొక్క ప్రజెంటేషన్ ఇవ్వండి. మీ పరీక్ష పేపర్ కఠినంగా వచ్చినప్పుడు భయపడి ఒత్తిడికి లోనైతే విలువైన సమయాన్ని కోల్పోయే పొరపాటు చేయకండి. ప్రశ్నాపత్రం చదివాక, బాగా వచ్చిన ప్రశ్నలకు సమాధానాలు, చక్కని హ్యాండ్ రైటింగ్ తో రాయండి. ముందు రాసిన సమాధానాలు బట్టి దిద్దేవారు మీ తెలివితేటలు అంచనా వేస్తారు. కావున మీకు మొదటగా మీకు వచ్చిన ప్రశ్నలకు సమాధానం రాయండి.అది పరీక్షల్లో ముఖ్యంగా ప్రశ్న చదువుతున్నప్పుడు ప్రశాంతంగా ఉండండి టెన్షన్ తో చదవకూడదు ఆ సమయంలో టెన్షన్ వస్తే కన్ఫ్యూషన్ రావచ్చు, దాని వలన పరిశీలన అవగాహన మారుతుంది అందుకే టెన్షన్ రాకుండా చూసుకోండి. మీలోని భయం అంతా అర్థం లేనిది ఈ భయం పోవాలంటే ఆత్మవిశ్వాసం అవసరం నేను పరీక్షలు బాగా రాయగలుగుతాను తప్పకుండా నేను అనుకున్న ర్యాంకు నాకు వచ్చి తీరుతుంది. దానికి కావలసిన ధైర్యం నాకుంది అనే పదేపదే మీకు మీరే సెల్ఫ్ హిప్నాటిజం చేసుకోవాలి. విలువైన సమయాన్ని సమర్థవంతంగా ఎలా పరీక్ష సమయంలో ఎలా రాయడానికి ఉపయోగించుకోవాలి. తెలుసుకొని మీకు మీరే ప్రేరణ పొందండి. పరీక్షల్లో మంచి ఫలితాలు పొందండి. భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో పై చదువులు కోసం వెళ్లడానికి మంచి అవకాశం ఉంటుందన్నారు.

## తైక్వాండో పోటీల్లో బ్లూబెల్స్ విద్యార్థుల ప్రతిభ



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 20: కరీంనగర్ హనుమాన్ నగర్ బ్లూబెల్స్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు హైదరాబాద్ లో జరిగిన తైక్వాండో పోటీల్లో విశేష ప్రతిభ కనబరిచి విజేతలుగా నిలిచారు. కోట్ల విజయభాస్కర్ రెడ్డి ఇండోర్ స్టేడియం, (యూసఫ్ గూడ) హైదరాబాద్ లో తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 13వ ఓపెన్ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో క్యోరుగి, పూంసే విభాగంలో పోటీలు నిర్వహించగా సబ్ జూనియర్ విభాగంలో పి. సాయి వినీల్ (8వ తరగతి)బంగారు, వెండి పథకాలు, ఎం. అన్విత (8వ తరగతి) కాంస్య పథకాలు సాధించగా, క్యాడేట్ విభాగంలో ఎం. రిశాంత్ (7వ తరగతి )బంగారు, వెండి పథకాలు కే. హారిక (7వ తరగతి) రెండు కాంస్య పథకాలు, కే. తన్విత రెడ్డి (4వ తరగతి) ఒక కాంస్య పథకం సాధించి విజేతలుగా నిలిచారనితైక్వాండో కోచ్ బుర్ర ప్రవీణ్ కుమార్ తెలిపారు. అలాగే విజేతలను తెలంగాణ తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ గారు మరియు పాఠశాల ప్రిన్సిపల్ జంగ సునీత మనోహర్ రెడ్డి అభినందించి ఇటువంటి పథకాలు ఇంకా సాధించి ఉన్నత స్థాయిలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తైక్వాండో కోచ్ లు మానస, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

# బెజ్జంకి మండలానికి రూ.2 కోట్లు మంజూరు

**- ఎమ్మెల్యే కవ్వంపల్లి**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 20:మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఎంజీఎన్ఆర్ఈజీఎస్) కింద బెజ్జంకి మండలంలో సీసీరోడ్లు, డ్రైనేజీల నిర్మాణం కోసం సిద్దపేట జిల్లా నుంచి 2 కోట్ల రూపాయలు మంజూరైనట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. బెజ్జంకికి రూ. 30 లక్షలు, దాచారానికి రూ.30 లక్షలు, గుండారానికి రూ.20 లక్షలు, కల్లెపల్లికి రూ.20 లక్షలు, లక్ష్మీపూర్ కు రూ.20 లక్షలు, రేగులపల్లికి 10 లక్షలు, తోటపల్లికి రూ.0 లక్షలు, వీరాపూర్ కు 10 లక్షలు, దేవక్కపల్లికి 10 లక్షలు, బేగంపేటకు రూ.20లక్షలు, వడ్లూర్ కు 20 లక్షలు మంజూరైనట్టు ఎమ్మెల్యే వివరించారు.తిమ్మాపూర్ మండలానికి రూ 48.15 లక్షల జడ్పీ నిధులు తిమ్మాపూర్ మండలానికి జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుంచి 48.16 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. మంజూరయ్యాయి. ఈ మేరకు పరిపాలన అనుమతులు లభించినట్టు మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు. మండలంలోని రేణికుంట గ్రామంలో ఓపెన్ బావికి 6 లక్షలు, తిమ్మాపూర్ ఎస్సీ కాలనీలో గల బావిలోడ్రిల్లింగ్, పంప్ సెట్ కు లక్షా 15వేలు, మహాత్మానగర్ లో గల జ్యోతీబా ఫూల్ ఆశ్రమ పాఠశాల, కళాశాలలో మంచినీటి కల్పనకు కూ.5 లక్షలు, సాహెబ్ పల్లిలో ఓపెన్ బావిని హెడ్ సర్వీస్ రిజర్వాయర్ (ఓహెచ్ఎస్ఆర్) గా మార్చేందుకు రూ.5 లక్షలు, ఇందిరానగర్ లో అలువాల రాజమల్లవ్వ ఇంటి నుంచి అల్తాఫ్ ఇంటి వరకు పైపు లైన్, పంపుసెట్ల కు రూ.2 లక్షలు, మంచినీటి సరఫరా పథకం పెంపుదల కోసం జూగుండ్లకు లక్ష రూపాయలు, మహాత్మానగర్ కు రూ.3లక్షలు, బోరు వేసి పంపు సెట్ల బిగింపునకు మక్తపల్లికి రూ.2 లక్షలు, నల్లగొండకు లక్షా 20 వేలు, నల్లగొండలోని గంగిరెద్దురోళ్ల కాలనీలో లక్షా 50వేలు, నర్సింగపూర్ లో పంపుసెట్ కోసం రూ.80వేలు, నేదునూరులోపాత ఎస్సీ కాలనీ నుంచి ఓహెచ్ఎస్ఆర్ వరకు పైపు లైన్ నిర్మాణానికి రూ.4 లక్షలు, కొత్తగా బోరు వేసి పంపు సెట్ బిగింపు కోసం రూ.లక్షా 25 వేలు, నుస్తులాపూర్ లో మజీద్ రాజయ్య ఇంటి నుంచి అలువాల మల్లయ్య ఇంటి వరకు పైపు లైన్ వేయడానికి రూ.2 లక్షలు, అలాగే ఒడ్నాల లక్ష్మిపతి ఇంటి నుండి నోముల అంజయ్య ఇంటి వరకు పైపు లైన్ కు మరో లక్షా 50 వేలు, పోచమ్మగుడి నుంచి నర్సరీ వరకు పైపు లైన్ నిర్మాణానికి లక్ష రూపాయలు, రాంహనుమాన్ నగర్ లో బోర్ బావి తోపాటు పైప్ లైన్ వేసేందుకు రూ.లక్షా 70వేలు, రేణికుంట లో పైపు హౌజ్ నుంచి పండుగ రాజయ్య ఇంటి వరకు పైప్ లైన్ వేయడానికి లక్షా 50వేలు, తిమ్మాపూర్ లో పంపుసెట్, పైపు లైన్ కోసం లక్షా 60 వేలు, వచ్చునూరులో పంపుసెట్, పైపు లైన్ కోసం లక్షా 60వేలు మంజూరయ్యాయి.

# పశువుల వార సంత అంగడి వేలంపాట

**- జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్.**



హుజురాబాద్ మార్చి 20 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ అధ్యక్షతన పశువుల వారం అంగడి మరియు తై-బజార్ ఫీజులు వసూలు చేసుకొనుటకు బహిరంగ వేలమును నిర్వహించబడింది. ఇట్టి వేలములో ఎవరూ వేలము పాట పాడనందున తిరిగి తేది: 25-03-2025 మంగళవారం రోజున ఉదయం 11.30ని|| లకు వేలము నిర్వహించబడును,కావున ఆసక్తి కలిగిన వారు, వేలములో పాల్గొనదలచిన వారు, జమ్మికుంట పురపాలక సంఘం- కమిషనర్ పేరున ఏదైనా జాతీయ బ్యాంకు నుండి రూ|| 2,00,000/- ల డిపాజిట్ డి.డి. రూపకముగా తేది: 24-03-2025 రోజున సా|| 4.00 గం||ల లోగా కార్యాలయములోని పౌర సేవా కేంద్రములో సమర్పించగలరు. అదే విధముగా రూ|| 20,00,000/-ల సాల్వేన్సి సర్టిఫికేట్ మరియు నో-డ్యూ సర్టిఫికేట్లు డి.డి.తో పాటుగా జతపర్చగలని - జమ్మికుంట, పురపాలక సంఘం కమిషనర్ ఎండి ఆయాజ్ తెలియజేశారు.

# బిజెపి ఆధ్వర్యంలో ఒక దేశం ఒక ఎన్నిక అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది





కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 20 భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల్ కార్యాలయంలో ఒకే దేశం, ఒకే ఎన్నిక అనే అంశం పైన మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఇంచార్జ్ గా నియోజకవర్గ కన్వీనర్ శ్రీ మార్త సత్తయ్య పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు దేశంలో ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం ద్వారా నిర్వాహన వ్యయం తగ్గడం పరిపాలన సామర్థ్యం పెరగడం, ఓటర్ అలసట తగ్గి, మెరుగైన ప్రజాస్వామ్యం ఏర్పడుతుంది వివరించడం జరిగింది ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి, మాజీ మండల్ అధ్యక్షులు కంటే సత్యనారాయణ, సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర్ రావ్, బద్రి సత్యం ఈ కార్యక్రమ కో-కన్వీనర్లు కాసోజీ ప్రతాప్, మామిడిపెల్లి ప్రవీణ్, కథలాపూర్ మహేష్,నరెడ్ల రవి, సునీల్,మహేష్,వీరేందేర్, శ్రీహరి,శ్రీకర్,గంగామల్లయ్య, పాలెపు నరేష్, శివ,రాజేష్,గంగారెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాటు పూర్తి..



వేములవాడ,మార్చి,20, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణంలో రేపటి నుంచి ఆరు పరీక్ష కేంద్రాలలో పదవ తరగతి పరీక్షలుజిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల వేములవాడ హంసిని హై స్కూల్ వేములవాడ గౌతం మోడల్ స్కూల్ వేములవాడ కిడ్స్ కాన్వెంట్ హై స్కూల్, వేములవాడ శ్రీ చైతన్య పబ్లిక్ స్కూల్ వేములవాడ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వేములవాడ.రేపటినుండి వేములవాడ పట్టణంలో కేంద్రంలోని ఆరు పరీక్షా కేంద్రాలలో జరగనున్న పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని మండల విద్యాధికారి భూక్య బన్నాజి తెలిపారు. మొత్తం మండల కేంద్రాల్లో ఆరు పరీక్షా కేంద్రాలలో 1243 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారని ఇట్టి పరీక్షలు ఈనెల 21 తేదీ నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఉదయం 9:30 నుండి 12.30 జరుగునని తెలిపారు పరీక్ష జరుగు ఆరు పరీక్ష కేంద్రాలను మండల విద్యాధికారి తనిఖీ చేసి పరీక్ష కేంద్రాల వద్ద మంచినీటి సౌకర్యం వైద్య సౌకర్యం అందుబాటులో ఉంటాయని, అలాగే విద్యార్థినీ విద్యార్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలని హాల్ టికెట్ ,బ్లూ మరియు బ్లాక్ పెన్ ,లాంగ్ స్కేల్ తమ వెంట తెచ్చుకోవాలని, విద్యార్థులు పరీక్ష కేంద్రంలో నిర్ణీత సమయం 9.30 నిమిషాలు తర్వాత ఐదు నిమిషాలు అనగా9.35 నిమిషాల వరకు వరకు పరీక్ష కేంద్రం లోకి అనుమతి ఇస్తారని అనగా 5 నిమిషాలు గ్రేస్ పీరియడ్ ఉంటుందని , ఆ తరువాత ఎట్టి పరిస్థితుల్లో విద్యార్థిని విద్యార్థులను పరీక్షా కేంద్ర%శీ% లోపలకు అనుమతించరని మండల విద్యాధికారి బన్నాజీ తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షలు రాయాలని మండల విద్యాధికారి భూక్యా బన్నజీ తెలిపారు. జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల పరీక్షా కేంద్రాలలో చీఫ్ సూపర్డెంట్ బుర సదానందం, డిపార్ట్మెంటల్ ఆఫీసర్ లక్ష్మణ్ ,పట్టణ సిఆర్పి ఆకుల శ్రీనివాస్ లతో పరీక్ష ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు.

# గంభీరావుపేట నూతన తహసిల్దార్ మారుతి రెడ్డిని కలిసిన కాంగ్రెస్ శ్రేణులు



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 20 రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపేట మండల నూతన తాహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన మారుతీ రెడ్డిని గురువారం రోజున గంభీరావుపేట మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శాలువాతో సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య, బంగ్లా రాజుగౌడ్, పార్టీ సోషల్ మీడియా శంకర్, సీనియర్ నాయకులు ,జంగం రాజులు, మండల యువ నాయకుడు ,దేశెట్టి రాజశేఖర్, లక్కం నాంపల్లి, తదితరులు ఉన్నారు

# విద్యా వ్యవస్థ నీ నిర్వీర్యం చేస్తూ, బడుగు బలహీనవర్గాలను బాధించే బడ్జెట్

**- బిఆర్ స్ వి మండల అధ్యక్షుడు అవారి చందు**



గొల్లపల్లి మార్చి 20(తెలంగాణ పత్రిక) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ రాష్ట్రం లోని బడుగు బలహీనవర్గాలను మోసం చేసే విధంగా ఉంది అని %దీ=ూ౦% మండల అధ్యక్షుడు అవారి చందు విమర్శించారు.ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే విధంగా బడ్జెట్ లో కేవలం 7% మాత్రమే కేటాయించడం ప్రభుత్వానికి విద్య వ్యవస్థ పట్ల ఉన్న చిత్త శుద్ధి తెలుస్తుందన్నారు. అలాగే మహాలక్ష్మి ద్వారా మహిళలకు 2500 రూ. ఆడబిడ్డ పెళ్లికి తులం బంగారం,చేయూత ద్వారా వృద్దులకు,వితంతులకు, బీ డి కార్మికులకు 2వేల నుండి 4 వేలు పెంపుపై విద్యార్థినులకు ఉచిత స్కూటీలు,నిరుద్యోగ భృతి 4 వేలు,ఈ బడ్జెట్ లో ఊసే లేదని విమర్శించారు.కాంగ్రెస్ అంటేనే రైతులను దగా చేసే ప్రభుత్వమని మరోసారి నిరూపించుకుంది. సగం కూడా పూర్తి కాని రైతు రుణమాఫీ.. మాఫీ పూర్తయిందని బడ్జెట్ లో చదివి అన్నం పెట్టే రైతు నోట్లో మట్టి కొట్టింది ఈ బడ్జెట్.వ్యవసాయ రైతు కూలీలు ఈ రాష్ట్రంలో సుమారు కోటి మంది ఉంటే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం 12000 కోట్లు కేటాయించాలి కానీ 600 కోట్లతో సరిపుచ్చి రైతు కూలీలను మోసం చేశారు. దళిత బంధు పేరు మార్చి అంబేద్కర్ అభయ హస్తం ద్వారా 12లక్షలు ఇస్తాము అని హామీ ఇచ్చి బడ్జెట్ తో దళితులను మరో సారి దగా చేశారన్నారు.ఈ బడ్జెట్ లో కౌలు రైతుకు భరోసా ప్రస్తావన లేదు. ఎగ్గొట్టిన రైతు భరోసా ఊసేలేదు.ఇది పూర్తిగా లోప భూయిష్టమైన బడ్జెట్..ఇది కాంగ్రెస్ మార్క్ మోసపూరిత బడ్జెట్. ఏ రంగం చూస్కున్నా సరైన కేటాయింపులు లేవు..ఆదాయం ఎలా సమకూర్చుకుంటారు..రెవెన్యూ లోటు ఎంత స్పష్టంగా చెప్పలేక పోయారాన్నారు.మొత్తానికి తెలంగాణ బడ్జెట్ జూట బడ్జెట్ అని మరోసారి నిరూపితం అయిందన్నారు.అంకెల గారడీ తప్ప ఆచరణ సాధ్యం కానీ విధంగా ఉందన్నారు.

# ఆరోగ్య ఉప కేంద్రాలలో క్షయ వ్యాధిపై సిబ్బందికి అవగాహన



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 20 రాష్ట్రంలో టిబి వ్యాధిని పూర్తిగా నిర్మూలన టీబీ రహిత జిల్లాగా రాజన్న సిరిసిల్ల ను మార్చడమే తెలంగాణ రాష్ట్రం ప్రభుత్వ లక్ష్యం అని టిబి అలర్ట్ ఇండియా ఆర్గనైజేషన్ ప్రోగ్రామ్ జిల్లా అధికారి దండుబోయిన శ్రీనివాస్ అన్నారు గురువారం రోజున గంభీరావుపేట మండలంలోని ఆరోగ్య ఉపకేంద్రంలు అయిన, గంభీరావుపేట ఒకటి మరియు రెండు ముస్తఫానగర్, లింగన్నపేట, నర్మాల, కొత్తపల్లి, ముచర్ల సబ్ సెంటర్ లలో టీబీ నివారణ పై ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అధిక సంఖ్యలో కేసులు మన ఇండియాలోనే నమోదు అవుతున్నాయని దీని ద్వారా మరణాల సంఖ్య కూడా అధికంగా వున్నయాని, టీబీ అనే మహమ్మారని ప్రజల నుంచి దూరం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలో ఐదు జిల్లాలను ఎంపిక చేసిందని అందులో సిరిసిల్ల జిల్లా కుడా ఒకటని అన్నారు. అయితే టీబీ బారిన పడి ఆ వ్యాధిని జయించిన వారిని టీబీ చాంపియన్ గా గుర్తించి వారికి శిక్షణ నిర్వహించి వారి ద్వారా వ్యాధి నివారణకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి ఎం ఓ మరియు సిహెచ్ఓ రమేష్, టీబీ సూపర్వైజర్ మహిపాల్ (ఎస్ టిఎస్) నోడల్ సూపర్వైజర్ అమరావతి, %మీూ్ూం%, ఎంఎల్ హెచ్ పిఎస్ ఏఎన్ఎం లు ఆశ వర్కర్లు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# హెూంగార్డు కుటుంబానికి ఆర్థిక సహాయం



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 20:కరీంనగర్ నగరంలోని 14వ డివిజన్ లో నివాసముంటున్న హెూంగార్డ్ మొగిలి అంజయ్య ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకుని మృతి చెందగా అతని కుటుంబానికి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అజిమ్ 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.గురువారం హెూంగార్డు మొగిలి అంజయ్య ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక ఇబ్బందులతో హెూంగార్డు అంజయ్య మృతి చెందడం బాధాకరమన్నారు. హెూంగార్డు కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందన్నారు .ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యలు చేసుకోవడం వలన కుటుంబ సభ్యులను మరింత ఇబ్బందుల్లో పడవేయడమేనని మనోధైర్యం కోల్పోకుండా పరిస్థితులను అధిగమించాలని అన్నారు. అజీమ్ తో పాటు జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, సిటీ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ జాఫర్, రూరల్ మండలం కొత్తపల్లి వైస్ ప్రెసిడెంట్ ఉల్లందుల అనిల్, నాగరాజు, ప్రశాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# తస్మాత్ జాగర్త!! వచ్చేసింది ఎండాకాలం





**- ఆర్జి -1జిఎం. లలిత్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య, ఆరోగ్య అవగాహన సదస్సు.**

**- ప్రముఖ డాక్టర్స్ చే వడదెబ్బ నివారణ పై అవగాహన కార్యక్రమం.**

గోదావరిఖని:మార్చి 20( తెలంగాణ పత్రిక ప్రతినిధి) ఆర్జీ -వన్ జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ఆదేశాల మేరకు సింగరేణి వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ సీఎంవో డాక్టర్ ఆర్.కిరణ్ రాజ్ చే రాబోవు వేసవికాలంలో తీసుకోవలసిన ఆరోగ్య సంరక్షణ, వడదెబ్బ నివారణ చర్యలు గురించి అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆర్ జీవన్ ఏరియా మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ కె.పద్మ గోదావరిఖని టూ ఇంక్లైన్ టూ ఇంక్లైన్ గనిలో పనిచేస్తున్న ఉద్యోగులందరికీ ఆరోగ్య సంరక్షణ అంశం వివరిస్తూ వేసవికాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, వడదెబ్బ లక్షణాలు,వడదెబ్బకు తీసుకోవలసిన జాగ్రత్తలు,నివారణ చర్యలు గురించి క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో గని మేనేజర్ ఎస్.కె అల్లావుద్దీన్ సేఫ్టీ ఆఫీసర్ డి వెంకటేశ్వర్లు సెక్షన్ ఇన్చార్జి టి శంకర్ ఫిట్ సెక్రటరీ వెంకటయ్య ఎగ్జిక్యూటివ్స్ సూపర్వైజర్స్ అన్ని యూనియన్ నాయకులు ఉద్యోగులు అధిక మొత్తంలో పాల్గొన్నారు.

# ఉపాధిహామీ పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించాలి

**- బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్**




కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 20:ఉపాధిహామీ కూలీలు పని చేస్తున్న పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు కల్పించి కూలీలకు రక్షణ కల్పించాలని బి కె యం యు రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ కోరారు గురువారం రోజున బి కె యం యు ఆధ్వర్యంలో ఉపాధిహామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని కోరుతూ డి ఆర్ డి వో శ్రీధర్ కి వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల్లో పని చేస్తున్న మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు, మౌళిక వసతులు లేక తీవ్ర ఎండ ప్రభావంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పని ప్రదేశాల్లో మంచినీటి సౌకర్యం, నీడ సౌకర్యం ఏర్పాటు చేయాలని,మెడికల్ కిట్లు అందుబాటులో ఉంచాలని,వో ఆర్ ఎస్ ప్యాకెట్లు పంపిణి చేయాలని, దూర ప్రదేశాలకు వెళ్లే కూలీలకు రవాణా సౌకర్యం కల్పించాలని అన్నారు.గ్రామ సభలో గుర్తించిన పని ప్రదేశాలు కూలీలకు అనువుగా లేక పోవడం వల్ల మేటి పెట్టిన కోలుతలకు అనుగుణగా పని చేయలేక పోతున్నారని, గడ్డ పారలతో తవ్విన మట్టి రావడం లేదని దీనివల్ల రోజుకు 100 రూపాయలు కూలీ పడడం లేదని అన్నారు.కూలీలకు గడ్డపార, పార పదును చేయించడానికి డబ్బులు చెల్లించాలని, అధికారుల పర్యవేక్షణ ఎల్లవేళలా ఉండాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలీ రెట్లను 600 రూపాయలకు పెంచాలని, 200 రోజులు కూలీలకు పని కల్పించాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు బోయిని అశోక్ జిల్లా ఉపాధ్యక్షులు ఎగుర్ల మల్లేశం నాయకులు నల్లగొండ శ్రీనివాస్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈ వ్యక్తి తెలిసినవారు వేములవాడ పోలీసులకు సమాచారం అందించాలి...

వేములవాడ,మార్చి,20, తెలంగాణ పత్రిక. వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధి అగ్రహారం గ్రామ శివారులో 25 నుంచి 30 సంవత్సరాల మధ్య వయస్సు గల మగ వ్యక్తి చనిపోయి ఉన్నాడు. మృతుడు డార్క్ బ్లూ కలర్ నిక్కర్ ధరించి, కొద్దిగా బట్టగుండు కలిగి , అందాజు ఐదు ఫీట్ల ఎత్తు కలిగి ఉంటాడు, కుడి చేతికి కడియం కలిగి ఉన్నాడు. ఎవరైనా గుర్తుపట్టినచో స్థానిక వేములవాడ పోలీస్ స్టేషన్ లో గాని లేదా 100 కి కాల్ చేసి తెలుపగలరు. అని వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ ప్రకటనలో తెలిపారు.



# అన్నదాత కళ్ళల్లో కన్నీళ్లు...





**- బావుల్లో, బోర్లలో చుక్కనీరు లేక ఎండిపోతున్న పొలాలు**
**-ఆందోళన పడుతున్న రైతన్నలు**
**- అడుగంటిపోయిన భూగర్భజలాలు**

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 20)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల బూరుగుపల్లి గ్రామంలో పంటలు ఎండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు ఆరుగాలం కష్టపడి పంట పండించిన పంట చేతికి వచ్చే సమయానికి పొలాలకు నీళ్ళు లేక రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. రైతులు వరి పొలాలు పండించుటకు నీళ్ల కోసం బావులు, బోర్లపై ఆధారపడి వ్యవసాయ%శీ% సాగు చేస్తున్న రైతులు నట్టేట్లో మునిగిపోయే పరిస్థితులు దాపురించాయి. వర్షాల సమయంలో వర్షాలు సరిగా పడక చెరువులో నీళ్లు లేక ఎండలు ఎక్కువ కావడంతో బావుల్లో, బోర్లలో నీళ్లు అడుగంటిపోయి భూగర్భ జలాలు అడుగునపడి పోయాయి. సాగు చేసిన పంటలకు నీళ్లు సరిపోక అన్నదాతలు అవస్థలు పడుతూ కన్నీరుమున్నీరు అవుతున్నారు.సాగు చేసిన పంట పొలాలను కాపాడుకోవడానికి రైతులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. మొన్నటి వరకు తడగొండ గ్రామంలో పొలాలు ఎండిపోతున్నాయని రైతులు ఆందోళన చెందడంతో పొలాలు ఏ%శీ%డిపోకుండా అనంతపల్లి చెరువు నుండి తడగొండ, కోరేం చెరువులకు నీళ్లు వదిలారు. పక్కనే ఉన్న బూరుగుపల్లి గ్రామంలోని చెరువులోని నీళ్ళు ఎండిపోవడంతో బావులు బోర్ల లలో చుక్క నీరు లేక ఇక్కడి రైతులు పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చెందుతున్నారు. పంటలు ఎండిపోకుండా ఉండేందుకు రైతులు నీళ్ల కోసం బావు లను తవ్వడం సైడ్ బోర్లు వేయడం పూడికలు తీయడం కొత్త బోర్లు వేయడం చేస్తూ అప్పుల పాలు అయ్యే పరిస్థితి వచ్చిందని వాపోతున్నారు. పంటలు ఎండిపోకుండా ఉండేందుకు అనంతపల్లి చెరువు నుండి బూరుగుపల్లి లింగదేవి కుంట లో నీళ్లు నింపడానికి మొదలుపెట్టిన కాలువ సగం లోని ఆగిపోవడంతో బూరుగుపల్లి లింగదేవి కుంట చెరువులోకి నీళ్లు రావడానికి ఇబ్బందిగా మారింది. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చొరవ తీసుకొని ఈ కాలువను పూర్తి చేపించి అనంతపల్లి, కోరేం చెరువుల నుండి బూరుగుపల్లి, లింగదేవి కుంట చెరువును నీళ్లతో నింపేలా చేసి పంటలను ఎండిపోకుండా కాపాడాలని బూరుగుపల్లి రైతులు వేడుకుంటున్నారు.రైతులు, గొడుగు మల్లేశం,గుంటి లచ్చయ్య, ఎద్దు దేవయ్య, కొలుపుల శ్రీనివాస్,పెరుక లక్ష్మారెడ్డి, పెరుక సత్తయ్య, మైలారం మహేష్, చంద్రయ్య, రవి, రాజు,లచ్చయ్య, మల్లేశం ,ఉన్నారు.

# గిరిజన శాఖ రుణాలను ఎత్తివేసే కుట్రా మానుకోవాలి

**- భూక్యా తిరుపతి నాయక్మాజీ వైస్ ఎంపీపీ కొత్తపల్లి**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 20:రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పథకానికి రాష్ట్ర ప్రభుత్వం హడావుడిగా ప్రారంభించిది కానీ గత రాష్ట్ర ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ లో లక్షల మంది రుణాలు కావాలని దరఖాస్తు చేసుకున్నారు 2019 -20 ఆర్థిక సంవత్సరంలో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి ఒక్క కార్పొరేషన్ నుండి అర్హుల లిస్టును ప్రకటించాయి. గిరిజన కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ 30వేల మంది లబ్ధిదారుల ను గుర్తించి శాంక్షన్ లిస్టు తో పాటు 219 కోట్లు రూపాయలను చెక్కు రెడీ చేసి క్లియరెన్స్ కోసం ఆర్థిక శాఖకు పంపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన వెంటనే ఇస్తామన్న హామీ ఇవ్వడం తో లబ్ధిదారులు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నారు ట్రై కార్ తో పాటు ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ల సైతం ఎంతో మందిలబ్ధిదారులు త్రివ ఆందోళన చెందుతున్నారు వీరందరూ రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాల కొరకు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవడానికి త్రీవ ఆటంకాలు ఎదురయ్యే ప్రమాదం ఉంది. ఎందుకంటే రుణం తీసుకోకపోయినా శాంక్షన్ అయినట్టు ఒకసారి ఆన్ లైన్ దరఖాస్తులు ఎక్కిన తర్వాత తిరిగి ఆన్ లైన్ లో దరఖాస్తు తీసుకోదు రిజెక్ట్ అవుతుంది. దీనితో లక్షలమంది యువత రాజీవ్ యువ వికాసం పథకంలో రుణాలు పొందకుండా అనర్హులు గా మారే అవకాశం ఉంది. ఐదు లక్షల మంది యువతకు రుణాలు ఇవ్వడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పేరుతో నూతన పథకాన్ని ప్రారంభించి మార్చి 17 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు ఆన్ లైన్ దరఖాస్తు చేసుకోవాలని హడావుడి ప్రారంభించింది దీనికి 6000 కోట్లతో బడ్జెట్ కేటాయిస్తున్నట్టు తెలిపింది గత అనేక సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ లో అమలు అవుతున్న విధి విధానాలను రాజీవ్ యువ వికాసం చేర్చలని,గతంలో యూనిట్ కాస్ట్ పది లక్షల వరకు రుణం పొందే అవకాశం ఉండగా. ఈ పథకంలో నాలుగు లక్షల వరకే రుణ సౌకర్య కల్పించడం అన్యాయమని . రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ కార్పొరేషన్ లో పెండింగ్ లో ఉన్న రుణాలను తక్షణమే విడుదల చేయాలి. చెక్కు రూపంలో సిద్ధంగా ఉన్న లబ్ధిదారులకు వారి ఖాతాలో డబ్బులు జమ చేయాలి రాజీవ్ యువ వికాసం ఆన్ లైన్ దరఖాస్తు స్వీకరణ గడువు మరో నెల రోజులు పొడిగించాలిడిమాండ్ చేశారు లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని ఒక ప్రకటనలో తిరుపతి నాయక్ అన్నారు.

# పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**- మండల విద్యాధికారి నిమ్మ రాజిరెడ్డి**




ముస్తాబాద్ మార్చ్ 20 (తెలంగాణ పత్రిక)ముస్తాబాద్ మండలంలో పదవ తరగతి పరీక్షలకు ముస్తాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత బాలుల బాలికల పాఠశాలలో, రెండు సెంటర్ లో పదవ తరగతి పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. మండలంలోని మొత్తం విద్యార్థులు 534 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాయనున్నట్లు ఎంఈఓ రాజిరెడ్డి తెలిపారు. మార్చి 21న ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు ఏప్రిల్ 4 వరకు పరీక్షలు జరగనున్నాయి. విద్యార్థులు 8 గంటల వరకే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని ఎంఈఓ సూచించారు. ఉదయం 9:30 గంటల నుండి 12:30 సమయం వరకు పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు వచ్చేటప్పుడు పరీక్ష ప్యాడ్స్ ,పెన్నులు ,పెన్సిల్, స్కేల్, మాత్రమే తీసుకురావాలని ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని వారు తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద బిఎన్ఎస్ఎస్ 163 కోడ్ అమల్లో ఉ ఒదన్నారు. పరీక్ష రాసే విద్యార్థుల కోసం పరీక్ష కేంద్రాల్లో మంచినీటి, నీడ, విద్యుత్, మెడికల్, తదితర ఏర్పాటు చేశామన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి 100% ఉత్తీర్ణు కావాలన్నారు.ఈ విద్యా సంవత్సరం నుంచి విద్యాశాఖ కొత్తగా పదవ తరగతి విద్యార్థులకు 24 పేజీల బుక్లెట్ తో పాటు ఓఎంఆర్ షీట్ కొత్తగా ప్రవేశపడుతున్నారని విద్యార్థులు జాగ్రత్తలు పాటించి రాయాలన్నారు. ఈ రెండు పరీక్ష కేంద్రాలకు సి ఎస్ చీఫ్ సూపర్డెంట్ లుగా రవీందర్. మురళీధర్ రావు. 29 మంది ఇన్విజిలేటర్. అలాగే సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పెన్నుల పంపిణీ

కథలాపూర్ తెలంగాణ పత్రిక మార్చి 20 జగిత్యాల జిల్లా కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలోని హై స్కూల్ లో 10 వ తరగతి విద్యార్థులకు సిరికొండ గ్రామ గౌడ యువసేన సభ్యుల తరపున ఎగ్జామ్ ప్యాడ్ లు, పెన్నులు పంపిణీ చేయడం జరిగింది... మరియు వారికి ముందస్తు శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది... వారిలో గౌడ సభ్యులచే, ఉపాధ్యాయులచే ఆత్మవిశ్వాసం కల్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు గౌడ యువసేన సభ్యులు ముంజ స్వామి ,మల్యాల రాజు, ముంజ వీరేందర్ ,మహేందర్, నాగరాజు, నవీన్, మల్యాల శ్రీకార్ ,ముంజ వెంకటేష్,



దొమ్మటి అర్జున్ , పొన్నం రాజు పాల్గొన్నారు

# నేటి నుంచి పదో తరగతి ప్రారంభం..

**- పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు..**
**- మండల విద్యాధికారి శోభారాణి..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 20.నేటి నుండి 21 నుండి ప్రారంభమయ్య పదవ తరగతి పరీక్షలను విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో రాయాలని మండల విద్యాధికారిని శోభారాణి అన్నారు.వీణవంకలో మూడు సెంటర్లు ఉన్నాయన్నారు.జడ్.పి.హెచ్.ఎస్ చల్లూరు లో 85 మంది, జడ్.పి.హెచ్.ఎస్ వీణవంకలో 123 మంది, జడ్.పి.హెచ్.ఎస్ గన్ముకులలో 103 మంది, విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు ప్రతి సెంటర్ దగ్గర 144 సెక్షన్ ఉంటుందన్నారు.ప్రతి



సెంటర్లో త్రాగునీరు విద్యుత్ సదుపాయము హెల్త్ సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

# ఎస్సీ వర్గీకరణ బిల్లు తీర్మాణం పట్ల కాంగ్రెస్ నాయకుల సంబరాలు

చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 20.తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు తెలంగాణ శాసన సభ ఏకగ్రీవ తీర్మానం చేసినందుకుగాను హర్షం వ్యక్తం చేస్తూ చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణంలోని అంబేద్కర్ విగ్రహనికి పాలాభిషేకం చేసి పూలమాల వేశారు.అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనర్సింహ, చొప్పదండి శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చిత్ర పటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం నీరజ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కడారి శంకర్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చిలుక సంజీవ్, పట్టణ అధ్యక్షులు పాలూరి ప్రసాద్, సొమిడి శ్రీనివాస్, నేరుమట్ల మల్లేశం,



తోడేటి డేవిడ్, చిలుముల స్వప్న, ఎలుగు రాజేందర్, కల్లెపెల్లి అజయ్ బాబు,గుండేటి విజయ్,కోలాపూరి శ్రీకాంత్,నల్లాల అఖిల్ మరియు మండల నాయకులు,జిల్లా నాయకులు, మాజీ చైర్మన్లు,మాజీ కౌన్సిలర్స్,మాజీ సర్పంచులు, మార్కెట్ డైరెక్టర్లు,కార్యకర్తలు అభిమానులు మహిళ సంఘాలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

# వీణవంక లో అంబరానంటిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సంబరాలు..

**- శివాలయం, వెంకటేశ్వర స్వామి ఆలయాలకు వాటర్ ప్యూరిఫైయర్ అందజేత..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 20.వీణవంక మండల కేంద్రంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ ను ఘనంగా డీజే పాటలతో ,బస్టాండ్ ఆవరణము నుండి శివాలయ టెంపుల్ వరకుబైక్ ర్యాలీతో స్వాగతించి, రెండు దేవాలయాలకు వాటర్ రిఫ్రిజిరేటర్లు , ప్రారంభించి పేదలకు దుప్పట్లు పంపిణీ చేసి పేద విద్యార్థులకు సుమారు పదిమంది పేద విద్యార్థులకు స్కాలర్షిప్ అందించడంతోపాటు పేద కుటుంబాలకు రెండు బస్తాల బియ్యం అందించి, దాదాపు 200 నుండి 300 మందికి డయాబెటిస్ ఉచిత చెకప్ చేయించడం , దీనితోపాటు మందులు కూడా ఇవ్వడం జరిగింది. వీణవంక మండలంలోని వికలాంగుల సంఘానికి 14 వేల రూపాయల ఆర్థిక సాయం కూడా చేయడం జరిగింది . ఈ సందర్భంగా వీణవంక జోన్ చైర్మన్ రామిడి శ్రీధర్ మాట్లాడుతూ.. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రెసిడెంట్ ఇరుకుల్ల రామకృష్ణ వీణవంక మండలానికి రావడం వారి ఆధ్వర్యంలో ఈ సేవా కార్యక్రమాలు చేయడం మా వీణవంక వాసవి క్లబ్, వనిత క్లబ్, జమ్మికుంట వి కె ఎస్ పి వారికి ఎంతో సంతోషంగా ఉంది . రాబోయే రోజులలో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలు వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో చేపడతామని హర్షం వ్యక్తం చేశారు. ఇదే కార్యక్రమంలో వాసవి క్లబ్, వనిత క్లబ్, నడికుడ కొత్త క్లబ్బులు



కూడా ఆవిష్కరించుకోవడం జరిగింది .ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ , రీజినల్ ఇంచార్జ్ పవిత్రం శ్రీనివాస్, గవర్నర్ ఇల్లందుల కిషోర్, రీజినల్ సెక్రటరీ నూక కృష్ణ , ఆర్ సి ఐత రమాదేవి , ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ రేణుకుంట్ల శ్రీనివాస్ , వాసవి క్లబ్ అధ్యక్షులు చిట్టిమల్ల హరిబాబు, అయిత స్వాతి, శ్రీనివాస్, రమేష్ , వీణ శ్రీ, , జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ లెంకలపల్లి శరత్ , వాసవి క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు .

## విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం నూతన అధ్యక్ష కార్యదర్శి ఎన్నిక ఏకగ్రీవం

మెట్టుపల్లి, మార్చి, 20 ( తెలంగాణ పత్రిక )ఈనెల 13వ తారీఖున సమావేశమై 19 తారీకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ ప్రక్రియ జరుగునని నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనిలో భాగంగా నిన్న విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం అధ్యక్షులుగా కొండ మురళి నామినేషన్ వేశారు. కార్యదర్శిగా ఇంద్రాల ఈశ్వర్ నామినేషన్ వేశారు. ఐదు గంటల తర్వాత ఎవరు పోటీ కి రానందున ఈరోజు సంఘ మాజీ అధ్యక్షులు సుతాహరి గజేంద్ర భీష్మ, మ్యాడపు అశోక్ ,కోడిమ్యాల వెంకటస్వామి మరియు సీనియర్ సభ్యులు గార్లు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ మనుమయ సంగం నూతన అధ్యక్షుడిగా కొండ మురళి, ప్రధాన కార్యదర్శిగా ఇంద్రాల ఈశ్వర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు తెలిపారు .ఈ సందర్భంగా ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులను సంఘ సభ్యులు అభినందించి శాలువాతో సన్మానం చేశారు. తమను ఏకగ్రీవం ఎన్నికల సహకరించిన సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు .

## వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు...





**- వాసవి క్లబ్ వారిచే వాటర్ ట్యాంక్ వితరణ.**
**- ఉచిత మధుమేహం రక్త పరీక్షలు.**
**- పేద విద్యార్థులకు బట్టల పంపిణీ.**
**- జై హనుమాన్ బ్రిక్స్ వారు సిమెంట్ గద్దె నిర్మాణం.**

హుజురాబాద్ మార్చి 20 (తెలంగాణ పత్రిక)వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సప్త వర్ణాల లో భాగంగా గురువారం రోజున పలు కార్యక్రమాలు స్థానిక గాంధీ చౌక్ దగ్గర అపోలో డయాగ్నస్టిక్ సెంటర్ లో(జడల శ్రీనివాస్) వారి సహకారంతో ఉచిత మధుమేహ వైద్య శిబిరం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసి రక్త పరీక్షలు నిర్వహించడం జరిగింది.అనంతరం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షుడు అధికారిక పర్యటన సప్త వర్ణాల లో భాగంగా జమ్మికుంట ఫ్లై ఓవర్ దగ్గర నుండి కొత్తపల్లి స్కూల్ వరకు బైక్ ర్యాలీతో వెళ్లి వాసవి క్లబ్ దాతలు స్వర్గీయ మద్ది రాజశేఖరం జ్ఞాపకార్థం వారి కుమారులు మద్ది రవికుమార్, మద్ది శివప్రసాద్ సహకారంతో 1000 లీటర్ల వాటర్ ట్యాంక్ కొత్తపల్లి లో గల జడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో ఇంటర్నేషనల్ అధ్యక్షుడు ఇరుకుల రామకృష్ణ చే వాటర్ ట్యాంక్ ప్రారంభోత్సవం చేశారు. అనంతరం అదేవిధంగా నలుగురు పేద విద్యార్థులకు బట్టల పంపిణీ చేయడం జరిగింది.జమ్మికుంట విద్యార్థుల్లో విద్యావిలువలు పెంపొందించి, మంచి పౌరులుగా దేశానికి అందించడానికి వాసవి క్లబ్ కృషి చేస్తుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన, స్టడీ మెటీరియల్స్ అందించడం మొదలగు కార్యక్రమాలు చేపట్టడంలో వాసవి క్లబ్ ముందుంటుందని వాసవి క్లబ్ జాతీయ అధ్యక్షులు ఇరుకుల్ల రామకృష్ణ అన్నారు. వాసవి క్లబ్ జాతీయ స్థాయిలో పలు కార్యక్రమాలు చేపడుతుందని వాసవి క్లబ్ గవర్నర్ శ్రీ ఇల్లందుల కిషోర్ కుమార్ తెలిపినారు.జై హనుమాన్ బ్రిక్స్ అధిపతి పొనగంటి మధు నీటి టాంక్ కొరకు సిమెంట్ గద్దె నిర్మాణానికి సహకరించినారు. పాఠశాల ఉపాధ్యాయులు వాసవిక్లబ్ నిర్వాహకులకు, వారికి కృతజ్ఞతలు తెలియజేసారు.కొత్తపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమములో వారు పాల్గొని మాట్లాడినారు.ఈ కార్యక్రమములో జమ్మికుంట వాసవి క్లబ్ అధ్యక్షులు అయితు రమేష్ , ప్రధాన కార్యదర్శి జి. వి సతీష్, కోశాధికారి రేణుకుంట రాజు, ఉపాధ్యాయులు వి.రాజేందర్, బి.ఐలయ్య, ఆర్.స్వామి, మర్రి అవినాష్ మరియు విద్యార్థినీ, విద్యార్థులు వాసవి క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## సారంగాపూర్ బి.ఆర్.ఎస్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఆఫీస్ వద్ద రైతుల ధర్నా




సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) మార్చి 20సారంగాపూర్ మండల కేంద్రంలో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు రైతులకు రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలనే అలాగే రుణ మాపి కానీ రైతులకు రుణ మాపి చేయాలని మరియు గత పంటకు సంబంధించి చాలా మంది రైతులకు 500 రూపాయల బోనస్ రాలేదు వారికీ వెంటనే డబ్బులు ఇవ్వాలని అలాగే ఎండి పోయిన పంటలను పరిశీలించి వారికీ నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే రైతుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని తహసిల్దార్ కి వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తేలు రాజు, మాజీ సింగిల్ విండో చైర్మన్ సాగి సత్యం రావు, ప్రధాన కార్యదర్శి ఆనంతుల గంగారెడ్డి. బాదినేని వెంకటేష్,నాయకులు ఎండబెట్ల ప్రసాద్, సాంబారి గంగాధర్, అత్తినేని నరేష్, భాస్కర్ నాయక్, సుమన్ నాయక్, క్రిష్ణ,మహేష్, వోడ్నాల జగన్, అంజి, కొలపాక స్వామి,మాజీ సర్పంచ్ గుర్రపు స్వామి, జలెందేర్, నోముల రాజేశ్వర్ రెడ్డి, ఏలేటి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో బీసీలను మరోసారి అన్యాయం చేసిన ప్రభుత్వం...

**- బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి**



ముస్తాబాద్ మార్చ్ 20 (తెలంగాణ పత్రిక)కాంగ్రెస్ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం చేసింది. రూ.3,04,965 కోట్ల బడ్జెట్లో 56 శాతం ఉన్న బీసీలకు 3.6 శాతం బడ్జెటా? (రూ.11,405 కోట్లు), ఇదెక్కడి సామాజిక న్యాయం.? అని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి..ఎన్నికలకు ముందు బీసీలకు ఇచ్చిన హామీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ మాటల గారడి తప్ప కాంగ్రెస్ ప్రభుత్వం చేతల్లో చూపించడం లేదని, రాష్ట్రంలో దాదాపు 56 శాతం ఉన్న బీసీలకు బడ్జెట్లో మొండిచేయి చూపించి కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు మరోసారి అన్యాయం చేస్తుందని, ఎన్నికలకు ముందు సంవత్సరానికి బీసీలకు 20వేల కోట్లు కేటాయిస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ చేతల్లోకి వచ్చేసరికి విస్మరిస్తుందని అన్నారు. మొదటిసారి బడ్జెట్ లో బీసీలకు 3 శాతం కేటాయిచి, అందులో 2 శాతం నిధులను మాత్రమే కర్చుచేసిందని ఇప్పుడు రెండోసారి బడ్జెట్ లో 11,405 కోట్లు కేటాయించి బీసీ వర్గాలను మరోసారి మోసం చేస్తుందని అన్నారు. బీసీ బిల్లును కేంద్రానికి పంపామని గొప్పలు చెప్పే సీఎం రేవంత్ రెడ్డి తమ చేతుల్లో ఉన్న బడ్జెట్ లో బీసీలకు జనాభా దామాషా ప్రకారం ఎందుకు ప్రకటించడం లేదని, ఇది బీసీలకు చేస్తున్న మోసం కాదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న అన్యాయాన్ని బీసీ మేధావులు, విద్యావంతులు, బీసీ ప్రజలు గమనిస్తున్నారని రానున్న రోజులలో ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీసీ ఉద్యమం మొదలవుతుందని అన్నారు.

## డివిజన్ ప్రజల సంక్షేమం, అభివృద్ధి ముఖ్యం

**- మాజీ కార్పొరేటర్ పెద్దెల్లి తేజస్వి ప్రకాష్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం.**
**- ఉచితంగా మందుల పంపిణి**




గోదావరిఖని: మార్చి 20 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి)ప్రజా సేవనే అంకిత భాగంగా రామగుండం నగరపాలక సంస్థ 11వ డివిజన్ మాజీ కార్పోరేటర్ పెద్దెల్లి తేజస్విని ప్రకాష్ అన్నారు. ఈ మేరకు గురువారం డివిజన్ పరిధిలో శ్రీకాంత్ డెంటల్ సహకారంతో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ కార్పోరేటర్ మాట్లాడుతూ...... గత కొన్ని సంవత్సరాల కాలంగా ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్నాం అని తెలిపారు. డివిజన్ ప్రజల సంక్షేమం, అభివృద్ధి ముఖ్యం అని తెలిపారు. ఒకటొకటిగా సమస్యలను పరిష్కరిస్తూ ఆదర్శ డివిజనుగా తీర్చిదిద్దామని అన్నారు. దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసి సమస్యలు ఉన్నవారికి ఉచితంగా మందులను సైతం పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ శిబిరంలో వైద్య సిబ్బంది మోహన్, ప్రశాంత్, రచన , అధిక సంఖ్యలో డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా కేరళ హైస్కూల్ లో గ్రాడ్యుయేషన్ ఉత్సవాలు

**- అలరించిన చిన్నారుల నృత్యాలు..**
**- ముఖ్యఅతిథిగా హాజరైన ట్రస్మా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిపట్ల తిరుపతిరెడ్డి..**

తెలంగాణ పత్రిక ప్రతినిధి, వీణవంక, మార్చి 20.వీణవంక మండల కేంద్రంలోని కేరళ హైస్కూల్ ప్రిన్సిపల్ మనోజ్ మాట్లాడుతూ...ప్రతిదానికీ వీడ్కోలు చెప్పడానికి ఒక సమయం. ఇది గతం యొక్క వెచ్చని జ్ఞాపకాలు, భవిష్యత్తు కోసం పెద్ద కలలు.నర్సరీ గ్రాడ్యుయేషన్ అనేది చిన్న పిల్లలకు ఒక ఉత్తేజకరమైన మైలురాయి, ఎందుకంటే ఇది కొత్త అవకాశాలు, ఆశలతో నిండిన భవిష్యత్తు వైపు వారి మొదటి అడుగు.ఈ రోజును ప్రత్యేకంగా , చిరస్మరణీయంగా మార్చడానికి, యువ ఉత్సాహభరితమైన అభ్యాసకులను, సెషన్‌లో వారి ప్రశంసనీయమైన పనితీరును ప్రశంసించడానికి గ్రాడ్యుయేషన్ డేను జరుపుకుంటాం .పిల్లలు శ్రావ్యమైన పాటలు పాడారు, పాదాలను తట్టే సంఖ్యలకు నృత్యం చేశారు.ఏడాది పొడవునా వారు నేర్చుకున్న కొన్ని విషయాలను ప్రదర్శించారు.నర్సరీ విద్యార్థులు గర్వంగా గ్రాడ్యుయేట్లుగా వేదికపై అలరించారు.వారి నవ్వుతున్న ముఖాలు మెరిసే చప్పట్లతో స్వాగతించబడ్డాయి. చిన్న అద్భుతాలు తమ గ్రాడ్యుయేషన్ సర్టిఫికేట్‌లను అందుకున్నప్పుడు ఇది నిజంగా సంతోషకరమైన చిరస్మరణీయమైన రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముసిపట్ల తిరుపతిరెడ్డి , హుజురాబాద్ నియోజకవర్గ ట్రస్మ అధ్యక్షుడు పుల్లూరి సంపత్ రావు , థామస్ , కేరళ స్కూల్ ప్రిన్సిపల్ మనోజ్ , తదితర పాఠశాల ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





## రాజీవ్ యువ వికాస యోజన పథకం గడువు పొడగించాలి

**- అర్హులైన వారికి నూతన రేషన్ కార్డులు త్వరగా ఇవ్వాలి.**
**- కేసరి మధుకర్ రావు 30 వార్డ్ బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు.**



హుజురాబాద్ మార్చి 20 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 17న లాంఛనంగా రాజీవ్ యువ వికాస యోజన పథకంను కాంగ్రెస్ ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించింది. ఈ పథకానికి అర్హులుగా రాష్ట్రంలోని బిసి, మైనార్టీ, ఈబిసి, అలాగే ఎలాంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందని ఎస్సీ, ఎస్టీ, ఫార్వర్డ్ క్లాసుల వారికి రాజీవ్ యువ వికాస యోజన పథకానికి అర్హతలను నిర్దేశించింది. ఇందులో రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కులం సర్టిఫికెట్, ఆధార్ కార్డ్, స్టడీ సర్టిఫికెట్లను, ఒక ఫోటోను జతపరచాలని సూచించింది.కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం రెండవ దఫా ప్రజా పాలన కార్యక్రమంలో అర్హులైన వారి నూతన రేషన్ కార్డుల లిస్టును ఎంపిక చేసిన ప్రజా పాలన కార్యక్రమంలో సంబంధిత అధికారులు ఎంపిక అయిన వారి పేర్లను చదివారు. వీరికి త్వరలో కొత్త రేషన్ కార్డులు అందిస్తామని చెప్పారు. కానీ ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎంపిక అయిన వారి కొత్త రేషన్ కార్డులను ఇవ్వలేదు. ఆ తర్వాత మళ్లీ కొత్త రేషన్ కార్డుల ఎంపిక నిరంతర ప్రక్రియని ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని ప్రభుత్వం కోరింది. దానితో కొంత మంది రెండవ దఫా ప్రజా పాలనలో కొత్త రేషన్ కార్డు ల ను దరఖాస్తు చేసుకోని వారు తిరిగి మళ్లీ వారు ఆన్ లైన్ లో కొత్త రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నారు. కానీ వారికి ఇప్పటి వరకు ఎలాంటి కొత్త రేషన్ కార్డు ప్రభుత్వం ఇవ్వలేదు. దీంతో కొత్త రేషన్ కార్డుకు అర్హత కలిగిన వారు రాజీవ్ యువ వికాస యోజన పథకానికి వారు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. ఎందుకంటే వారికి రేషన్ కార్డు లేదు కాబట్టి వారికి త్వరగా కొత్త రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చి వారికి రాజీవ్ యువజన వికాస యోజన పథకానికి అర్హులైనట్లు చేయాలని, తెలంగాణలోని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, అలాగే జిల్లా, రెవెన్యూ డివిజనల్, మండల రెవెన్యూ, అలాగే మున్సిపల్ పరిధిలోని కమిషనర్లను హుజురాబాద్ 30వ వార్డు బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కేసరి మధుకర్ రావు సంబంధిత అధికారులను కోరారు.

## ఘనంగా ఈటల జన్మదిన వేడుకలు...

**- బిజెపి నాయకులు గుర్రం పరుశురాములు.**



హుజురాబాద్ మార్చి 20 (తెలంగాణ పత్రిక)మాజీ మంత్రి హుజూరాబాద్ అభివృద్ధి ప్రదాత, ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ జన్మదినాన్ని పురస్కరించుకుని జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపల్లెలో గుర్రం పరుశురాములు ఆద్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించగా, ముఖ్య అతిథిగా కొలకాని రాజు హాజరై కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు, గుర్రం పరుశురాముల, కొలకాని రాజు మాట్లాడుతూ ఈటెల రాజేందర్ పుట్టినరోజు సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని కొత్తపల్లి లో కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు నిర్వహించినట్లు, ఆయన నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండి ప్రజలకు సేవ చేయాలని, రానున్న రోజుల్లో మంచి ఉన్నతమైన పదవులు అధిరోహించాలని దేవుడిని ప్రార్థిస్తున్నట్టు పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో గుర్రం పరుశురాములు, సట్ల సునీల్ గౌడ్, గౌస్, విజిగిరి రవిందర్, ఆవంచా వెంకటేష్, మేడిపల్లి మహేష్, కుమార్, రాసమల్ల కుమారస్వామి, కొలకాని అరవింద్, బుర్ర శ్రీనివాస్, గుర్రం కుమార్, రమేష్ , గట్టు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలి

**- ఓటరు జాబితా పై రాజకీయ పార్టీలతో సమావేశం**



సిరిసిల్ల,మార్చి20,(తెలంగాణ పత్రిక) రాష్ట్ర ఎన్నికల కమీషన్, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజన్న సిరిసిల్ల ఆదేశాల మేరకు క్రమము తేదీ. 19.03.2025 ఉదయం 11.00 ఉదయం గంటలకు రెవెన్యూడివిజనల్ ఆధికారి మరియు ఓటరు నమోదు అధికారి, 29- సిరిసిల్ల గారి కార్యాలయం నందు రాజకీయ పార్టీలతో సమావేశం నిర్వహించనైనది. ఇట్టి సమావేశములో ఈ దిగువ చూపిన పార్టీ ప్రతినిధులు హాజరు అయినారు.

**1.బీఆర్ఎస్ - గజభీంకర్ రాజన్న, మండల అధ్యక్షులు,**
**2. బీజేపీ ఎన్. శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు,**
**3. సీపీఐ (యం) - కొడం రమణ , జిల్లా కార్యదర్శి,**
**4.ఐఎన్సీ బీ. సంపత్ , టౌన్ మెంబర్,**
**5. టీడీపీ టీ. శేకర్, ఉప అధ్యక్షులు,**
**6. బీఎస్పీ - అరుకుల రమేష్ ఉప అధ్యక్షులు,**
**7. ఏఐయంఐయం - యం.ఏ. సలీం టౌన్ మెంబర్,**

సిరిసిల్లా రెవిన్యూ డివిజన్ కార్యాలయం లో అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన ఓటర్ నమోదు కార్యక్రమం గురించి నియోజకవర్గానికి చెందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు నమోదు అధికారి గారు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీమతి %=.ఎ%.రాధా బాయి గారు మాట్లాడుతూ, కొత్త ఓటర్ నమోదు కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని, 18 సంవత్సరాలు నిండిన వారు తప్పని సరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, కొత్తగా ఓటరు నమోదు చేసుకొనువారు, తప్పుల సవరణ చేసుకొనేవారు, డబుల్ ఓటర్ నమోదు సవరణ చేసుకొనేవారు, స్థల మార్పిడి చేసుకొను వారు, చనిపోయిన వారి ఓటు తొలగింపుకు సంబంధించి ఫామ్ -6, ఫామ్ -7, ఫామ్ -8 ఫారాలు ఉపయోగించాల్సి ఉంటుందని, ఆన్ లైన్ ద్వార నమోదు చేసుకోవచ్చునని ఆర్డీఓ తెలిపారు. ప్రతి ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆర్డీఓ అన్నారు. ఈ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీలతో పాటుగా ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్గిపెట్టెలో ఇమిడి చీరకు అబ్బురపడిన మిస్ వరల్డ్




సిరిసిల్ల,మార్చి20,(తెలంగాణ పత్రిక) సిరిసిల్ల నేతన్న ప్రతిభకు మిస్ వరల్డ్ క్రిస్టినా పిస్కోవా అబ్బురపడ్డారు. జిల్లా కేంద్రానికి చెందిన నేత కళాకారుడు వెల్ది హరిప్రసాద్ నేసిన అగ్గిపెట్టెలో ఇమిడే చీరను చూసి ఆశ్చర్యానికి గురయ్యారు.ఇంత చిన్న అగ్గిపెట్టెలో అమరిన చీరను నేసిన నేతన్నను అభినందించారు. వివరాల్లోకి వెళితే 2025 మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం 2024 మిస్ వరల్డ్ పోటీలలో విజేతగా నిలిచిన చెక్ రిపబ్లిక్ అందాల భామ క్రిస్టినా హైదరాబాద్ సందర్శించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రంలోని చేనేత కళాకారుల అద్భుత పనితీరును మిస్ వరల్డ్ క్రిష్టినాకు పరిచయం చేశారు. అందులో భాగంగా సిరిసిల్ల నేతన్నల ప్రతిభను ఖండాంతరాలకు వ్యాపింప చేసిన వెల్ది హరిప్రసాద్ తాను నేసిన చేనేతలను మిస్ వరల్డ్ కు చూపించారు. అద్భుత నైపుణ్యంతో నేసిన చేనేత వస్త్రాలను చూసిన మిస్ వరల్డ్ క్రిస్టినా నేతన్న పనితీరుకు మంత్రముగ్ధులయ్యారు.అగ్గిపెట్టెలో ఇమిడి చీరను ప్రత్యేకంగా తన భుజాలపై వేసుకొని ఫోటోలకు ఫోజులిచ్చారు. మిస్ వరల్డ్ సిరిసిల్ల చేనేతలను ప్రశంసించడం పట్ల నేత కళాకారుడు హరి ప్రసాద్ ఆనందం వ్యక్తం చేశారు. సిరిసిల్ల నేతన్నల కీర్తిని విశ్వవ్యాప్తం చేసే దిశగా మరిన్ని ఆవిష్కరణలను రూపొందిస్తాననిహామీమిచ్చారు.

# విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, పెన్నులు అందించిన పూర్వ విద్యార్థి



చొప్పదండి, తెలంగాణ పత్రిక, మార్చి 20.మండల పరిధిలోని గుమ్లాపూర్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు పూర్వ విద్యార్థి బిసవేణి రాజశేఖర్ పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు వివిధ వస్తువులు అందించారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందించడం పట్ల విద్యార్థులు సంతోషం వ్యక్తం చేయగా ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు రాజశేఖర్ ను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి,పూర్వ విద్యార్థి కంది అంజయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నిరుపేద ప్రజలకు ఆపద సమయంలో రాష్ట్ర ప్రభుత్వం కొండంత అండ: చిలుక ప్రభాకర్

**- హన్మాజీపేట కు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ.**



వేములవాడ రూరల్,మార్చి,20, తెలంగాణ పత్రిక. ఆపద సమయంలో నిరుపేద ప్రజలకు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కొండంత అండగా నిలుస్తుందని వేములవాడ రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ చిలుక ప్రభాకర్ అన్నారు. గురువారం స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో వేములవాడ రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. గ్రామానికి చెందిన గుంట పర్శరాం, కోడం తన్వి, సంకసాల రాములు కు మంజూరైన చెక్కులను ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఎల్ల గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మ్యాక స్రవంతి హరినందన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు కొమ్ము మహేందర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యారంగానికి నిధులు కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**- ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్**



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 20:బడ్జెట్ లో విద్యారంగాన్ని విస్మరించడాన్ని నిరసిస్తూ వెంటనే బడ్జెట్ సవరించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఏఐ ఎస్ ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కమాన్ చౌరస్తా వద్ద ప్లకార్డ్ లతో నిరసన తెలిపారు. ఈ సంధర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష,రామరావు వెంకటేష్,జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్ మాట్లాడుతూ గత బడ్జెటికి ఈ బడ్జెట్ కేవలం 0.2 శాతం నిధులు కేవలం 1816 కోట్లు మాత్రమే పెంచారని, ఈ నిధులు విద్యారంగ అభివృద్ధికి ఏ మేరకు సరిపోవనిఅన్నారు. కాంగ్రెస్ మేనిఫె స్టోలో విద్యకు 15 శాతం నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారని, కానీ రెండో బడ్జెట్ కేటాయింపులో కూడా ఆ హామీ మేరకు అయిన నిధులు కేటాయించ కపోవడం సరికాదన్నారు. బడ్జెట్ ప్రసంగంలో ఉన్నత విద్యా బలోపేతం, ప్రభుత్వ యూనివర్సిటీల అభివృద్ధి ఊసేలేదన్నారు.మంత్రి లేని విద్యాశాఖ పాలనలో లోపంతెలంగాణ రాష్ట్రం ఏర్పడి 15 నెలలు గడుస్తున్నా విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రి నియమించకపోవడం పట్ల ఏఐఎస్ఎఫ్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నామన్నారు మంత్రి లేకపోవడం వల్ల విద్యారంగంలో నిర్ణయాలు ఆలస్యమవుతున్నాయి. ఇది పాలనాపరమైన వైఫల్యాన్ని సూచిస్తోంది అని అన్నారు. వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించి, సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని ఆయన సూచించారు.బడ్జెట్ నీ సవరించి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు రామారపు వెంకటేష్, జిల్లా సహాయ కార్యదర్శి కేశబోయిన రాము యాదవ్, జిల్లా నాయకులు మచ్చ అభిలాష్ ,దాసరి అఖిల్, అక్షయ్ కుమార్, శివ, సురేష్ తదితరులు పాల్గొన్నారు

# తాను మరణించినా నేత్రాలు సజీవం...



కరీంనగర్ తెలంగాణ పత్రిక మార్చి 20: కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోరండ్ల గ్రామానికి చెందిన కిన్నెర మల్లయ్య (56) బుధవారం రాత్రి మానకొండూర్ మండలం శంషాబాద్ వద్ద జరిగిన రోడ్ ప్రమాదం లో మృతి చెందారు.కుటుంబ సభ్యుల అంగీకారం మేరకు మృతుని నేత్రాలను ఎల్ వి ప్రసాద్ కంటి ఆసుపత్రి కి దానం చేసారు.తన తండ్రి చనిపోయినా మరొకరి జీవితానికి నేత్రాలు ఉపయోగపడాలనే ఆశయం తో తన తండ్రి నేత్రాలను దానం చేసినట్లు మల్లయ్య కొడుకు అనిల్ పేర్కొన్నారు. అనిల్ చేసిన ఈ గొప్ప కార్యక్రమం అవయవ దానం స్ఫూర్తి ని కలిగిస్తుందని గ్రామస్తులు అభినందించారు.గురువారం జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో గ్రామస్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.ప్రస్తుతం అనిల్ బీజేపీ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గా వ్యవహరిస్తున్నారు.

# అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ ఆమోదం పై సంబరాలు

**- ముఖ్య అతిథిగా జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి హాజరు**
**- మండల అధ్యక్షులు బర్కుటం తిరుపతి ఆధ్వర్యంలో విజయోత్సవాలు**



గంభీరావుపేట తెలంగాణ పత్రిక మార్చి 20రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు బరుకుటం తిరుపతి ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు పెద్ద ఎత్తున హాజరై డప్పు సప్పులతో ప్రధాన రహదారి గుండా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేశారు అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేసి విజయోత్సవ ర్యాలీని ఘనంగా నిర్వహించారు ఈ విజయోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కన్వీనర్ ఎలగందుల బిక్షపతి హాజరయ్యారు అనంతరం బిక్షపతి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ మొక్కవోని దీక్ష వలె అలుపెరుగని పోరాటం చేశారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బరకటం తిరుపతి ప్రధాన కార్యదర్శి శనగరపు నరేష్ ఉపాధ్యక్షులు ఇరిగి సందీప్ మైపాల్ గుండెలు కళ్యాణ్ ఇదిగి పరుశరాములు తిరుపతి భూపతి ప్రశాంత్ ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# తుంటి కాలు ఆపరేషన్ జరిగిన మాజీ సర్పంచ్ బూర్గుల నందయ్య ను పరామర్శించిన తాజా మాజీ సర్పంచ్ ల జేఏసీ బృందం



బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి, 20)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం వెంకటరావుపల్లి గ్రామ మాజీ సర్పంచ్ తాజమాజీ సర్పంచుల జేఏసీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి బూర్గుల నందయ్య కాలు తుంటి ఆపరేషన్ జరిగిందని .ఈరోజు తన నివాసంలో కలిసి పరమాసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపెల్లి కరుణాకర్, జిల్లా నాయకులు చిందం రమేష్, గుంటి శంకర్,కొప్పుల స్వామి, జూలపల్లి అంజన్ రావు తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



వేములవాడ,మార్చి,20, తెలంగాణ పత్రిక వేములవాడ పట్టణంలో ఇటీవల మరణించిన"గుండర్పు సుధాకర్ రావు(పట్వారీ) మరియు బండి శాంత కుటుంబాలను పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, వారి వెంట మాజీ కౌన్సిలర్ నరాల శేఖర్,మహేష్,పోతు అనిల్ తదితరులు ఉన్నారు.

# నేడే పదో తరగతి పరీక్షలు...



సారంగాపూర్, మార్చి 20,(తెలంగాణ పత్రిక) ఈ నెల 21వ తేదీ (శుక్రవారం) నుంచి 04 ఏప్రిల్ 2025 వరకు పదోతరగతి పరీక్షలు నిర్వహించనున్నారు., ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపర్డెంట్ ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్ స్టేట్ లెవెల్ అబ్జర్వర్ ఫ్లయింగ్ వర్డ్ సిట్టింగ్ స్క్వేర్ లను నియమించడం జరిగిందని ఉ . 9.30 నుండి మ.12.30 వరకు పరీక్షలు జరుగుతాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు.10 వ తరగతి విద్యార్థులకు ముఖ్య సూచనలు 1. ప్రతి రోజు రాత్రి పూట 10 గంటల దాక చదవండి.2. తెల్లవారు ఝామున 4.30 లకు నిద్రలేవండి.3. మనసులో ఆందోళన లేకుండా ప్రశాంతంగా వుండండి.4. ఎట్టి పరిస్థితులలోను రాత్రి పూట నిద్రాభంగం కానివ్వకండి.5. ఉదయం 4.30ని.. లకు నిద్ర లేవగానే వీలైతే కాస్త యోగ, ధ్యానం చేయండి6. పరీక్షా కేంద్రానికి వచ్చే లోపు వీలైనంత సేపు చదవండి7. అరగంట కాల కృత్యాలకు, స్నానానికి కేటాయించండి.8. తర్వాత పుస్తకం (ముఖ్యంశాలు) తిరగెయ్యండి9. పౌష్టికాహారం లైట్ గా తీసుకోండి.10. పరీక్షకు ముందు టీచర్ చెప్పే విషయాలు చాలా ముఖ్యం వాటిని శ్రద్ధగా గ్రహించండి11. 8.50 కల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోండి. ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో ఉండండి12. పరీక్ష హాలులోకి టెన్షన్ లేకుండా వెళ్ళండి.13. ఇన్విజిలేటర్ చెప్పే సూచనలు గమనించండి.14. జవాబు పత్రం ఇవ్వగానే దానికి మార్జిన్లు కొట్టండి.15. ప్రశ్నాపత్రం క్షుణ్ణంగా చదవండి.16. బాగా వచ్చిన ప్రశ్నలు ముందుగా వ్రాయండి.17. తప్పులు, కొట్టివేతలు లేకుండా వ్రాయండి.18. రాసేటప్పుడు, ప్రశ్న నెంబరు, (సెక్షన్) రాయండి.19. జవాబు అవ్వగానే పెన్సిల్ తో గీత కొట్టండి.20. మరొక ప్రశ్నకు ఉపక్రమించండి.21. ముందు అన్ని తెలిసిన ప్రశ్నలకు జవాబులు తప్పులు లేకుండా వ్రాయండి.22. చివరకు తెలియని ప్రశ్నలు, ఛాయస్ ట్రై చేయండి.23. గుర్తు రాకపోతే మూడు సార్లు దీర్ఘ శ్వాస తీసుకుని వదలండి. స్ట్రెస్ మొత్తం వెళ్ళిపోతుంది మర్చిపోయిన విషయాలు గుర్తొస్తాయి24. చివరి 15 నిముషాలు వ్రాసిన పేపర్ ని ఒకసారి పరిశీలించండి.25. తప్పులు, (అక్షర దోషాలు) లేకుండా చూసుకోండి. ప్రశ్న నెంబర్లు సరిచూడండి.26. మ్యాప్/ గ్రాఫ్ లను సమాధాన బుక్లెట్ కు చివర దారంతో కట్టండి.27. ముందు తెలిసినవి వ్రాసి, చివరగా ఆలోచించి అసలు ఏది వదలకుండా పూర్తి చేయండి.28. వార్నింగ్ బెల్ కొట్టినా లేవకండి. అన్ని పరిశీలించాక తృప్తిగా బయటకు రండి.29. జరిగిన పరీక్షలలో పొరబాటున ఏదైనా తప్పు రాస్తే దానినే పట్టుకుని వేళ్ళాడకండి.. 30. నేరుగా ఇంటికి /స్కూల్ కి వచ్చెయ్యండి . కొంత విశ్రాంతి తరువాత తదుపరి పరీక్షకు చదవడం ప్రారంభించండి.31. తరువాత రెండు గంటల వ్యవధిలో మధ్య మధ్య లో 15 నిముషాలు గ్యాప్ ఇస్తూ చదవండి.32. బొమ్మలు, గ్రాఫ్ పేపర్ మీద పెన్సిల్ తో, మ్యాప్ ను పెన్ తో గుర్తించండి.33. బుద్దిమంతులుగా ఉండండి. కాపీ అనే ఆలోచన మనసులోకి రానీయకండి.34. చక్కని జయాన్ని అందుకుని - అమ్మ, నాన్నల మరియు మీ పాఠశాల ఆకాంక్షలను నెరవేర్చండి. తెలంగాణ పత్రిక తరపున 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ తెలిపారు.

## రైతులకు రాయితీపై యంత్రాలు...



హుజురాబాద్ మార్చి 20 (తెలంగాణ పత్రిక) వ్యవసాయ యాంత్రికరణ ఉప పథకము (ఎస్ ఎం ఏ ఎం) కింద రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్లు, యంత్రాలు అందించుటకు మహిళా రైతుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని హుజురాబాద్ సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరములో 50శాతము పై సబ్సిడీ ఇచ్చేందుకు ప్రభుత్వ మార్గదర్శకాలు వచ్చాయన్నారు. హుజురాబాద్ డివిజన్ పరిధిలో హుజురాబాద్, జమ్మికుంట,ఇల్లందకుంట, వీణవంక, సైదాపూర్ మండలాల్లో బ్యాటరీ (స్ప్రేయర్స్-32, పవర్ స్ప్రేయర్స్ -32, రోటావేటర్స్ -20 మరియు (డిస్క్ హార్రోస్/కల్టివేటర్స్/ఎంబిప్లవ్/కేజ్ వీల్స్)-22 పనిముట్లు రాయితీపై ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని ఆసక్తి మరియు అర్హత గల రైతులు వెంటనే దరఖాస్తు పత్రముతో ఒక ఫోటో, కొత్త పట్టాదారు పాస్ పుస్తకము, ఆధార్ జిరాక్స్ మరియు ట్రాక్టర్ తో పని చేయు యంత్రాలకు ట్రాక్టర్ యొక్క రిజిస్ట్రేషన్ పత్రాలు జత చేసి ఆయా మండల వ్యవసాయ కార్యాలయాల్లో ఇవ్వగలరని తెలిపారు.

## ఆటో కార్మికులకు అన్యాయం చేసిన సర్కార్

**- బి ఆర్ ఎస్ కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు వెంగళ శ్రీనివాస్ ధ్వజం**



సిరిసిల్ల టౌన్ మార్చి 20(తెలంగాణా )రాష్ట్రంలో ఉన్న ఎనిమిది లక్షల మంది ఆటో కార్మికులను ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా అన్యాయం చేశారని బి.ఆర్.ఎస్ కార్మిక విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు వెంగళ శ్రీనివాస్ విమర్శించారు. గురువారం ఒక ప్రకటన చేస్తూ ఆటో కార్మికుల సమస్యలపై అసెంబ్లీలో చర్చించి పరిష్కారం చూపిస్తారని ఆశించడం జరిగిందన్నారు. ఆటో కార్మిక నాయకులతో కాంగ్రెస్ ప్రభుత్వం మూడు దఫాలుగా చర్చలు జరిపిందన్నారు. అసెంబ్లీలో చర్చించి ఆటో మోటార్ రవాణా కార్మికులకు సంక్షేమ బోర్డు, ఏడాదికి 12 వేల రూపాయల హామీ, 5 లక్షల ప్రమాద బీమా, కొత్త ఆటో పర్మిట్లు ఇస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. ఇందులో ఏ ఒక్క హామీ అమలు చేయకుండా వందమంది ఆటో కార్మికుల ఆత్మహత్య ఉదంతాల ప్రస్తావన ఎత్తకుండా, ఆటో కార్మికులకు ప్రభుత్వం అన్యాయం చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో 8 లక్షల మంది ఆటో డ్రైవర్లను మోసం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మండిపడ్డారు

## మహిళ రైతులు రాయితీ సద్వినియోగం చేసుకోవాలి

సారంగాపూర్ (తెలంగాణ దినపత్రిక) మార్చి 20 కేంద్ర ప్రభుత్వ వ్యవసాయ యాంత్రీకరణ ఉప పథకం (ఎస్.ఎం.ఏ.ఎం) కింద మహిళ రైతులకు రాయితీ కింద తెలిపినా పరికరాలు అందుబాటులో ఉన్నాయి. బ్యాటరీ స్ప్రే పంపులు - 3,తైవాన్ స్ప్రే పంపులు - 3,రోటవేటర్ - 2,డిస్క్ హ్యారో/ఎం.బి ప్లో/కేజ్ వీల్స్/కల్టివేటర్లు - 2 కావాల్సిన మహిళా రైతులు కింద తెలిపినా జిరాక్స్ పేపర్లను తీసుకుని సారంగపూర్ మండలం రైతు వేదిక లో దరఖాస్తు చేసుకోవాలి. దరఖాస్తుకు కావలసిన ఫామ్స్,పాస్ పోర్టు సైజ్ ఫోటో,పట్టా పాస్ పుస్తకం జిరాక్స్ఆధార్ కార్డ్ జిరాక్స్ అంతేకాకుండా రోటవేటర్, కల్టీవేటర్ కి ట్రాక్టర్ ఆర్.సి జిరాక్స్ పెట్టాలి.దరఖాస్తు కి చివరి తేదీ. 25/03/2025 అని,మండల వ్యవసాయ అధికారి ప్రదీప్ రెడ్డి తెలిపారు

# యాసంగి సీజన్ లో ధాన్యం కొనుగోలు చేసేందుకు పకడ్బందీ చర్యలు

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**
**- 2 లక్షల 50 వేలమెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా**
**- కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన**
**టోకేన్ పద్దతి ప్రకారం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకుని రావాలి**
**- ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన అదనపు కలెక్టర్**





సిరిసిల్ల, మార్చి-20(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలో యాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25 లో పండిన నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ అన్నారు. గురువారం అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ తన చాంబర్ లో యాసంగి మార్కెటింగ్ సీజన్ 2024-25 ధాన్యం కొనుగోలు పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.వరి కోతల వివరాలు, గన్ని సంచుల లభ్యత , వరి సాగు విస్తీర్ణం, రైతుల సంఖ్య, పంట దిగుబడి, వాటిని ఏ రైస్ మిల్లులకు పంపుట మొదలగు వివరాలను కొనుగోలు కేంద్రాల వారిగా అదనపు కలెక్టర్ తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఖిమ్యా నాయక్ మాట్లాడుతూ, జిల్లాలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల పైగా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందనే అంచనా ఉందని, వీటి కొనుగోలుకు అవసరమైన కొనుగోలు కేంద్రాల తుది జాబితా సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.యాసంగి ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసం ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారిగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. హార్వెస్టర్లతో సమావేశం నిర్వహించి టోకెన్ పద్ధతి ప్రకారం క్రమ పద్ధతిలో పంట కోతలు జరిగి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం చేరుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుత యాసంగి కొనుగోలు సీజన్ లో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాల కేంద్రాలను తగ్గించి వాటి స్థానంలో ఐకేపి కేంద్రాలు ఎక్కువ ఏర్పాటు చేయాలని అన్నారు. ఆకస్మిక వర్షాలు పడే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేర టార్ఫాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని అన్నారుజిల్లాలో అందుబాటులో ఉన్న ఎలక్ట్రానిక్ వేయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు ,ప్యాడి క్లీనర్లు , టార్ఫాలిన్ లు కొనుగోలు కేంద్రాలకు ఎన్ని అందిస్తున్నారు పూర్తి వివరాలు నివేదిక అందజేయాలని పౌరసరఫరాల శాఖ అధికారిని ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలు లేదని స్పష్టం చేశారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అధికారులు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందజేయాలని తెలిపారు.ఈ సమావేశంలో డిఎం సివిల్ సప్లై అధికారి రజిత, డిసిఎస్ఓ వసంత లక్ష్మి, జిల్లా రవాణా అధికారి లక్ష్మణ్, అదనపు డిఆర్డిఓ శ్రీనివాస్, సంబంధిత అధికారులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు...

**- డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటాం సమస్య పరిష్కారం లో ముందుంటాం.**
**- డివిజన్ అభివృద్ధికై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారం అభినందనీయం**
**- 4వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు బొడిగె భరత్ గౌడ్**

గోదావరిఖని: మార్చి 20 ( తెలంగాణ పత్రిక ప్రతినిధి) డివిజన్ అభివృద్ధికై ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సహకారం అభినందనీయం అని 4వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు బొడిగె భరత్ గౌడ్ అన్నారు. ఈ మేరకు గురువారం రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని నాలుగవ డివిజనులో పాత విద్యుత్ స్తంభాలను తొలగించి కొత్త సిమెంట్ విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు విద్యుత్ అధికారులు. విద్యుత్ స్తంభాల సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లిన వెంటనే సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించినందుకు భరత్ గౌడ్ డివిజన్ ప్రజల పక్షాన ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే నిత్యం డివిజన్ ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు.



# నేడే పదో తరగతి పరీక్షలు

**- 35 కేంద్రాలు ఏర్పాటు**

సిరిసిల్ల, మార్చి 20,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలో ఈ నెల 21వ తేదీ (శుక్రవారం) నుంచి 04 ఏప్రిల్ 2025 వరకు పదోతరగతి పరీక్షలు నిర్వహించనున్నారు.పదోతరగతి లో 3051 బాలురులు, 3717 బాలికలు మొత్తం 6768 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు వీటి నిర్వహణకు 36 పరీక్షా కేంద్రాలను, ప్రతి కేంద్రానికి ఒక చీఫ్ సూపర్డెంట్ ఒక డిపార్ట్మెంటల్ ఆఫీసర్ స్టేట్ లెవెల్ అబ్జర్వర్ ఫ్లయింగ్ వర్డ్ సిట్టింగ్ స్క్వార్ లను నియమించడం జరిగిందని ఉ. 9.30 నుండి మ.12.30 వరకు పరీక్షలు జరుగుతాయని విద్యాశాఖ అధికారులు తెలిపారు.10 వ తరగతి విద్యార్థులకు ముఖ్య సూచనలు 1. ప్రతి రోజు రాత్రి పూట 10 గంటల దాక చదవండి.2. తెల్లవారు ఝామున 4.30 లకు నిద్రలేవండి.3. మనసులో ఆందోళన లేకుండా ప్రశాంతంగా వుండండి.4. ఎట్టి పరిస్థితులలోను రాత్రి పూట నిద్రాభంగం కానివ్వకండి.5. ఉదయం 4.30ని.. లకు నిద్ర లేవగానే వీలైతే కాస్త యోగ, ధ్యానం చేయండి6. పరీక్షా కేంద్రానికి వచ్చే లోపు వీలైనంత సేపు చదవండి7. అరగంట కాల కృత్యాలకు, స్నానానికి కేటాయించండి.8. తర్వాత పుస్తకం (ముఖ్యంశాలు)



తిరగెయ్యండి9. పౌష్టికాహారం లైట్ గా తీసుకోండి.10. పరీక్షకు ముందు టీచర్ చెప్పే విషయాలు చాలా ముఖ్యం వాటిని శ్రద్ధగా గ్రహించండి11. 8.50 కల్లా పరీక్ష కేంద్రానికి చేరుకోండి. ప్రశాంతంగా, ఆత్మవిశ్వాసంతో ఉండండి12. పరీక్ష హాలులోకి టెన్షన్ లేకుండా వెళ్ళండి.13. ఇన్విజిలేటర్ చెప్పే సూచనలు గమనించండి.14. జవాబు పత్రం ఇవ్వగానే దానికి మార్జిన్లు కొట్టండి.15. ప్రశ్నాపత్రం క్షుణ్ణంగా చదవండి.16. బాగా వచ్చిన ప్రశ్నలు ముందుగా వ్రాయండి.17. తప్పులు, కొట్టివేతలు లేకుండా వ్రాయండి.18. రాసేటప్పుడు, ప్రశ్న నెంబరు, (సెక్షన్) రాయండి.19. జవాబు అవ్వగానే పెన్సిల్ తో గీత కొట్టండి.20. మరొక ప్రశ్నకు ఉపక్రమించండి.21. ముందు అన్ని తెలిసిన ప్రశ్నలకు జవాబులు తప్పులు లేకుండా వ్రాయండి.22. చివరకు తెలియని ప్రశ్నలు, ఛాయస్ ట్రై చేయండి.23. గుర్తు రాకపోతే మూడు సార్లు దీర్ఘ శ్వాస తీసుకుని వదలండి. స్ట్రెస్ మొత్తం వెళ్ళిపోతుంది మర్చిపోయిన విషయాలు గుర్తొస్తాయి24. చివరి 15 నిముషాలు వ్రాసిన పేపర్ ని ఒకసారి పరిశీలించండి.25. తప్పులు, (అక్షర దోషాలు) లేకుండా చూసుకోండి. ప్రశ్న నెంబర్లు సరిచూడండి.26. మ్యాప్/ గ్రాఫ్ లను సమాధాన బుక్లెట్ కు చివర దారంతో కట్టండి.27. ముందు తెలిసినవి వ్రాసి, చివరగా ఆలోచించి అసలు ఏది వదలకుండా పూర్తి చేయండి.28. వార్నింగ్ బెల్ కొట్టినా లేవకండి. అన్ని పరిశీలించాక తృప్తిగా బయటకు రండి.29. జరిగిన పరీక్షలలో పొరబాటున ఏదైనా తప్పు రాస్తే దానినే పట్టుకుని వేళ్ళాడకండి.. 30. నేరుగా ఇంటికి /స్కూల్ కి వచ్చెయ్యండి . కొంత విశ్రాంతి తరువాత తదుపరి పరీక్షకు చదవడం ప్రారంభించండి.31. తరువాత రెండు గంటల వ్యవధిలో మధ్య మధ్య లో 15 నిముషాలు గ్యాప్ ఇస్తూ చదవండి.32. బొమ్మలు, గ్రాఫ్ పేపర్ మీద పెన్సిల్ తో, మ్యాప్ ను పెన్ తో గుర్తించండి.33. బుద్ధిమంతులుగా ఉండండి. కాపీ అనే ఆలోచన మనసులోకి రానీయకండి.34. చక్కని జయాన్ని అందుకుని - అమ్మ, నాన్నల మరియు మీ పాఠశాల ఆకాంక్షలను నెరవేర్చండి. తెలంగాణ పత్రిక తరఫున 10వ తరగతి విద్యార్థులకు ఆల్ ద బెస్ట్

## ఘనంగా ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు

**- బిజిగిరి షరీఫ్ దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు.**

హుజురాబాద్ మార్చి 20 (తెలంగాణ పత్రిక)హుజురాబాద్ మాజీ ఎమ్మెల్యే మాజీ మంత్రి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ జన్మదిన వేడుకలు ముస్లిం నేతలు ఘనంగా నిర్వహించారు జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ దర్గాలో ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు ఎండి నసీరుద్దీన్ మాట్లాడుతూ ఈటల రాజేందర్ హుజూరాబాద్ నియోజకవర్గం లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని తెలంగాణ రాష్ట్రంలోనే హుజురాబాద్ నియోజకవర్గం అభివృద్ధిలో ముందుంది అన్నారు ఈటల రాజేందర్ ఎమ్మెల్యేగా హుజురాబాద్ నియోజకవర్గం లో ప్రతి పేదవానికి ఏదో రకంగా సహాయం అందించాలని ఆయన పేర్కొన్నారు ఈటల రాజేందర్ మల్కాజిగిరి ఎంపీగా గెలిచినప్పటికీ హుజురాబాద్ అంటే ఎంతో ప్రాముఖ్యత ఇస్తున్నాడని హుజురాబాద్ నియోజకవర్గం మరింత



అభివృద్ధి చెందాలంటే ఈటలతోనే సాధ్యమని అన్నారు ఈటల రాజేందర్ మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకొని ఉన్నత పదవులు వచ్చేలా చూడాలని వేడుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ పాషా మహమ్మద్ యాకూబ్ తదితరులున్నారు.

## ఘనంగా జర్నలిస్టు దాసరి రవీందర్ జయంతి వేడుకలు



రాయికల్ మార్చి 20(తెలంగాణ ప్రతిక):రాయికల్ పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్ చౌరస్తాలో ప్రముఖ జర్నలిస్టు దాసరి రవీందర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఆయన కాంస్య విగ్రహానికి కుటుంబ సభ్యులు జర్నలిస్టు లు పూలమాల వేసి నివాళు లర్పించారు .ఈ కార్యక్రమంలో తాజా మాజీ పురపాలక సంఘం చైర్మన్ మోర హన్మండ్లు, రవీందర్ తల్లిదండ్రులు దాసరి గంగాధర్ సత్తమ్మ, డాక్టర్ మోర సుమన్ రోజా,వైద్యులు శ్రీలత మోర రాం మూర్తి ,ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కడకుంట్ల జగదీశ్వర్, ఉపాధ్యక్షులు చింతకుంట సాయికుమార్, నాగిరెడ్డి రఘుపతి రెడ్డి, సంయుక్త కార్యదర్శి గంగాధరి సురేష్ ,సీనియర్ జర్నలిస్టు నాగమల్ల శ్రీకర్, శ్యామ్ ,సయ్యద్ రసూల్, నాయకులు రామకృష్ణ, శ్రీధర్ రెడ్డి,రామ్మూర్తి, మహేందర్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఊరి బడిని కాపాడుకుందాం..

ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యా రంగంలో సంస్కరణలు ప్రవేశ పెట్టడం సర్వసాధారణం అయింది. ముందు క్లస్టర్ పాఠశాల వ్యవస్థను తెచ్చారు. మొత్తం ప్రాథమికోన్నత పాఠశాలలను మూసివేసేందుకు ప్రయత్నం చేశారు. 2017లో విద్యారంగంలోకి వ్యాపార రంగంలో ఉన్న ఎఫ్.ఐ.సి.సి.ఐ అనే సంస్థను ప్రవేశ పెట్టడానికి కూడా ప్రయత్నించారు. ఈ నేపథ్యంలోనే 2020లో కరోనా వచ్చింది. ఈ కాలంలోనే కనీసం చర్చ లేకుండానే కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా జాతీయ విద్యావిధానం-2020 ప్రవేశపెట్టింది.5,8 తరగతిలో పరీక్షలు, వృత్తి విద్యా కోర్సులు, ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రోత్సాహం, నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సు ఇవన్నీ ముందుకు వచ్చాయి. దీన్ని అమలు చేయడానికి చాలా రాష్ట్రాలు తటపటాయిస్తుండగా వైసిపి ప్రభుత్వం ఈ సంస్కరణ

## నిర్మాణంలో ఉన్న కన్వెన్షన్ లో భారీ అగ్ని ప్రమాదం



రాజేంద్రనగర్ ప్రతినిధి,మార్చి 20, తెలంగాణ పత్రిక..రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధి తొండుపల్లి వద్ద ఇకామ్ కన్వెన్షన్ హాల్ లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది . నిర్మాణంలో ఉన్న ఇకామ్ కన్వెన్షన్ హాల్లో అగ్నిప్రమాదం జరగడంతో భారీగా మంటలు ఎగిసిపడి దట్టంగా పొగలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకొని మంటలను అదుపు చేశారు. అగ్నిమాపక.మంటల ధాటికి ఆకాశాన్ని అంటిన పగలతో ప్రజలు భయాందోళనలకు గురయ్యారు.కన్వెన్షన్ హాల్ యాజమాన్యం మహేష్ యాదవ్ మాట్లాడుతూ ఏడు కోట్ల వరకు నష్టం జరిగిందని తెలిపారు. ఫైర్ సిబ్బంది మంటలను అర్పడానికి ప్రయత్నించారు.మంటలు ఎక్కువ కావడంతో మహేశ్వరం ఫైర్ స్టేషన్నుండి మరో వాహనాన్ని పిలిపించారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.

# పవర్ ఫుల్ కేంద్రాలుగా డీసీసీలు..!

## సత్ఫలితాలు ఇస్తున్న మీనాక్షి నటరాజన్ ట్రీట్మెంట్..



**ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 20, (తెలంగాణ పత్రిక):**

**తెలంగాణ రాష్ట్రంలో ఇకపై (డీసీసీ) జిల్లా కాంగ్రెస్ కమిటీలు పవర్ఫుల్ కేంద్రాలుగా మారనున్నాయి. పార్టీలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులకు అధిక ప్రాధాన్యత పెరుగనుంది. డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియలో ఘననీయమైన మార్పులు చోటు చేసుకోబోతున్నాయి. నామినేటెడ్ పదవులు, టికెట్ల కేటాయింపు ప్రక్రియలో డీసీసీ అధ్యక్షులను భాగస్వామ్యం చేయనున్నారు. డీసీసీ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ముగ్గురు పేర్లతో కూడిన ప్యానెల్ను అధిష్టానం స్వీకరించనుంది. ఆయా జిల్లాల స్థానిక నేతల మద్దతుతోనే డీసీసీ అధ్యక్షుల పదవులను భర్తీ చేయనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మీనాక్షి నటరా జన్ కాంగ్రెస్ పార్టీకి ఇస్తున్న ట్రీట్మెంట్ సత్ఫలితాలను ఇస్తుంది. మీనాక్షి నటరాజన్ ప్రతిపాదనలకు ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందని విశ్వసనీయ సమాచారం.**

తెలంగాణ రాష్ట్రంలో ఇకపై (డీసీసీ) జిల్లా కాంగ్రెస్ కమిటీలు బలోపేతం కానున్నాయి. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులకు అధిక ప్రాధాన్యత దక్కనుంది. నామినేటెడ్ పదవులను భర్తీ చేసే ప్రక్రియ మొదలుకొని స్థానిక సంస్థలు, అసెంబ్లీ,పార్లమెంట్ టికెట్ల కేటాయింపులలోను డీసీసీ అధ్యక్షులను భాగస్వాములను చేయనున్నట్లు తెలిసింది. ఈ మేరకు రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ నిర్ణయం తీసుకొని ముందుకు వెళుతున్నట్లు తెలుస్తోంది.

ఈ మేరకు ఆమె రూపొందించిన ప్రతిపాదనల కు ఏఐసీసీ పెద్దలు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. పార్లమె ంటు ఎన్నికల సందర్భంలో పార్లమెంట్ అభ్యర్థులకు టికెట్లను కేటాయించడం కోసం ఏఐసీసీ ఏర్పాటు చేసే (సీఈసీ) సెంట్రల్ ఎలక్షన్ కమిటీ తరహాలోనే రాష్ట్రస్థాయిలో టికెట్ల కేటాయింపు కోసంఏర్పాటు చేసే కమిటీలలో డీసీసీ అధ్యక్షులకు చోటు కల్పించాలని మీనాక్షి నటరాజన్ ప్రతిపాదించినట్లు తెలిసింది.

**లాభీయింగ్, సిఫారసులకు పులిస్టాప్..!**

తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో సంస్థగతంగా భారీ మార్పులు జరిగే అవకాశాలు ప్రస్ఫుటంగా కనిపిస్తున్నాయి. ఇంతవరకు పార్టీ ప్రధాన నాయకుల లాభీయింగ్, సిఫారసుల ప్రాతిపదికన జరుగుతున్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల నియామక ప్రక్రియ స్వరూపం ఇకపై పూర్తిగా మారిపోయే అవకాశాలు కనిపిస్తున్నాయి. మీనాక్షి నటరాజన్ ముద్ర డీసీసీ అధ్యక్షుల నియామకాలలో అందరికీ కనిపించనుందనే చర్చ హైదరాబాద్ గాంధీ భవన్ వర్గాల్లో జోరుగా సాగుతోంది. కాంగ్రెస్ పార్టీలో జిల్లా, బ్లాక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవులు కీలకం కావడంతో టీపీసీసీ అధ్యక్షుల పర్యవేక్షణలో ఈ మూడు స్థాయిలలోని పదవులను పకడ్బందీగా భర్తీ చేయాలని మీనాక్షి నటరాజన్ యోచిస్తు న్నట్లు తెలిసింది. ముఖ్యంగా డీసీసీ అధ్యక్షుల నియామకంలో సిఫా రసులకు కాకుండా స్థానిక నాయకత్వం అభిప్రాయాలకు అధిక ప్రాధా న్యతను ఇవ్వాలని మీనాక్షి నటరాజన్ భావిస్తున్నట్లు తెలిసింది.

అందులో భాగంగానే డీసీసీ అధ్యక్షుల పదవుల కోసం జిల్లాకు మూడు పేర్లతోకూడిన ప్యానెల్ తయారు చేయాలని, ఆమూడు పేర్లపై స్థానిక నాయకుల నుంచి అభిప్రాయ సేకరణ జరిపిన అనంతరం ఎవరికి ఎక్కువ మొగ్గు అగుపిస్తే వారిని డీసీసీ అధ్యక్షులుగా నియమించాలని ఆమె నిర్ణయించినట్లు తెలిసింది. ప్రస్తుతం ఈ కసరత్తుల నేపథ్యంలో జిల్లా అధ్యక్షుల నియామకానికి కొంత సమయం పడుతుందని గాంధీభవన్ వర్గాలు పేర్కొంటున్నాయి.

**త్వరలోనే టీపీసీసీ కార్యవర్గం ఏర్పాటు..!?**


రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న టీపీసీసీ కార్యవర్గం ఏర్పాటు కూడా త్వరలోనే జరిగే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రస్తుతానికి అయితే టీపీసీసీకి నలుగురు వర్కింగ్ ప్రెసిడెంట్లు, 20 మంది దాకా ఉపాధ్యక్షులను నియమిస్తారని చర్చ విస్తృతంగా జరుగుతోంది. ప్రధాన కార్యదర్శులతో పాటు కార్యదర్శులు అధికార ప్రతినిధులు ఇతర పదవులను కొంత సమయం తీసుకుని ప్రకటిస్తారని పార్టీ శ్రేణుల్లో వినిపిస్తోంది.

దీపాదాస్ మున్షి ఇన్చార్జిగా ఉన్న సమయంలోనే టీపీసీసీ కార్యవర్గం ఏర్పాటుపై కొంత మేరకు కసరత్తు జరిగినట్లు తెలిసింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,సీనియర్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి,టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లు దీపాదాస్ మున్షితో పలు దఫాలుగా కలిసి టీపీసీసీ కార్యవర్గంకోసం కొంతమేరకు కసరత్తు చేసినట్లు తెలిసింది. ఈక్రమంలో మీనాక్షి నటరాజన్ రాష్ట్ర బాధ్యతలు తీసుకున్న అనంతరం ఆ జాబితాను పూర్తిగా పక్కకు పెట్టారని సమాచారం.

పార్టీలో సీనియారిటీ గతంలో నిర్వహించిన పదవుల ప్రాతిపదికన మీనాక్షి నటరాజన్ జిల్లాల వారీగా తాజాగా జాబితాను తయారు చేస్తున్నట్లు తెలిసింది. మార్చినెలాఖరు వరకు ఉగాది పండుగ సందర్భంగా టీపీసీసీ రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. అంతవరకు పదవులు కావాలని ప్రయత్నిస్తున్న ఆశావహులకు నిరీక్షణ తప్పదు.

**ఉగాది పండుగ కానుకగా మంత్రివర్గ విస్తరణ..!?**

తెలంగాణ రాష్ట్రంలో చాలా కాలంగా పెండింగులో ఉన్న మంత్రివర్గ విస్తరణఅంశాన్ని కూడా పరిష్కరించాలని ఏఐసీసీ తాజాగా నిర్ణయించినట్లుతెలిసింది. ఇందుకోసం ఢిల్లీపెద్దలు పలుమార్లు రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపినట్లు పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి. చర్చల అనంతరం వారు ఓఅభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. సామాజిక కోణంలోఐదు లేదాఆరు బెర్తులు భర్తీ చేసేవిధంగా త్వరలోనే గ్రీన్ సిగ్నల్ వస్తుందని హైదరాబాద్ గాంధీ భవన్ వర్గాలు పేర్కొంటున్నాయి. అంతాసవ్యంగా జరిగితే మార్చి నెలాఖరులోపు ఉగాది కానుకగామంత్రివర్గ విస్తరణ ఉంటుందని విశ్వసనీయ సమాచారం. అదే విధంగా పెండింగ్లో ఉన్న నామినేటెడ్ పదవుల జాబితాకు కూడా క్లియరెన్స్ ఇప్పించేందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్తన వంతు ప్రయత్నం ముమ్మరం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇప్పటికే వివిధ పథకాలతో పరుగులుపెడుతున్న రాష్ట్ర ప్రభుత్వం టీపీసీసీ కార్యవర్గం ఏర్పాటు చేసుకొని మంత్రివర్గ విస్తరణఅనంతరం రాష్ట్రంలో అభివృద్ధిని, ప్రజలకు సంక్షేమ పథకాలను చేరవేస్తారని ఆశిద్దాం.



# రైల్వే శాఖ కొత్త రూల్స్రైళ్లలో రద్దీకి చెక్..!

## - ఇకపై వారికి మాత్రమే రైళ్లలో ప్రయాణించే అవకాశం



(తెలంగాణ పత్రిక బ్యూరో ) ఢిల్లీ,మార్చ్ 20: రైళ్లలో ప్రయాణించాలంటే ముందుగా టిక్కెట్ బుక్ చేసుకుంటే,అది కన్ఫామ్ అయితే హ్యాపీగా ప్రయాణించవచ్చు. వెయిటింగ్ లిస్ట్లో ఉంటే ఇబ్బందులు తప్పవు. రిజర్వేషన్ లేని వాళ్లు, జనరల్ టిక్కెట్తో ఎక్కేస్తుంటారు. అలాగే కొంతమంది ఏకంగా టిక్కెట్ కొనకుండా ప్రయాణిస్తూ ఉంటారు. అలాంటి వారికి రైల్వే శాఖ చెక్ పెట్టాలని భావిస్తోంది. అందుకోసం కొత్త రూల్ను ఇండియన్ రైల్వేస్ తీసుకొరానుంది. రైళ్లలో ఎన్ని సీట్లు ఉంటాయో, అన్నిమాత్రమే టికెట్లు అమ్మాలి అని నిర్ణయించుకుంది. అందువల్ల టికెట్ పొందేవారికి తప్పనిసరిగా సీటు ఉంటుంది. పార్లమెంటులో రైల్వేలకు సంబంధించిన ప్రశ్నలకు సమాధానమిస్తూ కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఈ విషయం వెల్లడించారు. రైళ్లలో ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలోఉంచుకుని సీట్లు ఎన్ని ఉన్నాయో,అన్ని టిక్కెట్లు మాత్రమే జారీ చేస్తామని తెలిపారు. అంటే త్వరలో,సీట్లు లేనప్పుడు టికెట్లు ఇవ్వరు. అందువల్ల సీటు లేని వారు రైలు ఎక్కరు. తద్వారా వేరేవారి సీటులో మరొకరు వచ్చి కూర్చునే వీలుఉండదు. అలా ఎవరైనా కూర్చున్నారంటే,వారు టికెట్ లేకుండా రైలు ఎక్కినట్లే. ఐతేటికెట్ బుక్ చేసుకునేటప్పుడు, కొంతమందికి వెయిటింగ్లిస్ట్ ఉంటుంది. వారికి టికెట్ ఇచ్చేటప్పుడు రైల్వే శాఖ సీట్లు ఉన్నంతవరకు మాత్రమే ఇస్తుంది. సీట్లులేకపోతే,ఆవెయిటింగ్ లిస్ట్ వారికిటికెట్ ఇవ్వదు. ఈనిర్ణయం వల్లరైళ్లలోవిపరీతమైన రద్దీ సమస్య తొలగినట్లే అని మంత్రి వివరించారు. అలాగే అలాగే భారతీయ రైల్వే, ప్రయాణికుల భద్రతపై ఎక్కువ శ్రద్ధ చూపుతుందని మంత్రి అశ్విని వైష్ణవ్ లోక్సభకు తెలిపారు.

# చైల్డ్ ట్రాఫికింగ్ కేసులో సంచలన విషయాలు

## ఆ పిల్లలే వాళ్ల టార్గెట్...

(తెలంగాణ పత్రిక బ్యూరో) హైదరాబాద్, మార్చ్ 20: చైల్డ్ ట్రాఫికింగ్ ముఠా నుంచి రాచకొండ పోలీసులు 10 మంది చిన్నారులను రక్షించి, శిశువిహార్కు తరలించారు. ఈముఠా వివిధ ప్రాంతాల నుంచి చిన్నారులను అక్రమంగా తీసుకువచ్చి అమ్మకాలు జరిపినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ ముఠా ముఖ్యంగా మహారాష్ట్ర, చత్తీస్గఢ్, ముంబై, ఉత్తరప్రదేశ్లోని మురికివాడలలోని నిరుపేద కుటుంబాల పిల్లలను లక్ష్యంగా చేసుకుంది. అనంతరం వీరిని తమిళనాడు, బెంగళూరు, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ వంటి ప్రాంతాల్లో పిల్లలేని తల్లిదండ్రులకు అమ్ముతున్నారు. ఈ ముఠాలో ప్రధానంగా ఆసుపత్రుల్లో పనిచేసే వ్యక్తులే ఉన్నారని దర్యాప్తులో తేలింది.

నిందితుల్లో గాంధీ హాస్పిటల్లో ల్యాబ్ టెక్నీషియన్గా పని చేస్తున్న కార్తిక్,అజంపుర యుపి హెచ్ సి లో ఆశా వర్కర్ అమూల్య, మలక్పేట్ ఏరియా హాస్పిటల్లో సూపర్వై జర్ ఇస్మాయిల్ ఉన్నారు. ఇప్పటివరకు 27మంది నిందితులను అరెస్టు చేసిన పోలీసులు,14 మంది చిన్నారులను రక్షించారు. ముఠా ద్వారా ఇప్పటివరకు 25 మంది చిన్నారులను అక్రమంగా విక్రయి ంచినట్లు పోలీసులు గుర్తించారు.

ఇంకా 11 మంది చిన్నారుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. ఈముఠామగ శిశువులను రూ. 4 లక్షలకు కొనుగోలు చేసి రూ. 6 లక్షలకు అ మ్ముతుండగా,ఆడ శిశువులను రూ. 3 లక్షలకు కొనుగోలు చేసి రూ. 4లక్షలకు విక్రయించిందని పోలీసులు తెలిపారు.






ఈ కేసును తీవ్రంగా పరిశీలిస్తున్న రాచకొండ పోలీసులు, ఈడీ (ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్)రంగంలోకిదిగడంతో నిందితుల్లో భయాం దోళనలు నెలకొన్నాయి. పిల్లల అక్రమ విక్రయాన్ని అరికట్టేందుకు కఠిన చర్యలు తీసుకుం టామని పోలీసులు స్పష్టం చేశారు.

# మండుటెండల్లో చల్లని కబురు

## మూడు రోజులపాటు వానలే వానలు..!



(తెలంగాణపత్రికబ్యూరో) హైదరాబాద్,మార్చ్ 20: తెలంగాణ రాష్ట్రంలో అప్పుడే భానుడి ప్రతాపం మొదలైంది. ఉదయం నుంచే ఎండ తీవ్రంగా వస్తుంది. దీంతోజనాలు అల్లాడిపోతున్నారు. మరోవైపు రైతులు కూడా పంటలకు సరిపడా నీరులేక అల్లాడుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వాతావరణ శాఖగుడ్న్యూస్ చెప్పింది. రానున్న మూడు రోజుల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ మేరకు వాతావరణ శాఖ ఓప్రకటనలో తెలిపింది. రానున్న మూడు రోజులపాటు రాష్ట్రంలోని పలు జిల్లాలో ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వానలు కురిసే అవకాశం ఉందని తెల్పింది. తుఫాను సంభవించే అవకాశం ఉందని హెచ్చరించింది. హైదరాబాద్ మహా నగరంలో జనవరి 22 నుంచి మూడురోజుల పాటు వాతావరణం పూర్తిగా మారిపోయి చల్లగా మారుతుందని పేర్కొంది. ఇక తెలంగాణలోని మిగిలిన జిల్లాల్లో ఉరుములు,బలమైన ఈదురుగాలులతో కూడిన వడగండ్ల వానలు పడతాయని తెలిపింది. మార్చి 22న తెలంగాణలోని నిజామాబాద్, సిద్దిపేట,సంగారెడ్డి,మెదక్, కామారెడ్డి జిల్లాల్లోని విడివిడిగా 40-50 కి.మీ వేగంతో మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. మార్చి 21న ఆదిలాబాద్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్,సిద్దిపేట, సంగారెడ్డి, మెదక్,కామారెడ్డి జిల్లాల్లోని విడివిడిగా 30-40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీస్తాయని పేర్కొంది. 21, 22, 23 తేదీల్లో తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు,ఉరుములతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఇక మార్చి 20,24,25 తేదీల్లో పొడి వాతావరణం ఉంటుందని అంచనా, రాబోయే రెండు రోజులు గరిష్ట ఉష్ణోగ్రతలు స్థిరంగా ఉంటాయని,ఆ తర్వాత మూడు రోజుల్లో ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గుతాయని పేర్కొంది.

# అభివృద్ధి పనులపై దృష్టి పెట్టండి ....

# అలసత్వం వీడండి..

## - వేసవి కాలంలో తాగునీటి కొరత ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలి: షబ్బీర్ అలీ..



నిజామాబాద్ జిల్లా (తెలంగాణ పత్రిక)మార్చ్ 20: నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత నిజాంబాద్ పట్టణ అభివృద్ధికి 400 కోట్ల రూపాయలు ప్రభుత్వం కేటాయించింది. అభివృద్ధి పనుల్లో అలసత్వం తగదని, నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న

ఈ కార్యక్రమంలో నిర్లక్ష్యం వహించిన వారిపై కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిధులు మంజూరై ఆరునెలలు గడుస్తున్నా పనులు సక్రమంగా జరగడంలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. మంజూరైన పనులు,టెండర్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.

నిధుల వివరాలు వాటి పురోగతిని నివేదిక సమర్పించాలని ఆదేశించారు. పనులను త్వరితగతిన పూర్తిచేయాలని ఏవైనా పెండింగ్ బిల్లులు ఉంటే తొందరగా పూర్తి చేసుకోవాలని

అధికారులకు ఆదేశించారు. నిర్లక్ష్యం వహించిన సంబంధిత అధికారుల పై తీవ్రమైన చర్యలు ఉంటాయని, గడువులోగా పనులు పూర్తిచేయాలని సూచించారు. ముఖ్యంగా త్రాగునీరు గోదావరి జలాలు,

అమృత్ 1 అమృత్ 2 పారిశుధ్యం మరియు రోడ్ డ్రైనేజ్ సెంట్రల్ లైటింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ. జిల్లా కలెక్టర్. నుడా చైర్మన్ కేశవ వేణు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తైవాన్ దిగ్బంధం లక్ష్యంగా చైనా సైనిక విన్యాసాలు..!

తైవాన్ దిగ్బంధం లక్ష్యంగా చైనా సైనిక విన్యాసాలుబీజింగ్ తైవాన్ ద్వీపం చుట్టూ పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) కి చెందిన సంయుక్త ఆర్మీ, నేవీ, వైమానిక, రాకెట్ ఫోర్స్ దళాల విన్యాసాలను ప్రారంభించినట్టు చైనా సైనిక ప్రతినిధి సోమవారం ప్రకటించాడు. ఈ మిశ్రమ విన్యాసాలు చైనా బలగాల ఉమ్మడి సామర్థ్యాలను పరీక్షిస్తాయని, తైవాన్ ద్వీపంలోని వేర్పాటువాద శక్తులకు హెచ్చరికగా ఉపయోగపడతాయని పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ ఈస్టర్న్ థియేటర్ కమాండ్ ప్రతినిధి సీనియర్ కెప్టెన్లిజి చెప్పాడు. "అక్టోబర్ 14న, పీఎల్ ఏఈస్టర్న్ థియేటర్ కమాండ్ తైవాన్ జలసంధి, ఉత్తర, దక్షిణ ప్రాంతాలలో 'జాయింట్ స్వోర్డ్-2024బి' కోడ్ పేరుతో సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహించడానికి దాని సైన్యం,నౌకాదళం, వైమానిక దళం,రాకెట్ ఫోర్స్ దళాలను పంపుతోంది" అనిలీ ప్రకటిం చాడు. నౌకలు, విమానాలు వివిధ దిశల నుండి తైవాన్కు చేరుకుని వివిధ శక్తులు సమన్వయాన్ని అభ్యసించడానికి వీలు కల్పిస్తాయి. ఈ విన్యాసాలు"సముద్ర-వాయు పోరాట-సన్నద్ధత పెట్రోలింగ్లు, కీలకమైన ఓడరేవులు, ప్రాంతాల దిగ్బంధనాలు, సముద్ర, భూ లక్ష్యాలపై దాడులు,అలాగే ఉమ్మడిగా సమగ్రఆధిపత్యాన్ని సాధిం చడం, థియేటర్ కమాండ్ దళాల ఉమ్మడి కార్యకలాపాల సామర్థ్యాలను పరీక్షించడం"పై దృష్టి పెడతాయని కెప్టెన్ జి ఆ ప్రకటనలో చెప్పాడు."ఈ డ్రిల్ 'తైవాన్ఇండిపెండెన్స్'దళాల వేర్పాటువాదచర్యలకు వ్యతిరేకంగా కఠినమైన హెచ్చరికగా కూడా పనిచేస్తుంది," అని నొక్కిచెప్పాడు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# వేసవిలోతాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలి

## - కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి , మార్చి 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)ప్రజలకు ఈ వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని కామారెడ్డిజిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో కామారెడ్డి శాసన సభ్యులతో కలిసి కామారెడ్డి శాసన సభ నియోజక వర్గంలో త్రాగునీటి సమస్యలు, ప్రత్యామ్నాయ ఏర్పాట్ల పై పంచాయతీ కార్యదర్శులు, ఎంపీఓ, ఎంపీడీఓ, డివిజనల్ పంచాయతీ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నియోజక వర్గంలో 48 గ్రామాలలో 53.36 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగిందని తెలిపారు. అట్టి నిధులతో ఆయా గ్రామాలలో పనులు చేపట్టి యుద్ధప్రాతిపదికన పనులు పూర్తిచేసి త్రాగునీటి సౌకర్యాలు కల్పించాలని అన్నారు. మున్సిపల్ పరిధిలో ఇప్పటికే 5 కొత్త ట్యాంకర్లు కొనుగోలు చేస్తున్నామని, పాతవి 3 ట్యాంకర్ల తో నీటిని సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. అవసరమైన పక్షంలో మరో 4 ట్యాంకర్లు కొనుగోళ్లు చేపడతామని తెలిపారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు వస్తే గ్రామ పంచాయతీ నిధుల నుండి పనులు చేపట్టాలని, అవసరమైతే ఇతర నిధులు సమకూరుస్తామని తెలిపారు. ఇకముందు త్రాగునీటి ఇబ్బందులు ఏర్పడినవి అవసరమైన పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని మిషన్ భగీరథ ఈఈ, జిల్లా పంచాయతీ అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ నుండి కామారెడ్డి వరకు





డి. ఐ. కొత్త పైప్ లైన్ పనులను వేగవంతం చేయాలని మిషన్ భగీరథ అధికారులను ఆదేశించారు. ఎంపీడీఓ లు, మండల పరిషత్ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి నీటి సమస్యలు రాకుండా చూడాలని తెలిపారు. గ్రామాల్లో ఉపాధి హామీ పథకం క్రింద మంజూరు చేసిన సి.సి. రోడ్ల పనులు మార్చి నెల లోగా పూర్తిచేయాలని అన్నారు.కామారెడ్డి శాసన సభ్యులు కాటిపెల్లి వెంకట రమణా రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు నీళ్ళ సమస్యలు కోసం రొడ్డెక్కకుండ చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శుల పై ఉ ందని, క్షేత్ర స్థాయిలో పర్యటించి ముందస్తు ప్రణాళికలతో నీటి సరఫరా అయ్యే విధంగా స్థానిక, ఉన్నతాధికారు లకు సమాచారం అందించి సమస్యను పరిష్కరించాలని తెలిపారు. అవసరమైన ప్రతిపాదనలు స్థానిక అవసరాలను బట్టి స్పష్టంగా ఒకే ఫార్మాట్ లో సిద్ధం చేయాలనీ సూచించారు. వచ్చే జూన్ మాసం వరకు నీటి సమస్యలు రాకుండా చూడాలని పేర్కొన్నారుపంచాయతీ కార్యదర్శులకు ప్రతీ నీటి వసతులపై అవగాహన ఉండాలని తెలిపారు. అంతిమంగా ప్రజలకు అవసరమయ్యే త్రాగునీటి సమస్యలు రాకుండా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శుల పై ఉందని అన్నారు. ఇప్పటికే గ్రామాల్లో ఉన్న ట్యాంకర్లు అందుబాటులోకి తీసుకురావాలని, ఏమైనా మరమ్మత్తులు ఇంటే చేయించాలని సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, మిషన్ భగీరథ ఈఈ రమేష్, జిల్లా పంచాయతీ అధికారి మురళీ, కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి, ఎంపీడీఓ లు, డివిజనల్ పంచాయతీ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా జడ్జి ని కలిసిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-20 నిజామాబాద్ జిల్లా కోర్టు కార్యాలయం నందు గౌరవనీయులు నిజామాబాదు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సునీత కుంచాల ని మర్యాదపూర్వకంగా కలిసిన నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య, ఐపీఎస్. పువ్వుల మొక్కను అందజేశారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి పోలీస్ కమీషనర్ ని స్వాగతిస్తూ అభినందించారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న నిజామాబాద్ పోలీస్ కమిషనర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:20 నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్, నిజామాబాదులోని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల కచ్చియా మసీదులో సాయంత్రం ఇఫ్తార్ విందు లో పాల్గొనడం జరిగింది. ఈ ఇఫ్తార్ విందులో నిజామాబాద్ పోలీస్ కమిషనర్ తో పాటు నిజామాబాద్ ఏ.సీ.పి రాజ వెంకట్ రామ్ రెడ్డి , మరియు వన్ టౌన్ ఎస్. హెచ్. ఓ రఘుపతి రాజ్ మరియు మత పెద్దలు అయినా యూనిస్ సాబ్ , యాసీన్ సాబ్ , సిద్దిక్ సాబ్, ఇస్మాయిల్ సాబ్ , ఇద్రీస్ బాయ్ , షకీల్ పాషా తదితరులు పాల్గొనడం జరిగింది.

## బడ్జెట్లో విద్యకై కేటాయించిన 23 వేల కోట్లు సరిపోవు

### -పిఆర్టియూ తెలంగాణ జిల్లా అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-20 2025-26 సంవత్సరానికి విద్య కై కేటాయించిన 23 వేల 108 కోట్లు సరిపోవని పి.ఆర్ టి.యు అధ్యక్షులు కృపాల్ సింగ్ సోడి తెలిపారు. విద్యా .ప్రమాణాలు దెబ్బతినకుండా ఉండాలంటే రిక్రూట్మెంట్, మౌలిక సదుపాయాలు, టాయిలెట్స్, తరగతి గదుల నిర్మాణం కై నిధులు సక్రమంగా 100 శాతం ఉపయోగిస్తే విద్య ప్రమాణాలు పెంచుకోవచ్చని తెలిపారు. కేటాయించిన బడ్జెట్లో ఏమాత్రం కోత విధించిన విద్యా వ్యవస్థ ప్రమాదంలో పడే అవకాశం ఉందని అన్నారు. నాణ్యమైన విద్యను అందించడానికి ఇంకా నిధులు అధికంగా కేటాయించాల్సి ఉంటుంది స్పెషల్ గ్రాంట్స్ కింద అని తెలిపారు.

## ఎస్ఎస్సిపరీక్షలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలి

### - టి జి వి పి బిక్కనూరు శాఖ

కామారెడ్డి, మార్చి 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)నేటినుండి జరిగే పదో తరగతి పరీక్షలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని కోరుతూ తెలంగాణ విద్యార్థి పరిషత్ బిక్కనూరు శాఖ ఆధ్వర్యంలో గురువారం ఎంఈఓ కు వినత్ పత్రం అందజేశారు. టీజీవిపి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ రేపటి నుంచి ప్రారంభమయ్యే పదవ తరగతి పరీక్షల గురించి ఏమనగా బిక్నూర్ మండల కేంద్రంలో 4 సెంటర్లు ఉన్నాయి ఇందులో ముఖ్యంగా 642 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు రాస్తున్నారు వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎంఈఓ గారిని కోరడం జరిగింది అలాగే మండల కేంద్రంలో ఉన్నటువంటి 4 సెంటలపై ఎంఈఓ గారు పూర్తి గా దృష్టి పెట్టాలని కోరడం జరిగింది అలాగే ఏ ఒక్క సెంటర్లో కూడా మాస్కోపింగ్ జరగకుండా ముఖ్యంగా పకడ్బందీగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టీజీవిపి కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ ఖాన్ యోగేష్ స్వాత్విక్ తదితరులు పాల్గొన్నారు

# పరీక్షలు ముగిశాక తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి

## - సీనియర్ లెక్చరర్ వైద్య శేషారావు

కామారెడ్డి మార్చి 20,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)సెలవుల్లో వీడియో గేమ్ లు,సెల్ఫోన్ తో కాలక్షేపం చేయకుండా మీ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దే బాధ్యతను తప్పకుండాతీసుకోండిప్రియమైన తల్లితండ్రులారా,గత పదినెలలుగా మీ పిల్లల్ని చక్కటి పౌరులుగా తీర్చిదిద్దడానికి మా శాయశక్తులా కష్టపడ్డాం. పిల్లలు పాఠశాలకు రావడానికి తహతహలా డేలా చేయడంలో విజయం సాధించాం అని చెప్పుకునే స్థాయికి చేరుకున్నాం. రాబోయే రెండు నెలలు, మీరు, పిల్లల సహజ సంరక్షకులు వారితో గడుపుతారు. పిల్లల్ని తీర్చిద్దిడానికి కొన్ని ఉ పయోగపడే కొన్ని చిట్కాలు మీతో పంచుకుంటున్నాము వారి సెలవులు ఆనం దంగా, ఉపయుక్తంగా ఉండడానికి.రోజూ రెండు పూటలా వారితో కలిసి భోజనం చేయండి. వారి కి రైతులు పడే కష్టాలను వివరించండి. ఎంత శ్రమిస్తే పంట చేతికి వస్తుందో తెలియచేయండి. పదార్థాలు వృథా చెయ్యకుండా తర్ఫీదు ఇవ్వం డి.వాళ్ళు తిన్న భోజ నం ప్లేటు ఎత్తడం, కడు క్కోవ డం నేర్పించండి. వాళ్లకు శ్రమ విలువ తెలుస్తుంది. పని విలు వ అర్థమౌతుంది. మన పని మనం చేసుకోవడం నామోషీ కాదని తెలు స్తుంది.పిల్లల్ని వంటింట్లోకి రానివ్వండి. వాళ్ళ సలాడ్స్ వాళ్లనే చేసుకోని వ్వం డి.ప్రతిరోజూ ఐదు కొత్త ఆంగ్ల పదాలు నేర్చుకునేటట్టు చూ డండి.మీ ఇంటి చుట్టుపక్కల వారితో పరిచయం చేసు కోమ నండి. వాళ్ళతో ఒక అనుబం ధం ఏర్పడనివ్వండి.అమ్మమ్మ, బామ్మ , తాతగార్లతో కొన్నిరో జుల పాటు గ డ ప నివ్వం డి. పెద్దవారితోఒకచక్కటిఅనుబం ధం ఏర్పడనివ్వండి. పెద్దవారి ప్రేమాభిమానాలు వారికి చా లా ఉపయోగం.మీ పిల్లల్ని మీరు పనిచేసే చోటుకు తీసు కెళ్లండి. మీరెంత కష్టపడి పని చేయడమే కాదు, వారికి మీ కష్టార్జితవిలువతెలుస్తుంది.వారం వారం జరిగే సంతకు తీసు కెళ్లండి. జాతర ఉంటే చూపిం చండి.వాళ్ళకి మొక్కలు నాట డం, మొక్కల సంరక్షణ లాంటి పనులు చేయించండి.పెర ట్లో కానీ కుండీలలో కానీ విత్తనా లు నాటించండి. వాళ్లకు చెట్ల గురించి, వాటి ప్రాముఖ్యత గురిం చి తెలియచేయండి. చెట్లు, వృక్షాలు వారి జీవి తంలో అంతర్భాగం అనే అవగాహన ఏర్పర చండి.మీ చిన్ననాటి అనుభవాలను వారికి తెలియచేయండి. మీ కుటుంబ చరిత్ర గురించి అవ గాహన కల్పించండి. పిల్లలు సెలవులు పూర్తి గా ఇంట్లో ఉ ం డకూడదు , బయట అడు కోవాలి అని ప్రోత్సహించండి. పిల్లలకు ఆటల్లో గాయ పడ డం సహజం, అలాగే ఆట లాడితే మురికిగా అవ్వడం కూడా సాధారణం. వాళ్ళకి నొప్పి తెలీనివ్వండి. అస్తమా ను సోఫాలో, కుర్చీల్లో కూర్చుం టే బద్ధకస్తులుగా తయారౌతా రు.పెంపు డు జంతువులు పెంచుకొనివ్వండి.మన పిల్లల కోసం మనం సమయం కేటాయిద్దాం.మన చేతుల్లో నే మన పిల్లల భవిష్యత్తు అనే విషయాన్నిమారువకండి.ఏవైనా పోటీ పరీక్షలు ఉంటే వాటి పట్ల ప్రోత్సాహాన్ని ఇవ్వండి



# దోమకొండలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలభిషేకం

కామారెడ్డి, మార్చి 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి) తెలంగాణ రాష్ట్రంలో బీసీలకు విద్య ఉ ద్యోగ రాజకీయ రంగాలలో 42% రిజర్వేషన్ల కల్పనకు కృషిచేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ చిత్రపటాలకు కామారెడ్డి జిల్లా దోమకొండ మండల బీసీ సంఘాలు పాలాభిషేకం చేశారు. గురువారం నాడు దోమకొండ పాతతాలూకా కేంద్రంలో పాలభిషేకం కార్యక్రమం చేపట్టి బీసీలకు విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లు కల్పనకు అసెంబ్లీ తీర్మానం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దోమకొండ బీసీ సంఘాల కృతజ్ఞతలు తెలిపారు. రేవంత్ రెడ్డి, షబ్బీర్ అలీ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి బీసీ సంఘాల ఐక్యత వర్ధిల్లాలి బీసీల అభ్యున్నతికి రాష్ట్రంలోని అన్ని పార్టీలు సహకరించాలని బీసీ సంఘాలు విజ్ఞప్తి చేశాయి. రేవంత్ రెడ్డి శబ్బీర్ అలీ లకు అనుకూలంగా బీసీ సంఘం నేతలు కార్యకర్తలు నినాదాలు చేశారు. తెలంగాణ అసెంబ్లీలో 42 శాతం రిజర్వేషన్ల తీర్మానంతో విద్యారంగం, ఉద్యోగ రంగం,రాజకీయ రంగాలలో బీసీలకు సముచిత వాటా దొరుకుతుందని బిసి సంఘాల నాయకులు పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు పార్లమెంటులో చట్టం తీసుకురావాలని, తొమ్మిదవ షెడ్యూల్ లో చేర్చాలని దోమకొండ బీసీ సంఘం నాయకులు కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ కాంగ్రెస్ సర్కారు బీసీలకు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో 42 శాతం రిజర్వేషన్ ల కోసం అసెంబ్లీలో తీర్మానం చేసిందని నాయకులు గుర్తు చేశారు. తెలంగాణ కాంగ్రెస్ సర్కార్ తరహాలో మిగతా బిజెపి రాష్ట్రాలలో బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తిరుమల గౌడ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు



సీతారామ్ మదు , బీసీ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు అబ్రబోయిన రాజేందర్, మాజీ ఎంపిటిసి నల్లపు శ్రీనివాస్, కో ఆప్షన్ సభ్య లు శమీ, రామస్వామి గౌడ్, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు భూపాల్ విజయానంద్, బత్తిని సిద్ధ రాములు, నయీం, రాజశేఖర్, ఉపాధ్యాయ సంఘం మాజీ అధ్యక్షుడు మర్రి శేఖర్, అబ్రవోయిన రాజు, కొండ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుకోలు కేంద్రాలు ప్రారంభాలు..





కోటగిరి తెలంగాణ పత్రిక మార్చ్ 20. కోటగిరి ఉమ్మడి మండల కేంద్రాలలో కోటగిరి సహకార సంఘంలో పోతంగల్ విశాల సహకార సంఘ ఆవరణలో రాష్ట్ర వ్యవసాయ సలహాదారు శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజ్ కేంద్రాలను ప్రారంభించారు. వరి ధాన్య కేంద్రాల ప్రారంభం సందర్భంగా పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..... రైతులు దాన్యాన్ని దళారులకు అమ్ముకొని మోసపోవద్దన్నారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని రైతులు తెలిపారు. క్వింటాకు బోనస్ 500 రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల అవకాశాన్ని రైతులు సద్వినియోగ పరచుకోవాలన్నారు ఏ గ్రేడ్ ధాన్యానికి 23 20 రూపాయలు, కామన్ గ్రేడ్ రకానికి 2300 రాష్ట్ర ప్రభుత్వం ధరను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ అధ్యక్షులు కూచి సిద్దు ఏఎంసి చైర్మన్ గైక్వాడ్ హనుమంతు వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి మాజీ జెడ్పిటిసిలు శంకర్ పటేల్ పుప్పాల శంకర్ మాజీ ఎంపీటీసీలు కొట్టం మనోహర్ కేశ వీరేశం సర్పంచ్ లు పత్తి లక్ష్మణ్ వర్ని శంకర్ బర్ల మధు అధికారులు... మండల వ్యవసాయ ఏవోలు రాజు నిషిత తహసిల్దార్ గంగాధర్ ఆకార సంఘాల కార్యదర్శిలు విట్టల్ శివాజీ ఏఎంసి డైరెక్టర్లు వివిధ గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కల్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల అమౌంటు మొత్తాన్ని పెంచడంతో పాటు

## - తులం బంగారం కూడా ఇవ్వాలి -అర్బన్ ఎమ్మెల్యే




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-20 నిజామాబాద్ లోని రాజీవ్ గాంధీ ఆడిటోరియం లో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి అండ్ షాదిముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొనడం జరిగిందిఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆడబిడ్డ పెళ్లి భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం కింద లక్షనూటపాదహారు రూపాలు అందించడం సంతోషంగా ఉందని అన్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం కల్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కుల అమౌంట్ మొత్తాన్ని పెంచడంతో పాటు ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం కూడా ఇవ్వాలని సంవత్సరం కాలం గడుస్తున్నా తులం బంగారానికి మోక్షం కలుగలేదని ఏద్దేవా చేసారు.చెక్కుల జారీ విషయంలో కూడా జాప్యం జరుగుతుందని మిత్తికి తెచ్చిన డబ్బులకు సగం వడ్డీయే అయితే ప్రయోజనం ఉండదు అని అప్లై చేసుకున్న రెండు నెలల కాలవ్యవధిలో చెక్కులు విడుదల చేయాలనీ ప్రభుత్వానికి అసెంబ్లీలో విజ్ఞప్తి చేస్తున్నారు.అనంతరం సౌత్, నార్త్ జోన్లకు చెందిన 565 మంది లబ్దిదారులకు 5,65,65,540/- (అక్షరాలా ఐదు కోట్ల అరవై ఐదు లక్షల అరవై ఐదు వేల ఐదు వందల నలపై రూపాయలు) విలువ గల చెక్కులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ , తాజా మాజీ కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు

# లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-20నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు వివిధ కారణాలతో అనారోగ్యంతో బాధపడి చికిత్స చేసుకున్న బాధితులకు సీఎం సహాయ నీది ద్వారా 66 మందికి 18,93,000 రూపాల విలువ గల చెక్కులు అందించడం జరిగిందన్నారు...ఎటువంటి జాప్యం లేకుండా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుండి అప్లై చేసుకున్న ప్రతి లబ్ధిదారుని దరఖాస్తును సెక్రటరేట్ కి పంపించడం జరుగుతుందని అన్నారు..రాష్ట్ర ప్రభుత్వం బాధితులకు అప్లై చేసుకున్న మొత్తంలో 15%, 20% మాత్రమే చెల్లిస్తుందని లక్షల్లో ఖర్చు ఉంటే 15వేలు, 20వేలు ఇస్తే సామాన్యులకు చికిత్స ఖర్చు ఆర్థిక భారంగా మారుతుందని అన్నారు..గత ఎమ్మెల్యే హయాంలో సంవత్సరాలు గసిన చెక్కులు రాలేదని ఇప్పుడు అప్లై చేసుకున్న 3 నెలలో చెక్కులు వచ్చేలా కృషి చేసిన ఎమ్మెల్యే కి లబ్ధిదారులు అందరు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేసారు.ఈ కార్యక్రమంలో బిజెపి కార్పొరేటర్లు,మండల అధ్యక్షులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# టీజీవోస్ డైరీ,క్యాలెండర్ ఆవిష్కరణ



నిజామాబాద్ జిల్లా( తెలంగాణ పత్రిక ) మార్చ్ 20: తెలంగాణ గెజిటెడ్ అధికారుల అసోసియేషన్ నిజామాబాద్ జిల్లా డైరీ,నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఈ సందర్భంగా అలీ షబ్బీర్ మాట్లాడుతూ,జిల్లా అధికారులు విధి నిర్వహణలో సమర్ధవంతంగా పనిచేసి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ప్రభుత్వ పథకాలు ప్రజల్లో తీసుకువెళ్లి అర్హులకు పథకాలు చేరే లా కృషి చేయాలని సూచించారు.టీజీవో సంబంధించిన చాలా సమస్యలు గత ప్రభుత్వంలో పెండింగ్ లో ఉన్నాయి అని ఆర్థికపరమైన బిల్లులుఇప్పటి వరకే కొన్ని పరిష్కారం చేసాం,మిగిలిన సమస్యలు కూడా విడతల వారీగా పరిష్కరిస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధనపల్ సూర్యనారాయణ. జిల్లా కలెక్టర్ హనుమంతు,నుడా చైర్మన్ కేశవేణుటీజీవో రాష్ట్ర కార్యవర్గం జిల్లా కార్యవర్గం సభ్యులు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కామారెడ్డిలో మోడల్ ఎంసెట్ పరీక్ష..

## - ఇంటర్ విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలి

కామారెడ్డి, మార్చి 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు ఈ ఆదివారం ఉదయం 10 గంటలకు ఉచిత మోడల్ ఎంసెట్ పరీక్షను వి ఆర్ కె అకాడమీ సహకారంతో నిర్వహించడం జరుగుతుందని టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు, టిఎన్ఎస్ఎఫ్ జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ బోండ్ల అంజల్ రెడ్డి లు పేర్కొనడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు,అంజల్ రెడ్డి లు మాట్లాడుతూ ఉచిత మోడల్ ఎంసెట్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో రావాలని, ఈ పరీక్ష రాయడం ద్వారా భవిష్యత్తులో జరగనున్న ఇంజనీరింగ్,మెడిసిన్ ఎంట్రన్స్ పైన అవగాహన ఏర్పడుతుందని,అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు బహుమతి మరియు ప్రశంస పత్రాలను,అభినందన జ్ఞాపికలను అందజేస్తామని అన్నారు.ఈ పరీక్ష నిర్వహించడానికి సహకరిస్తున్న విఆర్కే అకాడమీకి టిఎన్ఎస్ఎఫ రాష్ట్ర కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ ఎంట్రన్స్ పరీక్షలో పాల్గొనే విద్యార్థులు డాక్టర్ బాలు 9492874006,దత్తాద్రి 94408 62825,నవీన్ 9133676076 లకు సంప్రదించాలని అన్నారు.

# ప్రజా పాలనకు నిలువుటద్ధం రాష్ట్ర బడ్జెట్

## -సమాతూకంగా అభివృద్ధి మరియు సంక్షేమం

## -కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మార్చ్ 20 (తెలంగాణ పత్రిక):-తెలంగాణ అసెంబ్లీలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ అభివృద్ధిని సంక్షేమాన్ని సమతుల్యం చేస్తూ అన్ని రంగాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజా పాలనకు నిలువుటద్ధంలా ఉందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు గురువారం రోజున ఆయన విలేకరులతో మాట్లాడుతూ అనేక సవాళ్లను ఎదురుకుంటూ ఆర్థిక స్థిరత్వానికి బాటలు వేసేలా 3,04,965 కోట్లతో బడ్జెట్ రూపొందించారని అన్నారు రైతులకు మహిళలకు లబ్ధి చేకూర్చే విధంగా యువతకు స్వయం ఉపాధి కల్పించేలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని అన్నారు.ఆరు గ్యారంటీలు మరియు సంక్షేమ పథకాలకు లక్ష కోట్లకు పైన కేటాయించారని ఎస్సీ సంక్షేమం గ్రామీణభివృద్ధికి పెద్దపీట వేస్తూ వ్యవసాయం పంచాయతీ రాజ్ శాఖకు విద్యా నీటి పారుదల శాఖలకు భారీగా నిధులు కేటాయించారని అన్నారు.ముఖ్యంగా దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని భావించి యువతపై ప్రత్యేక దృష్టి సారించి ఎస్సి ఎస్టీ బీసీ మైనారిటీ యువతకు ఉపాధి కల్పించడానికి రాజీవ్ యువ వికాసం పథకంకు అధిక నిధులు కేటాయించారని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు దళిత బడుగు బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధికి మార్గ నిర్దేశనం చేసేలా ఈ బడ్జెట్ ఉందని అభివృద్ధి కొరకు అధిక నిధులు కేటాయించడం వల్ల ఈ బడ్జెట్ రాష్ట్ర ముఖచిత్రాన్ని మార్చేస్తుందని అన్నారు.

# బీసీలకు తీవ్ర అన్యాయం.. బీసీల బడ్జెట్ 40వేల కోట్లకు పెంచాలి

## - నీల నాగరాజు బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు



కామారెడ్డి, మార్చి 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)రాష్ట్ర వార్షిక బడ్జెట్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరిగింది.56 శాతం ఉన్న బీసీలకు కేవలం 3.74 శాతం రూ.11,405 కోట్లు మాత్రమే కేటాయించడం దారుణం అనికామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం ప్రతీ సంవత్సరం బీసీలకు 20 వేల కోట్ల బడ్జెట్ ను కేటాయిస్తామని చెప్పి,ఇప్పుడు మాట మార్చడం సరికాదన్నారు.ఇప్పటికే బీసీ విద్యార్థుల ఫీజు బకాయిలు 6000 కోట్లు పెండింగులో ఉన్నాయి,బీసీ గురుకులాలకు,సంక్షేమ వసతి గృహాలకు సొంత భవనాలు లేవు,వసతులు అసౌకర్యం గా ఉన్నా అని బీసీ విద్యార్థి సంఘం కామారెడ్డి జిల్లా అధ్యక్షులు నీళ్ల నాగరాజు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఉమ్మడి నిజామబాద్ లోని తెలంగాణ యూనివర్సిటీ కి 100 కోట్లు కేటాయించాల్సింది పోయి కేవలం 35 కోట్లు మాత్రమే కేటాయించి యూనివర్సిటీ అభివృద్ధిని నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారన్నారు. బీసీ లకు బడ్జెట్ ను 40 వేల కోట్లకు పెంచాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# జనగామలోవ్యక్తి అదృశ్యం



కామారెడ్డి , మార్చి 20,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)కామారెడ్డి జిల్లాబీబీపేట మండలంలోని జనగామ గ్రామానికి చెందిన జనగామ సాయిలు అనే వ్యక్తి కనిపించడం లేదని ఆయన భార్య మంజుల ఈనెల 5న బిబిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై ప్రభాకర్ తెలిపారు. జనగామ గ్రామానికి చెందిన జనగామ సాయిలు అనే వ్యక్తి మేస్త్రి పనిచేసేవాడని, ఈ నెల మూడున సుమారు మధ్యాహ్నం ఒంటిగంటకు ఇతరులతో ఫోన్ మాట్లాడుతున్నాడని, అతని భార్య మంజులకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఇంట్లో నిందిస్తుందని సుమారు రెండు గంటల ప్రాంతంలో తన తన ఇంటి దర్వాజాలు పెట్టి ఎటు వెళ్లిపోయినాడు అని, అనంతరం తాము వెతకగా అదే గ్రామానికి చెందిన దండగలరాములకు కామారెడ్డిలో కనిపించాడని తెలిపినట్లు ఆమె తెలిపారని, అనంతరం వారి బంధువుల ఇండ్లలో, గ్రామాలలో ఆచూకీ కోసం చూడగా ఎక్కడ ఆచూకీ లభించలేదని దాంతో ఈనెల 5న బీబీపేట పోలీస్ స్టేషన్లో ఆయన భార్య మంజుల ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నానీ, ప్రతి పోలీస్ స్టేషన్కు అతని ఫోటోను పంపించినట్లు ఎస్సై తెలిపారు.

# ఆత్మీయ కుటుంబ సభ్యులను పరామర్శించిన డిఎంహెచ్ఐ డాక్టర్:రాజశ్రీ





నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-20ఏర్గట్ల మండలం లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖఅధికారి డాక్టర్: రాజశ్రీ గురువారం ఏర్గట్ల మండలము తోర్తి గ్రామం లో ఆత్మీయ కుటుంబాలను పరామర్శించారు.ఇటీవలే అనారోగ్యం వల్ల చనిపోయిన కుండ శారద,ఎంపీ హెచ్ఐ, ( ఎఫ్ ) అలాగే అదే గ్రామానికీ చెందిన నిజాం కాలేజీ మాజీ ప్రిన్సిపల్ ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ నాయుడు అశోక్ సతీమణి సువర్ణ దేవి,గుండె నొప్పితో అకాలమరణం చెందడము తో కుటుంబసభ్యులను పరామర్శించారు, వారి ఈ సందర్భంగా వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ధైర్యంగా ఉండాలనీ, వారికి మనో ధైర్యాన్ని కల్పించాలని అన్నారు.

# రెసిడెన్షియల్ పాఠశాల గదులకు 20 ఫాన్స్ అందజేత



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి:-20విద్యుత్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో గురువారం దాస్ నగర్ లో గల మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాల మరియు జూనియర్ కళాశాల కు 20 సీలింగ్ ఫ్యాన్ లను అందజేయడం జరిగిందని 1104 యూనియన్ కంపెనీ ప్రెసిడెంట్ రఘునందన్ ఒక ప్రకటనలో తెలిపారు. తరగతి గదులలో ఫ్యాన్స్ సౌకర్యం లేకపోవడం వలన వేసవి వేడికి విద్యార్థులు తట్టుకోవడానికి సీలింగ్ ఫ్యాన్ లను అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్ శ్రీనివాస్ యూనియన్ జిల్లా కార్యదర్శి పి గంగాధర్, కో కన్వీనర్ తోట రాజశేఖర్, జేఏసీ నాయకులు బాలేష్ కుమార్, సురేష్ కుమార్, గంగారాం నాయక్, నాంపల్లి, మల్లేష్, మన్మోహన్, చంద్రశేఖర్, రాజేందర్, వేణుగోపాల్, నవీన్ రెడ్డి కళాశాల ప్రిన్సిపల్ స్వప్న మేడం విద్యార్థినిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థినిలు మంచిగా చదువుకొని మీ తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలని సూచించారు. ఇంకా మీకు ఎలాంటి సహాయ సహకారాలు కావాలన్నా మేము అండగా నిలబడతామని హామీ ఇచ్చారు.

# నిరుద్యోగ యువతకు 6000 కోట్లు బడ్జెట్ కేటాయించినందుకు ధన్యవాదాలు

## - ఎరుకల గిరిజన హక్కుల పోరాట సాధన సమితి.



నిజామాబాద్ జిల్లా(తెలంగాణ పత్రిక ) మార్చ్ 20హైదరాబాదులోని గాంధీభవన్లో రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని కోనేరు సాయికుమార్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎరుకల గిరిజన హక్కుల పోరాట సాధన సమితి తరపున మెమోరాండం సమర్పించినారు. చారిత్రాత్మక మైనటువంటి ఎస్సీ వర్గీకరణ బీసీ రిజర్వేషన్ పెంచుతూ రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎస్సీ,ఎస్టీ,బీసీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి పథకం కింద 6000 కోట్లు బడ్జెట్లో కేటాయించడానికి ధన్యవాదాలు తెలుపుతూ, అలాగే ఎస్టిలో కూడా వర్గీకరణ గురించి ఆలోచించాలని కోరుతూ మెమోరియల్ అందజేశారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ఆశయ సిద్ది కోసం అహర్నిశలు పనిచేస్తూ పాలనను పరుగులు పెట్టిస్తున్నారని,ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ కి ధన్యవాదాలు తెలియజేస్తూ కింది స్థాయి వరకు కూడా ఈ పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని తెలియజేయడం జరిగింది.

# ఇల్లు లేని ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు అందిస్తాం

**- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

రాజేంద్రనగర్ ప్రతినిధి,మార్చి 20,తెలంగాణ పత్రిక. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండల్ హమీదుల్లా నగర్ గ్రామంలో 20 కుటుంబాలకు రెండు పడక గదుల ఇళ్ల పట్టాల పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. రాజేంద్రనగర్ ఆర్డిఓ, శంషాబాద్ మండల తాసిల్దార్ తో కలిసి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఇళ్ల పట్టాల పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు ప్రతి ఒక్కరికి ఇండ్లు సమకూరేలా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అందుకు తన వంతు కృషిగా నియోజకవర్గంలో అర్హులైన వారందరికీ ఇల్లు అందేలా చేస్తానని తెలియజేశారు. పట్టాలు పొందిన లబ్ధిదారులందరూ సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజు, గ్రామ మాజీ సర్పంచ్ సతీష్ యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ మోహన్ నాయక్, ఫాక్స్ చైర్మన్ దావణాకర్ గౌడ్, నార్సింగి ఏఎంసీ డైరెక్టర్ ఆనెగౌని శ్రీకాంత్ గౌడ్,మాజీ సర్పంచులు దండు ఇస్తారి, జగన్



గౌడ్, మాజీ ఎంపీటీసీలు కొడావత్ రవీందర్ నాయక్, పూసలపాటి యాదయ్య గౌడ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, పాల్మకుల మాజీ ఉపసర్పంచ్ ప్రవీణ్ గౌడ్, మహేందర్ ముదిరాజ్,కోటేష్ ఫక్రుద్దీన్,ఆనంద్ ,శ్రీశైలం, షాపూర్, జగదీష్, శ్రీశైలం,గడ్డం అశోక్ యాదవ్,లక్ష్మారెడ్డి బొక్క ఆంజనేయులు,బొద్దం అశోక్ యాదవ్,రాజేష్ నాయక్, వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు పాల్గొన్నారు.

# చదువుకోవట్లేదని చెంచాతో వాత పెట్టిన తల్లి

**- ఆపై పిల్లలతో కలిసి అదృశ్యం.**

రాజేంద్రనగర్ ప్రతినిధి మార్చి 20 తెలంగాణ పత్రికరాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ మండల్ తొండుపల్లి గ్రామానికి చెందిన చింతమోని భవాని తన నాలుగు సంవత్సరాల వయసు గల కొడుకు చదవలేదని చెంచా కాల్చి వాత పెట్టింది. ఇది గమనించిన తన కుటుంబీకులు భవాని భర్తకు లవకేష్ కి తెలియజేయడంతో ఫోన్లో మందలించాడు. దీంతో భవాని తన (కూతురు11నెలలు) కొడుకు (4 సం)తో కలిసి ఇంట్లో చెప్పకుండా వెళ్ళిపోయింది. భవాని భర్త లవ్కేష్ చుట్టుపక్క ప్రాంతాలలో వెతికిన ఆచూకీ లభించకపోవడంతో పోలీసులను ఆశ్రయించినట్లు శంషాబాద్ పోలీస్ స్టేషన్ హౌస్ ఇన్స్పెక్టర్ కె నరేందర్ రెడ్డి తెలిపారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# మేడిపల్లి రైతు వేదికలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

యాచారం మార్చ్ 20 (తెలంగాణ పత్రిక):-అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని అమెజాన్ వారు కన్సన్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో యాచారం మండలం మేడిపల్లి రైతు వేదికలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.అందులో భాగంగా కన్సన్ ఇండియా వారి భాగస్వామ్యంతో నిర్వహించుచున్న సంకల్ప్ ప్రాజెక్ట్ అభ్యర్థులకు ప్రోత్సాహకాలను సత్కారాలను అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని సత్కరించడం జరిగింది.మేడిపల్లి,నానక్ నగర్ గ్రామ పంచాయతీల పరిధిలోని ఔత్సాహిక మహిళా పారిశ్రామికవేత్తలను వ్యవస్థాపక అభివృద్ధి శిక్షణ కార్యక్రమ అభ్యర్థులకు వారి వ్యాపార ఆలోచనలకు మార్కెటింగ్ విధానాలకు అమెజాన్ వారు ప్రైజ్ మని అందించడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఎంపీడీవో నరేందర్ రెడ్డి,అమెజాన్ రీజినల్ మేనేజర్ లత,ఏపిఎం సాంబశివుడు,పిఎసిఎస్ డైరెక్టర్ స్వరూప,ప్రాజెక్ట్ లీడ్ మల్లేష్,ఫీల్డ్ కోఆర్డినేటర్ లక్ష్మయ్య,అమెజాన్ వాలంటీర్స్,మేడిపల్లి నానక్ నగర్ గ్రామాల మహిళలు పాల్గొన్నారు.



# మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ ఏకత్వ 2025 వార్షికోత్సవ వేడుకలు

**- పట్టుదల, స్వయంకృషితో ఎదిగిన మల్లారెడ్డి**
**- నేటి యువతరానికి ఎంతో ఆదర్శం,**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి, (తెలంగాణ పత్రిక) మార్చి 20:సూరారంలోని మల్లారెడ్డి విశ్వవిద్యాపీట్ ఆధ్వర్యంలో నిర్వహించిన "ఏకత్వ 2025" వార్షికోత్సవ వేడుకల కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , మల్లారెడ్డి కళాశాలల అధినేత, ఎమ్మెల్యే మల్లారెడ్డి , అర్జున్ రెడ్డి ఫేమ్, సినీ హీరో విజయ్ దేవరకొండ హాజరయ్యారు. ఈ సంధర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను , యువతను ఎంతగానో అలరించాయి.అనంతరం బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ తో పాటుగా ఇతర ముఖ్య అతిథులు మాట్లాడుతూ. పట్టుదల, స్వయంకృషితో ఎదిగిన మల్లారెడ్డి నేటి యువతరానికి ఎంతో ఆదర్శమని, విద్యార్థులు విద్యతోపాటు ఇతర రంగాలలో రాణించేలా వారిని ప్రోత్సహిస్తున్న మల్లారెడ్డి విశ్వ విద్యాపీట్ సంస్థకు మా అభినందనలు. విద్యార్థులు కష్టపడి చదివి కన్న తల్లిదండ్రులకు, పుట్టిన ప్రాంతానికి మంచి పేరు తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్, వైస్ చైర్మన్ ప్రీతి రెడ్డి, సూరారం డివిజన్ కార్పొరేటర్ మంత్రి



సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలు షురూ..

మందమర్రి టౌన్ మార్చ్ 20 (తెలంగాణ పత్రిక)తెలంగాణ పదో తరగతి పరీక్షలు ఈనెల 21 నుంచి వచ్చే నెల 4వ తేదీ వరకు జరగనున్నాయి, ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది,పరీక్షలు నిర్వహణకు సంబంధించి హాల్ టికెట్లను కూడా పాఠశాల విద్యాశాఖ అధికారిక వెబ్ సైట్ లో అందుబాటులో తీసుకు వచ్చింది, మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే ఈ పరీక్షలకు 5,09403 మంది విద్యార్థు లు హాజరుకానున్నారు దీనికోసం 2,650 పరీక్ష కేంద్రాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది,ఆయా తేదీల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు ఈ పరీక్షలు నిర్వ హించనుంది. తాజాగా ఎస్ఎస్సీ బోర్డు విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం.. మార్చి 21వ తేదీన ఫస్ట్ లాంగ్వేజ్, మార్చి 22వ తేదీన సెకండ్ లాంగ్వేజ్, మార్చి 24వ తేదీన ఇంగ్లీష్, మార్చి 26వ తేదీన మ్యాథ్స్, మార్చి 28వ తేదీన ఫిజిక్స్, మార్చి 29వ తేదీన బయాలజీ, ఏప్రిల్ 2వ



తేదీన సోషల్ స్టడీస్ పరీక్షలు నిర్వహించనున్నారు.అలాగే.. ఏప్రిల్ 3న ఒకేషనల్ కోర్సు పేపర్-1 లాంగ్వేజ్ పరీక్ష, ఏప్రిల్ 4న ఒకేషనల్ కోర్సు పేపర్-2 లాంగ్వేజ్ పరీక్ష నిర్వహించనున్నారు.

# పాలాభిషేకం చేసిన యువజన కాంగ్రెస్...


మందమర్రి టౌన్ మార్చి 20 (తెలంగాణ పత్రిక )తేదీ 20/03/2025చెన్నూర్ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ. బీసీలకు 42 శాతం రిజర్వేషన్. రాజీవ్ యువ వికాస్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఉపముఖ్యమంత్రి మల్లుబట్టి విక్రమార్క కి మంత్రివర్యులు దామోదర్ నరసింహ కి పొన్నం ప్రభాకర్ కి మంచిర్యాల జిల్లా అధ్యక్షురాలు సురేఖ మేడమ్ కి యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి కి చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన యువజన కాంగ్రెస్ నాయకులు చెన్నూరు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి నయుం మాట్లాడుతూ బిల్లు ఆమోదం పొందిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి పాలాభిషేకం చేయడం జరిగింది. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పనుల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ కుల గణన ద్వారా బీసీలకు సమానమైన వాటా దక్కిందని అది కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని ఈ సందర్భంగా వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో



మందమర్రి మండల అధ్యక్షులు శనిగారపు సాగర్ జిల్లా జనరల్ సెక్రటరీ నోముల రాజేందర్ గౌడ్ యువజన కాంగ్రెస్ నాయకులు వద్దూరి సునీల్ కుమార్ సల్లూరి సుధాకర్ మరియు దుర్గ%శీ% అశోక్ మాటూరి రంజిత్ శ్రీనివాస్ నరేష్ మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# మందమర్రి ఉపాధ్యాయుడికి జాతీయ స్వదేశీ భూషణ్ అవార్డు

మందమర్రి టౌన్ మార్చి 20 (తెలంగాణ పత్రిక)మంచిర్యాల జిల్లాబీ మందమర్రి సింగరేణి ఉన్నత పాఠశాలలో హిందీ ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న జామి ప్రసాదరావు హిందీ బోధన ఉపాధ్యాయులుగా సేవలు అందిస్తూనే హిందీలో రచించబడిన వందలాది రచనలకు గుర్తింపుగా జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత డాక్టర్ లకావత్ సిల్మా నాయక్ ఉపాధ్యాయ వృత్తితో పాటు సేవ్ ఎర్త్ ఫౌండేషన్ ప్రధాన సలహాదారుగా వ్యవహరిస్తూ పర్యావరణ పరిరక్షణ జల సంరక్షణ సహజ వనరుల సంరక్షణ ఆధ్యాత్మిక ధార్మిక కార్యక్రమాలలో



పాల్గొంతున్న ఆయన చేస్తున్న కృషిని గుర్తించి సమాజ సేవలకు గుర్తింపుగా స్వదేశీ భూషణ్ అవార్డు 2025 కు ఎంపిక కావడం హర్షణీయం. ఈ సందర్భంగా వారికి ఉత్తరప్రదేశ్ లోని పవిత్ర భూక్షేత్ర ప్రాంతం అయోధ్యలో ఏప్రిల్ ఒకటి నుండి 5వ తారీఖు వరకు జరిగే అంతర్జాతీయ సదస్సులో ఈ స్వదేశీ భూషణ్ 2025 అంతర్జాతీయ అవార్డును తెలంగాణ రాష్ట్రానికి చెందిన జామి ప్రసాదరావు కు, డాక్టర్ లకావత్ సిల్మా నాయక్ కు, డాక్టర్ టి సురేందర్ కు అందజేయనున్నట్లు స్వదేశీ సంస్థాన్ ఇండియా వ్యవస్థాపకులు ఎస్ బి సాగర్ ప్రజాపతి ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ

చెన్నూర్/మార్చి 20 (తెలంగాణ పత్రిక): మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులను మందమర్రి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్ రాజేశ్వర్ పరిశీలించారు. మందమర్రి మండలంలోని ఆదిలిపేట, పొన్నారం గ్రామపంచాయతీ పరిధిలో కొనసాగుతున్న చేపట్టిన ఉపాధి హామీ పథకం పనులను గురువారం పరిశీలించారు. పని స్థలాల్లో వేసేవి రక్షణ చర్యలు చేపట్టడంతో పాటు కూలీలకు సరైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.ఉపాధి హామీ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న కుంటనుపరిశీలించారు.అనంతరం చేల్లకు వెళ్ళే రోడ్డు మొరం పనులను ప్రారంభించారు. ఆయన వెంట టిఏ రాజమల్లు, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, మాజి సర్పంచ్ సంకె లక్ష్మి, కాంగ్రెస్




నాయకులు మాసు సంతోష్ కుమార్ పెంచాల రాజలింగు లు పాల్గొన్నారు.

# భైంసా లో సమాచార హక్కు చట్టం 2005 పైన అవగాహన కార్యక్రమం

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మర్చి 20:- భైంసా పట్టణంలోని సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటీ డివిజన్ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎం ఏ సలీం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు డివిజన్ పరిధిలో కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. అలాగే నిర్మల్ జిల్లా సెక్రెటరీగా హుజూర్ అలీ, భైంసా పట్టణ అధ్యక్షులుగా మోయిజ్ అహ్మద్, ఉపాధ్యక్షులు వాడేకర్ లక్ష్మణ్. పట్టణ ప్రధాన కార్యదర్శి తంజీద్ కాషిఫ్ భైంసా టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ మిన్హాజ్ అహ్మద్వైస్ ప్రెసిడెంట్ ఎండి అఫ్జల్షభైంసా పట్టణ కార్యదర్శి ఇర్షాద్ హుస్సేన్ లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులుగా ఉన్నటువంటి సయ్యద్ హైదర్ పాల్గొని నూతనంగా ఎన్నికైన సభ్యులను అభినందించారు అలాగే త్వరలోనే భైంసా డివిజన్లోని అన్ని మండలాలలో కార్యవర్గ కమిటీలు ఏర్పాటు చేసి అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శిలను నియమిస్తానని తెలిపారు అలాగే ప్రతి మండల కేంద్రంలో సమాచార హక్కు చట్టం 2005 అవగాహన



కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యవంతులుగా చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ వినోద్ కుమార్ కార్యనిర్వాక అధ్యక్షులు అబ్దుల్ సాదిక్ నిర్మల్ డివిజన్ అధ్యక్షులు జహీర్ హైమద్ పాల్గొన్నారు.

# ప్రజా శ్రేయస్సే కాంగ్రెస్ లక్ష్యం...

**- బడ్జెట్లో అన్ని వర్గాలకు కేటాయింపు పట్ల హర్షం**
**- మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రావుల గంగారెడ్డి**

నిర్మల్ జిల్లా ముధోల్ (లోకేశ్వరం) మార్చి 20 (తెలంగాణ పత్రిక):రాష్ట్ర అసెంబ్లీలో ఆర్థిక శాఖ మంత్రి ప్రవేశపెట్టిన బడ్జెట్ అన్ని వర్గాల అభివృద్ధికి తోడ్పాటును అందించే విధంగా ఉందని ముధోల్ మండల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రావుల గంగారెడ్డి హర్ష%శీ% వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా శ్రేయస్సే కాంగ్రెస్ లక్షమని రేవంత్ రెడ్డి మరోసారి నిరూపించారని,రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో 6 గ్యారంటీలకు భారీగా నిధులు కేటాయించిందని



పేర్కొన్నారు. ఉచిత కరెంటు- చేయూత- ఆరోగ్యశ్రీ- ఫ్రీబస్సు- రూ 500 గ్యాస్ సిలిండర్- ఇందిరమ్మ ఆత్మీయ భరోసా- రైతు భరోసా కు భారీగా నిధులు కేటాయించి ప్రజల బడ్జెట్ అని ప్రభుత్వం నిరూపించిందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ప్రజల అభ్యున్నతి కోసం బడ్జెట్లో నిధులు కేటాయించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర బడ్జెట్ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ శ్రేణులు బడ్జెట్ కేటాయింపులపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని కోరారు.

## జనగామ జిల్లా పేరును మార్చాలి



**-నారాయణ గౌడ్**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మర్చి 20:- జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నం నారాయణ గౌడ్ అన్నారు. గురువారం దిలార్పూర్ మండల్ బన్నపల్లి గ్రామంలో జనగామ జిల్లాకు పాపన్న గౌడ్ జిల్లాగా నామకరణం చేయాలని డిమాండ్ చేస్తూ కరపత్రాలను విడుదల చేశారు.గౌడ సమన్వయ వేదిక ఆధ్వర్యంలో నిరాహార దీక్షకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపారు

## ఆర్మూర్ ఎమ్మెల్యే కి బర్త్ డే విషేస్ తెలిపిన ఎంపి



ఆర్మూర్ ( తెలంగాణ పత్రిక ) మార్చ్ 20నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కొండగట్టు అంజన్న ఆశీర్వాదం మీపై ఎల్లప్పుడూ ఉండాలని ప్రార్థిస్తున్నానని 'ఎక్స్' వేదికగా ఎంపి ధర్మపురి అర్వింద్ పోస్టు చేశారు.

## ఊరి బడిని కాపాడుకుందాం...

ప్రభుత్వాలు మారినప్పుడల్లా విద్యా రంగంలో సంస్కరణలు ప్రవేశ పెట్టడం సర్వసాధారణం అయింది. ముందు క్లస్టర్ పాఠశాల వ్యవస్థను తెచ్చారు. మొత్తం ప్రాథమికోన్నత పాఠశాలలను మూసివేసేందుకు ప్రయత్నం చేశారు. 2017లో విద్యారంగంలోకి వ్యాపార రంగంలో ఉన్న ఎఫ్.ఐ.సి.సి.ఐ అనే సంస్థను ప్రవేశ పెట్టడానికి కూడా ప్రయత్నించారు. ఈ నేపథ్యంలోనే 2020లో కరోనా వచ్చింది. ఈ కాలంలోనే కనీసం చర్చ లేకుండానే కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా జాతీయ విద్యావిధానం-2020 ప్రవేశపెట్టింది. 5,8 తరగతిలో పరీక్షలు, వృత్తి విద్యా కోర్సులు, ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రోత్సాహం, నాలుగు సంవత్సరాల డిగ్రీ కోర్సు ఇవన్నీ ముందుకు వచ్చాయి. దీన్ని అమలు చేయడానికి చాలా రాష్ట్రాలు తటపటాయిస్తుండగా వైసిపి ప్రభుత్వం ఈ సంస్కరణ అమలు చేస్తూనే, ప్రపంచ బ్యాంక్ నుంచి రూ.1876 కోట్లు అప్పు తెచ్చుకుని 'సాల్ట్' పథకాన్ని ముందుకు తెచ్చింది. సర్క్యులర్ 172ని విడుదల చేసింది. దానికి కొనసాగింపుగా జీవో 117 విడుదల చేసింది. ఇక సంస్కరణలు వేగవంతంగా ముందుకు పోయాయి. అంతర్జాతీయ విద్యార్థిగా తయారు చేయడం మా లక్ష్యమని ఒక మంచి స్లోగన్ ముందుకు తీసుకొచ్చారు. ఏ ఒక్క బడి మూసేయం, ఒక్క ఉపాధ్యాయుడిని తగ్గించం అనే మరొక క్యాచీ స్లోగన్ విద్యారంగం మీదకి వదిలారు. జీవో 117 వల్ల విద్యా వ్యవస్థ విచ్ఛిన్నమవుతుందని ఉపాధ్యాయ సంఘాలు, ఎమ్మెల్సీలు, విద్యా ప్రముఖులు మొత్తుకున్నా ఇది మా పాలసీ అనే పేరుతో అత్యంత దుర్మార్గంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్ళింది. దీన్ని రద్దు చేయాలని పెద్ద ఎత్తున పోరాటాలు జరిగాయి. 2024 ఎన్నికల్లో జీవో 117ని రద్దు చేస్తానని చెప్పిన తెలుగుదేశం కూటమి అధికారంలోకి వచ్చింది. ఇప్పటికీ జీవో నెంబర్ 117ని రద్దు చేస్తామని చెబుతూనే ఆ 117 ఆధారంగా మళ్ళీ సంస్కరణలను ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తున్నది. 2018-19 విద్యా సంవత్సరంలో 39,29,019 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. 2021-22లో 44,29,569 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్నారు (ఇది కరోనా కాలం). 2025-26లో 33,62,093 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారు. గత 5 సంవత్సరాలలో 10,49,596 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలను వదిలి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళినట్లుగా గణాంకాలు చెబుతున్నాయి. ప్రైవేటు పాఠశాలల్లో ఈ సంవత్సరం 34,02,049 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 49 శాతం మంది మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో ఉంటే, 51 శాతం మంది ప్రైవేటు పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్నారు. గత ప్రభుత్వం అమలు చేసిన సంస్కరణల వల్ల 3,4,5 తరగతుల విద్యార్థులకు సబ్జెక్టు బోధన చేస్తామని చెప్పి హైస్కూల్‌కు తరలించారు. కొద్దిమంది ప్రభుత్వ హైస్కూల్‌కి వెళితే, కొద్ది మంది ప్రైవేట్‌కి వెళ్ళిపోయారు. ఇప్పుడు మరలా హైస్కూల్ కంటే మోడల్ ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులుంటే నాణ్యమైన విద్య వస్తుందని చెప్తున్నారు. ఇప్పటికే హైస్కూళ్ళలో ఉన్న 3,4,5 తరగతి పిల్లలను తిరిగి మోడల్ ప్రాథమిక పాఠశాలలకు తరలిస్తామని చెబుతున్నారు. హైస్కూల్‌లో ఉన్న 3,4,5 తరగతి పిల్లలు ఎంతమంది తిరిగి మోడల్ ప్రైమరీ పాఠశాలల్లో చేరతారో చెప్పలేం. ఈ సంస్కరణలు ప్రభుత్వ బడులలో విద్యార్థుల సంఖ్యను పెంచలేకపోయాయి.

# మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాల

**- జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**
**- నిర్మల్ జిల్లాకు మహిళా సంఘాలే బ్రాండ్ అంబాసిడర్లు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మర్చి 20:- గురువారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో మార్చి 8 మహిళా దినోత్సవం పురస్కరించుకొని, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన కలెక్టర్, అధికారులకు సమాఖ్య సభ్యులు పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. కలెక్టర్, అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన గావించి ఈ కార్యక్రవరాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలిూన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు నేడు తమ స్వయంకృషితో అన్ని రంగాలలో రాణించగలుగుతున్నారని తెలిపారు. నిర్మల్ జిల్లా స్వయం సహాయక సంఘాలకు జాతీయస్థాయిలో అనేక అవార్డులు లభించాయని, ఇది ఎంతో గర్వకారణమైన విషయమని తెలిపారు. జిల్లా పేరును జాతీయస్థాయిలో నిలబెట్టినందుకుగాను డిఆర్డిఓ విజయలక్ష్మి, మహిళా సంఘాలకు అభినందనలు తెలియజేశారు. ఇదే ఉత్సాహంతో ముందుకు సాగుతూ, భవిష్యత్తులో స్వయం సహాయక సంఘాలు మరిన్ని అవార్డులు, ప్రోత్సాహకాలు సాధించాలని ఆకాంక్షించారు. నిర్మల్ జిల్లాకు మహిళా సంఘాలే బ్రాండ్ అంబాసిడర్లని కొనియాడారు. నిర్మల్ కొయ్య బొమ్మలను భావితరాలకు అందించుటకై కొయ్య బొమ్మల తయారీలో వినియోగించే పొనికి కర్రలను ఉత్పత్తి చేయడానికి సమాఖ్య ఆధ్వర్యంలో పొనికి వనాలు పెంచడం గొప్ప విషయం అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకుగాను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా సాధికారితకు ఎన్నో రకాల పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నాయని తెలిపారు. పథకాలన్నింటినీ మహిళలు సద్వినియోగపరుచుకొని వ్యాపారం, స్వయం ఉపాధి ఏర్పరచుకొని ఆర్థికంగా ఎదగాలన్నారు. జిల్లా స్వయం సంఘాలు బ్యాంకు లింకేజీ, రుణ వితరణ, తదితర అంశాలలో అగ్రగామిగా ఉందన్నారు. మితిమీరిన ఎరువులు వాడి పంట ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా నేడు ఎన్నో రకాల వ్యాధులకు గురవుతున్నామని తెలిపారు. సాంప్రదాయ పంటలు, సాంప్రదాయ ఆహారపు అలవాట్ల వైపు మళ్లే విధంగా మహిళా సమాఖ్య సంఘాలు అడుగులు వేయాలన్నారు. దీనికోసమే జిల్లాలో ప్రత్యేకంగా నాణ్యమైన విత్తనాలను సేకరించి, పరీక్షలు జరిపి మండలాల వారిగా మహిళా సంఘాలకు విత్తనాలను అందజేసి విత్తన నిధులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. విత్తన నిధికి సంబంధించి పోస్టర్ ను కలెక్టర్, అధికారులు, మహిళా సమాఖ్య సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. మహిళల తో కలిసి కేక్ ను కోసి మహిళలకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్



రెవెన్యూ కిషోర్ కుమార్, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా మహిళా సమాఖ్య సంఘం అధ్యక్షురాలు గంగామణి, మహిళ సమాఖ్య సభ్యులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీల ప్రతినిధులందరూ ఎన్నికల సంఘం నిబంధనలపై అవగాహన కలిగి ఉండాలి

**- కలెక్టర్ అభిలాష అభినవ్**
**- 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరిని తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునే విధంగా చర్యలు**

నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-మర్చి 20:- గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పలు రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలకు సంబంధించిన అన్ని నియమాలు, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రాజకీయ పార్టీలు బూత్ లెవల్ ఎజెంట్లుగా నియమించుకోవాలని, ఎజెంట్ల బాధ్యతలు, హక్కులను తెలియజేయాలని సూచించారు. ఫారం 6, 7, 8 లకి సంబంధించి దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతుందన్నారు. ఓటరు జాబితాలో ఉన్న తప్పులను సరిదిద్దుకునే అవకాశం కల్పించడం జరిగిందని, ఓటర్లు తమ పేరు, చిరునామా, తదితర వివరాలు సవరించుకుకోవాలనుకుంటే తహసిల్దార్, మున్సిపల్, ఆర్డీఓ కార్యాలయాల్లో తమ దరఖాస్తులను ఇవ్వవచ్చునన్నారు. నూతన ఓటర్ల నమోదు ప్రక్రియ కొనసాగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండిన ప్రతి ఒక్కరిని తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఒకే ఓటరు ఇతర చోట్ల ఓటు హక్కు ఉన్న, నకిలీ ఓటర్ల ఏరివేత ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు జిల్లా యంత్రాంగం తీసుకునే చర్యల్లో రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్నకల్యాణి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, బిజెపి, టిడిపి, వైఎస్సార్ సిపి, ఎంఐఎం ఆమ్ ఆద్మీ పార్టీల ప్రతినిధులు కొరిపెల్లి శ్రావణ్ రెడ్డి, రమేష్, నరేష్, మజార్, షేక్ హైదర్ లు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో అంబరాన్ని అంటిన సంబరాలు

**-బారి ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ**

తెలంగాణ పత్రిక మార్చి 20 దండేపల్లి దండేపల్లి మండల కేంద్రంలోనూ అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు, బీసీల రిజర్వేషన్ల పెంపు బిల్లు, రాజీవ్ యువ వికాసం పథకం, శాసనసభలో తీర్మానం చేసి ఆమోదం తెలిపినందుకు,రైతులకు పంట బోనస్ రూపాయలు ఇచ్చినందుకు మరియు మంచిర్యాల నియోజకవర్గం లో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేస్తున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు దండేపల్లి మండలం గూడెం ఎత్తిపోతల పథకం ద్వారా మరియు కడెం ప్రాజెక్టు ద్వారా పుష్కలమైన సాగునీరు అందిస్తూ దండేపల్లి మండలాన్ని సస్య శామలంగ తీర్చిదిద్దుతున్నందుకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ధన్యవాదాలు తెలుపుతూ సంబరాలు చేసుకోవడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ,సోనియా గాంధీ ,రాహుల్ గాంధీ ,రేవంత్ రెడ్డి ,భట్టి విక్రమార్క, ప్రేమ్ సాగర్ రావు , పేర్ల నినాదాలతో దండేపల్లి మండల కేంద్రం దద్దరిల్లింది. డప్పు వాయిద్యాలు, బ్యాండ్ మెలాలతో బాణాసంచ టపాకాయలు పెల్చుతు బారి ర్యాలీ తీసినారు.ముందుగా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ర్యాలీ తో అంబేద్కర్ విగ్రహం వరకు చేరి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసినారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాలు సువర్ణ




అక్షరాలతో లిఖించదగినవని కొనియాడారు. భారత్ జూడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉందని కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ, బీసీ రిజర్వేషన్ల పెంపు,కుల గణన, వంటి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకోవడం కాంగ్రెస్ పార్టీకే సాధ్యమని అన్నారు మంచిర్యాల నియోజకవర్గం తెలంగాణ రాష్ట్రంలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో నిలబెట్టుటకు మంచిర్యాల శాసనసభ్యులు ప్రేమ్ సాగర్ రావు నిరంతరంగా శ్రమిస్తున్నారని కొనియాడారు ఈ కార్యక్రమంలో గడ్డం త్రిమూర్తి గడ్డం శ్రీనివాస్ ముత్యాల శ్రీనివాస్ అక్కల వెంకటేశ్వర్లు ప్రేమ్ చంద్ రైతులు యువకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు



పాల్గొన్నారు.,,

# శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులది కీలక పాత్ర

**- పోలీసులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి**
**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో 20 గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్స్ మలక్పేట, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో పోలీసులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో పాటు వనపర్తి శాసనసభ్యులు తూడి మెగా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. వీరితోపాటు రాష్ట్ర బాలల సంరక్షణ కమిటీ సభ్యురాలు అపర్ణ, ఐఎంఏ అధ్యక్షులు బాబు, యశోద ఆసుపత్రి జనరల్ సర్జన్ శ్రావ్య సింధు తదితరులు వేదికపై హాజరయ్యారు.కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతలు కాపాడడంలో పోలీసులది కీలక పాత్ర అని, కాబట్టి పోలీసులు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి లేదా కనీసం సంవత్సరానికి ఒకసారి అయినా వైద్య పరీక్షలు చేయించుకోవాలని, తద్వారా మనకి ఏవైనా రోగాలు వచ్చే అవకాశం ఉంటే ముందుగానే తెలుసుకొని జాగ్రత్త చర్యలు తీసుకోగలుగుతామని చెప్పారు.జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ తరఫున ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నామని అందులో భాగంగా మిషన్ మధుమేహ, టీబీ వంటి కార్యక్రమాలతో ప్రజలందరికీ పరీక్షలు చేసి వాటిపై ముందస్తుగా అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ మెడికల్ క్యాంపు ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతలు కాపాడడం కోసం పోలీసులు 24 గంటలు అందుబాటులో ఉండి శ్రమిస్తారని, వారికి ఆరోగ్యం కూడా ఎంతో ప్రధానమని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య రంగానికి ప్రథమ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. జిల్లా కలెక్టర్ కూడా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి విద్యా వైద్యంపై ప్రధాన దృష్టి సారించారని కొనియాడారు. అడిగిన వెంటనే వైద్య రంగానికి అన్ని విధాలుగా సహకారం అందిస్తున్నారని చెప్పారు. వనపర్తి జీజీహెచ్ కు, ఎం సి హెచ్ కు ఆక్సిజన్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వనపర్తి నియోజకవర్గం లోని పెబ్బేరు కు 30 పడకల ఆసుపత్రి, వనపర్తి లో 500 పడకల ఆసుపత్రి నిర్మించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది అన్నారు. జిల్లా ఎస్పీ గిరిధర్ రావుల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాలను అమలు పరచడంలో



పోలీసులు కీలకంగా వ్యవహరిస్తున్నారని, పోలీసులు ఐరన్ హ్యాండ్ ఆఫ్ ద స్టేట్ అని పేర్కొన్నారు. పోలీసులకు ఆరోగ్యం అనేది చాలా ముఖ్యమని, కాబట్టి ప్రతి ఒక్కరూ ఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైద్య పరీక్షల శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ క్యాంపులో పరీక్షలు చేయించుకున్న తర్వాత పోలీసులకి ఏమైనా సమస్యలు నిర్ధారణ అయితే ట్రీట్మెంట్ కూడా ఇవ్వడం జరుగుతుందని ఇందుకు సహకరిస్తున్న వైద్య శాఖ అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. జిల్లా కలెక్టర్ కూడా జిల్లాలో పోలీసు శాఖ బలోపేతానికి ఎంతో సహకారం అందిస్తున్నారని కొనియాడారు.

## మౌంటెన్ బైక్ సైక్లింగ్ విజేతను ఘనంగా సన్మానించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,జిల్లా కలెక్టర్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 20 :మౌంటెన్ బైక్ సైక్లింగ్ విజేత భూక్య ప్రసాదును ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు లు గురువారం శాలువాతో సత్కరించి అభినందించారు.రాజపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన భూక్యా ప్రసాద్ నాయక్ 9వ, తరగతి సిద్దిపేట ప్రభుత్వ పాఠశలలో చదువుతూ సిద్దిపేటలో హాస్టల్ ఉంటూ కేలో ఇండియా ఆకడామీలో శిక్షణ పొంది ఇటివల జరగిన 9వ రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొన్నాడు.అందులో టైమ్ ట్రాయల్ 6 కె. ఎం. సిల్వర్ మెడల్ మాస్ స్టార్ట్ 10 కిలోమీటర్లు గోల్డ్ మెడల్ సాధించాడు.మౌంటెన్ బైక్ సైక్లింగ్ ఛాంపియన్షిప్ జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగింది ఈనెల 28 నుండి 31 వరకు జరుగు పోటీలకు తెలంగాణ నుండి ప్రాతినిథ్యం వహిస్తున్నారు హర్యానా లో పార్టిసిపెంట్ చేయబోతున్నాడు.జాతీయస్థాయిలో గెలిచి ఆలేరు నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అభినందించారు.తన వంతు ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు రాంజీ నాయక్ చౌహాన్ రాజపేట మండలం ఎస్టీ సెల్ అధ్యక్షులు మన్య నాయక్ పుట్టే గూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నరసింహ నాయక్ వినోద్ నాయక్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలి: ఎమ్మెల్యే సామేలు





యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 20 :ప్రభుత్వ ప్రతిష్టాత్మక ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పనులకు తుంగతుర్తి ఎమ్మెల్యే సామేలు ముగ్గు పోసి ప్రారంభించడం జరిగింది.గురువారం రోజు పాటిమట్ల గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ హనుమంత రావు తో కలసి ఎమ్మెల్యే చేతులమీదుగా ముగ్గు పోసి ఇండ్ల నిర్మాణపు పనులు ప్రారంభించడం జరిగింది.

కార్యక్రమం లో భాగంగా గ్రామం లో ఉన్నా చల్ల కవిత, కురుమేటి ధనమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి ముగ్గు పోయడం జరిగింది.తదుపరి ఏర్పాటు చేసిన రచ్చబండ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలైన లబ్ధిదారులందరికీ ఇండ్లు నిర్మించి ఇస్తుందని వెంటనే నిర్మాణాలు ప్రారంభించి తొందరగా పూర్తి చేసుకోవాలని తెలిపారు.నిబంధనలకు అనుగుణంగా నాణ్యతతో నిర్మాణ పనులు పూర్తి చేయాలన్నారు.లబ్ధిదా రులందరూ సకాలంలో నిర్మాణపు పనులు చేపట్టి ఇళ్ల ను నిర్మించుకు నేందుకు తోడ్పాటు అందించాలని అధికారులకు సూచించారు.రచ్చ బండ లో గ్రామ ప్రజలు ఆర్టీసీ బస్సులు ఎక్స్ రోడ్ లోనే ఆగుతున్నాయని ఊర్లో ఆగడం లేదని ఎమ్మెల్యేకు తెలిపారు కమ్యూనిటీ హాల్ నిర్మాణం కావాలని గ్రామ ప్రజలు కోరారు.ఊర్లోకి వచ్చే కాలువపై బ్రిడ్జి చిన్నగా ఉండటం వల్ల తరచూ ప్రమాదాలకు గురి అవుతున్నామని దీన్ని వెడల్పు చేయాలని తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ విజయ సింగ్, చైర్మన్ పెలపూడి వెంకటేశ్వర్లు ,మండల ప్రత్యేక అధికారి యాదయ్య ,ఎంపీడీవో బాలాజీ,గ్రామ ప్రత్యేక అధికారి కీర్తి, మండల అగ్రికల్చర్ అధికారి తహసీల్దార్ రాంప్రసాద్ , పైళ్ల జనార్ధన్ రెడ్డి,ఆర్డబ్ల్యూఎస్ ఏఈ,%్రూూ% కరుణాకర్,ఏపీఎం వెంకటేశ్వర్లు,పంచాయతీ కార్యదర్శి రమేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రజాప్రతినిధులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేటి నుండి ఎస్ఎస్సి పరీక్షలు అన్ని ఏర్పాట్లు చేశామన్న ఎంఈఓ చందా రమేష్



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 20 :ఎస్ఎస్సి 2024- 25 వార్షిక పరీక్షలు ఈనెల 21వ, తేదీ శుక్రవారం నుండి ప్రారంభమవుతాయని రాజపేట మండల విద్యాధికారి చందా రమేష్ తెలిపారు.గురువారం ఆయన వివరాలు చెబుతూ మండలంలో మూడు పరీక్ష కేంద్రాలు ఉన్నాయని వివరించారు. రాజాపేట బాలుర పరీక్ష కేంద్రం లో 163 మంది పరీక్షలు రాస్తారని చీఫ్ సూపరిండెంట్ గా పారుపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం. శశికుమార్,డిపార్ట్ మెంట్ ఆఫీసర్ గా దూదివేంకటాపురం ఎస్.విజయలక్ష్మీ, రెండవ సెంటర్ రాజాపేట బాలికల ఉన్నత పాఠశాలలో 170 మంది పరీక్షలు రాస్తున్నట్లు సి.ఎస్ గా మూడవ కేంద్రం రఘునాతపురం ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రంలో 96 మంది పరీక్ష రాస్తారని కె. మనోజ్ కుమార్, డి. ఓ. గా చల్లూరు వున్నత పాఠశాల బి. వసంత, రఘునాథ పురం ఉన్నత పాఠశాల పరీక్ష కేంద్రం లో సి. ఎస్.గా కుర్రారం హై స్కూల్ హెచ్. ఎం.జి.కోటి రెడ్డి,డి. ఓ.గా బొందుగుల జి. హెచ్. ఎం.జె.ప్రభాకర్ లు వ్యవహరిస్తున్నట్లు చందా రమేష్ చెప్పారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు.విద్యార్థులు ప్రశాంత వాతావరణ0 లో పరీక్షలు మంచిగా రాయాలని మంచి ఫలితాలు సాధించాలని కోరారు

## పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు : ఎంఈఓ ఎర్ర లక్ష్మి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 20 :తేది.21.03.2025 (శుక్రవారం ) నుండి జరగబోయే పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు ఆలేరు మండల విద్యాశాఖ అధికారి ఎర్ర లక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ..అలేరు మండలంలో ఈ సారి 585 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షలు నేటి నుండి వ్రాస్తున్నారు.వీరికి మండలంలో మూడు పరీక్షా కేంద్రాలు జిల్లా పరిషత్ హై స్కూల్,ఆలేరు-200 మంది,శ్రీ రామకృష్ణ విద్యాలయం ఆలేరు-200 మంది,జె ఎం జె హై స్కూల్ ఆలేరు-185 మందికేంద్రాలలో విద్యార్థులకు,సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయనైనది.పరీక్షల దృష్ట్యా పరీక్షా కేంద్రాలకు 100 మీటర్ల దూరం వరకు 144 వ సెక్షన్ అమలులో ఉంటుందని తెలియ చేయడం జరిగింది.మూడు పరీక్షా కేంద్రాలలో విద్యార్థులు ప్రశాంతంగా పరీక్షలు రాయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది.పరీక్ష కేంద్రాలకు విద్యార్థులు 30 నిమిషాల ముందు వచ్చేవిధము గా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ తరపున విజ్ఞప్తి చేశారు

## దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదాలు పంపిణీ

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 20): ఖమ్మం ఎన్ఎస్పి గట్టయ్య సెంటర్ రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం రోటరీ సర్వీస్ సెంటర్ లో 60 మంది దివ్యాంగులకు ఉచితంగా కృత్రిమ పాదాలను పంపిణీ చేయడం జరిగింది . దీనికి అమెరికాలోనే ఏకం సంస్థ వారు 2,61, 000 వేల రూపాయలను సహాయంగా అందించారు . కృత్రిమ పాదాల తో పాటు బూట్లు కూడా ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జీవి మల్ అధినేత గుర్రం ఉమామహేశ్వరరావు , మహేశ్వరి గోల్డ్ అధినేత అరవపల్లి అశోక్ పాల్గొని రోటరీ సేవలను కొనియాడారు . ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్లాది వాసుదేవ్ , రోటరీ క్లబ్ అధ్యక్షులు నల్లమోతు రవీంద్రనాథ్ , కార్యదర్శి దొడ్డపనేని సాంబశివరావు , కో ఆర్డినేటర్ పసుమర్తి రంగారావు , ఏ జి భూషణ్ రావు , మేకల బిక్షమయ్య , నాగేశ్వరావు , సుధాకర్ , ముత్తయ్య తదితరులు హాజరయ్యారు





## కొత్తగూడెం బస్ స్టాండ్ కు మరమ్మత్తులు చేపట్టాలని కోరుతూ బస్టాండ్ ముందు న్యూడెమోక్రసీ ధర్నా

కొత్తగూడెం టౌన్ మార్చి 20 ( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో ఉన్న కొత్తగూడెం బస్టాండ్ కు మరమ్మత్తులు చేపట్టాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో బస్టాండ్ ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు మాట్లాడుతూ కొత్తగూడెం బస్టాండు పాతకాలం నాటిదని ఇది శిధిలావస్థకు చేరుకొని వర్షం వస్తే కురుస్తుంది కింద మొత్తం ఫ్లోరింగ్ పగిలిపోయి కూర్చోడానికి వీలు లేకుండా ఉన్నదని జిల్లా కేంద్రం కావడంతో బస్టాండ్ విస్తీర్ణం కూడా పెంచాలని కొద్ది ప్లేసులలో ఆ హెూటల్ లో పార్కింగ్ ల వల్ల బస్సులకు ఇబ్బంది కలుగుతుందని ప్రయాణికులు గురవుతున్నారని ప్రయాణికులు కూర్చోవడానికి బల్లాలు కూడా సరిపోవడం లేదని మంచినీటి సౌకర్యం కూడా లేదని వేలమంది రోజు వచ్చి పోతుంటే నీళ్ళు లేక ఇబ్బంది పడుతున్నారని అంతేకాకుండా ఏమైనా కొందామంటే బస్టాండ్ లో ఎక్కువ ధరతో అమ్ముతున్నారని ఈ సమస్యలను పరిష్కరించాలని జిల్లా కేంద్రమైన బస్టాండ్ కు నిధులు కేటాయించి కొత్తగా మరమ్మతులు చేపట్టాలని హెూటల్ పార్కింగ్ ప్లేస్ ని తీసివేయాలని వారి డిమాండ్ చేశారు. అనంతరం డిపో మేనేజర్ కి వినతిపత్రం సమర్పించడం జరిగింది.ఈ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ నాయకురాలు బూరుగడ్డ వెంకటమ్మ, ఐ ఎఫ్ టు యు జిల్లా సహాయ కార్యదర్శి ఎన్ సంజీవ్,కోశాదీకారి మోత్కూరి మల్లికార్జునరావు, ఐఎఫ్టియుజిల్లా నాయకులు వి.సురేష్,పి డి ఎస్ యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బి.శ్యామ్,ప్రణయ్ కుమార్ వివిధ ప్రజాసంఘాల నాయకులు ఏ వెంకన్న,బ్రహ్మానందం, లింగయ్య, రఘు,జస్వంత్,సిద్దార్థ,మనోహర్ తదితరులు పాల్గొన్నారు.




## యువత సమాజ మార్పు కోసం విప్లవ పోరాటాలు నిర్వహించాలి

### (పి వై ఎల్) జిల్లా నాయకులు కురుసం సురేష్ , పూణెం అశోక్ ల పిలుపు

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గురువారం రోజున కొత్తగూడ, గంగారం రెండు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశములలో, యువత సమాజ మార్పు కోసం ముందుండి విప్లవ పోరాటాలు నిర్వహించాలని, ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) జిల్లా నాయకులు కురుసం సురేష్, పూనేం అశోకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సురేష్,, అశోకులు మాట్లాడుతూ.. దేశంలో మతత్వానికి, కులతత్వానికి వ్యతిరేకంగా సమానత్వం కోసం ముందుండి యువత పోరాడాలని కోరారు. రెండు మండలాలకు చెందిన వేర్వేరు నూతన కార్యవర్గాలను ఎన్నుకున్నారు. కొత్తగూడ మండల కార్యవర్గం అధ్యక్షులుగా రాజబోయిన రాజు, ఉపాధ్యక్షులు గా గొంది నర్సింగరావు, ప్రధాన కార్యదర్శిగా ముత్యాల జితేందర్, సహాయ కార్యదర్శిగా వంశీ, కోశాధికారిగా రవి, కార్యవర్గ సభ్యులుగా బిట్ల రాజు, శ్రీను బాబులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గంగారం మండల నూతన కార్యవర్గం అధ్యక్షులుగా పూనేం రవి, కార్యదర్శిగా జజ్జరి సురేష్, కార్యవర్గ సభ్యులుగా మోకాళ్ల శివకుమార్, వాసం శేఖర్, గీత పల్లె దశరథం, బచ్చుల సాయి, సువర్ణపాక సాగర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకూన్నారు. ఈ కార్యక్రమంలో కిరణ్, భీమ్లా నాయక్, పాపన్న, కోమ్మన్న తదితరులు పాల్గొన్నారు.




## పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద 163 బిఎన్ఎస్ఎస్(144 సెక్షన్) అమలు

### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్

తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 20: నేటి నుంచి వచ్చే నెల ఏప్రిల్ 04 వ తేది వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసు శాఖ అన్ని రకాల పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎస్పి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షా కేంద్రాల వద్ద 163 బి.ఎన్.యస్.యస్ (144 సెక్షన్) అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్స్, ఇంటర్ నెట్ సెంటర్స్, చుట్టుపక్కల లౌడ్ స్పీకర్లు, మూసి వేయాలని అన్నారు. పరీక్ష సెంటర్స్ వద్ద నుండి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని అన్నారు. పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు.




అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి వెళ్లేముందే ప్రధాన గేట్ వద్ద తనిఖీలు నిర్వహించే పోలీసు వారికి సహకరించగలరని పేర్కొన్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన లు చేసిన పొంగులేటి




కల్లూరు, మార్చి 20 (తెలంగాణ పత్రిక):కల్లూరు మండలం, పెద్దకోరుకోండి గ్రామంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు గురువారం గ్రామంలో ఎస్సి కమ్యూనిటీ హాల్ కు మరియు సీసీ రోడ్లు, డ్రైనేజి లకు శంకుస్థాపన చేశారు. మరియు గ్రామం లో పలు ప్రారంభోత్సవాలు చేశారు. తొలుత రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్, ఆర్డీవో అన్ని శాఖల ప్రభుత్వ అధికారులు,సత్తుపల్లి ఎఎంసి చైర్మన్ దోమ ఆనంద్, కల్లూరు ఎఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి నియోజకవర్గం 5 మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, 5 మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, ఎన్ ఎస్ యు ఐ , మహిళా కాంగ్రెస్ నాయకులు, కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు, యర్రబోయిన గ్రామం, పెద్దకోరుకోండి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## విదేశాలలోఉన్నత విద్యను అభ్యసించడానికి అంబేద్కర్ ఓవర్సీస్ నిధి కోసం దరఖాస్తు చేసుకోగలరు

### షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ, భద్రాద్రి కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 20 మార్చ్ ( తెలంగాణ పత్రిక) 2024-25 విద్యా సంవత్సరములో విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంబెద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ద్వారా అర్హులైన ఎస్సీ విద్యార్థులకు అందిస్తున్న ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకోవాలని శ్రీమతి డి. అనసూర్య, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలియచేయనైనది. అంబెద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా క్రింద పేర్కొన్న (10) దేశాలకు వెళ్లవచ్చు: యూ ఏస్ ఏ, కెనడా,జర్మనీ,ఫ్రాన్స్ యూకే,సింగపూర్ జపాన్,సౌత్ కొరియా ఆస్ట్రేలియా,న్యూజీలాండ్ .కావలసిన.అర్హతలు: కుటుంబ. ఆదాయము( త ల్లిదండ్రుల మరియు ధరఖాస్తుదారు యొక్క) రూ5,00, 000/-లకు మించరాదు. కుటుంబములో ఒక విద్యార్థి మాత్రమే ఈ పథకము క్రింద అర్హులు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ కొరకు :- ఫౌండేషన్ డిగ్రీ ఇంజనీరింగ్ / మేనేజ్మెంట్ / ప్యూర్ సైన్సెస్/ అగ్రికల్చర్ సైన్సెస్ / మెడిసిన్ మరియు నర్సింగ్ / సోషల్ సైన్సెస్ / హ్యూమానిటీస్ కోర్స్ లలో ఉతీర్ణత శాతం 60% ఉండాలి. పి.హెచ్.డి కొరకు :- పి.జి ఇంజనీరింగ్ / మేనేజ్మెంట్ / ప్యూర్ సైన్సెస్ / అగ్రికల్చర్ సైన్సెస్/ మెడిసిన్ మరియు నర్సింగ్ / సోషల్ సైన్సెస్ / హ్యూమానిటీస్ కోర్స్ లలో ఉతీర్ణత శాతం 60% ఉండాలి. విద్యార్థిని, విద్యార్థులు ఏదేని తోఫెల్ , ఐల్ట్స్ , గ్రే , జిమెట్ , పి టీ ఇ లలో అర్హతసాధించి.విద్యార్థిని,విద్యార్థులు అర్హత కలిగిన విదేశాలలో గుర్తింపు పొందిన యూనివర్సిటీ నుండి అడ్మిషన్ పొంది ఉండాలి.విద్యార్థిని, విద్యార్థులు తగిన పాస్ పోర్ట్ పొంది ఉండాలి.విద్యార్థిని, విద్యార్థులు.వయస్సు35సంవత్సరములు మించరాదు. విద్యార్థిని, విద్యార్థులు వెబ్ సైట్ https://telanganaepass.cgg.gov.in లో ధరఖాస్తు చేసుకోవాలి, అట్టి ధరఖాస్తు చేసుకొనుటకు ఆఖరి తేది: 19.05.2025. ఆన్ లైన్ చేసుకున్న దరఖాస్తులను జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధిశాఖ అధికారి వారి కార్యాలయము (ఐ డి ఓ సి ), రూమ్ నెం.S-27, సెకండ్ ఫ్లోర్, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్),పాల్వంచ, భద్రాద్రి కొత్తగూడెం నందు సమర్పించవలెనని ఒక ప్రకటన విడుదల చేశారు



A1/182/2025 20.03.2025

1) USA 2) Canada 3) Germany 4) France 5) UK 6) Singapore 7) Japan 8) South Korea 9) Australia 10) New Zealand

5,00,000/-

60%

TOFEL, IELTS, GRE, GMAT, PTE

35

https://telanganaepass.cgg.gov.in

19.05.2025

(IDOC) S-27

## గాజాపై ఇజ్రాయిల్

# మారణకాండకు సిపిఎం ఖండన

### - గాజాలో హింసకు పూర్తి బాధ్యత అమెరికాదే:పోతినేని సుదర్శన్

ఖమ్మం, తెలంగాణ పత్రిక ప్రతినిధి: గాజాపై ఇజ్రాయిల్ దాడులు మళ్ళీ చేయటంపైన సిపిఎం ఖమ్మం జిల్లా కమిటి తీవ్రంగా ఖండిరచింది ,గురువారం దాడులకు నిరసనగా నిరసన ప్రదర్శన నిర్వహించడం జరిగింది. సిపిఎం జిల్లా కార్యాలయం సుందరయ్య భవనం నుండి ప్రదర్శన బయలుదేరి ఎన్.ఎస్.పి. క్యాంప్‌లోని నిర్మల్ హృదయ్ స్కూల్ సెంటర్ వరకు జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యక్షతన జరిగిన సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ పాల్గొని మాట్లాడుతూ గాజాపై ఇజ్రాయిల్ భీకర దాడుల వలన 413 మంది పాలస్తీనీయులు మరణించారని అమెరికా ప్రోద్భలంతో ఇజ్రాయిల్ మరోమారు గాజాపై మారణకాండకు తెగబడిరదని విమర్శించారు. రంజాన్ మాసంలో భీకర వైమానిక దాడులతో విరుచుకుపడి పాలస్తీనీయుల ప్రాణాలు హరించిందని అన్నారు. హమాస్ స్థావరాలే లక్ష్యంగా రాత్రి వేళల్లో విచక్షణారహితంగా భూతల, వైమానిక దాడులకు పాల్పడిరదని తెలిపారు ఈ దాడుల్లో పిల్లలు, మహిళలు అధిక సంఖ్యలో మృతి చెందారని తెలిపారు. మృతిచెందినవారిలో సామాన్యులే అధిక సంఖ్యలో ఉన్నారని అన్నారు. ఇజ్రాయెల్‌కు పూర్తి నైతిక, ఆయుధ శక్తి సామర్థ్యాలను సమకూర్చి వెనుక నుండి ట్రంప్ ప్రభుత్వమే గాజాలో హింసా కాండకు కారణమైందని విమర్శించారు. అమెరికా ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఆర్థిక, రాజకీయ మద్ధతు ఇవ్వడం ద్వారా ఇజ్రాయిల్‌ను ఉసిగొల్పి గాజాను అమెరికా నాశనం చేసిందని విమర్శించారు. ఇజ్రాయిల్ చర్యల వలన మరో విడత ఉద్రిక్తతలు మొదలయ్యాయని అన్నారు. ప్రతి ఒక్కరూ కాల్పుల విరమణ ఒప్పందానికి కట్టుబడి ఉండాలన్నారు. మేధావులు, లిఅభ్యుదయకాముక శక్తులు, ఐక్యరాజ్యసమితి గాజాలో ప్రజలకు రక్షణగా నిలబడాలని, కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఇరు వర్గాలు పాటించేలా చూడాలని కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ గాజాలో ఇజ్రాయిల్ సృష్టిస్తున్న మారణహెూమాన్ని భారత కమ్యూనిస్టు పార్టీలి (మార్క్సిస్ట్), ఖమ్మం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని




అన్నారు. గాజాపై ఇజ్రాయిల్ చేసిన వైమానిక దాడుల ఫలితంగా మహిళలు, పిల్లలతో సహా నాలుగు వందల మందికి పైగా పాలస్తీనీయులు దుర్మరణం చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 నాటి నుండి పాలస్తీనీయుల మరణాల సంఖ్య 62 వేలు దాటిందని వీరిలో అత్యధికులు అమాయక పౌరులేనని విచారం వ్యక్తం చేశారు. పాలస్తీనాపై ఇజ్రాయిల్ మారణకాండను ఆపేలా ఇజ్రాయిల్‌ను కట్టడి చేయాలని, తక్షణమే నిర్ణయాత్మక చర్యలు తీసుకోవాలని సిపిఎం పార్టీ అంతర్జాతీయ సమాజానికి, ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి భద్రతా మండలికి విజ్ఞప్తి చేస్తుందని అన్నారు. పాలస్తీనా ప్రజలపై ఇజ్రాయిల్ దాడుల పట్ల భారత ప్రభుత్వం మౌనం పాటించడం సరైంది కాదని అన్నారు. భారత ప్రభుత్వం మౌనం వీడాలి, కొనసాగుతున్న హింసను ఖండిరచాలి. పాలస్తీనా ప్రజలకు సిపిఎం పార్టీ సంఫీుభావం ప్రకటిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లాకమిటి సభ్యులు నందిపాటి మనోహర్, ఖమ్మం వన్ టౌన్ కార్యదర్శి నాగుల్‌మీరా, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, జిల్లా నాయకులు ఆర్.ప్రకాష్, నర్రా రమేష్, ముదాం శ్రీను, చెరుకుమల్లి కుటుంబరావు, సదానందం, చింతల రమేష్, నామా లక్ష్మినారాయణ, పారుపల్లి కృష్ణారావు, దేవళ్ళ వీరబాబు, పాపారావు, యర్రా రంజిత్, హిమాం, శీలం వీరబాబు, లక్ష్మినారాయణ, నర్సింగరావు, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీలో జరిగే

# అవినీతిపై విచారణ నిర్వహించండి..

### - ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ మరియు చింత శారద చేసే అవినీతిపై విచారణ నిర్వహించండి..- చింత శారదను ప్రిన్సిపాల్ బాధ్యతలనుంచి తప్పించాలని

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 20మార్చ్ ( తెలంగాణ పత్రిక) సీనియర్ లెక్చరర్ కి ప్రిన్సిపల్ పోస్ట్ బాధ్యతలు అప్పజెప్పాలని హైయర్ ఎడ్యుకేషన్ మరియు కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ యాదగిరి కి ఫిర్యాదు అందించిన కోట శివశంకర్.. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం... ప్రజా జీవితంలో రాజకీయ జీవితంలో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఉండరని గతంలో సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ పై ఆమె చేసిన అవినీతిపై విరోచితంగా పోరాటం చేసి తన ఎస్సీ మాల కులమైనప్పటికీ ఆమెని పదవి నుంచి బాధ్యతలు నుంచి తప్పించిన కోట శివశంకర్ మరో పోరాటానికి పూనుకున్నాడు... కోట శివశంకర్ పుణ్యమా అంటూ పోస్టులో కూర్చున్న చింత శారద చాలా అవినీతి కి పాల్పడుతూ నిరుపేద ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థుల దగ్గరి నుండి వేల రూపాయలు ఫీజుల రూపంలో వసూలు చేస్తుందని ముఖ్యంగా నిరుపేద ఎస్సీ విద్యార్థుల దగ్గర ఫీజు రియంబర్స్మెంట్ వచ్చే నిరుపేద విద్యార్థుల దగ్గర ముందే కాలేజీ ప్రిన్సిపాల్ పేరుతో సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ గుండా శ్రీనివాస్ సెక్రటరీగా చింత శారద ప్రిన్సిపాల్ గా జాయింట్ అకౌంట్ పేరుతో పేరుతో నిరుపేద ఎస్సీ విద్యార్థుల దగ్గర్నుంచి ముందే ఫీజులు కట్టించుకుంటూ ఇద్దరు తోడుదొంగల్లాగా డబ్బులు అన్ని కాజేస్తున్నారని నిరుపేద ఎస్సీ విద్యార్థుల డబ్బులను ఎకౌంట్లో ముందే ఫీజుల రూపంలో జమ చేస్తూ గుండా శ్రీనివాస్ నిరుపేద ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీ తల్లిదండ్రులు నిరుపేద ఎస్సీ విద్యార్థుల తల్లిదండ్రులు కట్టిన ఫీజులతో గుండా శ్రీనివాస్ రాజభోగాలు.అనుభవిస్తూ హైదరాబాదు సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్



డైరెక్టర్ కి విలువైన పండ్ల బొకేలు శాలువాలు డైరెక్టర్లకు ఖరీదైన శాలువాలు ఖరీదైన గిఫ్టులు ఇస్తూ నేనే విద్యా వ్యవస్థను మొత్తం బాగు చేస్తానని నిరుపేద ఎస్సీ ఎస్టీ బీసీ విద్యార్థుల దగ్గర అక్రమంగా అన్యాయంగా ఫీజులు వసూలు చేస్తున్నారని దీనిపై సమగ్రమైన విచారణ నిర్వహించాలని హైదరాబాదులో కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్ కమిషనర్ దేవసేన మేడం గారికి మరియు జాయింట్ డైరెక్టర్ యాదగిరి ని కలిసి రాతపూర్వకంగా ఫిర్యాదు అందించడం జరిగింది....

## పుట్టినరోజు శుభాకాంక్షలు అభిరామ్‌ప్రత్యేక జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన అన్నయ్య శ్రీరామ్





బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, మార్చి,20)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం కోదురుపాక గ్రామం తెలంగాణ పత్రిక రిపోర్టర్ మైలారం మహేష్ కొడుకు మైలారం అభిరామ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు సందర్భంగా ఈ రోజు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన కుటుంబ సభ్యులు నానమ్మ తాతయ్య కీర్తి శేషులు మైలారం దేవయ్య, గంగవ్వ, అమ్మమ్మ తాతయ్య దేవమ్మ, చంద్రయ్య, అమ్మ నాన్న విజయ మహేష్ (తెలంగాణ పత్రిక రిపోర్టర్),పిన్ని బాబాయ్ అఖిల లక్ష్మినారాయణ,అన్నయ్య శ్రీరామ్,అక్కలు శ్రీహర్షిణి,లక్ష్మిప్రసన్న, తమ్ముడు వర్షిత్,లు శుభాకాంక్షలు తెలియజేసారు.

## ప్రజా నాయకుడిగా

# ఈటల రాజేందర్ సేవలు చిరస్మరణీయం


### లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్

కొత్తగూడెం ఆర్సి మార్చి 20 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల కేంద్రంలోని కారుకొండ గ్రామపంచాయతీ పరిధిలో. లి ఇటుక బట్టీల కార్మికుల మధ్య ఈటల జన్మదిన వేడుకలు భద్రాద్రి కొత్తగూడెం: ప్రజా నాయకుడిగా ఎంపీగా ఉన్న ఈటెల రాజేందర్ సేవలు చిరస్మరణీయమని లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షుడు మాలోత్ గాంధీ నాయక్ పేర్కొన్నారు. మల్కాజ్గిరి ఎంపీ బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడు ఈటల రాజేందర్ జన్మదినం సందర్భంగా గురువారం లక్ష్మీదేవిపల్లి మండలం కారకొండ గ్రామ పంచాయతీ పరిధిలోని. జూబ్లీ పురం సమీపంలో ఉన్న ఇటుక బట్టి కార్మికులతో మాలోత్ గాంధీ నాయక్ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మంత్రిగా పనిచేసిన ఈటల రాజేందర్ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అందించడం జరిగిందన్నారు. ముఖ్యంగా వైద్య ఆరోగ్యశాఖను బలోపేతం చేసినట్లు పేర్కొన్నారు. కార్పొరేట్ స్థాయిలో ఆసుపత్రులను



అభివృద్ధి చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. తాజాగా ఎంపీ హెూదాలో ఉండి కూడా అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారథ్యంలో ఈటల రాజేందర్ అందిస్తున్న సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో రావుల రాము కొండలు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పలపాటి సుబ్బారావు మృతి పట్ల నామ విచారం



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 20): వేంసూరు మండలం దూళ్లకొత్తూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉప్పలపాటి సుబ్బారావు అనారోగ్యంతో బుధవారం మృతి చెందారు. ఈ విషాద వార్త తెలుసుకున్న బీఆర్ఎస్ మాజీ లోక్‌సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సుబ్బారావు కుటుంబాన్ని ఫోన్ ద్వారా పరామర్శించిన నామ ఆయన పార్టీ కోసం చేసిన కృషిని, తమ మధ్య ఉన్న అనుబంధాన్ని స్మరించుకున్నారు. సుబ్బారావు నిబద్ధత నాయకుడని రాజకీయ ప్రస్థానం ప్రారంభం చేసిన తొలి నాళ్ల నుంచి తనతో పాటు పయనించారని, ఆయన సేవలు మరిచిపోలేనివని నామ తెలిపారు. సుబ్బారావు మృతి పార్టీకి, కుటుంబ సభ్యులకు తీరని లోటుగా నామ పేర్కొన్నారు. సుబ్బారావు ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించిన నామ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మాజీ ఎంపీ నామ ఆదేశాలు మేరకు క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ, బిఆర్ఎస్ నాయకులు మోరంపూడి ప్రసాద్ రావు, నామ వ్యక్తిగత కార్యదర్శి జి నాగరాజు తదితరులు వేంసూరు మండలం దూళ్లకొత్తూరు గ్రామం వెళ్లి సుబ్బారావు పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు.

## అక్రమ ర్మాణాలపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు : తహసిల్దార్ అద్దంకి నరేష్




పినపాక, మార్చి 20,(తెలంగాణ పత్రిక)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల వ్యాప్తంగా జరుగుతున్న బహుళ అంతస్తులు, అక్రమ నిర్మాణాలపై తెలంగాణ పత్రికలో ప్రచురించిన కథనానికి తక్షణమే స్పందించిన తహసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపిఓ వెంకటేశ్వరరావు తమ కార్యాలయాల్లో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలను అనుసరించి బహుళ అంతస్తులు, అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోబడతాయని, గతంలోనే ఈ విషయం తమ దృష్టికి రావడంతో స్థానిక సెక్రటరీల ద్వారా ఆయా భవన నిర్మాణదారులకు నోటీసులను అందజేయడం జరిగిందని, ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించబడిన భవనాలపై చర్యలు ఉంటాయని,ఈ విషయంపై ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని తహసిల్దార్ అద్దంకి నరేష్ అన్నారు. బయ్యారం క్రాస్ రోడ్ నందు గతంలో రోడ్డు విస్తరణ జరిగిన నేపథ్యంలో భవన యజమానులు ప్రస్తుతం ఆక్రమించుకుంటున్నారన్న విషయం మా దృష్టికి వచ్చిందని బయ్యారం క్రాస్ రోడ్ నందు గల ట్రాఫిక్ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్వరలోనే వారిపై చర్యలు తీసుకోబడతాయని ఎంపీఓ వెంకటేశ్వరరావు తెలిపారు.

## పరీక్ష కేంద్రాల వద్ద విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలి: తహసిల్దార్ అద్దంకి నరేష్



పినపాక, మార్చి 20(తెలంగాణ పత్రిక)పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాని తహసిల్దార్ అద్దంకి నరేష్ ఆదేశించారు. గురువారం పదవ తరగతి పరీక్షలు నిర్వహించే పినపాక మండల కేంద్రంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, ఐలాపురంలో గల ఎజీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పరీక్ష కేంద్రాలకు సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లు మూసి వేయాలని సూచించారు. పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేసిటన్లు వివరించారు. పోలీస్ అధికారులు పరీక్షల సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తారన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ ,163 సెక్షన్ అమల్లో ఉంటుందని తెలిపారు. పరీక్ష హాలుకు ఉదయం 8.30 గంటల వరకు విద్యార్థులు చేరుకోవాలన్నారు. ప్రశ్నాపత్రం ఇవ్వగానే ఆసాంతం చదవాలని, మొదట సులభంగా ఉన్న ప్రశ్నలకు జవాబులు రాయాలని విద్యార్థులకు సూచనలు చేశారు. పరీక్షలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం అన్నారు. ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారని విద్యుత్, ఫ్యాన్లు, తాగునీరు, వైద్యం, ఫర్నిచర్ సౌకర్యాలు కల్పించాం అని తెలిపారు. విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ గణేష్, సర్వేయర్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.



## సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ

# ఆధ్వర్యంలో తహశీల్దార్ కి వినతి పత్రం



చర్ల మార్చి 20( తెలంగాణ పత్రిక) సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంద ఆధ్వర్యంలో ఇసుక ర్యాంపుల వల్ల రైతులకు జరిగే నష్టాలని, ర్యాంపులో జరిగే అక్రమాలను సీబీ సీఐడీ చేత విచారణ జరిపించాలని చర్ల తహసిల్దార్ కి గురువారం వినతి పత్రం అందించారు.సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ మండల కార్యదర్శి పాలెం సుక్కయ్య డివిజన్ నాయకులు సాయి అన్న మాట్లాడుతూ ఇసుక అక్రమాలను ఇసుక ర్యాంపులకు రేసింగ్ కాంటాక్ట్ పద్ధతిని రద్దు చేసినప్పటికీ, ఇప్పటికీ రేసింగ్ కాంటాక్ట్ ఆధీనంలో ఇసుక ర్యాంపులు కొనసాగుతున్నాయని, .చర్ల మండలంలో ఇసుక ర్యాంపులు పరిమితికి మించి తీసి హైదరాబాద్, ఇతర పట్టణ కేంద్రాలకు తరలిస్తూ కోట్లాది రూపాయలని దండుకుంటున్నారని, రేసింగ్ కాంట్రాక్టర్ పై చర్యలు శూన్య మన్నారు. జిల్లా కలెక్టర్ డీసిల్టింగ్ వద్దని రద్దు చేసిన జీవో ని మరల మరో జిల్లా కలెక్టర్ ఆ ర్యాంపుకి పరిమిషన్ ఇచ్చి విషయం తెలిసిందే.. ఇసుకరాప్ కి మెజర్మెంట్స్ ఇచ్చినప్పటికీ తీసిన ఇసుక 2,50, 000 క్యూబిక్ మీటర్ల అని అధికారికంగా ఉన్నప్పటికీ అక్కడ 6 లక్షల క్యూబిక్ మీటర్లు తీసి అనధికారికంగా ఇస్తే నమ్మదని, కోట్లాది రూపాయల రైజింగ్ కాంట్రాక్టులు దన్నుకుంటున్నారని అన్నారు. అదనంగా ఇసుక వేస్తూ రేసింగ్ కాంట్రాక్టర్లు ఇష్టానుసారంగా చేస్తున్న అధికారులు ఇప్పటివరకు చర్యలు ఎందుకు తీసుకోలేదు అర్థం కాని పరిస్థితి నెలకొన్నదని అన్నారు. అనుమతించిన ప్రతి ఇసుక ర్యాంపు క్వాంటిటీ ఎంత, ఇప్పటివరకు తీసినది ఎంత అనే విషయంపై దర్యాప్తు చేయకుండా ఇష్టానుసారంగా బిల్లులు పెట్టుకుంటూ కోట్లాది రూపాయలని దండుకుంటు న్న ప్రభుత్వం పట్టించు కోవట్లేదు అన్నారు. సంబంధిత అధికారులు చర్ల మం డలం లో సీ కొత్తగూడెం ర్యాంపులో జరిగిన అవినీతిపై విచా రణ చేసి రేసింగ్ కాంట్రాక్టు పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ నాయకులు సీమిడి సుజాత, చర్ల మండల నాయకులు చింతకాయల పాలెం నాగరాజు, కల్లూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ నిర్విరామ శ్రామికురాలు

జంపాల శ్రీనివాస్



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ మార్చి 20 ( తెలంగాణ పత్రిక)
కలియుగమైన ఏ యుగమైన భువిలో ఉన్న దైవం అమ్మ,
బ్రహ్మ రాతోగీతో తెలియదు కానీ తన రక్తాన్ని దేహంగా మలిచి ప్రాణం పోసింది అమ్మ తన ఊపిరితో ఊపిరి పోసింది అమ్మ కడుపులో నవ మాసాలు మోస్తుంది కళ్ళలో జీవితకాలం పెట్టుకుంటుంది
ప్రకృతి రూపం అమ్మ
అనురాగపు ఆకాశం అమ్మ ఆనందమైనా అమ్మ గాయమైనా అమ్మ బాధ అయినా అమ్మ ఆవేశమైన అమ్మ వర్షించే ప్రేమ మేఘం అమ్మ ఎవరికి అందని ఆలయ శిఖరం
నిత్యం ప్రకాశించే హృదయ కిరణం అమ్మ
అమ్మ ఒడి అక్షరాలు లేని బడి పూజలు లేని గుడి
పెదవుల పలికిన తొలి పదం అమ్మ
ఆకలి తీర్చిన తొలిముద్దు అమ్మ
తొలి అడుగులైనా తప్పటడుగులైన సన్మార్గం అమ్మ
అలసట లేని శ్రామికురాలమ్మ సెలవు లేని సైనికురాలమ్మ
అమ్మను కీర్తించడానికి లేదు ఏ పదం
సన్మానించడానికి లేదు ఏ ఆభరణం
కన్నీటి ప్రవాహంలో కూడా చిరునవ్వుతో కనిపిస్తుంది
వాడిపోని పువ్వుగా వికసిస్తుంది
అమ్మ పాలు అమృతం
అమ్మ పాట సరిగమలకు తెలియని సంకీర్తన
పురిటి నొప్పులను మై మరచి బిడ్డ రూపాన్ని
చూసి ఆనందిస్తుంది అమ్మ
బిడ్డలకైతే తన జీవితాన్ని అంకితం చేస్తుంది అమ్మ
చివరిగా ఒంటరిగా మిగులుతుంది అమ్మ
మాకునువ్వు ఇవ్వకపోతే ఈ జన్మ మరి
ఎవరికైనా అ శక్తీ ఉందా అమ్మ

# 38వ డివిజన్ కిల్లా బజార్ ఇఫ్తార్ విందులో పాల్గొన్న తంబూరి దయాకర్ రెడ్డి



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చ్ 20):-ఈరోజు 38వ డివిజన్ ఖిల్లా బజార్లో ఇఫ్తార్ విందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మరియు తంబూరి దయాకర్ రెడ్డి మరియు డివిజన్ కాంగ్రెస్ నాయకులు జిలాని ఇంట్లో ఇఫ్తార్ విందులో పాల్గొనడం జరిగింది దీంట్లో భాగంగా కార్పొరేటర్ ఆలియా షౌకత్ మరియు డివిజన్ అధ్యక్షులు మరియు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# వేగలరావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ కార్పొరేషన్ దేదీప్య విజయ్ ఏడుపాయల లో ప్రత్యేక పూజల

తెలంగాణ పత్రిక/పాపన్నపేట్/ఏడుపాయల్లో ప్రత్యేక పూజలు జూబ్లీహిల్స్ నియోజకవర్గం వేగల రావు నగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ కార్పొరేషన్ దేదీప్య విజయ్ గురువారం రోజు ఏడుపాయల దుర్గమ్మకు ప్రత్యేక పూజలు టిఆర్ఎస్ పార్టీ కార్పొరేషన్ దీదీప్య విజయ్ పుణ్య దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి ఏడుపాయల లో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు వారు మాట్లాడుతూ ప్రజలందరిపై ఎల్లవేళలా ఏడుపాయల దుర్గామాత ఆశీస్సులు ఉండాలని పాడిపంటలు పండాలని వారు తెలిపారు ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకుంటే సర్వ పాపాలు తొలగిపోతాయని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పూజారి బాలరాజు పవన్ సత్యనారాయణ కిట్టు రాజక బాల్ రాజు యాదగిరి నవీన్ తదితరులు పాల్గొన్నారు



# ఏకసభ్య కమిషన్ కాదు ఏకపక్ష కమిషన్

## - కొట్టే సుధాకర్ మాల మహానాడు జిల్లా అధ్యక్షులు- మనువాదాన్ని మళ్ళీ తేవడానికే యస్సీ వర్గీకరణ బిల్లు

(తెలంగాణ పత్రికా ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 20): వర్గీకరణ ను మొదట బీజేపీ రాష్ట్రాలలో చేయాలని అడిగే దమ్ము లేదు గానీ తెలంగాణ లో చేశారు %ాజ% వర్గీకరణ పేరుతో ఏర్పాటు చేసింది ఏకసభ్య కమీషన్ కాదు ఏకపక్ష కమీషన్మాదిగ ఉపకులాల కు ఏకపక్షమైన రిపోర్ట్ శాస్త్రీయత లేని బిల్లు అది, శాస్త్రీయత ఉంటే కమీషన్ రిపోర్ట్ ఎందుకు భయట పెట్టడం లేదు వర్గీకరణ చేయడం, మాలల్ని అణిచివేయడమే లక్ష్యంగా పాలకులు, పార్టీలు ఒకటయ్యాయి మాలల అస్థిత్వాన్ని దెబ్బతీయడం కోసమే ప్రభుత్వం, ప్రతిపక్షం, అన్ని పక్షాలు ఒకటయ్యాయి మాల ప్రజా ప్రతినిధులు ప్రభుత్వానికి తలొగ్గారుమాలమహానాడు ఉద్యమాన్ని నీరుగార్చిన పాలకులు మాలలు ప్రత్యక్ష ఉద్యమాలను చేపట్టాలి, న్యాయ పోరాటం, రాజకీయ పోరాటాలకు సిద్ధం కావాలి ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో టిడిపి ప్రభుత్వం %జవీ% చంద్రబాబునాయుడు ఎస్సీ వర్గీకరణ అంశంలో ఏ బి సి డి లుగా తెరమీదకు తీసుకొచ్చి ఎస్సీల మధ్య గొడవలు సృష్టించిన చంద్రబాబు ప్రభుత్వం పై ఆనాడు వివి చెన్నయ్య సుప్రీంకోర్టులో 341 ఆర్టికల్ ప్రకారం గా వర్గీకరణ అంశంపై కేసు వేయడం జరిగింది. ఆనాడు సుప్రీంకోర్టు ధర్మాసనం ఎస్సీ వర్గీకరణ 341 ఆర్టికల్ ప్రకారం రాజ్యాంగంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విడివిడిగా ఉన్న కులాన్ని 341 ఆర్టికల్ లో చేర్చడం జరిగింది. కాబట్టి ఈ కులాలను ఏ బి సి డి లగా విడదీయకూడదని అవసరమైతే వెనుకబడిన కులాలకు ప్రత్యేకమైన నిధులు కేటాయించి ఆ కులాలను అభివృద్ధిలోకి తీసుకురావాలి తప్ప రాజ్యాంగానికి విరుద్ధంగా 341 ఆర్టికల్ని విడదీయకూడదని ఆనాడు సుప్రీంకోర్టు 2004లో ఎస్సీ వర్గీకరణ అంశాన్ని కొట్టే వేయడం జరిగింది 2004లో ముగిసి పోయిన అధ్యాయాన్ని మరల తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిన తర్వాత తెలంగాణ మొట్టమొదటి ముఖ్యమంత్రి కేసీఆర్ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ అంశంపై చర్చించి కేంద్ర ప్రభుత్వానికి లేఖను సమర్పించడం జరిగింది. ఆ తర్వాత క్రమంలో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మరల ఏర్పాటయినంక సుప్రీంకోర్టు ద్వారా



దొడ్డిదారిన ఏబిసిడి వర్గీకరణ అంశంపై తీర్పును ఇప్పించడం జరిగింది ఇదే అదునుగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోనికి రాగానే కొత్త బిచ్చగాడు పొద్దెరగడుఅన్నట్టు వర్గీకరణ అంశంపై మన సీఎం రేవంత్ రెడ్డి ఒక అడుగు ముందుకేసి వర్గీకరణ నేను చేస్తాను అంటూ కమిషన్ వేయడం జరిగింది. బిజెపి పరిపాలిస్తున్న ప్రాంతాలలో లేని వర్గీకరణ రెండు తెలుగు రాష్ట్రాల మాత్రమే ఎందుకు అంత ఉత్సాహం చూపిస్తున్నారు ఈ సీఎంలు బిజెపి ఆడిస్తున్న తోలుబొమ్మ ఆటల్లో వీళ్లు ఆ వలలో చిక్కుకున్నారు ఈ తెలుగు రాష్ట్రాల్లో ఉన్న సీఎంలు తమ రాజకీయ భవిష్యత్తుకు సమాధి కట్టుకుంటున్నారు . కాబట్టి మాల మిత్రులారా మనం ఎక్కడ అధైర్య పడకుండా రానున్న ఎలక్షన్ లో రాజకీయ నాయకులు తమ తమ గ్రామాలలో గాని తమ వార్డులో గాని ఓటు కోసం వచ్చినప్పుడు నిలదీసి అడగండి ప్రతి గ్రామపంచాయతీలలో ప్రతి మున్సిపాలిటీలలో మన మాలలు పోటీ చేయాలనే ఆలోచనకి రావాలని కోరుకుంటున్న రానున్న ఎలక్షన్ లో ప్రతి పార్టీకి మనమంటే ఏమిటో పార్టీలకు బుద్ధి చెప్పాలని జిల్లా అధ్యక్షులు కొట్టే సుధాకర్ పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కొర్లపాటి చిరంజీవి, కామ ప్రభాకర్, కరాటే వేణు, కాశీ మల్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.లి

# ఆత్మీయత.... మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్

## - తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి- టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు మంత్రి పొంగులేటి ఇఫ్తార్ దావత్- 1500మందికి పైగా ముస్లిం సోదరులు హాజరు

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా మార్చి 20): ఏదులాపురం మున్సిపాలిటీ : పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు...ఆత్మీయత, మతసామరస్యానికి ప్రతీక అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణపురంలో గల టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో మంత్రి పొంగులేటి ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గ ముస్లిం సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందుని ఇచ్చారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ హాజరైన ఈ ఇఫ్తార్ దావత్ లో నియోజకవర్గంలోని సుమారు 1500మందికి పైగా ముస్లిం సోదరులు, మత పెద్దలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ%ొా% ముస్లిం సోదరులు రంజాన్ మాసం అంతా భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లిం సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందు మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తాయన్నారు. రంజాన్ పండుగ వారి జీవితాలలో సుఖసంతోషాలను నింపాలని ఆ అల్లాహ్ ను కోరుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ చావా శివరామకృష్ణ, మద్దులపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పాలేరు నియోజకవర్గంలోని ఒక్కో మసీదుకు రూ. లక్ష చొప్పున మంజూరు : మంత్రి పొంగులేటి మైనార్టీలు కోరిన అన్ని కోరికలు తీర్చేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని మంత్రి పొంగులేటి తెలిపారు. కోరిక చిన్నదైనా, పెద్దదైనా వాటిని చిత్త శుద్ధితో నెరవేరుస్తామని తెలిపారు. తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజీవ్ యువ వికాస్ అనే సరికొత్త పథకానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలతో పాటు ఈ పథకంలో ముస్లిం మైనార్టీలకు కూడా



న్యాయం జరుగుతుందని తెలిపారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాల పరిధిలో సుమారు 40నుంచి 45 మసీదులు ఉన్నాయని వాటి అభివృద్ధికి ఈ నెల 30న జరుపుకునే రంజాన్ పండుగకు ముందుగానే ఒక్కో మసీదుకి రూ. లక్ష చొప్పున మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. కబర్ స్తాన్ ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈద్గా ఏర్పాటుకు కూడా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం గత ఏడాది వచ్చిన వరదల్లో తన ప్రాణాలను పణంగా పెట్టి ప్రకాష్ నగర్ బ్రిడ్జి వంతన పై చిక్కుకున్న కొంతమంది వరద బాధితులను రక్షించిన సుభానిని ప్రత్యేకంగా అభినందించడంతో పాటు అతనికి త్వరలోనే ఇందిరమ్మ ఇళ్లు ఇస్తానని మంత్రి పొంగులేటి హామీ ఇచ్చారు.

# మాజీ మంత్రి హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే మాణిక్ రావు



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 20) మాజి మంత్రివర్యులు సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు పై ఫోన్ ట్యాపింగ్ కేసు అనేది బోగస్ అని హై కోర్టు తీర్పుతో హరీష్ రావు మర్యాదపూర్వకంగా కలిసి హర్షం వ్యక్తం చేసిన జహీరాబాద్ శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు గౌరవ దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్సీ దేశ్పతి శ్రీనివాస్ మాజి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ఏరోళ్ళ శ్రీనివాస్ ప్రశ్నించే గొంతుక హరీష్ రావు గారిని అణిచివేయలని చూసిన సీఎం రేవంత్ రెడ్డి మరియు ప్రభుత్వానికి హైకోర్టు తీర్పు చెంపపెట్టు లాంటిది ఎమ్మెల్యే మాణిక్రావు పేర్కొన్నారు ఈ సంధర్భంగా శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు మాట్లాడుతూ ప్రజల కొరకు నిరంతరం పోరాడే నాయకుడిని అణిచివేయలనే కపట బుద్ధి ఇక కట్టి పెట్టి హరీష్ రావు గారి పై ఇప్పటికైనా విమర్శలు చేయడం అసత్య ప్రచారాలు చేయడం మానుకుంటే బాగుంటది అని ప్రతిరోజూ ప్రభుత్వాన్ని అడిగి కడుగుతున్న హరీష్ రావు గారి పై ఈ ప్రభుత్వం సీఎం అక్రమంగా పెట్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసు అనేది బోగస్ అని హై కోర్టు తీర్పుతో తేటతెల్లం అయ్యింది ఉద్యమకారుడు ప్రజా నాయకుడు హరీష్ రావు గారిని ఎంత అణిచివేయాలని చూస్తే, ఆయన అంత ఎత్తుకు ఎదుగుతారు ప్రజల కోసం పోరాటం చేయడంలో రాజీ పడరు అని అన్నారు

# బఫర్ జోన్లలో యథేచ్ఛగా స్థిరాస్తి వ్యాపారం

తిరుపతి: చెరువులు, కుంటలు, వాగులు, కాల్వలను చెరబడితే ఎంతటి విలయం ముంచుకొస్తుందో ఇటీవల విజయవాడతోపాటు తెలంగాణా లోని పలు పట్టణాల్లో చూశాం.. వీటిని ఆక్రమిస్తే నీరు వెళ్లే దారి లేక రహదారులపైనే నిల్చిపోయాయి. దీన్ని గుణపాఠంగా తీసుకుని రానున్న రోజుల్లో చెరువులు కబ్జా కాకుండా చూడటంతోపాటు వీటికి ఆనుకుని ఉన్న బఫర్ జోన్లలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టకుండా నిరోధించాల్సి ఉంది. వీటిని అరికట్టడంలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు విఫలమవుతున్నారు. చెరువులకు రిజిస్ట్రేషన్లు చేస్తున్నా, నకిలీ రైత్వారీ పట్టాలు సృష్టించి వీటిని కొట్టేసేందుకు యత్నిస్తున్నారు. ఇందుకు కొందరు రెవెన్యూ, సబ్‌రిజిస్ట్రార్లు సహకరిస్తున్నారు. వైకాపా ప్రభుత్వ హయాంలో ఇలా చెరువులను పలువురు ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టారు. ఇప్పటికైనా చెరువులను కాపాడటంతోపాటు బఫర్ జోన్‌ను కాపాడుకుంటే రానున్న రోజుల్లో ముంపును నివారించవచ్చు. భవిష్యత్తులో విపత్తులు సంభవిస్తే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండేందుకు చెరువులు, కుంటలు, కాల్వలను ఆనుకుని బఫర్ జోన్లను నిర్ణయిస్తారు. 2017లోనే భవన నిర్మాణ అనుమతులకు సంబంధించి జారీ చేసిన ఉత్తర్వుల్లోనే చెరువుల వద్ద ఏ మేరకు బఫర్ జోన్ ఉండాలనే నిబంధనలు విధించింది. అయితే వైకాపా ప్రభుత్వ హయాంలో నిబంధనలు తుంగలో తొక్కి చెరువుల వద్దనే పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపట్టారు. తిరుపతిని ఆనుకుని సర్వే నంబరు

# భవిత కళాశాలలో షార్ట్ టర్మ్ ఎంసెట్ కోచింగ్




సదాశివపేట ,మార్చి 20, (తెలంగాణ పత్రిక)స్థానిక సదాశివపేట పట్టణంలోని భవిత జూనియర్ కళాశాలలో సదాశివపేట పట్టణ పరిసర ప్రాంతాల ఇంటర్మీడియట్ సెకండియర్ సైన్స్ విద్యార్థుల సౌకర్యార్థం క్లోప్రాసిస్ హైదరాబాదు వారి సౌజన్యంతో ఎంసెట్ సాధారణ ఫీజుతో పట్టణంలోని మొదటిసారి ఎంసెట్ షార్ట్ టైం కోచింగ్ ప్రారంభిస్తున్నట్లు కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజ్ తెలియజేశారు మార్చ్ 24 మరియు 25 తేదీలలో విద్యార్థులందరికీ ఉచిత డెమో తరగతులు నిర్వహిస్తున్నాం కావున అందరూ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేస్తున్నాం ఈ సందర్భంగా షార్ట్ టైమ్ కోచింగ్ కి సంబంధించిన కరపత్రికను విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రవి,కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి,రాజు,అధ్యాపకులు మల్లేశం,నీలోత్పల్ రెడ్డి పాల్గొన్నారు

# తెలంగాణ పత్రిక కథనానికి స్పందించిన డిఈఓ

## - విచారణ జరిపి చర్యలు తీసుకుంటాం - డిఈఓ శ్రీనివాస్ రెడ్డి


తెలంగాణ పత్రిక
విద్యా శాఖలో వసూలు రాజా..!

కుకునూరుపల్లి, మార్చి 20,(తెలంగాణ పత్రిక):తెలంగాణ పత్రికలో ప్రచురితమైన "విద్యా శాఖలో వసూల్ రాజా"అనే శీర్షికపై వచ్చిన కథనానికి సిద్దిపేట జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి స్పందించారు. తెలంగాణ పత్రిక ప్రతినిధితో ఫోన్ లో మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇళ్ల పేరు చెప్పి వసూళ్లకు పాల్పడిన ఉపాధ్యాయుడిపై చర్యలు తీస్కుంటామని తెలిపారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉండి ఇలాంటి చర్యలను ఉపేక్షించబోమన్నారు. ఉపాధ్యాయ వృత్తిని అడ్డం పెట్టుకొని వసూళ్లకు పాల్పడే సదరు ఉపాధ్యాయునిపై చర్యలు తీస్కొని, ఇలాంటి చేష్టలకు అడ్డుకట్ట వేస్తామని తెలిపారు.

# జహీరాబాద్ పట్టణం లో రోడ్డుపై పాలు చల్లి పాడి రైతుల నరసన




జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 20)జహీరాబాద్ పట్టణంలోని పాడి రైతులు నిరసన ర్యాలీ నిర్వహించారు పట్టణంలోని ప్రధాన రహదారిపై పాలను రోడ్డుపై పోసి వినూత్నంగా ఆందోళన చేపట్టారు స్థానికంగా ఇక్కడ రెండు పరిశ్రమలు ఉన్న తమ నుంచి పాలను కొనుగోలు చేయకుండా పక్క రాష్ట్రాల నుంచి పాలను తీసుకొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలు అనారోగ్యంతో బాధ పడుతున్నారని, నకిలీ పాలను అరికట్టాలని కోరుతూ ఆర్డీఓకు వినతిపత్రం సమర్పించారు

# భవిష్యత్తు ప్రణాళికలు.. ప్రత్యామ్నాయ పనులు

మెట్‌పల్లి, కోరుట్ల: మెట్‌పల్లి, కోరుట్ల డివిజన్లలో సమస్యలు పరిష్కరించి వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్తు అందించేలా ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ నడుం బిగించింది. భవిష్యత్తు ప్రణాళికలతో పాటు ప్రత్యామ్నాయ ఫీడర్ల అనుసంధానం, విద్యుత్తు ఉపకేంద్రాల ఆధునికీకరణ పనులను చేపడుతున్నారు. ఒకచోట సమస్య తలెత్తినా మరోచోట నుంచి సరఫరా కొనసాగేలా పనులు కొనసాగుతున్నాయి. రాబోయే అయిదేళ్ల కాలానికి డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని అదనపు ఉపకేంద్రాల నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించారు. మెట్‌పల్లి విద్యుత్తు డివిజన్ పరిధిలో కోరుట్ల డివిజన్‌తో పాటు ఏడు రెవెన్యూ మండలాలు, నాలుగు ఆపరేషన్ సబ్‌డివిజన్లతో కలిపి 134 గ్రామాల్లో సేవలందిస్తున్నారు. అన్ని కేటగిరీలు కలిపి 2,15,609 సర్వీసులుండగా, కోరుట్ల, గోధూర్, కథలాపూర్‌లలో 132/33 కేవీ ఉపకేంద్రాలు, డివిజన్ పరిధిలో 33 కేవీ ఫీడర్లు 23, 33/11 కేవీ ఉపకేంద్రాలు 53, 11 కేవీ ఫీడర్లు 256లతో విద్యుత్తు సరఫరా కొనసాగుతోంది. ప్రధానంగా మూడో వంతు సర్వీసులు వ్యవసాయ పంపుసెట్లకు సంబంధించినవే. నాణ్యమైన విద్యుత్తు అందించడానికి ఇప్పటికే పల్లె, పట్టణ ప్రగతి, డీఎన్నార్ డ్రైవ్, గ్రామాల దత్తత కార్యక్రమాల్లో పలు చోట్ల పాత ఇనుప స్తంభాలు, కాలం చెల్లిన విద్యుత్తు తీగలతో పాటు ఉపకేంద్రాల్లో మరమ్మతు, వివిధ రకాల పనులు చేపట్టారు. ప్రస్తుతం భారీ వర్షాలు, ఈదురు గాలులు, బ్రేక్‌డౌన్ వంటి క్లిష్ట పరిస్థితుల్లో ఒక చోట సమస్య ఏర్పడినా విద్యుత్తు సరఫరాకు ఆటంకం కలగకుండా

## పిల్లలకు కళ్లద్దాలు పంపిణీ

# చేసిన జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



తెలంగాణ పత్రిక మార్చ్ 20 సంగారెడ్డి జిల్లా విద్యార్థుల దృష్టి లోప సమస్యలకు మెరుగైన చికిత్స జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ఆర్ బి ఎస్ కే ద్వారా పాఠశాల విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ జిల్లాలో 4396 మంది దృష్టిలోపం గల విద్యార్థుల గుర్తింపు 3426 మందికి మొదటి విడతలో నాణ్యమైన కంటి అద్దాల పంపిణీ త్వరలో మిగిలిన 970 మందికి కండ్ల అద్దాలు. విద్యార్థులలో కంటి చూపు లోపాలని ముందుగా గుర్తించి మెరుగైన చికిత్సలు అందేలా ప్రభుత్వం ఉచిత కంటి పరీక్షలు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు గురువారం సంగారెడ్డి శాంతినగర్ లోని మహాత్మ జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ గురుకుల బాలికల పాఠశాల లో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆర్ బి ఎస్ కె కార్యక్రమం కింద దృష్టి లోపం ఉన్న పిల్లలకు కళ్లద్దాలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కళ్లద్దాల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు నిర్ణీత లక్ష్యం నిర్దేశించుకుని చదవాలని అన్నారు విద్యార్థులు మొబైల్, టాబ్, కంప్యూటర్, టివి వంటి ఎలక్ట్రానిక్ ఐటమ్స్ పై ఎక్కువ సమయం కేటాయించడంతో విద్యార్థులలో కంటి సమస్యలు ఎక్కువ అవుతున్నాయని వాటి నివారణకు జిల్లా లో సంవత్సరం 2024 లో రెసిడెన్షియల్ హాస్టల్స్ , ప్రభుత్వ పాఠశాల లలో విద్యార్థులకు కంటి పరీక్షల నిర్వహించడం జరిగిందన్నారు. జిల్లాలో 9 టీం ల ద్వారా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో చదువుతున్న పిల్లలను కంటి పరీక్షలు చేపట్టి దృష్టి లోపాన్ని గుర్తించి నాణ్యమైన కంటి అద్దాలను అందిస్తున్నామని పిల్లలు చదువుపై ఎక్కువ దృష్టి సారించి తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షించారు. జిల్లాలో అన్ని పాఠశాల లో దృష్టిలోపం ఉన్న 4792 మంది విద్యార్థులు మొదటి దశ స్క్రీనింగ్ తర్వాత దృష్టిలోపం ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. వీరిని కంటి వైద్యులు పరిశీలించగా వీరిలో 4396 విద్యార్థులకు కంటి అద్దాల అవసరమవుతాయని నిర్ణయించినట్లు తెలిపారు. కంటి అద్దాల అవసరం వున్న వారంద రికీ ఈ రోజు అన్ని పాఠశాల ల్లో 4396 మంది విద్యార్థులకు కండ్ల అద్దాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. త్వరలో మిగిలిన విద్యార్థులకు కూడా కండ్లద్దాలు పంపిణీ చేయునట్లు తెలిపారు. ఈ కార్యక్రమం త్వరలో అంగన్వాడీ కేంద్రాల్లో కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. దృష్టిలోపం సమస్యను ముందుగానే గుర్తించి సరైన సమయంలో చికిత్స తీసుకుంటే చాలావరకు సమస్య మెరుగుపడుతుందన్నారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నందున విద్యార్థులు చదువుపై దృష్టి సాధించి మంచి మార్కులతో ఉత్తర్ణులు కావాలని ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులకు సూచించారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిని జ్యోతి, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## విద్యా రంగానికి రాష్ట్ర బడ్జెట్లో మొండి చేయి చూపిన ప్రజాపాలన ప్రభుత్వం

**- విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి..- పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్- ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి చింతల శివ,లావుడియ రాజు**




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 20:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయిచాలని,బడ్జెట్ ను సవరించాలని,పెండింగ్ లో ఉన్న 4300 కోట్లు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ,లావుడియ రాజు డిమాండ్ చేశారు.గురువారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర పత్రాలను భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రిన్స్ చౌరస్తా దగ్గర జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దాహనం చేసి,నిరసన కార్యక్రమం చేయడం జరిగింది.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి రాష్ట్ర బడ్జెట్ 3,04,956 కోట్లు బడ్జెట్లో విద్యారంగానికి 24,108 కోట్లు కేటాయించడం జరిగింది.కేవలం 7.57% మాత్రమే కేటాయించారు,కొఠారి కమిషన్ ప్రకారం విద్యా రంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని చెబుతుంది కానీ కొఠారి కమిషన్ ప్రకారం విద్యారంగానికి కేటాయింపులు చేయడం లేదు.కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల హామీలో విద్యారంగానికి 15% నిధులు కేటాయిస్తామని,కానీ బడ్జెట్ 7.57% మాత్రమే కేటాయించడం జరిగింది ఇది ఏమాత్రం విద్యారంగానికి సరిపోదు.గత బడ్జెట్లో విద్యారంగానికి 21,292 కోట్లు కేటాయించారు ఈ బడ్జెట్లో 24,108 కోట్లు కేటాయించారు.గత బడ్జెట్లో పోల్చుకుంటే నామమాత్రం పెంచినట్లు ఉన్నది కానీ ఇది ఏ మాత్రం విద్యారంగ పరిరక్షణ ప్రభుత్వ బడులు సరిపోవు,.ఈ బడ్జెట్లో పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ హూ ఊసే ఎత్తలేదు.మూడున్నర సంవత్సరం నుంచి 4300 కోట్ల స్కాలర్షిప్ పెండింగ్లో ఉన్నాయి,సంక్షేమ హాస్టల్ పూర్తిగా శిథిల వ్యవస్థలో ఉన్నాయి అద్దె భవనాల్లోనే కొనసాగిస్తున్నారు ,వాటి మరమ్మత్తులకు నూతన భవనాలకు ఈ బడ్జెట్ లో కేటాయింపు చేయలేదు.అదే విధంగా గురుకులాలు పూర్తిగా అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయి వాటికి సొంత భవనాలు ఏర్పాటు చేస్తామని చెప్పినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం దానికి అనుకూలంగాహా బడ్జెట్ లో కూడా నిధులు కేటాయించలేదు,జిల్లా కేంద్రం భువనగిరి లో ప్రభుత్వ డిగ్రీ పీజీ కళాశాల,చౌటుప్పల్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల కోసం బడ్జెట్ నిధులు కేటాయించలేదు,యూనివర్సిటీ అభివృద్ధికి నిధుల కేటాయించలేదు,గత ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి మెడికల్ కళాశాలకు బడ్జెట్లో కేటాయింపు చేయలేదు.ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న అని చెప్పినటువంటి ప్రభుత్వం ఈ బడ్జెట్లో నిధులు కేటాయించ లేదు.పూర్తిగా విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారు.ఇంటిగ్రేషన్ పాఠశాలను ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం ఈ బడ్జెట్ లో కూడా తగినటువంటి నిధులు కేటాయిం చలేదు.భువనగిరి జిల్లాలో ఏర్పాటు చేస్తున్నటువంటి ఇంటిగ్రేషన్ పాఠశాలకు ఇప్పటివరకు నిధులు కేటాయించకుండా కాలయాపన చేస్తాన్నది అదే విధంగా ప్రభుత్వ పాఠశాల,ఉన్నత పాఠశాల, ఉన్నత విద్యకు ఈ బడ్జెట్లో కేటాయింపు చేయలేదు.ఖాళీగా ఉన్నటువంటి ఉపాధ్యాయుల పోస్టుల భర్తీపై నిధులు కేటాయించలేదు కావున ప్రభుత్వం బడ్జెట్ ని పునరాలోచించి ప్రభుత్వ విద్య పరిరక్షణకై విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని భారత విద్యార్థి ఫెడరేషన్డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ఈర్లరాహుల్,పట్టణ అధ్యక్షులు నెహల్,జిల్లా కమిటీ సభ్యులు కార్తీక్,భవాని శంకర్, పట్టణ నాయకులు మహేష్,వినయ్,మస్తాన్, డివైఎఫ్ఐ నాయకులు సాజిద్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు పెనాల్టీ క్లాసును రద్దు చేయాలి



భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 20మార్చ్ ( తెలంగాణ పత్రిక)సింగరేణిలో కాంట్రాక్టు కార్మికులకు పెనాల్టీ క్లాసును రద్దు చేయాలని ఈరోజు డైరెక్టర్ కె వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఓపి ఎల్వి సూర్యనారాయణ ని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్( ఐ ఎఫ్ టీ యు) రాష్ట్ర నాయకత్వం మరియు ఆర్ జి త్రీ కాంట్రాక్టర్స్ వెళ్లి కలవడం జరిగింది. ఇట్టి విషయంపై సుదీర్ఘంగా చర్చలు జరిగాయి చర్చలు అనంతరం డైరెక్టర్స్ వీటి విషయములో పరిశీలన చేసి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ప్రధానంగా ఇప్పటికీ ఆర్జీ 3 లో 8 నెలల కాలపరిమితి పూర్తి అవుతున్న టెండర్లను యాజమాన్యం పిలవడం జరిగింది వీటిని టెండర్లో పాల్గొనకుండా కాంట్రాక్టర్స్ కూడా నిరసన తెలియడం జరుగుతుంది దీని ఫలితంగా ఇప్పటికీ ఆర్జీ3లో చాలామంది కార్మికులు ఉపాధి లేక రోడ్డున పడ్డారు ఇట్టి విషయాన్ని డైరెక్టర్ల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. వీటిపై చర్చల అనంతరం కొత్తగా పిలుస్తున్న టెండర్ లో పెనాల్టీ సిస్టం పర్సంటేజీగా తగ్గించే విధంగా ఆలోచిస్తామని చెప్పడం జరిగింది. అప్పటివరకు టెండర్స్ వేయమని కాంట్రాక్టర్లు అధికారుల దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది. యాజమాన్యాన్ని యూనియన్ నాయకత్వం సత్వరంగా పరిశీలన చేసి కార్మికులకు ఉపాధిని కల్పించే విధంగా వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడమైనది. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అధ్యక్షులు డి బ్రహ్మానందం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం మల్లికార్జున్, రాష్ట్ర నాయకులు ఎన్ సంజీవ్, పి రమేష్, జి లింగయ్య, సంపత్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## జిపిఎస్ రామాంజనేయపురం పాఠశాల విద్యార్థి కొర్స రఘువర్ధన్ కి పాఠశాల బృందం శాలువా, మెడల్ తో ఘనంగా సన్మానించారు



పినపాక, మార్చి 20(తెలంగాణ పత్రిక)బుధవారము జరిగిన (ఎజీఎచ్ఎస్), ఎల్చిరెడ్డిపల్లి కాంప్లెక్స్ పరిధిలో గల అన్ని పాఠశాలల కు కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ అయినా వీరకుమారి బాల మేళ నిర్వహించడం జరిగింది. ఈ బాల మేళ లో భాగంగా (జీపీఎస్), రామాంజనేయపురం పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొని కాంప్లెక్స్ లెవెల్ ఉద్దీపకము టాలెంట్ టెస్ట్ లో 5వ తరగతి చదువుతున్న కొర్స రఘువర్ధన్ ప్రథమ బహుమతి పొందడం జరిగింది. మిగతా విద్యార్థులు కూడా (టీ ఎల్ ఎమ్), మేళ లో పాల్గొని బహుమతులు సాధించడంతో వీరికి పాఠశాల బృందం అందరు కలిసి శాలువా, మెడల్ తో ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు బహుమతులు సాధించడం తమకు చాలా ఆనందం గా ఉందని వీరికి సన్మానం చేయడం ద్వారా ఇవి విద్యార్థి వ్యక్తిత్వ వికాసానికి, మోటివేషన్కు, భవిష్యత్తు లక్ష్యాలను సాధించడంలో చాలా సహాయపడతాయి, మిగతా విద్యార్థులకు స్ఫూర్తి దాయకంగా, ప్రేరణగా మారుతుందని వివరించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు,తల్లి తండ్రులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కళ నెరవేర్చిన సీఎం

**- తెలంగాణ అసెంబ్లీలో చారిత్రాత్మక బిల్లుల ఆమోదంపై హర్షం వ్యక్తం చేసిన జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు- రాహుల్ గాంధీ హామీని నెరవేర్చిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం- బీసీ రిజర్వేషన్ బిల్లు ఎస్సీ వర్గీకరణ బిల్లులు చారిత్రాత్మకం**



పటాన్చెరు /మార్చి 20 (తెలంగాణ పత్రిక) తెలంగాణ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ల పెంపు బిల్లు, ఎస్సీ వర్గీకరణ బిల్లులు ఏకగ్రీవంగా ఆమోదం పొందడం చారిత్రాత్మకమైన ఘట్టమని జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా జిన్నారం లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. జిన్నారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీపీ రవీందర్.బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వడ్డె కృష్ణ మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం ప్రజా పాలనను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. బీసీ సమాజానికి రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక రంగాలలో న్యాయం జరిగేలా బీసీ రిజర్వేషన్లు 42%కి పెంచడం, ఎస్సీ వర్గీకరణ బిల్లును ఆమోదించడం ద్వారా యావత్ బహుజన సమాజానికి మేలు చేకూర్చిందన్నారు. ఇప్పటి వరకు బీసీ, ఎస్సీ వర్గాల హక్కులను కాపాడే దిశగా ఎటువంటి చర్యలు తీసుకోని ప్రభుత్వాలతో పోల్చినప్పుడే కాంగ్రెస్ పార్టీ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయాలు ఎంత కీలకమో అర్థమవుతుందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఈ చారిత్రాత్మక నిర్ణయాల్లో ప్రత్యేక పాత్ర పోషించారని, ఈ నిర్ణయాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తాయని, రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ పార్టీ మాటలు కాదు, చేతల్లో చూపే పార్టీ అని మరోసారి నిరూపించుకుందని తెలిపారు. ఈ చారిత్రాత్మక నిర్ణయాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పటాన్చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీపీ రవీందర్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వడ్డే కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజు గౌడ్, అశోక్ ,శ్రీనివాస్ ,రమేష్, యనగండ్ల నరేందర్, కొనింటి మహేష్, పట్నం శ్రీనివాస్, పుట్టి భాస్కర్, రమేష్, భవాని అశోక్, గణేశ్, ప్రవీణ్ ,కృష్ణ రెడ్డి, పల్నాటి భాస్కర్ ,కోటేష్, వెంకటేష్ ,వీరేందర్, మల్లేష్, బాలేష్, శ్రీరాములు, బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు అల్ ది బెస్ట్ యువ నాయకులు మొహమ్మద్ అజామ్ అలీ



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 20) నేటి నుంచి రాష్ట్రం లో 10వ తరగతి పరీక్షలు మొదలు కావడం జరుగుతుంది పరీక్షల సమయంలో విద్యార్థుల కృషి మరియు అంకితభావం వారి మార్గాన్ని ప్రకాశవంతం చేస్తాయి మిమ్మల్ని మీరు నమ్మకోండి మీరు గొప్పతనాన్ని సాధిస్తారు మీరు ప్రతి పేపర్ను ఎదుర్కొనేటపుడు మీ మనస్సు స్పష్టంగా మరియు మీ హృదయం నమ్మకంగా ఉండుగాక విజయం దగ్గరలోనే ఉంది పరీక్ష హాలులోకి అడుగుపెడుతున్నప్పుడు మీ కలలను మీతో తీసుకెళ్లండి మీ దృఢ సంకల్పం ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుంది సానుకూల మనస్తత్వం సవాళ్లను విజయాలుగా మార్చగలదు నవ్వుతూ ఉండండి మరియు ప్రతి పరీక్షను ఉత్సాహంగా తీసుకోండి మీరు బాగా సిద్ధమయ్యారు ఇప్పుడు మీ సామర్థ్యాలను నమ్ముకోవాల్సిన సమయం వచ్చింది ఆత్మవిశ్వాసంతో పరీక్ష హాలులోకి అడుగు పెట్టండి విజయం మీ వెంటే ఉంటుంది బంగారు భవిష్యత్తుకు ఇదొక తొలిమెట్టు మీకు ఇవే మా శుభాభివందనములు

## బీసీలకు 42 శాతం

# రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం

**- నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి- వెల్దుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు**



వెల్దుర్తి, మార్చి 20, (తెలంగాణ పత్రిక):బీసీలకు 42 శాతం రిజర్వేషన్ చారిత్రాత్మక నిర్ణయం అని, ఈ నిర్ణయం తీసుకున్న కాంగ్రెస్ పార్టీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బీసీలు గుండెల్లో నిలుపుకుంటారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నర్సాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు బీసీలకు 42శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం చేయడంపై హర్షం వ్యక్తం చేశారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆవుల రాజిరెడ్డి మాట్లాడుతూ ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న వెనుకబడిన తరగతుల వారికి బీసీ డిక్లరేషన్ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరుస్తుందని, ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్, జిల్లా నాయకుడు నరేందర్ రెడ్డి, వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, రాష్ట్ర ఫిషర్మెన్ కార్యదర్శి తలారి మల్లేశం, శివంపేట్ సొసైటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, వెల్దుర్తి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హౌసుల మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నంబూద్రి గుప్తా, నరసింహారెడ్డి, శేఖర్ గౌడ్, దుర్గా గౌడ్, కిష్టా గౌడ్, మహేష్,చర్లపల్లి నరసింహారెడ్డి నిరంజన్ రెడ్డి వెంకట్ రెడ్డి మహేందర్ గౌడ్, జీతయ్య గారి కృష్ణ , గోగుల కిష్టయ్య, మండల పరిధిలోని వివిధ గ్రామాల పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## బడ్జెట్ లో హామీలకు నిధులవ్వని ప్రభుత్వం టి ఎస్ ఎస్ సిసిడిసి మాజి చెర్మెన్ వై.నరోత్తం



జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 20) ఆర్థిక మంత్రి శ్రీబట్టివిక్రమార్కగారు నిన్న 3లక్షల 4000కోట్ల బడ్జెట్ ను 2025-26 కు ప్రవేశ పెట్టడం జరిగింది ఇది కేవలం అంకెల గారడీలాగే ఉన్నది గత సంవత్సరం 2024- 25 లో 2లక్షల91000 కోట్ల బడ్జెట్ ను ప్రవేశపెట్టినారు కాని ఖర్చు చేసింది మాత్రం 2లక్షల 20 వేల కోట్లే అంటే 71వేల కోట్లు ఖర్చు పెట్టకుండా వదిలేశారు ఈ బడ్జెట్ లో ఎంత ఖర్చు పెడతారో? ప్రభుత్వానికి వచ్చే ఆదాయం చాలా తగ్గిపోయింది రియల్ ఎస్టేట్ రంగం ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత పూర్తిగా పడిపోయింది రిజిస్ట్రేషన్ ల వల్ల వచ్చే ఆదాయం ప్రాధానమైనదిగా ఉండేది గత బడ్జెట్ లో 13000 కోట్లు వస్తాయని అంచనా వేసిన కాని కేవలం 5000 కోట్లు మాత్రమే వచ్చింది ఎన్నికల ముందు ఈ ప్రభుత్వం ఎన్నో హామిలిచ్చి వాటికి బడ్జెట్ లో కేటాయింపులు చేయలేదు ప్రధానంగా 6 గ్యారంటీలకు కేటాయింపులు లేవు ఎస్సిలను మర్చిపోయారు దళిత బందును ఆటకెక్కించారు దాని స్థానంలో అంబేద్కర్ అభయ హస్తం అని పెట్టి ఎస్సి ఎస్టి లకు 12 లక్షల ఆర్థిక సహాయం చేస్తామన్నారు ప్రతి బడ్జెట్ లో నిధులు కేటాయిస్తామన్నారు మర్చిపోయారు కామారెడ్డి బీసీ డిక్లరేషన్ లో బీసీ సంక్షేమానికి ఏడాదికి 20,000 కోట్ల చొప్పున కేటాయింపులు చేస్తామన్నారు అది మర్చిపోయారు నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు దాని ఊసేలేదు మహాలక్ష్మీ పథకం ద్వారా ప్రతి మహిళకు రూ 2500 ఇస్తామన్నారు దానికి కేటాయింపులు లేవు విద్యా ఆరోగ్యం నకు పెద్ద కేటాయింపులు లేవు

# గజ్వేల్ నిధులను రద్దు చేసిన రేవంత్ రెడ్డి

### - గజ్వేల్ ప్రజలపై పక్షపాతం తగదు - కేసీఆర్ ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు - రైతు బంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు దేవి రవీందర్

కుకునూరుపల్లి, మార్చి 20,(తెలంగాణ పత్రిక): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గజ్వేల్ నియోజకవర్గానికి రద్దు చేసిన నిధులను వెంటనే విడుదల చేయాలని రైతు బంధు రాష్ట్ర కౌన్సిల్ మాజీ సభ్యులు దేవి రవీందర్ డిమాండ్ చేశారు. గురువారం కుకునూరుపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం లో అధికారాన్ని అనుభవించిన కొంతమంది నాయకులు ఈరోజు కేసీఆర్ను విమర్శించడం అంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గాన్ని తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసినటువంటి ఘనత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బిఆర్ఎస్ అధికారంలో ఉండగా కేసీఆర్ గజ్వేల్ కు మంజూరు చేసిన 180 కోట్ల రూపాయల పనులను రద్దు చేసిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం నిజం కాదా, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నియోజకవర్గానికి ఒక రూపాయి తీసుకువచ్చిన దాఖలాలు లేవన్నారు.



కానీ కేసీఆర్ విమర్శిస్తారా కేంద్రంలో బీజేపీ రాష్ట్రంలో కాంగ్రెస్ ఉంది ఈ రెండు పార్టీలో నియోజకవర్గంలో కుమ్మక్కై బిఆర్ఎస్ పార్టీని ఎదుర్కోలేక కేసీఆర్ పై విమర్శలు చేస్తూ పత్రికలలో మీడియాలో ఉండడం కోసంతప్ప మీరు నియోజకవర్గానికి చేసింది ఏంటని ప్రశ్నించారు. తాగునీటికి, సాగునీటికి నీళ్లు లేక ప్రజలు అల్లాడుతుంటే పట్టించుకోని కేంద్రంలో ఉన్న బీజేపీ, రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాల నాయకుల మాటలు కోటలు దాటుతాయి పని గడప దాటడం లేదన్నారు. కేసీఆర్ విమర్శించే స్థాయి మీది కాదని, మీరెన్ని వేషాలు వేసిన గజ్వేల్ నియోజకవర్గం ప్రజలు కేసీఆర్ను కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులను మర్చిపోరన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం మీకు దమ్ముంటే కాంగ్రెస్ బీజేపీ నాయకులు రేవంత్ రెడ్డి, మోడీ దగ్గరికి వెళ్లి నిధులు తీసుకురావాలన్నారు.

# పాఠశాల అభివృద్ధికి రూ.3 లక్షల విరాళం

నంగునూరు, మార్చి 20 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నర్మెట ప్రాథమిక పాఠశాల ప్రాథమిక సౌకర్యాలు కల్పన కోసం అదే గ్రామానికి చెందిన రాళ్ల బండి వెంకటరమణాచారి రూ.3లక్షల విరాళం అందించారు. నర్మెట్ట గ్రామానికి చెందిన రాళ్ల బండి వెంకటరమణాచారి హైదరాబాదులో పారిశ్రామికవేత్తగా స్థిరపడ్డారు. ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ, గేటు నిర్మాణంతో పాటు అసంపూర్తిగా మిగిలిన వంటగదిని మరమ్మత్తు చేయడానికి దాదాపు రూ.3లక్షలు వెచ్చించడానికి రాళ్ల బండి వెంకటరమణాచారి ముందుకు వచ్చారు. దీంతో గురువారం వీటిని నిర్మాణానికి భూమి పూజ నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఎనగందుల మనీష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశి రెడ్డి, పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ రజిత కుమార్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, నర్మేట మాజీ ఎంపీటీసీ నారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ



మాట్లాడుతూ సమాజంలో గొప్ప మనసున్న వ్యక్తులు అందించే సహాయంతో ఎంతో మందికి లబ్ధి చేకూరుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం గొప్ప విషయమని పాఠశాల తరపున రాళ్ల బండి వెంకటరమణాచారికి ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం వెంకటరమణాచారిని సన్మానించారు.

# పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలి

### - కార్మికులందరికీ గుర్తింపు కార్డులుఇవ్వాలి- మల్టి పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి -సీఐటీయు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య



కొండపాక, మార్చి 20,(తెలంగాణ పత్రిక):గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ జిల్లా పంచాయతీ అధికారి దేవకీదేవికి గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో గురువారం వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు సందబోయిన ఎల్లయ్య మాట్లాడుతూ జిల్లాలో గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు మూడు నెలల నుండి ఏడు నెలల వరకు పెండింగ్ ఉండడంతో కార్మికుల కుటుంబాలు అప్పులు చేసి కుటుంబాన్ని పోషించవలసి వస్తుందన్నారు.వేతనాలు రాకపోవడంతో అప్పులు ఇచ్చే వారు కూడా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.జీతాలతో పాటు కనీస వేతనము రూ 26,000 /ఇవ్వాలని,మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వం కార్మికులందరికీ జనవరి 2025 నుండి ఒకటవ తారీఖు నుండి 5వ తారీఖు వరకు కార్మికుల అకౌంట్లలో వేతనాలు వేస్తామని చెప్పి మాట మార్చారని వెంటనే అమలు జరపాలని డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికులకు రావలసినటువంటి సబ్బులు,నూనెలు,చెప్పులు,దుస్తులు ఇతర పనిముట్లు ఇవ్వడం లేదన్నారు. గతంలోగ్రామపంచాతి కార్మికులకు ఇన్సూరెన్స్ కట్టించారని మరికొందరిని మరిచారని కట్టించిన కార్మికుల సమయం కూడా అయిపోయిన తిరిగి కట్టడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాల్ నర్సయ్య,యూనియన్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బర్మ కొమురయ్య,తునికి మహేష్, నాయకులు బాబు,ఎం.రాజు,షేక్ షాదుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు

### - ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు క్లీన్ చిట్ ఇచ్చిన హైకోర్టు- గజ్వేల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్

గజ్వేల్ టౌన్, మార్చి 20,(తెలంగాణ పత్రిక):రాష్ట్ర ప్రభుత్వం అక్రమంగా బనాయించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో హరీష్ రావుకు క్లీన్ చిట్ ఇచ్చి హైకోర్టు కేసు కొట్టి వేయడం ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని గజ్వేల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. నిరంతరం ప్రజాసేవలో ఉండి, అటు తెలంగాణ ఉద్యమంలో ఇటు, అధికారంలో ప్రజల సంక్షేమం కోసం పనిచేసిన హరీష్ రావు మీద కేసులు పెట్టి నియంత్రించాలని అనుకోవడం ప్రభుత్వం యొక్క మూర?త్వమే అని ఈ తీర్పుతో తేటతెల్లమైందన్నారు. 15నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మీద ప్రజల పక్షాన ఉండి అలుపెరుగని పోరాటం చేస్తున్న హరీష్ రావు గొంతు నొక్కడానికి ఈ అక్రమ కేసులు బనాయించారని, కేసులో ఎటువంటి పస లేకపోవడం వల్లనే కేవలం రాజకీయ దురుద్దేశంతోనే కేసు పెట్టారని గ్రహించిన హైకోర్టు ఈ కేసును కొట్టివేయడం ప్రజాస్వామ్యం మీద నమ్మకాన్ని కల్గించిందన్నారు.



# మండల పరిషత్ కార్యాలయం ప్రారంభం



పొతంగల్ తెలంగాణ పత్రిక మార్చి 20: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటైన మండల పరిషత్ కార్యాలయాన్ని శుక్రవారం రాష్ట్ర వ్యవసాయ సలహాదారు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర అగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు తో కలిసి ప్రారంభించారు. ఉమ్మడి కోటగిరి ఎంపీఓ గా విధులు నిర్వహిస్తున్న చందర్ కు పోతంగల్ ఇన్?ఛార్జి ఎంపీడీవోగా నియమించారు. కార్యాలయం ప్రారంభించిన అనంతరం చందర్ బాధ్యతలను స్వీకరించారు. సీఈవో డి సాయగౌడ్,ఎమ్మార్వో గంగాధర్,మండల కార్యదర్శులు స్థానిక నాయకులు ఉన్నారు. కొనుగోలు కేంద్రాలు ప్రారంభం. మండల కేంద్రంలోని విశాల సహకార పరపతి సంఘం ఆవరణలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్ తో కలిసి ప్రారంభించారు. దళారులకు అమ్మకుండా ప్రభుత్వానికి అమ్మి లబ్ధి పొందాలని సూచించారు. మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు. సాయంత్రం మండల కేంద్రంలో ఏర్పాటు చేసినా ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి. రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ కాసుల బాలరాజ్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే పోచారం అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, మాజీ జెడ్పిటిసిలు శంకర్ పటేల్, పుప్పాల శంకర్, ఏజాజ్ ఖాన్, గంధపు రాజు, దత్తు, ధన్ రాజ్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ చాలా కీలకం

### - సమయాన్ని వృథా చేయవద్దు చాలా విలువైంది సమయం- తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని విద్యార్థినిలు గుర్తుంచుకోవాలి- ఇష్టపడి చదువుకొని ఉన్నతంగా ఎదగాలి- మనిషి మనుగడకు చదువు, సంస్కారము, క్రమశిక్షణ, పెద్దలను గురువులను గౌరవించడం ముఖ్యం- గజ్వేల్ ఇన్స్పెక్టర్ బానోతు సైదా

గజ్వేల్ ప్రతినిధి, మార్చి 20, (తెలంగాణ పత్రిక): విద్యార్థి దశ చాలా కీలకమని, సమయాన్ని వృధా చేయకుండా విలువైన సమయాన్ని తెలివిగా ఉపయోగించుకొని ఉన్నత స్థానానికి చేరుకోవాలని గజ్వేల్ పోలీస్ ఇన్స్పెక్టర్ బానోత్ సైదా పేర్కొన్నారు. తెలంగాణ మోడల్ స్కూల్ గజ్వేల్ విద్యార్థినిలకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీటీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీటీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యుమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు, నూతన చట్టాల గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మాటలు నమ్మవద్దని, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందని, మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని, మహిళల భద్రత మా ముఖ్య బాధ్యతని, చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు. ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని, సామాజిక రుగ్మతల గురించి చదువుకునే సమయంలో చెడు అలవాట్లకు బానిసలు కావద్దని సూచించారు. విద్యార్థి దశ చాలా కీలకమని, ఈ సమయం పోతే మళ్ళీ తిరిగి రాదని, సమయం యొక్క విలువ తెలుసుకొని జీవితంలో ముందడుగు వేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో సమయం వృధా చేయవద్దు, ఇతర చెడు




అలవాట్లకు బానిస కాకుండా ఒక గోల్ ప్రకారం ముందుకు వెళ్లాలని సూచించారు. మహిళలను పిల్లలను ఎవరైనా ఇబ్బందులకు గురిచేసిన అవహేళన చేసిన కళాశాల ఆవరణంలో షీటీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక చీటీని అందులో రాసి వేయాలని విద్యార్థినిలకు సూచించారు. లేదంటే డయల్ 100, సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి తెలపాలని సూచించారు. సమాచారం ఇచ్చిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ వనీసా, అధ్యాపకులు, గజ్వేల్ షీటీమ్ బృందం శ్రీరాములు ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుల్ లావణ్య, కానిస్టేబుల్ మహేష్ పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 10వ తరగతి విద్యార్థులకు అల్ ది బెస్ట్

### రాయికోడ్ మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ పటేల్

రాయికోడ్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 20) నేటి నుంచి రాష్ట్రం లో 10వ తరగతి పరీక్షలు మొదలు కావడం జరుగుతుంది పరీక్షల సమయంలో విద్యార్థుల కృషి మరియు అంకితభావం వారి మార్గాన్ని ప్రకాశవంతం చేస్తాయి మిమ్మల్ని మీరు నమ్ముకోండి మీరు గొప్పతనాన్ని సాధిస్తారు మీరు ప్రతి పేపర్ను ఎదుర్కొనేటపుడు మీ మనస్సు స్పష్టంగా మరియు మీ హృదయం నమ్మకంగా ఉండుగాక విజయం దగ్గరలోనే ఉంది పరీక్ష హాలులోకి అడుగుపెడుతున్నప్పుడు మీ కలలను మీతో తీసుకెళ్లండి మీ దృఢ సంకల్పం



ఉజ్వల భవిష్యత్తుకు మార్గం సుగమం చేస్తుంది సానుకూల మనస్తత్వం సవాళ్లను విజయాలుగా మార్చగలదు నవ్వుతూ ఉండండి మరియు ప్రతి పరీక్షను ఉత్సాహంగా తీసుకోండి మీరు బాగా సిద్ధమయ్యారు ఇప్పుడు మీ సామర్థ్యాలను నమ్ముకోవాల్సిన సమయం వచ్చింది ఆత్మవిశ్వాసంతో పరీక్ష హాలులోకి అడుగు పెట్టండి విజయం మీ వెంటే ఉంటుంది బంగారు భవిష్యత్తుకు ఇదొక తొలిమెట్టు మీకు ఇవే మా శు భాభివందనములు

# పోలీసుల బెదిరింపు తట్టుకోలేక పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య యత్నం

### - సివిల్ వివాదాల్లో తలదూర్చుతున్న పోలీసులు - ఫోన్లో పలుమార్లు బెదిరింపులకు దిగిన ఎస్సై శ్రీనివాస్ - తీవ్ర విమర్శలకు దారి తీస్తున్న పోలీసుల వ్యవహార శైలి- ఆత్మహత్యా యత్నానికి పోలీసుల వేధింపులే కారణమని ఆరోపిస్తున్న కుటుంబీకులు

కుకునూరుపల్లి, మార్చి 20,(తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం కుకునూరు పల్లి మండల కేంద్రంలో ఒక ఇంట్లో ఎలాంటి అనుమతి లేకుండా చర్చి నడిపిస్తున్నారు చర్చి పాస్టర్ డేవిడ్ రాజ్ అలియాస్ చిలుముల సత్యనారాయణ. ఆ చర్చి ప్రహరి గోడ ఇండ్ల శ్రీశైలం అనే వ్యక్తి ఇంటి గోడకు ఆనుకొని చర్చి ప్రహరి గోడ పెట్టడం చేత వీరిద్దరి మధ్య గొడవ జరిగింది. ఆ చర్చి ఫాదర్ డేవిడ్ రాజు చాలా ఇబ్బంది పెడుతూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి బెదిరించినట్లు శ్రీశైలం కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ఈ విషయంపై కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ చాలాసార్లు ఫోన్ చేసి బెదిరించడం జరిగిందని బాధితుడి కుటుంబీకులు ఆరోపిస్తున్నారు. గురువారం ఇద్దరు కానిస్టేబుళ్లను శ్రీశైలం ఇంటికి పంపిన ఎస్సై శ్రీనివాస్ వారితో బెదిరించసాగాడని బాధితులు ఆరోపిస్తున్నారు. దానితో బాధితుడు మనస్థాపం చెంది, పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకున్నాడు. బాధితుని కుటుంబ సభ్యులు అతన్ని గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నట్లు సమాచారం.



భూ తగాదాలు విషయంలో సమస్యలు తలెత్తితే పరిష్కారం చూపడానికి కోర్టులు ఉన్నాయి. భూ వివాదంలో పోలీసులు ఎందుకు తలదుర్చారన్న అనుమానాలు ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. దీని వెనుకాల ఉన్నతాధికారుల హస్తం ఉందా.!? అనే గుసగుస వినిపించడం గమనార్హం. ఈ విషయంలో పోలీసులు వ్యవహరించిన తీరు పట్ల జిల్లా పోలీసు కమిషనర్ ఎలాంటి చర్యలు తీసుకుంటారో అని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

### గత పది సంవత్సరాలలో

# వ్యవస్థ మొత్తం ధ్వంసం చేశారు

### - మీకందరికీ న్యాయం చేసే బాధ్యత నాదే - ప్రభుత్వ పథకాలాన్ని ప్రజలందరికీ చేరేలాగా చర్యలు తీసుకోవాలి - గ్రామ కార్యదర్శి, ఎంపిడిఓ లపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే - వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చ్ 20తెలంగాణ పత్రిక: గత పది సంవత్సరాలలో గ్రామాలను ధ్వంసం చేశారని ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో భూములు, ఇండ్లు కోల్పోయిన కొంకలపల్లి, బండరాయిపాకుల నిర్వాసితులకు తాను అండగా ఉండి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. రేవల్లి మండలంలోని బండరాయిపాకుల గ్రామంలో ఐమాక్స్ లైట్ల ప్రారంభోత్సవం మరియు హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం రేవల్లి మండలంలోని కొంకలపల్లి గ్రామంలో ఇండ్ల స్థలాల పట్టా పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. కొంకలపల్లి ఆర్ అండ్ ఆర్ ఇల్లు నిర్మించుకున్న 331 లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేస్తున్నామని ఇంకా 23 పెండింగ్లో ఉన్నాయన్నారు. గతంలో ఆర్ అండ్ ఆర్ కమిటీలో బయట వ్యక్తులు ఉండేవారని వారిని మార్చి మీ ఇంటి సభ్యులనే కమిటీ మెంబర్లుగా ఉంచామని తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో చేయలేని పనులు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు కోటి లక్షల రూపాయలు స్థలమెచ్చిన ప్రజలకు వేశామని తెలిపారు. నూతన గ్రామాలలో రోడ్స్ విద్యుత్ పనులు అన్ని ఒక్కొక్కటిగా చేస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన అనాతి కాలంలోనే రేవల్లి మండలానికి రోడ్ల నిర్మాణం కోసం 14 కోట్ల నిధులు మంజూరు చేశామని వీటితోపాటు రేవెల్లి ఏదుల రోడ్డు మరియు తీగలపల్లి నాగపూర్ రోడ్డు రేవెల్లి ఏదుల రోడ్డు మరియు తీగలపల్లి నాగపూర్ రోడ్డు 31 కోట్లు టెండర్లు కూడా వేసామని తెలిపారు. వచ్చే నెలలో రేవెల్లి మండలానికి తహసిల్దార్ కార్యాలయం నిర్మాణం మొదలు పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిచే ప్రారంభిస్తామని తెలిపారు. గత పదేళ్లలో గ్రామీణ వ్యవస్థను వ్యవస్థను పాలకులు ధ్వంసం చేశారని ఒక్కొక్కటిగా ఇప్పుడు సరి చేస్తున్నామని మీకు న్యాయం చేసే అమ్మ ఆదర్శ పాఠశాలలను మహిళలకు 100 ఆర్టీసీ బస్సులు సోలార్ ప్లాంట్స్ వంటి వాటితో ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే రేపు మీ గ్రామానికే ఎంపీడీవో వస్తారని మీ సమస్యలను పరిష్కరిస్తారని ఏవైనా సమస్యలుంటే 15, 20 రోజుల్లో పరిష్కరిస్తారని కొంకలపల్లి గ్రామస్తులకు తెలిపారు. ఎవరి మాటలు నమ్మవద్దని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మీ అందరి ఆశీర్వాదం మాకు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో లక్ష్మీదేవి, ఎంపీడీవో విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి ఝాన్సీ



వెల్దుర్తి, మార్చి 20, (తెలంగాణ పత్రిక):వెల్దుర్తి మండలం ధర్మారం గ్రామంలో గురువారం మండల వ్యవసాయ అధికారి ఝాన్సీ క్షేత్రస్థాయిలో పర్యటించారు. గ్రామంలోని వరి పంటలను ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో యాసంగి సీజన్ లో వరి పంటలు కాపాడుకునేందుకు రైతులు కృషి చేయాలని, నీరు లేకపోవడం వల్ల చీడపీడలు, తెగుళ్ల ఆశించే ఆస్కారం ఉందని తెలిపారు. పలు యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు. నీటి ఎద్దడి ఉన్న పొలాలలో ప్రత్యామ్నాయ తడులు ఎంచుకొని వరి పంటను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వందన తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్ లు పంపిణి చేసిన బీజేపీ నాయకులు



కుకునూరుపల్లి, మార్చి 20,(తెలంగాణ పత్రిక):మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని కుకునూరుపల్లి మండలం చిన్న కిష్టాపూర్ ఉన్నత పాఠశాలలో గురువారం బీజేపీ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి ఆదేశాల మేరకు బీజేపీ నాయకులు పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్ లు, పెన్నులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్న శ్రీనివాస్, ఉపాధ్యాయ బృందం, బీజేపీ నాయకులు రమేష్, ఆనంద్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో వర్క్ షాప్




గజ్వేల్ టౌన్, మార్చి 20,(తెలంగాణ పత్రిక):ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల గజ్వేల్ లో "ఇంపాక్ట్ లైఫ్ స్కిల్స్ టు యంగ్ ఉమెన్" అనే అంశంపై రెండు రోజుల వర్క్ షాప్ నిర్వహించారు. మార్చ్ 18, 19 న కళాశాల ఐక్యూఏసీ, తరుణ బాంధవ్య అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపల్ ప్రొఫెసర్ అబ్రహం అధ్యక్షత వహించారు. ఇందులో భాగంగా 210 మంది విద్యార్థినులు ఎన్రోల్ చేసుకున్నారు. ప్రస్తుత సమాజంలో యువత ఎలా ఉండాలి, మానవ విలువలు ఏ విధంగా ఉండాలో, ఏ విధంగా సమయస్ఫూర్తితో మెలగాలో "తరుణి బాంధవ్య అకాడమీ" వారు రఘువీర్ రిటైర్డ్ ఐఎఫ్ఎస్సి, డాక్టర్ మమత రఘువీర్, తరుణి ఫౌండర్ అకాడమిక్, ఫ్రాక్ష ట్రైనర్ రిసోర్స్ పర్సన్ డాక్టర్ మధుబాల ఈ ముగ్గురు రెండు రోజుల వర్క్ షాప్ లో విద్యార్థులను ఉద్దేశించి అవగాహన కల్పించారు. రఘువీర్ విద్యార్థినుల్లో ఎలా ఒత్తిడిని తగ్గించుకోవాలో ఏవిధంగా సమాజంలో ముందుకు వెళ్లాలో వివరించారు. డాక్టర్ మమత రఘువీర్ మానవతా విలువలు సమాన బాంధవ్యాలు తీరుతెన్నుల గురించి వివరించారు. ఈ సమావేశానికి ఐక్యుఏసి కోఆర్డినేటర్ ఎంఎం లక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ శ్రీలత అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ జయరాజు, డాక్టర్ బాలచంద్రం డబ్ల్యూఈసి కో-ఆర్డినేటర్ డాక్టర్ సుజాత, కళాశాల విద్యార్థినిలు, అధ్యాపక బృందం పాల్గొని విజయవంతం చేశారు.

## వెల్దుర్తి, కుక్కునూరులో పదవ తరగతి వార్షిక పరీక్షల ఏర్పాట్లు పూర్తి:పరీక్షల అధికారి సాంబయ్య వెల్లడి

వెల్దుర్తి, మార్చి 20, (తెలంగాణ పత్రిక):మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో శుక్రవారం నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మండలంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. కుక్కునూరు ప్రభుత్వ పాఠశాలలో 159 మంది, వెల్దుర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 250 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు పరీక్షల అధికారి సాంబయ్య తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సకాలంలో విద్యార్థులు పరీక్షకు హాజరయ్యే విధంగా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని సూచించారు.



## అక్రమ కేసులతో హరీష్ రావుని
# ఆపగలం అనుకోవటం మీ మూర్ఖత్వమే

### జహీరాబాద్ పట్టణ పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (మార్చ్ 20) హరీష్ రావు గారిపై రేవంత్ సర్కార్ అక్రమంగా వేసిన ఫోన్ టాపింగ్ కేసును సరియైన ఆధారాలు లేవని హైకోర్టు కొట్టి వేయడంతో జహీరాబాద్ క్యాంపు కార్యాలయంలో శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు ఆదేశాల అనుసారం బాణసంచా కాల్చి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్న పట్టణ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఈ సందర్భంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు నామ రవి కిరణ్ మాట్లాడుతూ హైకోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని అన్నారు ప్రతిపక్షాలపై కక్ష సాధించడానికి కేసులతో వేధించాలనుకునే కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇది ఒక గుణపాఠం అని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం పుట్టిన ప్రజల తరపున హరీష్ రావు గారి పోరాటం ఆగదని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ హజ్ కమిటీ సభ్యులు మహమ్మద్ యూసుఫ్ పట్టణ మాజీ అధ్యక్షులు



మహమ్మద్ యాకుబ్ మోహియుద్దీన్ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండిమోహన్ సీనియర్ మాజీ కౌన్సిలర్ అబ్దుల్లా సీనియర్ నాయకులు ప్రభు యాదవ్ తులసిదాస్ గుప్తా కలీం అలీమ్ పట్టణ మహిళా అధ్యక్షురాలు మంజుల నాయకులు పరమేశ్వర్ పాటిల్ వెంకటేశం ఆశమ్ పద్మజ నరేష్ రెడ్డి మహమ్మద్ అలీ నరసింహ రెడ్డి వహీద్ నరేష్ రెడ్డి జాకీర్ సందీప్ రాజ్, అక్షయ దేశ్పాండే అలీ నిఖిల్ ముదిరాజ్ విద్యార్థి విభాగం నాయకుడు ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు

## వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ నోడల్ జిల్లాస్థాయి పోటీలు
# సిద్దిపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ప్రారంభం



ఉమ్మడి మెదక్ జిల్లా బ్యూరో, మార్చి 20, (తెలంగాణ పత్రిక):కేంద్ర ప్రభుత్వ యువజన సర్వీసుల, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో వికసిత యూత్ పార్లమెంట్ ఫెస్టివల్ రెండు రోజుల ఉత్సవాలు గురువారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల సిద్దిపేటలో ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమాలను నెహ్రూ యువ కేంద్రం, కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపల్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ జి సునీత సభకు అధ్యక్షత వహించగా మల్లన్న సాగర్ డిప్యూటీ ఇంజనీర్ సిహెచ్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎన్వైకె సిద్దిపేట జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి పాల్గొన్నారు. వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ కార్యక్రమంలో భాగంగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలో సిద్దిపేట జిల్లాను నోడల్ జిల్లాగా ఎంపిక చేశారు. ఈ జిల్లా పరిధిలోకి, సిద్దిపేట, మేడ్చల్ మల్కాజిగిరి, జనగామ జిల్లాలు వస్తాయి. భారతీయ యూత్ పార్లమెంట్ లో భాగంగా యువత యొక్క అభిప్రాయాన్ని దేశ నిర్మాణంలో ఉపయోగించు కోవాలనే ఉద్దేశంతో వీడియో సందేశాన్ని విద్యార్థుల నుంచి ఆహ్వానించడం జరిగింది. ఇలా సిద్దిపేట నోడల్ జిల్లా పరిధిలో దాదాపు 800ల యువతి, యువకులు వీడియో అప్లోడింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. 150 మందిని స్క్రీనింగ్ చేసి జిల్లా స్థాయికి ఎంపిక చేయడం జరిగింది. ఎంపిక చేసిన వారిని గురువారం జరిగిన వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్ జిల్లా కార్యక్రమానికి ఆహ్వానించడం జరిగింది. జిల్లా స్థాయిలో జరిగిన ఈ కార్యక్రమానికి ""వన్ నేషన్ వన్ ఎలక్షన్"" అనే అంశంపైన విద్యార్థులు మాట్లాడుతారు. వీరి నుండి పది మందిని ఎంపిక చేసి రాష్ట్ర స్థాయికి పంపిస్తారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి సునీత పేర్కొన్నారు. విద్యార్థుల్ని స్క్రీనింగ్ చేయడానికి వివిధ రంగాలలో నిష్ణాతులైన న్యాయ నిర్ణేతలను ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కోర్డినేటర్ డాక్టర్ ఎం శ్రద్దానందం, పరీక్షల మీయంత్రణ అధికారి డాక్టర్ జి సుదర్శనం, ఐక్యూఏసి కొఆర్డినేటర్ మధుసూదన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు, సామజిక శాస్త్రాల అధ్యాపకులు పాల్గొన్నారు.

## ధర్మం గెలిచింది... నీతి నిజాయితీ
# ముందు కేసు నిలవలేదు..!

**- అక్రమ కేసు పెట్టి.. నేర చరిత్ర కల్గిన వ్యక్తికి ప్రభుత్వం నిధులు ఖర్చు చేసి ప్రజా ధనం వృధా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం.- కాంగ్రెస్ ప్రభుత్వం ఒక నేర నీచ చరిత్ర కలిగిన వ్యక్తితో హరీష్ రావుపై పెట్టిన కేసు హైకోర్టులో న్యాయం గెలిచింది.- హైకోర్టు తీర్పును బట్టి హర్షిస్తున్నాం.- బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి.**


సిద్దిపేట జిల్లా ప్రతినిధి, మార్చి 20 (తెలంగాణ పత్రిక): పంజాగుట్ట పోలీస్ స్టేషన్లో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుపై నమోదు అయిన ఫోన్ టాపింగ్ కేసును కోర్టు కొట్టి వేయమని తీర్పు ఇవ్వడం హర్షించదగ్గ విషయమని... ధర్మం గెలిచింది... నీతి నిజాయితీ ముందు కేసు నిలవలేదని బీఆర్ఎస్ నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి అన్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు సంపత్ రెడ్డితో కలిసి ఆయన మాట్లాడారు. సిద్దిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకుడు ఒక నేర చరిత్ర కలిగిన వ్యక్తి చక్రధర గౌడ్ మాజీ మంత్రి హరీష్ రావు పై మోపిన తప్పుడు కేసును కోర్టు కొట్టి వేయడంతో హరీష్ రావు మచ్చలేని మనిషి అని మరోసారి నిరూపితమైందన్నారు. చక్రధర్ గౌడ్ను అడ్డం పెట్టుకొని సీఎంఓ ఆఫీస్ ద్వారా కేసు నమోదు చేయించ గలిగారు కానీ హరీష్ రావు నీతి, నిజాయితీ ముందు ఆ కేసు నిలువ లేకపోయిందన్నారు. ఇకనుండి అయినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాజీ మంత్రి హరీష్ రావుపై అసత్య ఆరోపణలు చేయడం, అక్రమ కేసులు నమోదు చేయించడం మానుకోవాలన్నారు. ఈ కేసులో



ప్రభుత్వం జీవో తీసి న్యాయవాదులను ఏర్పాటు చేసి ప్రజా ధనం, సమయం వృధా చేశారన్నారు. తమ పార్టీ నాయకులపై కక్ష సాధింపు చర్యలు మానుకొని ప్రజా పాలనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి సారించాలని హితువు పలికారు. ఈ మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు అత్తర్ పటేల్, ఇర్షాద్ హుస్సేన్, మొహిజ్,సయ్యద్, అతిక్, రమేష్, చాంద్ పాషా, శ్రీనివాస్ రెడ్డి పలువురు పాల్గొన్నారు.

## రాష్ట్ర బడ్జెట్లో బీసీలకు
# 42 శాతం కేటాయించడంసంతోషకరం...

### రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిదురుప్ప ప్రభు గౌడ్...



సదాశివపేట, మార్చి 20, (తెలంగాణ పత్రిక) రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో బీసీలకు 42 శాతం కేటాయించడం సంతోషకరమని రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిదురుప ప్రభు గౌడ్ అన్నారు. గురువారం నాడు. సదాశివపేట పట్టణ మరియు మండల బీసీ సంక్షేమ సంఘం మరియు బీసీ యువజన సంఘం మరియు బీసీ విద్యార్థి సంఘం నాయకుల తో సదాశివపేట పట్టణంలోని ఐబిలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు మండల నాయకులు పట్టణ నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ చిద్రుప ప్రభు గౌడ్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్ను బిల్లు ప్రవేశపెట్టడం వల్ల బీసీలకు అన్ని రంగాలలో అవకాశం కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి. సంబంధిత మంత్రులకు పేరుపేరునాకృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్లు రాజకీయంగా ఆర్థికంగా ఉద్యోగపరంగా కులాల వారీగా రిజర్వేషన్ కల్పించాలని కోరడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బిల్లు పాస్ చేసిన రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం కూడా 42 శాతం కంటే అధికంగా చట్టసభలో రిజర్వేషన్లను కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో బీసీ సంఘం జిల్లా సలహాదారులు కిష్టయ్య, రాష్ట్ర నాయకులు గోకుల్ కృష్ణ,జిల్లా అధ్యక్షులు మల్లికార్జున,పార్టీ మరియు జిల్లా బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశం యాదవ్, మరియు జిల్లా బీసీ యువజన సంఘం అధ్యక్షులు జావిద్, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు రాజేశ్వర్, సదాశివపేట పట్టణ సంఘం అధ్యక్షులు అంతయ్య, మండల బీసీ సంఘం అధ్యక్షులు రాములు యాదవ్, జిల్లా నాయి బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గోపాల్, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## మహాధర్నా విజయవంతం చేయండి



వెల్దుర్తి, మార్చి 20, (తెలంగాణ పత్రిక):కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు అసంఘటిత రంగ కార్మికులకు సామాజిక భద్రత చట్టం తీసుకురావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అజ్జవరి మల్లేశం డిమాండ్ చేశారు. మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో గురువారం ఆయన శుక్రవారం జరగనున్న మహాధర్నా జయప్రదం చేయాలని కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హమాలీ, ట్రాన్స్పోర్ట్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, బీడీ కార్మికులకు జీవన భృతి కనీస వేతనం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక చట్టాల అమలు కోసం రేపు నిర్వహించనున్న ధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్మిక కర్షక సోదరులు హాజరుకావాలని పిలుపునిచ్చారు.

## ఆర్అండ్ఆర్ కాలనీలో సమస్యలన్ని త్వరగా పూర్తి చేయాలి: బీజేపీ



గజ్వేల్ టౌన్, మార్చి 20,(తెలంగాణ పత్రిక):ఆర్ అండ్ ఆర్ కాలనీలో నెలకొన్న సమస్యలన్నీ త్వరగా పూర్తి చేయాలని బీజేపీ నాయకులు చెప్యాల వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. 18 సంవత్సరాల యువకులకు ప్యాకేజీలు, 65 సంవత్సరాల వృద్ధులకు ప్యాకేజీలు ఇవ్వక ఇప్పటికి నాలుగు సంవత్సరాలు పూర్తవుతుందన్నారు. వారికి వెంటనే ఇవ్వాలని భారతీయ జనతా పార్టీ నుండి డిమాండ్ చేస్తున్నామన్నారు..ప్రతి ఒక్క ఏరియాలో స్మశాన వాటికలు ఏర్పరచాలని,యువతకు ఉపాధి అవకాశాలు, ప్రజల సౌలభ్యం కొరకు పాలన పరమైన సమస్యలు కూడా పూర్తి చేయాలని, పరిశ్రమలు నెలకొల్పి ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించాలి అని బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు చెప్యాల వెంకట్ రెడ్డి అన్నారు.

## వెల్దుర్తి మండలకేంద్రంలో తనిఖీలు నిర్వహించిన ఎక్సైజ్ సిఐ



వెల్దుర్తి, మార్చి 20, (తెలంగాణ పత్రిక): మెదక్ జిల్లా వెల్దుర్తి మండల కేంద్రంలో రామాయంపేట ఎక్సైజ్ సిఐగా బాధ్యతలు స్వీకరించిన నరేందర్ రెడ్డి గురువారం వెల్దుర్తి మండల కేంద్రంలో పర్యటించారు. మండల కేంద్రంలోని మద్యం షాపులు, కల్లు షాప్ లను సందర్శించి తనిఖీలు నిర్వహించారు. స్థానిక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం నాయకులు నూతన సీఐ నరేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సిఐ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కల్తీ కల్లు విక్రయాలు జరుపవద్దని, ప్రజలకు స్వచ్ఛమైన కల్లు సరఫరా చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై విజయ్ సిద్ధార్థ, ముత్తగౌడ్, శేఖర్ గౌడ్, సంజీవగౌడ్, కృష్ణగౌడ్, నరసింహగౌడ్, రమేష్ గౌడ్, వెంకటేష్ గౌడ్, మహేష్ గౌడ్, ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ , బీసీ బిల్లులు అసెంబ్లీ చరిత్రలో ప్రతిష్టాత్మకం

### ఏసీఎం, చిత్ర పటానికి పాలాభిషేకం తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్

రాయికోడ్ మార్చి20(తెలంగాణ పత్రిక)ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత , బీసీ లకు రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టడం తెలంగాణ అసెంబ్లీ లో ప్రతిష్టాత్మకమైన దని తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్ అన్నారు గురువారం సీఎం రేవంత్ రెడ్డి రాష్ట్ర మంత్రి దామోదర్ రాజనర్సింహ మందకృష్ణ మాదిగ చిత్ర పటాలకు కాంగ్రెస్ నాయకులు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పిస్తూ బిల్లును ప్రవేశపెట్టి , ఆమోదించడం హర్షనీయమని ఆనందం వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ బిల్లుకి ప్రాతినిధ్యం వహించిన మంత్రి దామోదర రాజనరసింహ కృషి ఫలితం దేశం లోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శనీయమని కొనియాడారు

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

నెలకొండపల్లి తెలంగాణ పత్రిక ప్రతినిధి:ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలంనేలకొండపల్లి టౌన్ లో కొంతమంది గుర్తు తెలియని వ్యక్తులు రామకృష్ణ ఇంటిని నిప్పంటించి ధ్వంసం చేసినారు ఇట్టి విషయాన్ని తెలుసుకున్న రాష్ట్ర సమాచార గృహ నిర్మాణ రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ ఇన్చార్జి తుంబూరి దయాకర్ రెడ్డి కొంతమేర ఆర్థిక సహాయం పంపిణీ చేశారుఅధికారులు వెంటనే తగు చర్యలు తీసుకొని దుండగులను పట్టుకోవాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్ వంగవీటి నాగేశ్వరావు మావిడి వెంకన్న బొడ్డు బొందయ్య అంజని జెర్రిపోతుల అనేకమంది కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రవేట్ సెక్టార్లా! వడ్డీల కుబేరుల్లా!

**- అధిక వడ్డీలతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్న ప్రైవేట్ సెక్టార్లు- రిజిస్ట్రేషన్ పేరుతో ప్రజలను నిండా ముంచుతున్న బ్రోకర్లు- డోర్ నెంబర్ లపై రిజిస్ట్రేషన్ జరిపిస్తున్న అధికారులు !- అధిక మొత్తంలో ధనం ఆశ చూపించి అధిక వడ్డీతో బాదుడు- కిస్తీలు భారమై కుటుంబం రోడ్డున పడుతున్న వైనం- ఇప్పటికే గృహాలను సీజ్ చేసిన ప్రైవేట్ బ్యాంకు సిబ్బంది**



అశ్వరావుపేట మార్చ్ 20 ( తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని ప్రైవేట్ బ్యాంకు సెక్టార్లు వడ్డీల కుబేరుల అధిక వడ్డీలతో ప్రజలను నిలువు దోపిడీ చేస్తున్నారు ఇంటి డోర్ నెంబర్ లపై రిజిస్ట్రేషన్ జరిపించి అధిక మొత్తంలో సొమ్మును ఇప్పిస్తామని కొందరు బ్రోకర్లు ప్రజలను నెట్టింట్లో ముంచుతున్నారు అధిక మొత్తంలో ధనం ఆశ చూపించి అధిక వడ్డీలతో బాదుడు కార్యక్రమం కొనసాగిస్తూ కిస్తీలో భారమై కుటుంబాలు సైతం రోడ్డున పడే పరిస్థితి కనిపిస్తున్నాయి ఇప్పటికే మండలంలోని అనేక గృహాలను ప్రభుత్వ సెక్టార్లు స్వాధీనం చేసుకున్న సందర్భాలు కనిపిస్తున్న ఇటువంటి ఆగడాలను అరికట్టే యంత్రాంగం లేకపోవడంతో అమాయక ప్రజలు కొందరు ప్రవేట్ సెక్టార్ల ఏజెంట్లు అధిక మొత్తంలో సొమ్ము సొమ్ము చేసుకుంటున్నారు దీనికి ప్రభుత్వ రిజిస్ట్రేషన్ కార్యాలయం నందు కొందరు అధికారులు సైతం సహకరించడంతో వీరు ఆగడాలకు హద్దు అనుకుంటే పోతుంది ప్రైవేటు సెక్టార్లలో లోను ఇప్పిస్తామని నమ్మ పలికి ఎస్సైన్మెంటు గ్రామకంఠం కాకుండా ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న అమాయక ప్రజల ఇంటి లోన్లు కేవలం గ్రామ పంచాయితీ సిబ్బంది జారీ చేస్తున్న ఇంటి పన్నుపై ప్రవేట్ సెక్టార్లు బ్యాంకులు లోన్లు ఇవ్వటం తదుపరి కిస్తులు కట్టలేక కుటుంబాలు సైతం కుదేళ్ల అవ్వటం తదుపరి ఇళ్లను స్వాధీనం చేసుకోవడం వంటి కార్యక్రమాలు అశ్వరావుపేట పట్టణంలో సంచలనం సృష్టిస్తున్నాయి

**లోన్ వ్యవహారంలో ఏజెంట్లదే కీలక పాత్ర**

ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేద కుటుంబాలను ఆసరాగా చేసుకుని కొందరు ఏజెంట్లు తమ ఇంటి అవసరాల నిమిత్తం ప్రైవేట్ సెక్టార్ అయిన బ్యాంకుల ద్వారా తమకు లోన్లు మంజూరు చేపిస్తామని నమ్మబలకటం తదుపరి వారితో కమిషన్ సుమారు 50 వేల నుండి 60 వేల రూపాయల వరకు తీసుకోవటం ఆనవాయితీగా మారింది అంతేకాకుండా కొందరు ఏజెంట్లు తమ సొంత ఖర్చులతో సుమారు లక్ష రూపాయల మేరకు లోన్ మంజూరు కొరకు వినియోగించిన పెమట లోన్ మంజూరైన తదుపరి భారీ వడ్డీలతో వసూలు చేయటం అశ్వరావుపేట పట్టణంలో సంచలనం సృష్టిస్తుంది అంతేకాకుండా ఇటువంటి వాటికి పంచాయతీ లోని ఇంటి పన్ను రసీదు మరియు ఆధార్ కార్డు తో పాటు ప్రైవేట్ ఇంజనీర్లతో ఇంటి నమూనాలను సృష్టించి వాటి ద్వారా ప్రైవేట్ బ్యాంకుల్లో లోన్లు మంజూరు చేయడం కోసం కీలక పాత్ర వహిస్తుంటారు.

**రిజిస్ట్రేషన్ జరిపే సందర్భంలో ప్రభుత్వ అధికారులు ప్రోత్సాహాలు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గంలోని దమ్ము పేట, ములకలపల్లి, అన్నపురెడ్డిపల్లి, చంద్రుగొండ. ప్రాంతాలలో దమ్ముపేట, అశ్వరావుపేట, మండలాల్లో కొంత ప్రాంతం షెడ్యూలు కాని ప్రాంతం అయినప్పటికీ పూర్తిస్థాయిలో ఏజెన్సీ కలిగి ఉన్న ప్రాంతాలే ఉన్నాయి ఇటువంటి ప్రాంతాల్లో కూడా కొందరు ప్రైవేటు సెక్టార్లు( బ్యాంకులు) ఏజెంట్లు ఏజెన్సీ ప్రాంతంలో ఉంటున్న అమాయక గిరిజనులను ఆసరాగా చేసుకొని వారి ఇంటి అవసరాల నిమిత్తం కొత్తగూడెం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొందరు అధికారుల తో కుమ్మక్కై భారీ స్థాయిలో ముడుపులను చెల్లించి రిజిస్ట్రేషన్ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు ఇటువంటి కార్యక్రమాలు చట్టబద్ధం కానప్పటికీ అధికారులే ప్రోత్సహించటం కొసమెరుపు అంతేకాకుండా ఒక్కొక్క రిజిస్ట్రేషన్ కార్యక్రమానికి ఖర్చులు నిమిత్తం 15 వేల రూపాయల నుండి 30 వేల రూపాయల వరకు కార్యాలయంలో కొందరు అధికారులు అధికారికంగా తీసుకోవటం ఆనవాయితీగా మారిందని ప్రైవేట్ సెక్టార్లు( బ్యాంకులో) ఇచ్చే ధనంలో సగం వరకు రిజిస్టర్ కార్యాలయంలో అధికారులు ప్రైవేట్ బ్యాంకుల బ్రోకర్లు సగం ధనాన్ని మింగేస్తున్నారని బాధితులు సైతం వాపోతున్న సందర్భాలు మండలంలో సంచలన సృష్టిస్తున్నాయి.

**ప్రవేట్ సెక్టార్లతో కుదేలు అవుతున్న అమాయక ప్రజలు**

ప్రవేట్ సెక్టార్ (బ్యాంకులు) లోను ఆశ కల్పించడంతో అమాయక ప్రజలు అటువంటి వాటిపై మగ్గు చెబుతున్నారు ముందుగా ఇంటి పంచాయితీ నమోదు కార్యక్రమానికి ప్రయత్నించే సందర్భంలో గ్రామపంచాయతీ నిబంధనల ప్రకారం ఇంటి పన్ను పంపు బిల్లు నీటి పన్ను ఇతర ఇతర పనులతో వేల రూపాయలను వసూళ్లు చేస్తున్నట్లు విసిసినియ సమాచారం ఇది ఒక ఘటం అయితే రెండో ఘటంలో ప్రైవేట్ ఇంజనీరు తో ఇంటి నమూనా ను ఏర్పాటు చేయించడంతో ఒక్కొక్క నమూనాకు సుమారు పదివేల రూపాయల నుండి 30 వేల రూపాయల వరకు చెల్లించుకోవలసి ఉంటుంది మూడో ఘటంలో రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఇటువంటి కార్యక్రమంలో రిజిస్ట్రేషన్ కార్యాలయం లో అధికారులకు చెల్లించే ముడుపులే కాకుండా ప్రభుత్వానికి చెల్లించే పనులతో సహా సుమారు 60 వేల రూపాయల వరకు ఖర్చు చెల్లించవలసి ఉండటంతో అమాయక ప్రజలు అప్పులు బారిన పడటం సర్వసాధారణమైంది దీనికి ప్రధాన కారణం ప్రైవేటు సెక్టార్( బ్యాంకులు) లోను మంజూరు కొరకు ప్రయత్నం చేసే సందర్భంలో అవుతుంది అన్న చిన్న ఆశ వారిన అప్పుల ఊబిలో నడుస్తుందని విశ్లేషకులు సైతం ఖండిస్తున్నారు.


**ప్రైవేట్ సెక్టార్ల బ్యాంకుల కిస్తీలు కట్టకపోతే ఇల్లు స్వాధీనమే!**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని ప్రైవేట్ సెక్టార్ (బ్యాంకులు) లోన్లు కున్న అమాయక ప్రజలు ఒకటి రెండు కిస్తీలు సాఫీగా కట్టినప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో కిస్తీలు కట్టలేక కుంటుపడు తున్నారు దీంతో లోన్ ఇచ్చిన ప్రైవేటు బ్యాంకు యాజమాన్యం ఇళ్లను స్వాధీనం చేసుకునే కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు ఇప్పటికే అశ్వరావుపేట పట్టణంలోని గుర్రాల చెరువు గ్రామంలో పోయింటిని అశ్వరావుపేట పట్టణంలోని ఓ ఇంటిని అశ్వరావుపేట పట్టణ సమీపం లో ఉన్న నందమూరి కాలనీ నందు రెండు ఇళ్ళను స్వాధీనం చేసుకున్నట్లు విశ్వసనీయ సమాచారం దీంతో కుటుంబీకులు రోడ్డున పడిన ఘటనలు కనిపిస్తున్నాయి ఇప్పటికైనా ఉన్నత స్థాయి యంత్రాంగం స్పందించి ఇటువంటి ప్రైవేట్ సెక్టార్లు బ్యాంకుల దోపిడీలపై నిగా పెట్టి అమాయక ప్రజలను పీకు తింటున్న వారిపై నిఘా పెట్టాలని అంతేకాకుండా ప్రభుత్వ సెక్టార్లైన నాగార్జున బ్యాంకు యూనియన్ బ్యాంకు స్టేట్ బ్యాంకు వంటి బ్యాంకులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడు తున్న లోన్లపై స్పందించి ప్రజలకు అందుబాటులో తీసుకువస్తే ప్రైవేటు సెక్టార్లు ఆగతాయలకు అలవాటు పడకుండా ఉంటారని ప్రభుత్వ సెక్టార్లవైపోయి ప్రజలు పరుగులు పెడతారని నియోజకవర్గ ప్రజలు తెలుపుతున్నారు.

---

## పదవ తరగతి పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి ఒక మైలురాయి

### పదవ తరగతి విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్



భద్రాద్రి కొత్తగూడెం మార్చ్ 20 తెలంగాణ పత్రిక:కొత్తగూడెం : నేటి నుండి ప్రారంభమయ్యే 10వ తరగతి పరీక్షలు రాయబోతున్న ప్రతి విద్యార్థికి నా హృదయపూర్వక శుభాకాంక్షలు అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంతో ప్రాధాన్యతను గల పదవ తరగతి పరీక్షలు నేడు మార్చ్ 21 నుండి ప్రారంభమై ఏప్రిల్ 4,2025 వరకు ఉదయం 9 గంటల 30 నిమిషాల నుండి మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల వరకు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని కలెక్టర్ తెలిపారు. పది పరీక్షలు ప్రతి విద్యార్థి జీవితానికి మైలురాయి అని, ఈ మైలురాయిని అధిగమించడానికి మీరు ఎంత దృఢంగా నిలబడతారో తదుపరి మీ ఉజ్వల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఈ పరీక్షల సమయంలో ధైర్యంతో, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయడం ద్వారా విజయం సాధించగలరని ఆయన తెలిపారు. పరీక్షల్లో విజయానికి ప్రణాళిక బద్ధంగా చదివి, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. పరీక్షలు అంటే భయపడకుండా అన్ని ప్రశ్నలకు మంచిగా స్పష్టంగా సమాధానాలు రాయాలని సూచించారు. మానసిక ఒత్తిడిని అధిగమించి, ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన తెలిపారు.జిల్లాలో 73 పరీక్ష కేం ద్రాలు ఏర్పాటు చేయగా 12,282 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. పరీక్షల నిర్వహణకు 73 మం ది చీఫ్ సూపరింటెండెంట్లు, ఐదుగురు ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఏడుగురు రూట్ అధికారులు. 73 మంది డిపార్టుమెంటల్ అధికారులు, 26 మంది సెంటర్ కస్టోడియన్లు, 73 మంది సిట్టింగ్ స్క్వాడ్లను ఏర్పాటు చేశారు. ప్రశ్నపత్రాల రవాణా, పరీక్ష అనంతరం సమాధానపత్రాల బండిళ్లను పోస్టా ఫీసులకు చేరవేసేందుకు పోలీసు బందోబస్తు, పరీక్ష కేంద్రాల వద్ద సిసి కెమెరాలు, పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, మాల్ ప్రాక్టీస్ ను నిరోధించేందుకు సమీపంలోని జిరాక్స్ కేంద్రాలు మూసి వేసే విధంగా తగిన చర్యలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులందరూ పరీక్షా కేంద్రాల వద్దకు సకాలంలో చేరుకునేలా అవసరమైన మార్గాల్లో బస్ సర్వీస్ లు నడిపేలా ఆర్టీసీ అధికారులు ఆదేశాలు జారీ చేశామని తెలిపారు. ప్రశాంతమైన వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాయడానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. విద్యార్థులందరూ 10వ తరగతి పరీక్షలు ప్రశాంతంగా రాయాలని తద్వారా నూరు శాతం ఫలితాలు సాధించి రాష్ట్రంలో ఉత్తీర్ణత శాతంలో జిల్లాను అగ్రస్థానంలో నిలపాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

---

## ఇల్లందు క్రాస్ రోడ్డు లో ఠాను నాయక్ విగ్రహం పెట్టాలి..

**- జాటోత్ ఠాను నాయక్ జంక్షన్ గా నామకరణం చేయాలి- గిరిజన సంఘాల నాయకుడు రమేష్ రాథోడ్**



కొత్తగూడెం ఆర్ సి మార్చి 20 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ పట్టణ పరిధిలో మైనింగ్ కాలేజ్ ఎదురుగా జాటోత్ ఠాను నాయక్ వర్ధంతి జరిగింది, ఈ సందర్భంగా ఫొటో కు పూలమాల వేసి నివాళులు అర్పించారు జాటోతు ఠాను నాయక్ తెలంగాణ గిరిజన ఉద్యమ నాయకుడు నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా కమ్యూనిష్టు పార్టీకి నాయకత్వం వహించిన యుద్ధ వీరుడుఅనీ రమేష్ రాథోడ్ పేర్కొన్నారు.భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం విసునూరు దేశ్ ముఖ్ గుండాలను నిజాం రజాకార్లను ఎదురించిన ధైర్యశాలి. ధర్మాపూర్ తండా పోరు గడ్డను దాస్య శృంఖలాలు నుండి విముక్తి చేసి అమరుడైన బంజారా కొదమ సింహంఅనీ అందుకు గిరిజన జనాభా ఎక్కువ ఉన్నా ఈ ప్రాంతం లో (ఇల్లందు క్రాస్ )ఠాను నాయక్ జంక్షన్ మార్చాలని స్థానిక ఏమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ చర్యలు చేపట్టాలనీ కోరారు.ఈ కార్యక్రమం లో , ధర్మాసోత్ ఉపేందర్, అనిల్ ఇస్లావత్, రామకృష్ణ మాలోత్, చందు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు....... 20 వ.శతాబ్దం భారత దేశచరిత్రలో వీరత్వంలో త్యాగంలోతెలంగాణ రైతాంగ పోరాటానికి మరేదీ సాటి రాదు.ఈ ఉద్యమం. హైదరాబాద్ సంస్థానంలోని తెలంగాణ ప్రాంతంలో 1941 నుండి 1951 వరకు దాదాపు పది సంవత్సరాలు వరంగల్ జిల్లాలో జనగామ తాలూకా కేంద్రంగా తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం జరిగింది. జనగామ జమిందార్ విసునూరు రామచంద్రరెడ్డి కొడుకు బాబుదోర ఒక రోజు గుండాలతో తాండకు వచ్చి తాండ గుడిసెలను నిప్పు పెట్టి అగ్నికి ఆహుతి చేసినారు.ఠానునాయక్ అన్న సోమ్లా నాయక్ అతనితో సహా మొత్తం ఐదుగురిని గుండాల సహాయంతో మండుతున్న అగ్నిలో సజీవదహనం చేసి వెళ్ళిపోయారు కొన్ని రోజుల తర్వాత మళ్ళీ బాబుదొర తాండా ప్రజలను హింసించడం మొదలుపెట్టాడు.గుండాలతో రజాకార్లతో మధ్యాహ్నం సమయంలో తాండలో ఠానునాయక్ వదినమ్మ జాటోత్ ఫూలిబాయి అందరికి రహస్య సమాచారం ఇచ్చి తాండ వాసులను పిలపించి అందరినీ ఏకం చేసి ఆడవాళ్ళు కారం పొడితో మగవాళ్ళు వడెసరాళ్ల, వడెసతో దొరల గుండాల పై తిరుగుబాటు ప్రారంభించారు మాట్లాడుతూఅనీ కొనియాడారు....లి ఈ సందర్భం గా ధర్మాసోత్ ఉపేందర్ నాయక్ మాట్లాడుతూ జాటోత్ ఠానూ నాయక్ గిరిజన తెగకు చెందిన నిరక్షరాస్యుడు.చాలా తెలివి తేటలు గలవాడు.అతని తెలివి తేటలను గమనించి కమ్యూనిస్టు నాయకులు ఠాను నాయక్ కుటుంబానికి అండగా నిలిచారు. దొరలు,రజాకార్ల పెత్తనాన్ని,ధైర్యంగా ఎదిరించి పోరాడేవాడు అనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో అనిల్ ఇస్లావత్, రామకృష్ణ మాలోత్, చందు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు

---

## ఠాను నాయక్ కు ఘనంగా నివాళులు



కొత్తగూడెం టౌన్ మార్చి 20( తెలంగాణ పత్రిక ) సేవాలాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ అధ్యక్షతన జిల్లా కేంద్రంలో జాటోత్ ఠాను వర్ధంతి కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు వారు ఈ కార్యక్రమానికి ఉద్దేశించి మాట్లాడుతూ జటోత్ ఠాను నాయక్ 75వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించారు లంబాడ మహా పోరాట యోధుడు జాటోత్ ఠాను నాయక్ 1950 మార్చి 20 న ముంద్రాయి దొర గుండాలతో పోరాడుతూ వీరమరణం చెందాడని అన్నారు నిజాం ప్రభుత్వం హోం డిపార్ట్మెంట్ నివేదికలు పరిశీలిస్తే అనేక ఆశ్చర్యకరమైన విషయాలు ఆనాడు తెలిశాయని అన్నారు కమ్యూనిస్టు పార్టీ తెలంగాణకు రాకముందే ఠాను నాయక్ కుటుంబం దొరలను ఎదిరించి భూములపై తమ హక్కులను సాధించుకున్నారని అన్నారు తెలంగాణ సాయుధ పోరాటానికి బీజం వేసింది ఠాను నాయక్ కుటుంబమేనని అన్నారు భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం విసునూరు దేశ్ముఖ్ గుండాలను నిజాం రజాకారులను ఎదిరించిన ధైర్యశాలి ఠాను నాయక అని అన్నారు ఇలా అనేక పోరాటాలు చేస్తూ ఉంటే ఆయన ఆచూకీ కోసం అనేకమంది ద్రోహులను రజాకారులు నియమించుకున్నారు చివరకు ఒక ద్రోహి ఇచ్చిన సమాచారంతో మొంద్రాయికి సమీపంలో నున్న నీలి బండ తండాలో ఠాను నాయక్ అతని ఉద్యమ సహచరుడుని పోలీసులు పట్టుకొని మొంద్రాయి భూస్వాముల గడిలో ఒక బండి చక్రానికి కట్టేసి అతి కిరాతకంగా హింసించి చంపుతుంటే ప్రజలు కన్నీరు మున్నీరయ్య అన్నారు ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి లావుడియా వెంకటేష్ నాయక్ జిల్లా అధికార ప్రతినిధి బానోత్ నాగరాజు నాయక్ జిల్లా కార్యదర్శి బాదావత్ సురేష్ నాయక్ జిల్లా ఉపాధ్యక్షులు బట్టు హుస్సేన్ నాయక్ సంపత్ నాయక్ సీతారాం నాయక్ హుస్సేన్ నాయక్ కిషన్ నాయక్ రవి నాయక్ హర్సింగ్ నాయక్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

---

## పేదలు, కష్ట జీవులు, కార్మికుల పార్టీ సిపిఐ

**- పోడు భూముల పట్టాలకోసం మరో ఉద్యమం చేపడదాం.- వలస ఆదివాసులకు అండగా ఉంటాం.- పాల్వంచ ప్రాంత సమగ్రాభివృద్ధిపై ఎమ్మెల్యే కూనంనేని ప్రత్యేక శ్రద్ధ.- ఎమ్మెల్యే కూనంనేని సహకారంతో చిరతానిపాడుగుంపులో మౌలిక వసతుల కలపనకు కృషి చేస్తాం.- సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం.- చిరతానిపాడుగుంపు సీపీఐ శాఖ మహాసభ విజయవంతం**



కొత్తగూడెం ఆర్సి మార్చి 20 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పాల్వంచ(రూరల్): పేద ప్రజలు, కష్టజీవులు, కర్షకులు, కార్మికుల పార్టీ సిపిఐ అని, సుదీర్ఘ పోరాటాలు, త్యాగాలతో నిర్మితమైన ఎర్ర జెండా పార్టీకి ఎదురులేదని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం. అన్నారు.

గురువారం మండల పరిధిలోని ఉలవనూర్ బంజర పంచాయితీ చిరతానిపాడుగుంపు సీపీఐ శాఖ మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విశ్వనాథం మాట్లాడుతూ నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ ఒక ప్రాంతానికో, ఒక వర్గానికో పరిమితమైన పార్టీ కాదని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంకోసం, పార్టీ పటిష్ఠతకోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నామని తెలిపారు. అనాదిగా పోడు సాగు చేసుకుంటున్న పోడు సాగుదారులందరికీ పట్టాలు అందించి రైతు భరోసా అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు నియోజకవర్గని అన్ని విధాల అభివృద్ధి చేయటానికి, నియోజకవర్గ పరిధిలోని ఏజెన్సీ గ్రామాలను మరింత అభివృద్ధి చేయడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రతి పంచాయతీలో సిపిఐకు ప్రాతినిధ్యం వచ్చే విధంగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, మండల నాయకులు ఇట్టి వెంకట్రావు, నిమ్మల రాంబాబు, వేములపల్లి శ్రీను, కొంగర అప్పారావు, అమృత్తరావు, బాలాజీ, రేగు కృష్ణ, బాలు స్వర్ణలత రమణ బాలాజీ తదితరులు పాల్గొన్నారు. సభ అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని 11 మందితో ఎన్నుకోవడం జరిగింది. చిరతానిపాడుగుంపు శాఖ కార్యదర్శిగా మాడే చుక్కారావ్, సహాయ కార్యదర్శిగా సురేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



# సింగరేణిలో కారుణ్య నియామక పత్రాలు అందజేసిన జిఎం (పర్సనల్) ఐఆర్, పిఎం అండ్ వెల్ఫేర్ కవితా నాయుడు

కొత్తగూడెం టౌన్ మార్చి 20 ( తెలంగాణ పత్రిక):కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయ జిఎం (పర్సనల్), వెల్ఫేర్ ఛాంబర్ నందు కార్పొరేట్ ఏరియా లోని వివిధ డిపార్ట్మెంట్స్ నందు పని చేస్తూ మెడికల్ ఇన్వాలిడేట్ అయిన కార్మికుల పిల్లలకు కారుణ్య నియామకం కోసం జిఎం (పర్సనల్) ఐఆర్, పిఎం అండ్ వెల్ఫేర్ కవితా నాయుడు ఉద్యోగ నియామక ఉత్తర్వులను అందజేశారు. ఈ సందర్భముగా కవితా నాయుడు మాట్లాడుతూ సింగరేణి సంస్థ సి అండ్ ఎండి ఎన్.బలరామ్, ఐఆర్ఎస్ ఆదేశాల మేరకు కారుణ్య నియామకము లో భాగముగా గురువారం ముగ్గురికి(3) (గొల్ల అపర్ణ, చిలక శ్రీకాంత్, పి.మురళి కృష్ణ) నియామక పత్రాలు అందచేశామనితెలిపారు. సింగరేణి సంస్థలో ఉద్యోగం పొందటం చాలా అధృష్టం అని, నీతి నిజాయితీ, క్రమశిక్షణ, నిబద్ధత తో ఎల్లప్పుడు రక్షణ సూత్రాలు పాటిస్తూ, విధులకు గైర్హాజరు కాకుండా పై అధికారుల ఆదేశాలు అమలు చేస్తూ సంస్థ అభివృద్ధి కి పాటుపడాలని సూచించారు. విధ్యా అర్హతల ప్రకారం అంతర్గతముగా కూడా చాలా అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఉద్యోగ నియామక పత్రాలు అందుకున్న డిపెండెంట్లు మాట్లాడుతూ.నియామకములో భాగముగా ఉద్యోగం పొందినందుకు సింగరేణి సి అండ్ ఎండి ఎన్.బలరామ్, ఐఆర్ఎస్, డైరక్టర్ (పా) కే.వెంకటేశ్వర్లు కి మరియు ఉత్తర్వులు అందచేసిన జిఎం (పర్సనల్)



ఐఆర్, పిఎం అండ్ వెల్ఫేర్ కవితా నాయుడు కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రముంలో జిఎం (పర్సనల్) ఐఆర్, పిఎం అండ్ వెల్ఫేర్ శ్రీమతి కవితా నాయుడు తో పాటు ఏజిఎం (పర్సనల్) జి.రాజేంద్ర ప్రసాద్, గుర్తింపు సంఘం (ఏఐటియూసి) కొత్తగూడెం కార్పొరేట్ బ్రాంచ్ సెక్రటరీ ఎస్వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం (ఐఎన్టియూసి) వైస్ ప్రెసిడెంట్ పితాంబర రావు, డివై.పిఎం బి.సుశీల్ కుమార్, మేనేజ్మెంట్ ట్రైనీ(పర్సనల్) కే.ఉదయ్ కుమార్, వెల్ఫేర్ పిఏ కే.వరప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ శ్యామ్ కిరణ్, సింధు శ్రీ పాల్గొన్నారు.

# ఘనంగా గంగాధర్ రావు 14 వ వర్ధంతి

## జెండా ఆవిష్కరణ చేసిన మాచర్ల





పెనుబల్లి మార్చి 20 (తెలంగాణ పత్రిక) నాడు పెనుబల్లి మండల%శీ%లో కేవలం నలుగురు సభ్యులుతో ఉన్న సీపీఎం ఎర్రజెండాను మండలంలో నలుమూలలకు విస్తరింపజేసిన మార్క్సిస్టు పార్టీ ముద్దుబిడ్డ అమరజీవి చలమాల గంగాధర్ రావు అని సీపీఎం రాష్ట్ర కమిటి సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు.గురువారం మండల పరిధిలోని వి.ఎమ్. బంజర పట్టణంలో గల గంగాధర్ రావు స్థూపం వద్ద మండల నేత తాండ్ర రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగిన చలమాల 14 వ వర్ధంతి సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాచర్ల మాట్లాడుతూ నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి కడవరకు ఎర్రజెండాతో చెలిమి చేసిన గొప్ప వ్యక్తి గంగాధరరావు అని కొనియాడారు.ప్రజలను మతాల పేరుతో కేంద్ర బీజేపీ మోడీ సర్కారు విడదీస్తూ కొట్టుకున్నేలా చేస్తూ లౌకిక దేశంగా వున్న ఇండియాను హిందూత్వ దేశంగా మార్చే కుట్ర చేస్తుందన్నారు.ముందుగా స్థూపం వద్ద సీపీఎం జెండా ను ఆమె ఆవిష్కరించారు.అనంతరం చిత్ర పటానికి సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదినేని రమేష్,సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి లు పూలమాల వేసి నివాళులర్పించారు.మాదినేని మాట్లాడుతూ నేడు దేశంలో సంపద సృష్టిస్తున్న శ్రామికుల, కష్టజీవుల,కూలీల,కర్షకుల కష్టాన్ని కర్కశంగా జాతీయ, అంతర్జాతీయ కార్పొరేట్లకు కారుచౌకగా కట్టబెడుతున్న కేంద్ర మోడీ సర్కారు పై పోరాటమే గంగాధరరావు కు ఇచ్చే ఘన నివాళి అవుతుందని తెలిపారు.డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రజలకు ఆరు గ్యారెంటీ లు ఇస్తామని నమ్మబలికించి అధికారంలోకి వచ్చి 15 నెలలు గడిచినా అమలు చేయడం లేదని,ఇతర ప్రజా సమస్యలను గాలికోదిలేసి గత బి.ఆర్.ఎస్.ప్రభుత్వంపై రాజకీయ విమర్శలు చేస్తూ పబ్బం గడుపుకుంటుందని అట్టి ప్రజా వ్యతిరేక విధానాలపై ఉద్యమాలు చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.సభకు నేతలను సీపీఎం మండల కార్యదర్శి గాయం తిరుపతిరావు పరిచయం చేశారు. ఈ కార్యక్రమంలో: తల్లాడ,కల్లూరు మండలాల సీపీఎం కార్యదర్శులు అయినాల రామలింగేశ్వరరావు,మాదాల వెంకటేశ్వరరావు,సీఐటీయూ రాష్ట్ర కమిటి సభ్యులు చలమాల విఠల్ రావు,జిల్లా ఉపాధ్యక్షులు మల్లూరు చంద్రశేఖర్,సీపీఎం డివిజన్ కమిటి సభ్యులు మిట్టపల్లి నాగమణి,నల్లమల అరుణ్ ప్రతాప్,కండే సత్యం,చల మాల నరసింహారావు,తడికమళ్ళ చిరంజీవి,కలకోట అప్పారావు, కాంగ్రెస్ నేత అన్నపురెడ్డి శ్రీనివాసరావు,మేకల బాజీ, ఎస్ఎఫ్ఐ జిల్లా నేత బెజవాడ సాయి, ప్రజా పంథా నేత కాటినేని శ్రీను, యాదవ సంఘం నేత కర్రి వెంకటేశ్వరరావు,విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం నేత గోపిశెట్టి వెంకటేశ్వరరావు, టాక్సీ డ్రైవర్ యూనియన్ నేత రవి,టైలర్ ల నేత బాషా,హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజా పోరాటాలకు సిద్ధంగా ఉండాలి ..

## నెల్లూరు కోటేశ్వరరావు బిజెపి జిల్లా అధ్యక్షులు



నెలకొండపల్లి తెలంగాణ పత్రిక ప్రతినిధి:బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మండల పర్యటనలో భాగంగా మండల అధ్యక్షులు పాగర్తి సుధాకర్ ఆధ్వర్యంలో..బీజేపీ సీనియర్ నాయకులు భువనాసి దుర్గరావు ఇంటి వద్ద బీజేపీ ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది.. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధిగా బీజేపీ అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు పాల్గొన్నారు.. ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ.. మండలంలోని ప్రజల సమస్యల పరిష్కరానికి బీజేపీ నాయకులు పోరాడి త్వరలో జరగబోయే సర్పంచ్ ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలవాలి అని అన్నారు... మండల కేంద్రంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై అవగాహనా సధస్సులు నిర్వహించాలి మరియు కేంద్ర ప్రభుత్వ పధకాలు మండల కేంద్రంలో అర్హులైన లబ్దిదారులకు అందేలా బూత్ అధ్యక్షులు పనిచెయ్యాలి అని అన్నారు.. నేలకొండపల్లి మండల కమిటీ సభ్యులు నూతన జిల్లా అధ్యక్షులను నెల్లూరి కోటేశ్వరరావును సన్మానించడం జరిగింది..బిజెపి మండల కమిటీ వారు జిల్లా అధ్యక్షుల వారిని జిల్లా కమిటీలో మండల నాయకులకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరేరు.. ఈ సమావేశం లో కుసంపూడి రవీందర్ అనంత ఉపేందర్ గౌడ్ భువనాశి దుర్గారావు మన్నే క్రిష్ణయ్య, మహిళా మోర్చా అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ, అల్లి. భూలక్ష్మి, సురేపల్లి జ్ఞానరాత్నం, గెల్లా చక్రపాణి, ఎలిగేటి గిరి, తేజవత్ నాగరాజు, తోగటి నాగచారి, కందరబోయిన గోపి.దుద్దుకూరు కార్తీక్ సుదర్శన్ మిశ్రా బెనర్జీ నాని రాఘవ రవీందర్ యుగేందర్ జొన్నలగడ్డ ఇస్లావత్ నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు

# బ్రాహ్మణపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం

## కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు బుడిగె సతీష్ గౌడ్



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ సహకారంతో, గూడూరు మండల కేంద్రం పరిధిలోని, బ్రాహ్మణపల్లి గ్రామంలో గురువారం రోజున, సీసీ రోడ్డు పనులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు బుడిగె సతీష్ గౌడ్ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ.. బ్రాహ్మణపల్లి గ్రామ అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తోందని, ఎమ్మెల్యే మురళీ నాయక్, గ్రామ అభివృద్ధికి ఎంతో సహకరిస్తున్నారని అన్నారు. గ్రామంలోని ప్రజలందరికీ రాజకీయాలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందుతాయని, ప్రతీ పేదవాడి కలలు కాంగ్రెస్ పార్టీతోనే నెరవేరుతాయని ఆయన అన్నారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. ఇదే సమయంలో పార్టీ కోసం నిరంతరం కష్టపడుతున్న కార్యకర్తలను కాంగ్రెస్ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, పార్టీ బలోపేతం కోసం మరింతగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ అఖిల్, గ్రామ కార్యదర్శి రమేష్, నాయకులు బొల్లి సారయ్య, బాలు, దరావత్ కీర్య, మాజీ వార్డు నంబర్ దరావత్ దేవేందర్, దరావత్ వీరన్న, భూపతి శ్రీను, మేరుగు మధు, దరావత్ రమేష్, డి. దేవేందర్, దొణికెల కుమారస్వామి, ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుండి పదవ తరగతి పరీక్షలు

## పరీక్షా కేంద్రాలు సర్వం సిద్ధం.. మండల విద్యాధికారి అనురాధ..

### పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఎస్సై గోవర్ధన్ , మండల విద్యాధికారి అనురాధ-పరీక్షా కేంద్రల వద్ద 144, 163 బిఎన్ఎస్ఎస్ సెక్షన్..



నల్లబెల్లి మార్చి 20 (తెలంగాణ పత్రిక) నేటినుండి వచ్చేనెల నాలుగో తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షా కేంద్రాలలో అన్ని ఏర్పాట్లను చేసినట్లు నల్లబెల్లి మండల విద్యాధికారి అనురాధ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం ఆమె మాట్లాడుతూ.. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లోని విద్యను అభ్యసిస్తున్న 354 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో పాల్గొంటారని ఆమె తెలిపారు. తెలుగు మీడియంలో ఐదుగురు విద్యార్థులు ఇందులో బాలురు నలుగురు బాలిక ఒకరు ఉండగా ఇంగ్లీష్ మీడియం లో 349 మంది విద్యార్థుల్లో 180 మంది బాలురు 169 మంది బాలికలు మొత్తంగా 354 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతున్నట్లు ఆమె తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణ కోసం మండల కేంద్రంలోని రెండు పరీక్ష కేంద్రాలను విద్యాశాఖ ఉన్నతాధికారులు గుర్తించి ఏర్పాటు చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 120 మంది విద్యార్థులకు కారుణ్య జ్యోతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో 240 మంది పరీక్షలకు పాల్గొనే కెపాసిటీ ఉండగా పరీక్షాల్లో పాల్గొనే వారు మాత్రం 354 మంది విద్యార్థులు ఉన్నట్లు ఆమె తెలియజేశారు. విద్యార్థులు ఎలాంటి ఒత్తిళ్లకు భయాందోళనలకు గురికాకుండా స్వేచ్ఛగా పరీక్షల్లో పాల్గొని ఉత్తీర్ణత సాధించాలని ఆమె విద్యార్థులకు సూచించారు..

పరీక్షా కేంద్రాల వద్ద 144,%ఊ%163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ల అమలు.. ఎస్ ఐ వి గోవర్ధన్ నేటి నుండి వచ్చే నెల నాలుగో తేదీ వరకు జరిగే పదవ తరగతి పరీక్షల నిర్వహణ సందర్భంగా పోలీసు ఉన్నతాధికారులు, విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారము. పరీక్షా కేంద్రం సమీపంలోని సుమారు 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ తోపాటు 163 బి ఎన్ ఎస్ ఎస్ సెక్షన్ ఏర్పాటు చేసినట్లు స్థానిక ఎస్సై వి గోవర్ధన్ పేర్కొన్నారు మండల కేంద్రంలోని జరిగే పదవ తరగతి పరీక్ష నిర్వహణ కోసం ఏర్పాటుచేసిన రెండు పరీక్ష కేంద్రాలను ఆయన పరిశీలించినట్లు ఎస్సై తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద ఎవరైనా గుమిగూడిన పరీక్షలు రాసే విద్యార్థుల తోపాటు పరీక్షలు నిర్వహించే అధికారులకు ఆటంకం కలిగించేలా వ్యవహరించిన వారిపై పోలీసు ఉన్నతాధికారుల ఆదేశానుసారము కఠిన చర్యలు తీసుకుంటామని. ఆయన తెలిపారు.

# బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లుల ఆమోదం చారిత్రాత్మక నిర్ణయం

### -చరిత్రలో మరో మహాత్మ జ్యోతిరావు పూలేగా చరిత్ర పుటల్లోకి ఎక్కన్నున్న రేవంత్ రెడ్డి -కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి -మొగుళ్ళపల్లిలో సీఎం రేవంత్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం



జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,20 (తెలంగాణ పత్రిక): తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బీసీలకు విద్యా, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ బిల్లు, అలాగే ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం తెలిపిన సందర్భంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు బాణాసంచా పేల్చి..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి బీసీ, ఎస్సీ సమాజాన్ని ఉద్దేశించి మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాలకు రాజకీయ, విద్యా, ఉద్యోగాల పరంగా 42 శాతం రిజర్వేషన్ అవకాశాలను కల్పించి తీసుకొచ్చిన బిల్లు, అలాగే ఎస్సీ సోదరులు గత మూడు దశాబ్దాలుగా చేసిన పోరాటాల ఫలితంగా సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశంలోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు చేపట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణగా చరిత్రలోకి ఎక్కనుందన్నారు. ఈ బిల్లులు శాసనసభలో ఆమోదం పొందేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమైనదని ఆకుతోట కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కులగణన చేపట్టి బీసీల జనాభా 56 శాతంగా తేల్చారన్నారు. ప్రజల సంక్షేమం మేరకు సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ముందుంటుందన్నారు. భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్నారన్నారు.

# సీకిల్ సెల్ అనీమియా అవర్నెస్ శిక్షణ శిబిరం నిర్వహించిన జిల్లా వైద్యాధికారి గోపాల్ రావు





ఏటూరునాగారం(ములుగు) మార్చి20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్: కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ హైదరాబాద్ ఆదేశానుసారము ములుగులోని రోడ్డు మరియు భవనాల అతిథి గృహ సమావేశ మందిరంలో జిల్లాస్థాయి శిక్షకుల " సికిల్ సెల్ ఎనీమియా అవేర్నెస్ ట్రైనింగ్ " శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. ఈ శిబిరాన్ని వచ్చిన ములుగు మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాల వైద్యాధికారులు ఫార్మసిస్టులు మరియు ల్యాబ్ టెక్నీషియన్ల ఉద్దేశించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు మాట్లాడుతూ, గిరిజనులలో అనువంశికత వల్ల కలిగే సికిల్ సెల్ రక్తహీనత మీద, గ్రామస్థాయిలో అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి, ప్రజలకు సికిల్ సెల్ వ్యాధి పట్ల చైతన్యవంతులను కావించినప్పుడే 2047 సంవత్సరం నాటికి సికిల్ సెల్ రక్తహీనతను, అంతమొందించవచ్చని డిఎంహెచ్వో పిలుపునిచ్చారు . సికిల్ సెల్ రక్తహీనత వ్యాధి అనువంశికంగా సంక్రమింప చేసే వ్యక్తుల వివాహాల వల్ల కలిగే సంతానం సికిల్ వ్యాధికి గురికాకుండా, ఆ కుటుంబానికి తగిన కుటుంబ నియంత్రణ పద్ధతులను అవలంబించేటట్లు చేసి తద్వారా సికిల్ సెల్ వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చని తెలిపారు. జాతీయ సికిల్ సెల్ రక్తహీనత అవగాహన కార్యక్రమం రాష్ట్ర స్థాయి నుంచి వచ్చిన శిక్షకులు డాక్టర్. గణేష్ డాక్టర్. శ్రవణ్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా, సికిల్ సెల్ వ్యాధి కలిగిన వ్యక్తులు పుష్కలమైన నీటిని తీసుకోవాలని, ఆరోగ్యవంతమైన పోషకాహారాన్ని తీసుకోవాలని, రక్త వృద్ధి కొరకు పోలిక్ యాసిడ్ సప్లమెంటరీ టాబ్లెట్లను వాడాలని , దానితోపాటు సికిల్ సెల్ ఎనీమియా వ్యాధి కలిగిన రోగి తగినంత నిద్రపోవాలని , క్రమం తప్పకుండా శారీరక వ్యాయామం చేయాలని వివరించారు. దానితోపాటు సికిల్ సెల్ వ్యాధి కలిగిన వ్యక్తులు పొగ త్రాగకూడదు అని ,వైద్యుని సలహాలు మేరకే మందులు వాడలని, తీవ్రమైన వేడి చలిమి ప్రాంతాలకు పోకూడదని తెలిపారు, నిపుణులైన డాక్టర్లచే క్రమమం తప్పకుండా పరీక్షలు చేయించుకొని జీవన ప్రమాణాన్ని పెంపొందించుకోవచ్చని శిక్షకులు వివరించారు. జిల్లా ఎన్ వి బి డి సి ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ పవన్ కుమార్ డాక్టర్ శ్రీకాంత్ డాక్టర్ రణధీర్ జయశంకర్ భూపాలపల్లి జనరల్ మెడిసిన్ నిపుణులు డాక్టర్. పవన్ కుమార్ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్. సురేందర్ జిల్లా సికిల్ సేల్ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ ప్రమోద్ డెమో సంపత్ అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ దుర్గారావు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ పూర్ణ సంపత్ రావు డీడియం ప్రవీణ్ నిఖిల్ డీఈవో కిరణ్ ములుగు జిల్లా మరియు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఫార్మసిస్టులు ల్యాబ్ టెక్నీషియన్లు మొదలగువారు పాల్గొన్నారు.

# ఇంటింటికి భద్రాద్రి కల్యాణ తలంబ్రాలు

## వరంగల్ 2 డిపో మేనేజర్ జోత్స్న



ఏటూరు నాగారం (ములుగు) మార్చి20 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:తెలంగాణ ఆర్టీసీ వరంగల్ 2 డిపో లాజిస్టిక్ ద్వారా భక్తుల ఇంటికి భద్రాద్రి సీతారాముల కళ్యాణ తలంబ్రాలు బుకింగ్ చేసుకొనే అవకాశం కల్పించినట్లు వరంగల్ 2 డిపో మేనేజర్ వి జోత్స్న గురు వారం ఒక ప్రకటనలో తెలిపారు.భక్తులు తలంబ్రాల కొరకు ఏటూరు నాగారం బస్టాండ్ కంట్రోలర్ చల్లా శ్రీనివాసు 9441991706 బుక్ చెసుకొని రశీదు తీసుకోవాలన్నారు సీతారాముల కళ్యాణం అనంతరం ఇంటి వద్దకు కార్గో ఏజెంట్ ద్వారా తలంబ్రాలు పంపిణీ చేస్తామని తెలిపారు. సీతారాముల కల్యాణానికి వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్నివినియోగించుకొని సీతారాముల ఆశీస్సులు పొందగలరని కోరారు.

### ప్రాధాన్యత రంగాల ఊసేది..?

# మొక్కుబడి అంకెల బడ్జెట్ ఇది

### -బిజెపి భూపాలపల్లి నియోజకవర్గ కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,మార్చి,20(తెలంగాణ పత్రిక): ప్రాధాన్యత రంగాల్లో ఏ విధంగా ముందుకెళ్తామని చెప్పకుండా..ప్రాజెక్టులు లేదా పనుల వారీగా నిధుల కేటాయింపులు లేకుండా..కొత్త పథకాల ప్రస్తావన లేకుండా..కేవలం అంకెలతోనే ప్రభుత్వం ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిందని బిజెపి భూపాలపల్లి నియోజకవర్గం కన్వీనర్ మోరే రవీందర్ రెడ్డి విమర్శించారు. గురువారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రైతులు, చేనేత కార్మికులు, యువత ఆశయాలకు అనుగుణంగా బడ్జెట్ కేటాయింపులు లేవన్నారు. చేనేత రంగానికి కేవలం రూ.371 కోట్లు కేటాయించడం అవమానకరమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం కేవలం రూ.12,500 కోట్లు మాత్రమే కేటాయించారని, నియోజకవర్గానికి మంజూరైన 3,500 ఇళ్ల కొరకు ఈ నిధులు సరిపోతాయా? అని ఆయన ప్రశ్నించారు. యువత నైపుణ్యాభివృద్ధికి, క్రీడలకు ప్రాధాన్యం ఇస్తామన్న ప్రభుత్వం కేవలం రూ.465 కోట్లు మాత్రమే కేటాయించడం తీవ్ర నిరాశకు గురి చేస్తోందన్నారు. ఎన్నికల ముందు ఆరు గ్యారంటీల అమలుకు హామీనిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ స్థాయిలో నిధులు కేటాయించకపోవడం విచారకరమన్నారు. కొన్ని గ్యారెంటీలకు మాత్రమే నిధులు కేటాయించారని, కొత్త పథకాల ఊసే లేదని విమర్శించారు. నిరుద్యోగ భృతి, మహిళలకు రూ. 2,500 సాయం, చదువుకునే అమ్మాయిలకు స్కూటీలు, వ్యవసాయ బలోపేతానికి కొత్త పథకాలు వంటి హామీలు పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు. ప్రభుత్వం సాగునీటి రంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని, కాకతీయ కాలువల ఆధునీకరణ, కాల్వల ప్రాజెక్ట్‌లకు నిధులు కేటాయించకపోవడం దారుణమన్నారు. ఐటీ రంగానికి కేవలం రూ. 774 కోట్లు మాత్రమే కేటాయించడంతో, రాష్ట్రంలో పెట్టుబడిదారులను ఆకర్షించలేని పరిస్థితి నెలకొంటుందని హెచ్చరించారు. విద్యా, వైద్యం రంగాలను ప్రభుత్వం చిన్నచూపు చూసిందని, ఇది పేదలకు తీవ్ర అన్యాయం చేయడమేనని ఆయన అన్నారు.



# అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ తోనే సాధ్యం

### - భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్, గొల్లబుద్దారం గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, మార్చి ,20 (తెలంగాణ పత్రిక): అన్ని వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు ఆమోదం తెలిపినందుకు భూపాలపల్లి పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ లో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్, గొల్లబుద్దారం గ్రామంలో భూపాలపల్లి మండలాధ్యక్షుడు సుంకరి రామచంద్రయ్య ల అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాలల్లో డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి తో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్ బాబు, ఎమ్మెల్యే జీఎస్సార్ పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బీసీ ఎస్సీ రిజర్వేషన్ బిల్లు ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన గంటన్నరలోపే సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటన చేసి చిత్తశుద్ధి నిరూపించుకున్నారన్నారు. గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ముఖ్యంగా జనాభా దామాషా ప్రకారం బీసీలకు రాజకీయంగా, ఆర్థికంగా జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించిన ప్రజా ప్రభుత్వం బీసీ కులగణన నిర్వహించి, బీసీ రిజర్వేషన్లను పెంచేలా అసెంబ్లీలో బిల్లు పెట్టి ఆమోదింపజేయడం ద్వారా యావత్ బీసీ సమాజానికి సీఎం రేవంత్ రెడ్డి మేలు చేకూర్చాలని ఎమ్మెల్యే అన్నారు. మరోవైపు ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని ఆ వర్గ ప్రజల ఆకాంక్షలను గౌరవించి ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదింపజేసి 30 ఏండ్ల కలను సాకారం చేశారని ఎమ్మెల్యే కొనియాడారు. ఒకే రోజు రెండు చారిత్రాత్మక బిల్లులను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టడంతో పాటు ఉభయ సభలలో వాటిని ఆమోదించడం ద్వారా తెలంగాణ అసెంబ్లీ నిర్ణయాలు యావత్ భారతావనికే ఆదర్శంగా నిలుస్తాయనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. ప్రజల పక్షాన పనిచేస్తూ, ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ, అన్ని వర్గాలకు సమన్యాయం చేయడం కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని మరోసారి రుజువైందన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంతో భారత రాజకీయలపై సీఎం రేవంత్ రెడ్డి చెరగని ముద్ర వేశారన్నారు. ఈ రెండు బిల్లులు ఆమోదంలో సహకరించిన ప్రతి ఒక్కరికి యావత్ తెలంగాణ ప్రజానీకం రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓటరు జాబితా రూపకల్పన, నవీకరించండి

### అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి

ఏటూరునాగారం(ములుగు) మార్చి20 తెలంగాణా పత్రిక ములుగు జిల్లా స్టాపర్: గురువారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా పరిశుద్ధత చాలా ముఖ్యమైనదని, అర్హులైన ప్రతి ఓటరు జాబితాలో ఉండేలా చూడాల్సిన బాధ్యత అందరిదీ అని ఆయన సూచించారు. గత సంవత్సరం నవంబర్ నుండి ఈ నెల 18వ తేదీ వరకు నూతన ఓటరు నమోదుకు ఫారం 6 ద్వారా 1324 దరఖాస్తు లు రాగా 1172 విచారణ పూర్తి చేశారని, 152 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. ఫారం 7 కు 290 రాగా 94 విచారణ జరిగిందని 196 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. చిరునామా మార్పు కు 1295 దరకాస్తులు వచ్చాయని వాటిలో .1061 విచారణ పూర్తి కాగా 234 పెండింగ్ ఉన్నాయన్నారు. కరెక్షన్స్ కొరకు 1257 దరఖాస్తులు వచ్చాయని వాటిలో ఇప్పటి వరకు 916 విచారణ పూర్తి కాగా . 341 పెండింగ్ ఉన్నట్లు తెలిపారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాభితా తయారుకు రిటర్నింగ్ అధికారి ప్రతి వారం రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూతు స్థాయి ఎజెంట్లును నియమించి జాభితా అందచేయాలని సూచించారు. ఫారం 7 ద్వారా నోటీస్ జారీ తదుపరి మాత్రమే ఓటు హక్కు తొలగించాలని, సుమోటో గా తొలగించడానికి అవకాశం లేదని తెలిపారు. అర్హులైన ఓటర్లను జాబితాలో చేర్చడం, రెండు ఓట్లున్న ఓటర్లను తొలగించే ప్రక్రియలో రాజకీయ పార్టీలు తమ కార్యకర్తల ద్వారా సరైన ఓటరు వివరాలను అందించేందుకు ముందుకు రావాలని, ఈ ప్రక్రియలో ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా సహకరించాలని ఆయన సూచించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు కాబట్టి, ప్రతి అర్హుడు ఓటు హక్కునువినియోగించుకునేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, తహశీల్దార్ విజయ భాస్కర్, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సలీమ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.




# ఎస్సీ వర్గీకరణలో ముఖ్య పాత్ర పోషించిన సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపినడాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ

వరంగల్ జిల్లా మార్చి 20 (తెలంగాణ పత్రిక) హైదరాబాద్ జిల్లా మార్చి 20 తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ చేసి బిల్లు పాస్ చేయించడంలో ముఖ్య సలహాలు సూచనలు అందించిన సీఎం ముఖ్య సలహాదారు వేం నరేందర్ రెడ్డి ని హైదరాబాదులోని వారి నివాసంలో కలిసి రాష్ట్రంలోని ఎస్సీలందరి పక్షాన హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసినప్పటి నుండి విశ్రాంతి లేకుండా రాష్ట్రంలోని బహుజనల అభివృద్ధికై బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించుటలో వేం నరేందర్ రెడ్డి ముఖ్య భూమిక పోషించారు. రాష్ట్రంలోని అన్ని కులాలను వర్గాలను అభివృద్ధి చేయుటలో ప్రతిరోజు శక్తివంచన లేకుండా నిత్యము ప్రజలతో మమేకమైతు సామాన్య ప్రజలను కలుస్తూ వారి కష్టాలను తీరుస్తూ రాష్ట్ర ప్రజలందరికీ ఒక కుటుంబ సభ్యుడు లాగా ఉంటున్న వేమన్న కు రాష్ట్ర ప్రజలందరము రుణపడి ఉంటామని డాక్టర్ రామకృష్ణ తెలియజేశారు.



# విద్యా వైజ్ఞానిక ప్రదర్శన అద్భుతం..

### - విద్యాధికులు యాకాంతం గౌడ్.-బికెపల్లి యుపిఎస్ లో ఘనంగా సృజనోత్సవం.. 40 ఎక్స్పరిమెంట్స్ ప్రదర్శించిన విద్యార్థులు.

( తెలంగాణ పత్రిక)నెల్లికుదురు మార్చి 20: పేరుకే యుపిఎస్ విద్యా వైజ్ఞానికంలో హైస్కూల్ తరహాలో ప్రదర్శనలివ్వడం అద్భుతమని విద్యాధికులు,సమాజ సేవకులు, మాజీ ఉపసర్పంచి,బిఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు చిర్ర యాకాంతం గౌడ్ అభినందించారు.మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం బ్రాహ్మణ కొత్తపల్లి యుపిఎస్ లో హెచ్ ఎం ఎం వెంకటేష్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సృజనోత్సవం జరుపుకున్నారు.దీనికి ఆయన హాజరై ప్రదర్శన తిలకించి మాట్లాడారు. హెచ్ఎం ఉపాధ్యాయ బృందం ప్రోత్సాహంతో 2వ, తరగతి నుంచి 7వ,తరగతి విద్యార్థుల వరకు ప్రతి విద్యార్థి స్కూల్లో గురువారం నిర్వహించిన సృజనోత్సవం లో తమ 40 రకాల ఎక్స్పరిమెంట్స్ లను ప్రదర్శించారు.జీవపరిమాణం,దృష్టి భ్రమ, ఆహార పదార్థాలలో కల్తీ కనుగొనే విధానం, స్నాయురుజ్జువులు బంధనాలు, కంటి హ్రస్వ,దీర్ఘ దృష్టిలు,రక్త పరీక్షలతో ప్రతి ప్రదర్శన ఆలోచింప చేస్తూ ఆకట్టుకున్నాయి.హెచ్ఎం వెంకటేష్ మాట్లాడుతూ సృజనోత్సవం లో పాల్గొన్న, సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో పార్వతమ్మ గూడెం, రావిరాల హెచ్ఎంలు నరేంద్ర కుమార్, గా యపు లింగారెడ్డి, స్థానిక టీచర్స్ సాయిప్రసాద్, అశోక్,యాకుబ్ రెడ్డి,అనిల్,సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# భద్రకాళి చెరువు పూడికతీత పనులను మరింత వేగవంతం చేయాలి

### - రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ- పూడికతీత పనులను పరిశీలించిన మంత్రి

వరంగల్ జిల్లా మార్చి 20 (తెలంగాణ పత్రిక) వచ్చే వానకాలం సీజన్ రాకకు ముందుగానే భద్రకాళి చెరువు పూడికతీత పనులు పూర్తి కావాలని రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.గురువారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె అర్.నాగరాజు, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్ , హనుమకొండ, జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు పూడికతీత పనుల వివరాలను కలెక్టర్, అధికారులు మంత్రికి వివరించారు. ప్రతిరోజు చెరువు పూడికతీత పనులు కొనసాగుతున్నాయని, సోమవారం నుండి విద్యుత్ లైట్లను, తగినంత సిబ్బందిని ఏర్పాటు చేసి రాత్రి వేళలోనూ పూడికతీత మట్టి తరలింపు ప్రక్రియను మరింత వేగవంతం చేస్తామని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య మంత్రి కి వివరించారు. అదేవిధంగా పూడిక మట్టిని తీసుకుని వెళ్లి వచ్చే వాహనాలకు రెండు వైపులా అంతర్గత రోడ్లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పుడు ఉన్న మార్గం ద్వారా వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న దృష్ట్యా మరో మార్గాన్ని సిద్ధం చేస్తున్నట్లు చెప్పారు. చెరువు పూడికతీత పనులు, అందుకు సంబంధించిన ఏర్పాట్లను సాగునీటి పారుదల శాఖ ఈఈ శంకర్ మంత్రికి వివరించారు. అదేవిధంగా జూ పార్క్ వైపు నుండి వచ్చే మురుగునీరును భద్రకాళి చెరువులో చేరకుండా ప్రణాళికను రూపొందిస్తే బాగుంటుందని కుడా ఛైర్మన్ వెంకట్రాంరెడ్డి మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై మంత్రి స్పందిస్తూ చెరువులోకి మురుగు నీరు చేరకుండా ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా బయటికి వెళ్లేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. వర్షాకాలం నాటికి చెరువు పూడికతీత పనులు పూర్తయ్యే విధంగా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టాలన్నారు. చెరువు పూడికతీయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, కుడా పీవో అజిత్ రెడ్డి, జిల్లా ఇరిగేషన్ అధికారి శంకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



### కాంగ్రెస్ చారిత్రాత్మక నిర్ణయం

# ప్రవేశపెట్టిన ప్రభుత్వం


### - పుల్గర్ చర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలకుంట రాజు

వీపనగండ్ల మండలం మార్చ్ 20 తెలంగాణ పత్రిక: ఎన్నో దశాబ్దాల కాలం నుంచి రాజకీయంగా సామాజికంగా ఆర్థికంగా విద్యా ఉద్యోగ పరంగా అన్ని రంగాల్లో అంచవేతకు గురైన బీసీల లో కాంగ్రెస్ ప్రభుత్వం వెలుగులు నింపడం తెలంగాణ రాష్ట్ర బీసీలకు ఈ నిర్ణయం చారిత్రాత్మకమని పుల్గర్ చర్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అలకుంట రాజు గతంలో పరిపాలించిన టిడిపి, టిఆర్ఎస్ పార్టీలో బీసీలను అణచివేతకు గురిచేశాయని ఆయన అన్నారు, గతంలో ఉన్న 29 శాతం రిజర్వేషన్ ఏకంగా 42 శాతం పెంచుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉద్యోగ విద్యా ఉపాధి రంగాలలో బీసీలు నష్టపోకుండా లాభపడేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి తో పాటు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టిందని ఇది శుభ పరిణామం అని అన్నారు, రాష్ట్రంలోని కార్పొరేషన్, పురపాలక సంఘం, గ్రామపంచాయతీ, పదవులను బీసీలకు జనాభా ప్రాతిపదికన న్యాయంగా రావాల్సిన 42 శాతం రిజర్వేషన్ తొందరలోనే ఈ రాష్ట్రం అమలు అవుతుందని ఆయన అన్నారు, అంతేకాక ఎస్సీ వర్గీకరణ బిల్లు కూడా కొన్ని దశాబ్దాల కాలం పాటు ఎస్సీలు అనేక పోరాటాలు చేసి 30 సంవత్సరాల పోరాట ఫలితాన్ని ఈ రోజు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నల్లమల్ల పులిబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ బిల్లు కూడా సభ్యుల ప్రవేశపెట్టడం అభినందనీయమని అన్నారు, తెలంగాణలో మాదిగలు అన్ని రంగాల వెనుకబడి పోతున్నారని ఉద్యోగ రంగంలో మాదిగలు నష్టపోతున్న తరుణంలో ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను మూడు విభాగాలుగా చేసిందని మొదటగా ఎస్సీ లోని అత్యంత వెనుకబడ్డ 15 కులాలను గ్రూప్ 1 లో చేర్చిందని అదేవిధంగా 18 కులాలను గ్రూప్2లో మరో 26 కులాలను గ్రూప్ 3 లో చేరస్తూ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టడం మాదిగలలో ఆనందం వెల్లువెత్తుతుందని అన్నారు, ఈ రెండు బిల్లులు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వానికి శాశ్వతంగా బీసీలు ఎస్సీలు రుణపడి ఉంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు, ఎంతో సాహసోపేతమైన ఈ నిర్ణయం ప్రభుత్వం తీసుకోవడం కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో తిరుగు లేదని ఆయన జోష్యం చెప్పారు, ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర మంత్రివర్గానికి ప్రతి ఒక్కరికి ఆయన పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.



# బిల్లులు రావు..భవనాలు పూర్తికావు!

మెట్‌పల్లి:మెట్‌పల్లి మండలం కేసీఆర్ తండాలో నిర్మిస్తున్న గ్రామ పంచాయతీ భవనమిది. తలుపుల బిగింపు, ఫ్లోరింగ్, రంగులు వేయడం తది తర పనులు మిగిలిపోయాయి. బిల్లులు రాకపోవడంతో పనులు ముందుకు సాగడం లేదని తెలుస్తోంది. నూతనంగా ఏర్పడ్డ గ్రామ పంచాయతీ కార్యాలయం గతంలో పాఠశాల భవనంలో కొనసాగగా ప్రస్తుతం మహిళా సంఘం భవనంలోని ఓ గదిలో నిర్వహిస్తున్నారు. సమా వేశాల నిర్వహణ, రికార్డులు భద్రపర్చడానికి అటు అధికారులు ఇటు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. పాలనకు కీలకమైన గ్రామ పంచాయతీ కార్యాలయాలకు సొంత భవనాలు కరవయ్యాయి. సమస్యల పరిష్కారం, సమావేశాలు, రికార్డుల నిర్వహణ, అభివృద్ధి పనులు ఇలా అన్నీ ఇక్కడి నుంచే నిర్వహించాల్సి ఉంటుంది. పాలనకు కీలకమైన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు నిధులు మంజూరైనా పలుచోట్ల పనులు ముందుకు సాగడం లేదు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాకపోవడంతో వేగం తగ్గింది. మరికొన్ని చోట్ల ఇతర కారణాలతో పను లు మొదలవలేదు. జిల్లాలో కొత్త పంచాయతీలతో పాటు భవనాలు శిథిలావస్థకు చేరిన చోట పాలనకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అద్దె, కమ్యూనిటీ, పాఠశాల, మహిళా సంఘాల భవనాల్లో కొనసాగుతుండటంతో గ్రామసభలు, సమావేశాల నిర్వహణ, రికార్డులు భద్రపర్చడం కష్టంగా మారింది. సుమారు రెండేళ్ల కిందట కొత్త పంచాయతీలతో పాటు భవనాలు శిథిలావస్థకు చేరిన గ్రామాల్లో నూతన పంచాయతీ భవనాల నిర్మాణాలకు దశల వారీగా నిధులు మంజూరయ్యాయి.ుతున్నారు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాకపోవడంతో వేగం తగ్గింది. మరికొన్ని చోట్ల ఇతర కారణాలతో పను లు మొదలవలేదు. జిల్లాలో కొత్త పంచాయతీలతో పాటు భవనాలు శిథిలావస్థకు చేరిన చోట పాలనపాలనకు కీలకమైన గ్రామ పంచాయతీ కార్యాలయాలకు సొంత భవనాలు కరవయ్యాయి. సమస్యల పరిష్కారం, సమావేశాలు, రికార్డుల నిర్వహణ, అభివృద్ధి పనులు ఇలా అన్నీ ఇక్కడి నుంచే నిర్వహించాల్సి ఉంటుంది. పాలనకు కీలకమైన గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు నిధులు మంజూరైనా పలుచోట్ల పనులు ముందుకు సాగడం లేదు. చేసిన పనులకు సకాలంలో బిల్లులు రాకపోవడంతో వేగం తగ్గింది. మరికొన్ని చోట్ల ఇతర కారణాలతో పను లు మొదలవలేదు. జిల్లాలో కొత్త పంచాయతీలతో పాటు భవనాలు శిథిలావస్థకు చేరిన చోట పాలనకు ఇబ్బందుఒక్కో భవనానికి రూ.20 లక్షల నిధులను మంజూరు చేశారు. పనులు మొదలై కొన్ని చోట్ల పూర్తయ్యాయి. చాలా చోట్ల పనులను అసంపూర్తిగా వదిలేశారు. సకాలంలో బిల్లులు రావడం లేదని, వడ్డీకి డబ్బులు తెచ్చి భవనాలు నిర్మించామని గుత్తేదారులు వాపోతున్నారు. బిల్లులు ఎప్పుడు మంజూరవుతాయోనన్న అనుమానంతో పనులు చేయడానికి విముఖత చూపుతున్నారు. కొన్ని పంచాయతీ భవనాలు స్థల సమస్య, ఇతర కారణాలతో నేటికి పనులు ప్రారంభం కాలేదు.



## ఇందిరమ్మ ఇండ్లతో పేద ప్రజల్లో ఆనందం
## నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



నర్సంపేట మార్చి 20 (తెలంగాణ పత్రిక) నెక్కొండ మండలం బొల్లికొండ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ చేసి ముగ్గులు పోసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా అధికారులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ప్రజలు ఎవరు ఆందోళన చె%శీ%ద కూడదని సూచించారు ఎస్సీ,ఎస్టీలకు ఇంటి నిర్మాణానికి ఆరు లక్షల రూపాయలు,బీసీ ఇతర సామాజిక వర్గాలకు ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్న ట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి, పెండెం రామనంద్, నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,నెక్కొండ మండల అధ్యక్షులు బక్కి అశోక్,పట్టణ అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్,రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్ నర్సంపేట కోర్ట్ ఏజీపీ బండి శివకుమార్, నాయకులు కొల్లి సుబ్బారెడ్డి కుసుమ చెన్నకేశవులు ఈదునూరి సాయికృష్ణ, చల్ల శ్రీపాల్ రెడ్డి చల్ల పాపిరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,రామారావు రాము,మాజీ సర్పంచ్ శ్రీధర్, చంద్రు,ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతిని ధులు అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులో తుంచుతారా?

### - చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపులేవి? - అంబేద్కర్ అభయహస్తం అటుకెక్కినట్టేనా?- దళిత అభివృద్ధి శాఖకు మంత్రిని నియమించేదెప్పుడు- బడ్జెట్ పై జనగామలో కేవీపీఎస్ నిరసన- కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు

వర్ధన్నపేట, మార్చి 20 (తెలంగాణ పత్రిక) 2025- 26 ఆర్థిక సంవత్సరంలో 3,04,965 కోట్ల రూపాయలతో రాష్ట్ర ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క ప్రవేశపెట్టిన బడ్జెట్ లో 40,231, 61, కోట్ల రూ. లతో ఎస్సీ ఎస్ డి ఎఫ్ క్రింద కేటాయించారని కాగితాల్లో అంకెలు పెంచుతూ ఖర్చులు తుంచుతున్నారని ప్రభుత్వం ప్రకటించిన చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు కేటాయింపు జరగలేదని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయల కేటాయిస్తామన్న వాగ్దానం నిలబెట్టుకోలేకపోయిందని బడ్జెట్ ను సవరించి దళితుల జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించి వారి ప్రత్యక్ష ప్రయోజనాల కోసం ఖర్చు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు గురువారం జనగామ అంబేద్కర్ విగ్రహం వద్ద కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా కేవీపీఎస్ కార్యకర్తలు నిరసన తెలిపారు ఈ నిరసనలో పాల్గొన్న కెవిపిఎస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 18 శాతం ఉన్న దళితులకు ప్రతి ఏటా బడ్జెట్లో అంకెలు పెంచుతూ ఖర్చులు మాత్రం తుంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు 2024- 25 ఆర్థిక సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్ లో నూటికి 30% కూడా ఖర్చు చేయలేదన్నారు. 2023- 24 బడ్జెట్లో 13,617 కోట్ల రూపాయలు ఖర్చు చేయలేదని ఆర్థిక మంత్రి శాసనసభలో ప్రకటించడం విడ్డురంగా ఉందన్నారు కాగితాల్లో అంకెలు పెద్ద మొత్తాలలో పెంచుతున్నారని అవి ఖర్చు చేయట్లేదన్నారు ఈ ఏడాది ఖర్చు కానీ నిధులను సబ్ ప్లాన్ చట్టం ప్రకారంగా వచ్చే ఏడాది బడ్జెట్లో ఖర్చు చేయాలన్నారు సబ్ ప్లాన్ చాటిగం చట్టం నిబంధనలను ఉల్లంఘిస్తున్నారని చెప్పారు దళితుల యొక్క ఆవాసాలు విద్యా వైద్యం రహదారులు త్రాగునీరు వంటి మౌలిక ప్రత్యక్ష ప్రయోజనాలపై దృష్టి సారించలేదని చెప్పారు రాష్ట్రంలో 64 లక్షల జనాభా కలిగిన దళితులకు కనీస ప్రాథమిక అవసరాలు తీర్చే విధంగా బడ్జెట్ ను సవరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఏ బి సి గ్రూపులుగా విడగొట్టిన ప్రభుత్వం, పెరిగిన దళిత జనాభా దామాషా ప్రకారంగా రిజర్వేషన్లు పెంచలేదన్నారు. గత ఏడాది క్రిందట చేవెళ్ల డిక్లరేషన్ ప్రకటించిన ప్రభుత్వం ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామని 12 లక్షల రూపాయలు అంబేద్కర్ అభయహస్తం కింద కేటాయిస్తామన్న మాటకు ఈ బడ్జెట్ లో నయా పైస కేటాయించలేదన్నారు మూడు కార్పొరేషన్లుగా విడగొట్టి దళితుల యొక్క మౌలిక అభివృద్ధికి కృషి చేస్తామన్న మాట నీటి మూటగా మారిందన్నారు ప్రభుత్వం ఏర్పడి 14 మాసాలు గడిచినప్పటికీ దళిత అభివృద్ధి శాఖకు ఎందుకు మంత్రిని నియమించలేదో చెప్పాలన్నారు. 2020-21 లో 16,534 కోట్లు కేటాయించగా 11884 కోట్లు ఖర్చు చేశారని, 2021-22లో 21,306 కోట్లు కేటాయించగా 17085 కోట్ల రూపాయలు ఖర్చు చేశారని 2022- 23 బడ్జెట్లో 33,937 కోట్లు కేటాయించగా 15440 కోట్లు ఖర్చు చేశారని 2023-24 బడ్జెట్లో 36,750 కోట్లు కేటాయించగా 14,648 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారని 2024-25 బడ్జెట్లో 33,127 కోట్లు కేటాయించగా 9,824 కోట్లు మాత్రమే ఖర్చు చేసి సుమారు 70% నిధులు ఖర్చు చేయలేదని చెప్పారు. 70% బడ్జెట్ ఖర్చు చేయకుండా దళితుల అభివృద్ధి ఎలా సాధ్యమన్నారు. రాష్ట్రంలో దళితులు అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలన్నారు సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ ఛార్జీల బకాయి పెండింగ్లో ఉండటం సరికాదన్నారు. హాస్టల్ లో అద్దె భవనాల చెల్లింపులో జాప్యం జరుగుతుందన్నారు .ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం బాధితులకు సరైన సమయంలో చెల్లించడం లేదన్నారు కులాంతర వివాహాలు చేసుకున్న దంపతుల ప్రోత్సాహకాలు కూడా ఏళ్ల తరబడి పెండింగ్లో ఉంటున్నాయని చెప్పారు ఎస్సీ కార్పొరేషన్ రుణాలు 2016 నుంచి నేటి వరకు పెండింగ్లో ఉండటం విచారకరమన్నారు గత ఏడాది సుమారు పది శాఖలకు ఒక్క రూపాయి కూడా ఖర్చు చేసిన దాఖలాలు లేవన్నారు పేదల భూ పంపిణీ ఊసే లేదన్నారు దాడులకు గురవుతున్న వారికి నష్టపరిహారం తక్షణ సహాయం అందించడం



లేదన్నారు.పునరావాసం కల్పించడం లేదని చెప్పారు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం హైపర్ కమిటీ సమావేశం జరగట్లేదన్నారు ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల పై నోడల్ ఆఫీసర్ ద్వారా ఆడిట్ చేయించాలన్నారు సబ్ ప్లాన్ నిధులలో జవాబు ద్వారా తనాన్ని పెంపొందించాలని ఎస్సీ ఎస్టీ శాఖల సంక్షేమ అభివృద్ధి పథకాలను సక్రమంగా అమలు చేయాలని డిమాండ్ చేశారు బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు చర్చల సందర్భంగా ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్క మొత్తం దళితుల గిరిజనుల సబ్ ప్లాన్ నిధులపై ప్రత్యేక చర్చను ఏర్పాటు చేసి ఒక శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు బడ్జెట్ పై పునరాలోచన చేసి దళిత అభివృద్ధి శాఖకు మంత్రిని నియమించాలన్నారు చేవెళ్ల డిక్లరేషన్ అమలుకు సరిపడా నిధులు కేటాయించాలని అంబేద్కర్ అభయహస్తానికి ఏటా 750 కోట్ల రూపాయలు కేటాయిస్తామన్న మాట నిలబెట్టుకోవాలన్నారు ఈ నిరసన కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి బోట్ల శేఖర్ జిల్లా అధ్యక్షులు తోటి దేవదానం జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లేర్ల లలిత కళ్లెపు శైలజ మబ్బు ఉప్పలయ్య గద్దం యాదగిరి వివిధ మండలాల బాధ్యులు బోట్ల శ్రావణ్ అరూరి కృష్ణ గండమల్ల మనోహర్ చిలుముల్ల భాస్కర్ ఎం డి హసియా మచ్చ సంధ్య కాకర్ల రమేష్, చిరంజీవి లక్ష్మి ,శోభ ,కవిత లావణ్య మంజుల, రాకేష్

# నేటి నుండి 10 పరీక్షలు పదింతుల ధైర్యంతో..! బాగా రాయండి

### తల్లిదండ్రుల భరోసా.. విద్యార్థుల కులాసా! - విద్యార్థుల్లో స్ఫూర్తి నింపే కార్యక్రమాలు వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద -పదో తరగతి పరీక్షల వేళ అభయం - వ్యక్తిత్వ వికాస నిపుణులు బొజ్జ సురేశ్

వరంగల్ జిల్లా మార్చి 20 (తెలంగాణ పత్రిక) ఆకాశంలో అలల మాదిరిగా వెళ్లే పక్షులు అను ఆకున్న గమ్యం చేరే వరకు పరుగు ఆపనన్నట్లుగా... పదోతరగతి విద్యార్థులు సైతం పరీక్షలు ముగిసే వరకు పుస్తకాలతో అలు పెరగని పోరాటం చేస్తుంటారు. పదేళ్లపాటు చదివిన విద్యాభ్యాసంలో పబ్లిక్ పరీక్షలకు హాజరుకావడం వారికి ఇదే మొదటిసారి. ఇందులో సాధించే ఫలితం వారి జీవితంలో మధురఘట్టమవుతుంది. తల్లిదండ్రుల నమ్మకాన్ని నిలబెట్టాలని విద్యార్థులు.. తమ పిల్లలు మంచి ఫలితాలు సాధించాలని తల్లిదండ్రులు ఆరాటపడుతుంటారు. ఈనెల 21 నేటి నుంచి పదో తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో విద్యార్థులపై తల్లిదండ్రుల బాధ్యతను తెలియజేస్తూ... అప్పుడు వేలుపట్టి.. ఇప్పుడు వెన్నంటి. వరంగల్ జిల్లాలో పదోతరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులను బాల్యంలో తల్లిదండ్రులే బడుల వైపు వేలు పట్టి నడిపించారు.మారాం చేసినా బుజ్జగించి పాఠశాలల్లో చేర్పించారు. ఆనాడు మనసులో పెట్టు కున్న కల పదో తరగతి పరీక్షల ద్వారా కొంత సాకా రమవుతుందని ఇప్పుడు భావిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉన్నా.. విద్యార్థులు సైతం ఉత్తమ మార్కుల కోసం అలు పెరగకుండా శ్రమిస్తున్నారనే విషయాన్ని ప్రస్తుతం తల్లిదండ్రులు గ్రహించాలి. వేరే కేంద్రంలో పరీక్షలు రాయడం కూడా విద్యార్థులకు కొత్తే వారిలో సహజంగానే ఒత్తిడి, ఆందోళన ఉంటుంది.. బాలలు పరీక్షలు ప్రశాంతంగా రాసేలా వెన్నంటి నిలవాలి. విద్యార్థులపై తల్లిదండ్రులు జాగ్రత్తలు పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్నయి. తమ పిల్లల భవిష్యత్తు ఈ పరీక్షల పై ఆధారపడి ఉందని అటు తల్లిదండ్రులు,గురువులు,అధికారులు,ప్రజా ప్రతినిధులు కోరుకుంటున్నారు. విద్యార్థుల్లో,అటు తల్లిదండ్రులు ఆందోళన పెరగడం సహజం. ఈ పరిస్థితుల్లో ఎలా చదవాలి? చదివింది ఎలా పేపర్ పై పెట్టాలి? ఉత్తమ మార్కులు ఎలా సాధించాలి? ఈ సమయంలో విద్యార్థులపై తల్లిదండ్రులు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వరంగల్ జిల్లా చెందిన వ్యక్తిత్వ వికాస నిపుణులు బొజ్జ సురేశ్ సూచించిన ప్రకారం.. ఆయన మాటల్లోనే.. విద్యార్థులు ఉదయం 8:30 గంటలకే హాల్ టికెట్ తో పరీక్ష కేంద్రాన్ని చేరుకోవాలి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు పరీక్ష రాస్తారు. ఓఎంఆర్ సీట్లు తమదేనా? కాదా? అని సరిచూసుకోవాలి. ప్రశ్న పత్రాన్ని పూర్తిగా చదివి బాగా రాయగలిగిన సమాధానాలు ముందుగా రాయాలి. చదవడం కన్నా.. మననమే మేలు. సమయాన్ని ప్రణాళిక ప్రకారం సద్వినియోగం చేసుకోవాలి. ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి. టీవీలు, ఫోన్లకు దూరంగా ఉంచాలి. విద్యార్థులు నిత్యం 6-8 గంటలు నిద్రపోయేలా చూడండి. చదువుకునేందుకు ప్రశాంత వాతావరణాన్ని ఇంట్లో కల్పించాలి. సహచర పిల్లల చదువుతో పోల్చుతూ.. వీరిని చులకనగా చూడకండి. బాగా సన్నద్ధమవుతున్నావు.. మంచిగా రాస్తావని ప్రోత్సహించాలి. ప్రణాళిక ప్రకారం నిద్రపోయేలా చూడటం, లేపడం, సమయానికి ఆహారాన్ని అందించడం వంటివి తల్లిదండ్రులు దగ్గరుండి చూసుకోవాలి. మార్కులు ముఖ్యం కాదని, చదివిన వాటిని జ్ఞాపకం పెట్టుకొని పరీక్షలు బాగా రాయాలని ప్రోత్సహించాలి. పరీక్షల వేళ కొత్త విషయాలు చదివి ఆందోళన చెందకుండా.. చదివిన అంశాలను పునశ్చ రణ చేసుకునేలా చూడాలి. విద్యార్థులకు ఇంటి పనులు అప్పగించడం, శుభకార్యాలకు తీసుకెళ్లడం, వారి ముందు ఘర్షణలకు దిగడంలాంటివి చేయొద్దు.ఇంట్లో సమస్యలను వారి ముందు చర్చించొద్దు. పరీక్షలు ముగిసే వరకు తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలి. ఎలాంటి భయాందోళనకు గురికావద్దు. సందేహాలు,అర్థం కాని విషయాలను సబ్జెక్టుల ఉపాధ్యాయులను అడిగి



తెలుసుకోవడంలో విద్యార్థులకు సహకరించాలి. ఏకాగ్రత కోసం వారిని ఉదయం లేదా. సాయంత్రం కొంత సేపు ఆడుకోనివడం, ధ్యానం, యోగా సాధన వంటివి చేసేలా ప్రోత్సహించాలి. మాంసాహారం,వేపుళ్లు,మసాలా లతో కూడిన ఆహారాలు అందించొద్దు. కూరగాయలు, ఆకుకూరలు ,పండ్లు,పండ్ల రసాలు అందించాలి. మార్కెట్లోని జంక్ ఫుడ్, బయటి ఆహారాన్ని నియంత్రించాలి. వేసవి ఎండలు పెరుగుతున్నందున జాగ్రత్తలు పాటించాలి. విద్యార్థిని,విద్యార్థులకు ఆత్మస్థైర్యం,ఏకాగ్రత,జ్ఞాపక శక్తి,భయం,ఆందోళన, మానసిక ఒత్తిడి,ఆరోగ్య సమస్యలు ఉంటే చెప్పండి. 7801078784,8008200870 ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా సమస్యలు, సందేహాలు,సూచనలకు ఆయన దృష్టికి తీసుకెళ్లవచ్చు.

## పనులు నిర్వహించాలని సిపిఎం వినతి..



(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు మార్చి 20: ఉపాధి హామీ పథకంలో చికెన్ పనులు నిర్వహించాలని కోరుతూ సిపిఎం మండల అధ్యక్షులు ఇసంపల్లి సైదులు ఆధ్వర్యంలో గురువారం మునిగలవీడులో జరిగిన ఉపాధి గ్రామసభలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజువారి వేతనం ఉపాధి కూలికి రూ.600 పెంచాలని,150 రోజులు పని నిర్వహించాలని,పని ప్రదేశంలో వసతులు కల్పించి పే స్లిప్పుల ద్వారా డబ్బులు చెల్లించాలని వినతి పత్రంలో కోరినట్లు చెప్పారు.కార్యక్రమంలో బైసా లింగయ్య యాకూబ్ వెంకటయ్య సత్తయ్య కిష్టయ్య నరసయ్య శ్రీను మల్సూరు వెంకట రాములు తదితరులు పాల్గొన్నారు.


## ముఖ్యమంత్రి, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- మార్చి 20. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడెం మండల కేంద్రం లో, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 42% శాతం బీసీ రిజర్వేషన్ కల్పించినందుకు గాను, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, దనసరి (అనసూయ) సీతక్క, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల చిత్రపటాలకు, కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో, ఘనంగా పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. వారికి ప్రత్యేక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య, కొత్తగూడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరబోయిన మొగిలి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా, మండల, గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పెట్రోల్ బాటిళ్ళతో వాటర్ ట్యాంక్ ఎక్కి దళితుల నిరసన

### - సర్వేనెంబర్ 121 ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ ఆందోళన.. ఘటన స్థలానికి చేరుకొని విరమింప చేసిన ఆర్డీఓ ఉమారాణి. నిర్మాణ పనులు నిలిపివేయాలని ఆర్డీఓ ఆదేశాలు జారీ



ప్రభుత్వ భూమిని కాపాడాలంటూ పెట్రోల్ బాటిల్లతో ట్యాంక్ పై నిరసన

నర్సంపేట మార్చి 20 (తెలంగాణ పత్రిక) నర్సంపేట పట్టణంలోని మహబూబాబాద్ రోడ్డు గల సర్వేనెంబర్ 121 ప్రభుత్వ భూమిని ఒక ప్రభుత్వ ఉద్యోగి అక్రమంగా భూమిని ఆక్రమించి భవన నిర్మాణం చేపడుతున్నారని అందుకు నిరసనగా నర్సంపేట పట్టణ భూ పోరాట కమిటీ ఆధ్వర్యంలో దళితులు నర్సంపేట పట్టణంలో బొంద బడి వద్దగల వాటర్ ట్యాంకును పెట్రోల్ బాటిళ్ళతో ఎక్కారు. వెంటనే అక్రమ గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకోవాలని అక్రమార్కులపై తగిన చర్యలు తీసుకోవాలని నినాదాలు చేశారు. కలెక్టర్ వచ్చేవరకు ఆందోళన విరమించేది లేదని దళిత సంఘాలు స్పష్టం చేశాయి. ట్యాంక్ పైకి ఎక్కి నిరసన తెలిపిన వారిలో మంద ప్రకాష్, వేల్పుగొండ రాజు,గొర్రె శాంతి, బాబు,పసునూరి యశోద,కంచర్ల మంగమ్మ, బొచ్చు వరమ్మ లు పెట్రోల్ బాటిళ్లతో ఆందోళన చేస్తున్న నేపథ్యంలో సమాచారం తెలుసుకున్న నర్సంపేట ఆర్డీవో ఉమారాణి, ఏసిపి కిరణ్ కుమార్, ఎంఆర్ఓ రాజేష్ తదితర అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని దళిత సంఘాల నాయకులతో మాట్లాడారు. సర్వేనెంబర్ 121 ప్రభుత్వ భూమిని సర్వే చేయించి హద్దులు వేస్తామని ఈ సందర్భంగా ఆర్డీవో హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూములు నిర్మాణ పనులు జరుగుతున్నాయని ఆరోపణలతో పరిశీలించిన ఆర్డీఓ పనులను నిలుపుదల చేశారు. పూర్తిస్థాయి నివేదికలు వచ్చేవరకు ఇలాంటి పనులు చేపట్టకూడదని సంబంధిత యాజమానికి ఆదేశించారు. తను చేస్తున్న నిర్మాణ పనుల భూమివీరాల డాక్యుమెంట్లను వెంటనే అందించాలని నిర్మాణదారునికి ఆర్డీఓ సూచించారు. సర్వేనెంబర్ 121 ప్రభుత్వ భూమి, అసైన్ భూములను గుర్తించి వాటిని రక్షించే బాధ్యత తీసుకుంటామని ఆర్డీఓ ఉమారాణి దళితులకు హామీ ఇచ్చారు. అనంతరం వాటర్ ట్యాంక్ ఎక్కి నిరసన తెలుపుతున్న దళితులను నిరసన విరమించి ట్యాంకుపై నుండి కింద



ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణం



ఘటన స్థలానికి చేరుకున్న అధికారులు

దింపారు.అనంతరం నిర్మాణ పనులను పరిశీలించిన ఆర్డీఓ పిల్లర్స్ సలాకులను ధ్వంసం చేయించారు.ఈ సందర్భంగా దళిత భూ పోరాట కమిటీ సభ్యులు మాట్లాడుతూ సర్వే నంబర్ 121 ప్రభుత్వ భూమిని ఒక ప్రభుత్వ ఉద్యోగి ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ నర్సంపేట మండల అధ్యక్షుడు బానోతు లక్ష్మణ్ నాయక్ వారికి అండగా ఉంటూ దళితులను బెదిరింపులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. అక్రమ దారులకు అండగా స్థానిక ఒక ఎస్సై ఉంటూ దళితులను బెదిరిస్తున్నారని వారు వాపోయారు. ఇప్పటికైనా సర్వేనెంబర్ 121 ప్రభుత్వ భూమి పట్ల హామీ ఇచ్చిన ఆర్డీఓ అందు కట్టుబడి ఉండాలని దళితులు కోరారు. ఈ కార్యక్రమంలో మంద ప్రభాకర్, కొమ్ముల నవీన్,గనిపాక శివ, బోడ సంజీవ, మంద సుధాకర్, గణిపాక ప్రశాంత్, మంద ప్రసాద్, ఇమ్మడి లొల్లి సురేష్, హనుమకొండ శ్రీధర్,పంజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈటెల రాజేందర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మద్దిశెట్టి

సత్తుపల్లి, మార్చి 20, (తెలంగాణ పత్రిక) మల్కాజ్ గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ కు బీజేపీ బీజేఎంసీ తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ మద్దిశెట్టి సామేలు హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపుకోవాలని మద్దిశెట్టి కోరారు.



# మహిళలు చదువుకుంటే కుటుంబంతోపాటు, సమాజం,దేశమే అభివృద్ధి చెందుతుంది:

## - మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి- పేదరికాన్ని మార్చేది విద్యనే.. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 20:నల్గొండ జిల్లా కేంద్రంలోని రామగిరి మహిళా డిగ్రీ కళాశాలలో కోటి రూపాయల ఎస్ డిఎఫ్ నిధులతో నిర్మించిన అదనపు తరగతి గదులను మంత్రి కోటిరెడ్డి వెంకటరెడ్డి ప్రారంభించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ చదువు ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమని, కుటుంబాలు బాగుపడాలంటే ప్రతి ఒక్కరు చదువుకోవాలి అన్నారు. ఇంటర్మీడియట్ విద్య జీవితాన్ని మార్చే సమయమని, అందువలన సమయాన్ని వృధా చేసుకోకుండా కష్టపడి చదివి పైకి రావాలని, సమాజంలో ఉన్నత స్థానంలో ఉన్న మహిళలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినిలు చదవాలన్నారు. రామగిరి మహిళా డిగ్రీ కళాశాలను దశలవారీగా అంచలంచలుగా అభివృద్ధి చేస్తున్నామని, అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని చెప్పారు. నిర్మాణంలో ఉన్న మరో నూతన బ్లాక్ ను త్వరలోనే ప్రారంభిస్తామని ,అంతేకాక బయోటెక్నాలజీ ల్యాబ్ ను పూర్తి చేయిస్తామని తెలిపారు. విద్యార్థినిలు సెల్ ఫోన్ ను తక్కువగా వాడాలని, సెల్ఫోన్ తో అనేక ఇబ్బందులు ఎదురవుతాయని చెప్పారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా జూనియర్ కళాశాలను బాగా అభివృద్ధి చేయడం జరిగిందని, 400 నుండి 3000 వరకు విద్యార్థుల సంఖ్యను పెంచడం జరిగిందని, అలాగే మహిళా డిగ్రీ కళాశాలకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, ఈ సంవత్సరం స్టేట్ ర్యాంకు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 65 ఏటీసీలను మంజూరు చేసిందని, నల్గొండ ఏటిసిని త్వరలోనే ప్రారంభించినట్లు మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో సాధికారత సాధించేందుకు విద్య చాలా ముఖ్యమన్నారు. అందువల్ల విద్యార్థినీ లు బాగా చదువుకోవాలని, తల్లిదండ్రులు ఎన్నో కష్టాలకు ఓర్చి పిల్లలను చదివిస్తారని, అందువల్ల కష్టపడి చడవాలన్నారు. ప్రభుత్వం కల్పించే ఉపకార వేతనాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అనంతరం మంత్రి ఎస్ఎల్బిసి కాలని ప్రభుత్వ మెడికల్ కళాశాల పక్కన మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించే పెట్రోల్ పంపు, రెస్టారెంట్ ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. కాగా 381 సర్వే నంబర్ లో పెట్రోల్ పంపు, రెస్టారెంట్ మహిళా సమాఖ్యల ద్వారా నిర్వహించేందుకుగాను రెండు ఎకరాల స్థలాన్ని సిద్ధం చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.అనంతరం ఎస్ ఎల్ బి సి బత్తాయి మార్కెట్లో నిర్మాణంలో ఉన్న తాగునీటి వాటర్ ట్యాంక్ ను తనిఖీ చేశారు .వాటర్ ట్యాంకు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ప్రిన్సిపల్ శ్రీనివాసరాజు,అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి, ప్రతీక్ ఫౌండేషన్ చైర్మన్ గోనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి తో పాటు, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్,తదితరులు ఉన్నారు.



# ఎస్సీ వర్గీకరణ మరియు బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మక విషయం

## - హామీల అమలులో చిత్తశుద్ధి చాటుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం- ఇందిరమ్మ రాజ్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ బడుగు బలహీన వర్గాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి





అనంతగిరి,మార్చి,20:(తెలంగాణ పత్రిక):–సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో అనంతగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మరియు బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మక విషయమని, దేశ చరిత్రలోనే ఇలాంటి బిల్లును చట్టబద్ధత చేసింది తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల %ఢ% పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి గారి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు ,ఎస్సీ వర్గీకరణ మరియు బీసీలకు 42% రిజర్వేషన్ సబ్ కమిటీలకు చైర్మన్గా వ్యవహరించి ఈ రెండిటిని చట్టాలలో అమలయ్యే విధంగా ప్రత్యేక కృషిచేసిన రాష్ట్ర భారీ నీటిపారుదల – పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి గారికి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ రెండు బిల్లులను చట్టసభలో ఆమోదం చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి అదేవిధంగా పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి గారికి స్థానిక శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి గారికి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారికి పాలాభిషేకం చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు బానోతు బాబు నాయక్ గుర్రం వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు ఈదుల కృష్ణయ్య మండల ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు మాజీ వైస్ ఎంపీపీ రామ అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు , బుర్ర నరసింహారెడ్డి, గాదె వెంకన్న ,కిరణ్ రెడ్డి, రాఘవరెడ్డి , బోడెపుడి సత్యనారాయణ ,హనుమంతు వెంకటేశ్వర్లు, కంటూ వేణు, మట్టపల్లి రామకోటయ్య, నాగేంద్రబాబు, బానోతు నాగార్జున, భూక్య రవి, మొక్క కాశి, హటియ నాయక్ ,గద్దె రామారావు, బానోతు వేణు, సుఖియా, వెంకటేశ్వర్లు, ముస్కు మధుసూదన్ రెడ్డి , సాదే కోటేశ్వరరావు ,ఉయ్యాల వీరయ్య గౌడ్ ,భూక్య బాబురావు, వేదాంత రావు, పల్లె సుక్కయ్య, కత్రం నాగేందర్ రెడ్డి, నారాయణ, నరేష్, కోటయ్య మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# ఎస్సీ వర్గీకరణ, బీసీలకు రిజర్వేషన్ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మక విషయం



మునగాల – ప్రతినిధి, మార్చి 20, (తెలంగాణ పత్రిక):ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మక విషయమని, దేశ చరిత్రలోనే ఇలాంటి బిల్లును చట్టబద్ధత చేయుటకు కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి మునగాల మండల కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి ధన్యవాదములు తెలియజేశారు. గురువారం మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ మరియు బీసీలకు 42% రిజర్వేషన్ బిల్లులను చట్టసభలో ఆమోదించడం చారిత్రాత్మక విషయమని, దేశ చరిత్రలోనే ఇలాంటి బిల్లును చట్టబద్ధత చేసింది తెలంగాణ రాష్ట్రంలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు కెప్టెన్ ఉత్తంకుమార్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42% రిజర్వేషన్ సబ్ కమిటీలకు చైర్మన్ గా వ్యవహరించి ఈ రెండిటిని చట్టాలలో అమలయ్యే విధంగా ప్రత్యేక కృషిచేసిన రాష్ట్ర భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ రెండు బిల్లులను చట్టసభలో ఆమోదం చేసిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అదేవిధంగా పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి స్థానిక శాసన సభ్యురాలు పద్మావతి చిత్ర పటాలకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలిశెట్టి బుచ్చి పాపయ్య, మార్కెట్ డైరెక్టర్, కోటేశ్వరరావు, మండల ఉపాధ్యక్షులు మట్టయ్య, సామేలు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాయి, పనస విజయ్, కొమ్ము ఈదా రావు, బేతం రామిరెడ్డి, చింతకాయల నాగరాజు, మండవ శ్రీను, పసుపులేటి గోపి, షేక్ నాగుల్ పాషా, కోటేశ్, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రెండవ రోజు పేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన ఇంతియాజ్ అహ్మద్

## అభినందించిన మౌలానా బకయతుల్లా,డాక్టర్ సర్ఫరాజ్ ఖాన్




యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 20పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ఉపవాస దీక్షలు పాటిస్తున్న నిరుపేద ముస్లిం కుటుంబాలకు మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ సౌజన్యంతో రెండవ రోజైన గురువారం నాడు మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఇంతియాజ్ అహ్మద్,ఇస్తియాక్ అహ్మద్ ల ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ఇస్లాంపూర మసీదు వద్ద నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఇస్లాంపుర మసీదు మౌలాన బకయతుల్లా,డాక్టర్ సర్ఫరాజ్ ఖాన్ లు మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా పవిత్ర రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలనే లక్ష్యంతో స్వచ్ఛందంగా నిత్యవసరాలు పంపిణీ చేస్తున్న ఇంతియాజ్ అహ్మద్,ఇస్తియాక్ అహ్మద్ ల సేవలను అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని సేవా కార్యక్రమాలు వారు చేపట్టాలని అల్లాహుతా లను వేడుకుంటున్నట్లు పేర్కొన్నారు.వీరు ఇరువురు సోదరులు పట్టణ ప్రజలకు చేస్తున్న సామాజిక సేవలకు ఎల్లప్పుడు తమ వంతు సహాయ సహకారా లు అందజేస్తామని అన్నారు. అనంతరం మైనార్టీ వెల్ఫేర్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఇంతియాజ్ అహ్మద్,జిల్లా ఉపాధ్యక్షు డు ఇస్తియాక్ అహ్మద్ లు మాట్లాడుతూ..నిరుపేద ముస్లింలకు అత్యంత పవిత్రమైన రంజాన్ మాసంలో నిరుపేద ముస్లిం కుటుంబాలకు ప్రతి ఏటా మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ సహకారంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.ప్రతి ఏటా లాగే ఈసారి కూడ మేరాజ్ గ్రూప్ హైదరాబాద్ వారి సౌజన్యంతో పట్టణంలోని పేద ముస్లిం కుటుంబాలకు సుమారు నాలుగు లక్షలతో ఒక్కొక్కరికి రూ.1500 విలువ గల నిత్యావసర సరుకులు రెండు రోజులపాటు పంపిణీ చేయడం జరిగిందన్నారు.తమ పై ఎంతో నమ్మకంతో ప్రతి ఏటా భువనగిరి పట్టణంలోని నిరుపేద ముస్లిం కుటుంబాలకు తమ వంతు సహాయంగా నిత్యవసర సరుకులు అందజేస్తున్న మేరాజ్ గ్రూప్ ఆఫ్ హైదరాబాద్ చైర్మన్ నదీమ్ ఖాన్ కు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు.పవిత్ర రంజాన్ మాసంలో పేదలను గుర్తించి వారికీ తమకు తోచిన సహాయం అందించా లన్నదే తమ లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు సయ్యద్ రఫీఖ్ అహ్మద్, కామ్రాన్ హుస్సేన్,ఎండీ గయాజ్ అహ్మద్ ఎండీ.మోఖ్తార్ అహ్మద్,ఆదిల్ షకీల్, రిదా మరియం కాఏ రా నాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగాది పర్వదినాన ప్రతి ఒక్కరికి 6 కేజీల నాణ్యమైన సన్న బియ్యం

## - స్వతంత్ర భారత దేశ చరిత్రలో 84 శాతం మందికి ఉచితంగా సన్నబియ్యం పంపిణి.- ప్రజా ప్రభుత్వం ప్రజల కొరకు అద్భుతమైన పరిపాలన అందిస్తుంది.- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



మఠంపల్లి, మార్చి 20,(తెలంగాణ పత్రిక) తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం రోజు (మార్చి–30) నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా ఇస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మఠంపల్లి మండలంలో మట్టపల్లి గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ, ధర్మకర్తలు సాధార స్వాగతం పలికారు. పూజార్లు వేదమంత్రాలతో ఆశీర్వాచనాలు అందజేసి స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. అనంతరం పాంచాంగ శ్రవణం కొరకు స్థల పరిశీలన, సభా ప్రాంగణ ప్రదేశాన్ని, వాహనాలను నిలుపు స్థలాన్ని ఆధికారులతో కలసి పరిశీలించారు. తదుపరి మట్టపల్లి ఆర్య వైశ్య సత్రం నందు రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి నుండి రాష్ట్రంలోని 84 శాతం జనాభాకి 6 కేజీల నాణ్యమైన సన్న బియ్యం ఇచ్చే పవిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రేడ్డి ని. ఆహ్వానించామని తెలిపారు.గతంలో ప్రజలకి ఇచ్చిన దొడ్డు రకం బియ్యం ప్రజలు తినకుండా 5 రూపాయలకే కోళ్లు ఫారం లకి, అమ్మటం జరిగి దుర్వినియోగం అయ్యాయని అందుకే నిరుపేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం ఇచ్చి ఎన్నికైన మొదటి రోజు నుండి ప్రజలకి ఉపయోగపడే విధంగా అద్భుతమైన పరిపాలన అందజేస్తున్నామని తెలిపారు. హుజూర్నగర్ నియోజకవర్గం,కోదాడ నియోజకవర్గం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మంత్రి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్టి జోన్ 2 రేంజ్ ఐజీ సత్యనారాయణ, ఎస్పీ కొత్తపల్లినరసింహ, అదనపు కలెక్టర్ పి రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాసులు,సి ఐ జి. చరమందరాజు, మఠంపల్లి ఎస్ ఐ పి. బాబు,ఆలయ ధర్మ కర్తలు చెన్నూరి విజయ్ కుమార్,మట్టపల్లి రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజీ నాయక్,మాజీ జడ్పిటిసి సింగారపు అరుణ సైదులు,మాజీ సర్పంచ్లు మాలోతు భీముడు నాయక్, ఆధురి కిషోర్ రెడ్డి, చిలక గురవయ్య,బోగాల పిచ్చి రెడ్డి సక్రు నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బచ్చల కూరి బాబు,కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రామిశెట్టి అప్పారావు నాయుడు, గంగసాని యల్లా రెడ్డి,నవీన్ నాయక్, నాగునాయక్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థులకు ఫ్యాడ్స్, పెన్నులు, కంపాక్స్ లు పంపిణి

## - ముఖ్య అతిధిగా సబ్ ఇన్స్పెక్టర్ బి. ప్రవీణ్ కుమార్ మునగాల





సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20(తెలంగాణ పత్రిక) : స్థానిక మునగాల మండల కేంద్రం లోని ట్రినీటి ఇంగ్లిష్ మీడియాం హై స్కూల్ విద్యార్థులకు ప్యాడ్స్, పెన్నులు, కంపాక్స్ భాక్స్ లు చార్లేట్ చారిటబుల్ ఫౌండేషన్ సూర్యాపేట సంస్థ వ్యవస్థాపక అద్యక్షులు జాటోతు డేవిడ్ రాజు, జనరల్ సెక్రటరీ జాటోతు శేఖర్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధి గా మునగాల సబ్ – ఇన్స్పెక్టర్ బి. ప్రవీణ్ కుమార్ పాల్గొని వారి చేతుల మీదుగా పదవ తరగతి విద్యార్థిని, విద్యార్థులకు ప్యాడ్లు, పేన్నులు ,జామెంట్రీ బాక్స్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు సెల్ ఫోన్లు ఎక్కువ గా వాడటం ద్వారా సైబర్ నేరాలకు గురి కావాల్సి వస్తుందని,పదవ తరగతి వరకు ఫోన్లు అతిగా వాడకుండా అవసరము మేరకే వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం ఏ.ఎ.స్సై శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ డయాల్ నెం. 100, సైబర్ నెం 1930 నెంబర్లను ప్రతి విద్యార్థి గుర్తుపెట్టుకొని అవసరమున్న మేరకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం చార్లేట్ చారిటబుల్ పౌడేషన్ అద్యక్షులు డేవిడ్ రాజు మాట్లాడుతూ సెల్ పోన్ కంటే పుస్తకము భవిషత్ ను తీర్చి దిద్దుతుందని, మీరు బాగా పరీక్షలు రాసి ఉన్నతమైన మార్కులు సంపాదించి తల్లి తండ్రులకు, స్కూల్ కు మంచి పేరు తేవాలని, మీ భౌవిషత్ కు పదవ తరగతి మార్కులు చాలా ఉపయోగ పడతాయాన్ని అన్నారు.ఈ కార్యక్రమం లో జాతీయ మానవ హక్కుల సంఘం మీడియా కన్వీనర్ దుర్గం ప్రభాకర్, పాఠశాల అధినేత జానకీ వనజ, ప్రిన్సిపాల్ ముల్లంగి జాకబ్ రాజు ఉపాధ్యాయ బృందం, ఏర్పుల క్రిస్టోఫర్, జిల్లపెల్లి సైదులు తదితరులు పాల్గోన్నారు.

# అండర్ డ్రైనేజ్ ను వెంటనే ఏర్పాటు చేయాలి

## సీపీఎం కార్యదర్శి జహంగీర్.

తుర్కపల్లి ,మార్చి 20( తెలంగాణ పత్రిక)అండర్ డ్రైనేజ్ ను ఏర్పాటు చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలో సిపిఎం పార్టీ పోరుబాట కార్యక్రమంలో భాగంగా ఏడవ వార్డులోని ఎస్సీ కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో చాలా చోట్ల సీసీ రోడ్లు వేసి డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటు చేయకుండా పాలకులు, ప్రభుత్వ యంత్రాంగం కాలయాపన చేసిందని అన్నారు. సీసీ రోడ్ల వెంబడి నీరు ఇండ్లలోకి వచ్చి చేరుతుందని , ఇరుగుపొరుగు ఇండ్లు వాళ్ళు ప్రతినిత్యం గొడవ పడుతూ ఉండడం జరుగుతుందని, క్రిమి కీటకాలు దోమలు విపరీతంగా వచ్చి ఇండ్లలో చేరుతున్నాయని, చిన్నపిల్లలు ఆ నీటితో ఆడుకుంటున్నారని, వెంటనే అధికారులు ప్రభుత్వం స్పందించి యుద్ధ ప్రాతిపదికన తుర్కపల్లి మండల కేంద్రంలోని అన్ని వీధులకు మోరీలు ఏర్పాటు చేసి పెద్ద డ్రైనేజీని కలిపి ఊరు చివరన పెద్ద గుంట



ఏర్పాటు చేసి మోరీల వాటర్ ను ఆ గుంతలోకి పంపేంచే విధంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ లింగయ్య, గడ్డమీద నరసింహ, తూటి వెంకటేశం, బిచాల సంతోష్, కోట లక్ష్మయ్య, బర్ల కృష్ణ, కోట ప్రభాకర్ కాలనీవాసులు ఒగ్గు వెంకటరమణ, ఒగ్గు ప్రశాంత్ , కోట కనకరాజు, మంజుల, పోచమ్మ, బాలమణి, మధు, అంజమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# మండల సమైక్య కార్యాలయంలో వివోలకు శిక్షణ కార్యక్రమం



అనంతగిరి,మార్చి,20(తెలంగాణ పత్రిక):సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల కేంద్రంలో మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం మానవ అభివృద్ధి విభాగంలో భాగంగా మానవ అక్రమ రవాణా, లైంగిక వ్యాపారం, సైబర్ ఆధారిత, అంశాల పైన గ్రామ సంఘాల ఓబి లకు గ్రామ సంఘాల అసిస్టెంట్లకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అనంతగిరి ఎమ్మార్వో హిమబిందు పాల్గొని మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అంటే ఏమిటి మానవక్రమ రవాణా ఎలా చేస్తారు. అక్రమ రవాణాలలో ఎవరిని టార్గెట్ చేస్తారు. ఏ విధంగా మాయ మాటలతో తప్పు దోవ పట్టిస్తారు. ఎటువంటి ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్తారు మంచి ఉ పాధి కల్పిస్తామని ఏలా నమ్మిస్తారు తిరిగి అక్రమ మానవ రవాణా చేయడంలో ఎవరెవరు కీలకపాత్ర వహిస్తారు. ఎవరు ఎవరు మధ్యవర్తులుగా వ్యవహరిస్తారు.తదితర అంశాల పైన వివరించారు. అనంతరం ఏపిఎం లక్ష్మీ మాట్లాడుతూ సైబర్ ఆధారిత నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని మహిళలు ముందు జాగ్రత్తగా ఉండాలని ఎవరైనా మీకు డబ్బులు వచ్చినాయి మీ ఓటిపి నంబర్ చెప్పండి మీకు డబ్బులు వేస్తాము అని ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులకు ఫోన్ చేస్తే ఈ పరిస్థితిలో వాళ్లకు మన ఓటీపీ గాని మన సమాచారం ఏమీ కూడా ఇవ్వకూడదని అన్నారు. ప్రతి మహిళ మానవ అక్రమ రవాణా నిషేధిత గంజాయి క వ్యాపారం చేసేవాళ్లు శిక్షలు ఏ విధంగా ఉంటాయి వాటికి సంబంధించిన సెక్షన్లు శిక్షలు జరిమానాల గురించి వివరించారు.పిల్లలకు మహిళలకు సైబర్ నేర ఆధారిత నేరాలు జరిగినప్పుడు వెంటనే మహిళలు ఈవోలు స్పందించవలసిన టోల్ ఫ్రీ నెంబర్ ల గురించి వివరించారు. ప్రతి గ్రామ సంఘం అధ్యక్షురాలు గ్రామ సంఘాల వివోఏలు మానవ అక్రమ రవాణా లైంగిక వ్యాపారం సైబర్ ఆధారిత నేరాలు మద్యం విక్రయాలు ,గంజాయి స్మైలింగ్ జరగకుండా మీ గ్రామంలో ఉన్న మహిళా సంఘ సభ్యులకు టీనేజ్ ఆడపిల్లలకు రక్షణ కల్పించవలసిన బాధ్యత మీపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిసి, వివోలు, ఓబీలు పాల్గొన్నారు.

# మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 20 ఎమ్మార్పీఎస్ చేసిన 30 సంవత్సరాల ఉద్యమ ఫలితం ఫలించందని నేరేడుచర్ల మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు యడవల్లి అరుణ్ మాదిగ పెంచికలదిన్నె లో అన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అసెంబ్లీలో చట్టం బిల్లు చేయటం జరిగింది.గురువారం పెంచికలదిన్నెలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పలు మండల నాయకులు గ్రామ శాఖ నాయకులు పాలాభిషేకాలు చేశారు మిఠాయిలు తిని పించుకున్నారు. అనంతరం స్వీట్స్ పండ్లు పంపిణీ చేశారు.డప్పు వాయిద్యలతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు ,ఉమ్మడి నేరేడుచర్ల మండల కళాకారుల అధ్యక్షులు దోరేపల్లి వెంకటేశ్వర్లు మాదిగ,మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వూట్కూరి భార్గవ్ సైదులు, బి ఎల్ ఓ నాగరాజు ఎడవల్లి రాములు గ్రామ శాఖ



ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు ఎడవల్లి నాగరాజు కార్యదర్శి ఒగ్గు సైదులు, పత్తేపురం గ్రామ అధ్యక్షుడు ఒగ్గు వీరబాబు సింగిల్ విండో వైస్ చైర్మన్ దుబాసి పిచ్చయ్య పసుపులేటి కృష్ణమూర్తి దూరపల్లి రవి పెద్దపంగా సురేష్ బాబు సైదులు చంద్రయ్య లచ్చయ్య పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థిని, విద్యార్థులకు అల్ ద బెస్ట్ చెప్పిన జిల్లా కలెక్టర్.....



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) మార్చి 20ఈనెల 21 నుండి జరగబోవు పదవ తరగతి పరీక్ష కు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.గురువారం రోజు మండల విద్యాధికారులు, పరీక్ష సెంటర్ల చీఫ్ సూపరింటెండెంట్లు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టరు హనుమంతరావు జూమ్ మీటింగ్ ద్వారా ర నిర్వహించారు.జిల్లా కలెక్టర్ మాట్లడుతూ జిల్లా లో పదవ తరగతి పరీక్ష కు 8632 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు హాజరవుతున్నారు.50సెంటర్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, అందుకుగాను చీఫ్ సూపర్డెంట్లు 50 మంది, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు 50 మంది, ఇన్విజిలేటర్స్ 576 మంది ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పదవ తరగతి తరగతి పరీక్షలు సజావుగా జరగడానికి అన్ని ఏర్పాటు పూర్తి చేయడం జరిగిందని . ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పదవ తరగతి పరీక్షలు నిర్వహించేలా చీఫ్ సూపరింటెండెంట్లు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లకు తగిన సూచనలు ఇచ్చారు.ఈ మీటింగ్ లో జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ ,అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ రఘురాం రెడ్డి గారు, వివిధ మండలాల విద్యాధికారులు,చీఫ్ సూపరింటెండెంట్లు మరియు డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## కథనరంగంలో కేటీఆర్ తో కలిసి కదం తొక్కేందుకు తరలిన బిఆర్ఎస్ కార్యకర్తలు

## 45 వార్డులో బిఆర్ఎస్ ర్యాలీని ప్రారంభించిన గండూరి కృపాకర్



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20(తెలంగాణ పత్రిక): జిల్లా కేంద్రంలోని టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించనున్న జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి పట్టణంలోని అన్ని వార్డుల నుంచి బిఆర్ఎస్ కార్యకర్తలు కేటీఆర్ తో కలిసి కదం తొక్కేందుకు తరలి వెళ్లారు. జిల్లా కేంద్రంలోని 45వ వార్డులో జిల్లా నాయకులు గండూరి కృపాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారీ ర్యాలీని ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మభ్యపెడుతుందన్నారు. రైతులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీసేందుకు బిఆర్ఎస్ ఉద్యమ కార్యచరణ రూపొందిస్తుందన్నారు. ప్రజలు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల అమలుకు ప్రజాక్షేత్రంలో ప్రజల పక్షాన బిఆర్ఎస్ పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పెద్దింటి కృష్ణారెడ్డి, ముత్యాల అనిల్, కుక్కడపు బిక్షం, సందీప్, వేణు, కార్తీక్, పందిరి జానయ్య, చిలువేరు సంతోష్, కొలిశెట్టి సుమన్, బి.వి.రెడ్డి, పవన్, లింగరాజు, రమేష్, రవ్వ రాంబాబు, వర్షిత, బురెడ్డి కృష్ణారెడ్డి, అఫ్జల్ తదితరులు పాల్గొన్నారు.



## నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

# ఇఫ్తార్ విందు కార్యక్రమం

నేరేడుచర్ల తెలంగాణ పత్రిక మార్చి 20 నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి ఆధ్వర్యంలో గురువారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని పోస్ట్ ఆఫీస్ రోడ్ లో ఉన్న మసీదులో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇవ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు జిలకర రామస్వామి జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి డిస్టిక్ చైర్ పర్సన్ బట్టు మధు క్లబ్ పూర్వ కార్యదర్శి దొండపాటి అప్పిరెడ్డి మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులందరూ అల్లా దేవుని ఆశీస్సులు ఉండాలని మనమందరం ఐకమత్యంతో సమాజంలో సుఖశాంతులతో ఉండాలని అల్లా దేవుని మనందరిపై ఆశీస్సులు చూపించాలని కోరనైనది ఈ కార్యక్రమంలో లయన్ ఎం జె ఎఫ్ కట్ట శ్రీనివాస్ రెడ్డి క్లబ్ సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి చిత్రం విశ్వనాథ్ చిలక రాజు శ్రీను సురకారపు వెంకన్న



మూలగుండ్ల వెంకట్ రెడ్డి ఉప్పాల లక్ష్మారెడ్డి దొండపాటి భిక్షా రెడ్డి ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ఖాదర్ భాయ్ క్లబ్ కోశాధికారి ఎస్ కే యూసుఫ్ ఖాజావలి కాసిం సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# తప్పుల తడకగా ఉన్న రాష్ట్ర బడ్జెట్ ను సవరించాలి

**- యంసిపిఐ ( యు) వ్యవస్థాపక నేత అసెంబ్లీ టైగర్ కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు జయప్రదం చేయండి యంసిపిఐ ( యు) రాష్ట్ర క్లాసుల్లో రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపు**



సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20(తెలంగాణ పత్రిక ): తప్పుల తడకగా ఉన్న రాష్ట్ర బడ్జెట్ను సవరించాలని సిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గోదగో నీ రవి తెలిపారు.గురువారం జిల్లా కేంద్రం లోని పద్మశాలి భవన్ లో జరుగుతున్న యంసిపిఐ(యు) రాష్ట్ర స్థాయి క్లాసులు కామ్రేడ్ యస్ కే నజీర్ అధ్యక్షతన రెండో రోజు ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 19 న అసెంబ్లీ లో ప్రవేశ పెట్టిన బడ్జెట్ లో అనేక అసమానతలు ఉన్నాయి అని తెలిపారు.ప్రధానంగా జనాభా లో 56’/, ఉన్న బిసి లకు కేవలం 11 వేల కోట్ల రూపాయలు కెటాయించటం ఏ మేరకు శాస్త్రీయం అని దీన్ని సవరించాలన్నారు.ఆరు గ్యారంటీ ల అమలు కు నిధులు అవసరం అయితే కార్పోరేట్ శక్తులపై ట్యాక్సీ లు విధించాలని డిమాండ్ చేశారు. మే 12, 2025 నుండి మే 12 ,2026 వరకు సూర్యాపేట జిల్లా ఏపూరు ముద్దు బిడ్డ యంసిపిఐయు వ్యవస్థాపక నేత కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ శతజయంతి వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించాలని తీర్మానించారు. మే 12 న వరంగల్ జిల్లా లో కామ్రేడ్ ఓంకార్ స్మారక స్థూపం ఉన్న మచ్చా పూర్ వద్ద పెద్ద ఎత్తున శతజయంతి ప్రారంభ సభ నిర్వహిస్తున్నట్లు ఈ సభకు అన్ని వామపక్ష, సామాజిక, ప్రజాస్వామిక శక్తులను, పార్టీలను ఆహ్వానించాలని నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశం లో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, వరికుప్పల వెంకన్న, వస్కుల మట్టయ్య, గోనె కుమారస్వామి, ఎన్ రెడ్డి. హంసా రెడ్డి,మంద రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు పోతుగంటి కాశీ, జిల్లా నాయకులు ఏపూరి సోమన్న, నక్క శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేను కలిసిన స్థానిక ముస్లింలు

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 20 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ వలిగొండ:వలిగొండలోని ముస్లింలు గురువారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముస్లీం మైనార్టీలకు సంబంధించి చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనుల విషయమై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగాఉన్న ముస్లీం స్మశాన వాటిక(ఖభరస్తాన్) ప్రహరీ గోడ నిర్మాణానికి గతంలో ఇచ్చిన హామీ మేరకు నిధుల మంజూరుకై ఆమోదించారు. రూ. 26 లక్షల అంచనా వ్యయంతో రూపొందించిన ప్రతిపాదనలకు గాను రూ. 20 లక్షలు ఎస్ డి ఎఫ్ నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. తర్వాత క్రమంలో షాదీఖానా నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. స్మశాన వాటికకు ప్రహరీ నిర్మాణ నిమిత్తం నిధులు మంజూరు చేయడంపట్ల స్థానిక ముస్లింలు జామా మజీద్ కమిటీ తరపున ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మజీద్ కమిటీ అధ్యక్షుడు ఎండి. ఆఖిల్ పాషా, అబ్దుల్ హాఫీజ్, అబ్దుల్ సమద్ , గులాం సందాని, ఎండి. ఖుర్షీద్, షర్ఫుద్దీన్,



సయ్యద్ బాబా, ఇస్మాయిల్, దాదాఫకృద్దీన్, మక్సుద్ ఖాన్, ఎస్ దాని, సైదాని, సాదక్, రసూల్, జానీ, గఫార్ ,అహ్మద్, వలి, మహమూద్ , ఆజం, జా హెద్,అబ్బు,రఫీ, మండల పరిషత్ మాజీ కో-ఆప్షన్ మెంబర్ రసూల్, ఎండి.యూసుఫ్, ఇమామ్ రహమత్ రజా, మౌజన్ జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# పది పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి

గుండాల, తెలంగాణ పత్రిక పది పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించు కోవాలని మండల విద్యాశాఖ అధికారి మన్నే. అగ్గి రాములు అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుండాల పరీక్ష కేంద్రాన్ని గురువారం ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలు133, బాలురు 117పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని ఎవరు ఎలాంటి భయభ్రాం తులకు గురికా కుండా సమయానుకూలంగా విధిగా పరీక్షలకు హాజరై పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణత సాధించి పాఠశాల, తల్లిదండ్రులకు గ్రామానికి



మంచి పేరు తేవాలని విద్యార్థులకు సూచించారుపరీక్ష కేంద్రంలోని మాలిక వసతులను పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు.

# ఆరూరు గ్రామంలో బొడ్రాయి పునర్నిర్మానం చేయుటకు కమిటీల ఎన్నిక



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 20. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ఆరూరు గ్రామం వలిగొండ మండలం యాదాద్రి భువనగిరి జిల్లా అరూరు గ్రామంలో బొడ్రాయి పునర్నిర్మాణము మరియు ఊర చెరువుకట్ట మైసమ్మ గుడి నిర్మాణము మరియు చెన్నకేశవ స్వామి కళ్యాణ మహోత్సవం గ్రామ పెద్దలు అఖిలపక్ష నాయకులు గ్రామ యువకులు గ్రామ ప్రజలు సమావేశమై అన్ని కులాల నుండి బాధ్యులను ఎంపిక చేసి కమిటీ వేయబడినది ఈ కమిటీ చెన్నకేశవ స్వామి తీర్థం వరకు ఈ గుడి నిర్మాణము మరియు బొడ్రాయి పునర్నిర్మాణము పూర్తి చేయుటకు నిర్ణయించడం జరిగింది అన్ని కమిటీలను సమన్వయము చేసే బాధ్యత గాలిచైర్మన్ గా ప్రముఖ పారిశ్రామికవేత్త %జ.చీ% రెడ్డి గారిని ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిట్టి డి జనార్దన్ రెడ్డి గారు బండారు బండారు నరసింహ రెడ్డి గారు జినుకలదానయ్య బుర్ర నరసింహ చిలకమర్రి కనకాచారి ఆవుల స్వామి బండి రవికుమార్ కళ్లెం బాల శంకర్ నిమ్మలరవికుమార్ ఆవుల సత్యనారాయణ చిలుక మర్రి బ్రహ్మాచారి పోలేపాక చంద్రయ్యపోలేపాక యాదయ్య వేముల నరసింహ వేముల ఎట్టయ్య పోలేపాక నరసింహ పోలేపాక కుమార్ కో డితలనాగరాజుఓరుగంటి రామచంద్రం ఆవుల అంజయ్య మర్రి వెంకటేశం బాసాని శ్రీను మర్రి నాగరాజు వెంపటి మహేష గ్రామప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆట పాటలతో అక్షర విజ్ఞానం

పెద్దపల్లి : పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పలు సంస్కరణలు అమలు చేస్తోంది. బాల బడుల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యమిస్తోంది. ఇప్పటికే మినీ అంగన్వాడీ కేంద్రాలను ఉన్నతీకరించారు. విద్యా సంవత్సరం ఆరంభం కావడంతో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ఆట పాటలతో అక్షరాలు నేర్పించడానికి చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా చిన్నారులకు సరళ భాషలో బోధించేందుకు ఈసారి కొత్తగా పుస్తకాలు ముద్రించారు. బోధనపై జిల్లాల్లో ఎంపిక చేసిన కొందరు ఉపాధ్యాయినులకు శిక్షణ ఇచ్చారు. కాగా చిన్నారులకు తొలిసారిగా ఆకర్షణీయ రంగుల్లో ఏకరూప దుస్తులు పంపిణీ చేయాలని నిర్ణయించారు. ప్రభుత్వ భవనాలు, పాఠశాలల సముదాయాల్లోని కేంద్రాల పిల్లలకు అందజేయడానికి దుస్తులను సిద్ధం చేస్తున్నారు. పిల్లల్లో సమానత్వం కనిపించేలా తొలిసారిగా అంగన్వాడీ కేంద్రాలకు ఆకర్షణీయ రంగుల్లో ఏకరూప దుస్తులు పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నారు.

## శ్రీ పద్మావతి గోదా దేవి వెంకటేశ్వర కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న, స్థానిక ఎమ్మెల్యే కుంభం



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 20 యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం మాందాపురం గ్రామంలో శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కల్యాణం వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామి వారిని దర్శించుకున్న భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ సోలిపురం సాగర్ రెడ్డి గ్రామ శాఖ అధ్యక్షులు నవీన్ మండల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మహాజన నేత మంద కృష్ణ మాదిగ చిత్ర పటానికి పాలాభిషేకం చేసిన ఎం ఈ ఎఫ్ నాయకులు




సూర్యాపేట : మహా జననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ గత 30 సంవత్సరాల సుదీర్ఘ కాలం పోరాటం చేసి సుప్రీం కోర్టు తీర్పు ద్వారా అసెంబ్లీలో బిల్లు పాస్ చేయించేంతవరకు అలుపెరగని పోరాటం చేసిన మంద కృష్ణ మాదిగ కి సూర్యాపేట జిల్లా ఎం ఈ ఎఫ్ అధ్యక్షులు వల్లపట్ల కృష్ణ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి జానయ్య, గౌరవ అధ్యక్షులు బరిపేట ప్రభాకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ అత్తయ్యపురం లింగయ్య, అయోధ్య,మహిళా ఉపాధ్యక్షురాలు మహిళా దారజ్యోతి,మహిళా సహాయ కార్యదర్శి గుద్దేటి శారద, డివిజన్ ప్రధాన కార్యదర్శి పిడమర్తి సంపత్, వర్కింగ్ ప్రెసిడెంట్ మామిడి స్వామి, సీనియర్ నాయకులు వల్లపట్ల దయానంద్,ఉబ్బ పెల్లి బాలయ్య, దామెర్ల లాలయ్య, ఇరుగు యాదగిరి, నవీల వెంకన్న, కే రామయ్య,దున్న శ్యాము,బట్టు గోపి, కోట యాదగిరి,మండల డివిజన్ జిల్లా నాయకులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## పదవ తరగతి పరీక్షలకు సర్వం సిద్ధం:ఎంఈఓ లక్ష్మణ్ నాయక్




తెలంగాణ పత్రిక,వేములపల్లి మార్చి 20:నేటి నుంచి వచ్చే నెల ఏప్రిల్ 04 వ తేది వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు సిద్ధం చేయడం జరిగిందని ఎంఈఓ లక్ష్మణ్ నాయక్ తెలిపారు. మండల పరిధిలో రావులపెంట, మోడల్ స్కూల్ వేములపల్లి 2 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు.242 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతున్నారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని తెలిపారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్ నందు పొందుపరిచిన విధంగా సమయానికి చేరుకోవాలని అన్నారు. అభ్యర్థులు తమవెంట పరీక్షా హాల్ లోకి సెల్ ఫోన్లు, ట్యాబ్, పెన్ డ్రైవ్, బ్లూటూత్, ఎలక్ట్రానిక్ వాచ్, కాలిక్యులేటర్లు, వాలెట్లు,వంటివి తీసుకువెళ్లడానికి అనుమతి ఉండదని చెప్పారు.

## లా అండ్ ఆర్డర్ అమలులో వనపర్తి జిల్లా ముందుండాలి

వనపర్తి జిల్లా ప్రతినిధి మర్చ్ 20 తెలంగాణ పత్రిక: మెగా వైద్య శిబిరం ప్రారంభ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి లా అండ్ ఆర్డర్ అమలులో వనపర్తి జిల్లా ముందుండాలని, ఆరోగ్య మంత్రమైన పోలీస్ వ్యవస్థ ఏర్పాటుకు ప్రతి ఒక్కరు పాటుపడాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లాపోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్య శిబిరాన్ని ఆయన కలెక్టర్, ఎస్పీలతో కలిసి ప్రారంభించారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరు, వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యవంతంగా ఉండాలని కోరుకుంటూ ఈ మెఘ వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసిన జిల్లా పోలీస్ శాఖను ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సైతం, పోలీసు వైద్య సదుపాయాలపై, ప్రజా వైద్యంపై ప్రత్యేక దృష్టి సారించారని అందుకు అనుగుణంగానే వనపర్తి జిల్లాకు 502 బెడ్డెడ్ హాస్పిటల్ ను మంజూరు చేశారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వనపర్తి జిల్లా ఆస్పత్రిలో అందించే వైద్యం పట్ల ప్రత్యేక దృష్టి సారించామని కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధతో అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి, ఎస్పీ రావుల గిరిధర్, డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సభ్యులు, పోలీస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ఉగాది పర్వదినాన ప్రతి ఒక్కరికి

# 6 కేజీల నాణ్యమైన సన్న బియ్యం

**- స్వతంత్ర భారత దేశ చరిత్రలో 84 శాతం మందికి ఉచితంగా సన్నబియ్యం పంపిణీ- ప్రజా ప్రభుత్వం ప్రజల కొరకు అద్భుతమైన పాలన అందిస్తుంది రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి**

హుజూర్ నగర్, నియోజక వర్గ ఇన్చార్జి, మార్చి 20 (తెలంగాణ పత్రిక) తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినం రోజు (మార్చి-30) నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరికి 6 కేజీల సన్నబియ్యం ఉచితంగా ఇస్తామని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మఠంపల్లి మండలంలోని మట్టపల్లి గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి లతో కలిసి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి యన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ, ధర్మకర్తలు సాదరంగా స్వాగతం పలికారు. పూజార్లు వేదమంత్రాలతో ఆశీర్వాచనాలు అందజేసి స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి ప్రసాదాలు అందజేశారు. అనంతరం పాంచాంగ శ్రవణం కొరకు స్థల పరిశీలన, సభా ప్రాంగణ ప్రదేశాన్ని, వాహనాలను నిలుపు స్థలాన్ని అధికారులతో కలసి పరిశీలించారు.

తదుపరి మట్టపల్లి ఆర్య వైశ్య సత్రం నందు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ





ప్రముఖ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి నుండి రాష్ట్రంలోని 84 శాతం జనాభాకి 6 కేజీల నాణ్యమైన సన్న బియ్యం ఇచ్చే పవిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రేడ్డిని ఆహ్వానించామని తెలిపారు.గతంలో ప్రజలకి ఇచ్చిన దొడ్డు రకం బియ్యం ప్రజలు తినకుండా 5 రూపాయలకే కోళ్ల ఫారం లకి,అమ్మటం జరిగి దుర్వినియోగం అయ్యాయని అందుకే నిరుపేదల ఆకలి తీర్చేందుకు సన్న బియ్యం ఇచ్చి విప్లవాత్మక మార్పు తీసుకరాబోతున్నమని తెలిపారు.ప్రజా ప్రభుత్వం ఎన్నికైన మొదటి రోజు నుండి ప్రజలకి ఉపయోగపడే విధంగా అద్భుతమైన పరిపాలన అందజేస్తున్నామని తెలిపారు. హుజూర్నగర్ నియోజకవర్గం,కోదాడ నియోజకవర్గం ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని మంత్రి పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మల్టి జోన్ 2 రేంజ్ ఐజీ సత్యనారాయణ, ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ వి రాంబాబు, ఆర్డీఓ శ్రీనివాసులు,ఈఓ నవీన్,ఆలయ ధర్మ కర్తలు చెన్నూరి మట్టపల్లి రావు, విజయ్ కుమార్,అధికారులు, సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కబర్దార్ కేటీర్ ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడు

**- కాంగ్రెస్ నాయకులపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే నాలుక చీరేస్తం - రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరావు,మునిసిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ**

సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20(తెలంగాణ పత్రిక ): టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావానికి సూర్యాపేటకు వచ్చి కాంగ్రెస్ నాయకులపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నావు ఖబర్దార్ కేటీఆర్ నోరు అదుపులోకి పెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని అన్నారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరావు, మాజీ మునిసిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేణి శ్రీనివాస్,పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ మాట్లాడుతూ పది సంవత్సరాలు మంత్రిగా పనిచేసిన నీవు హుందాగా మాట్లాడాల్సినది పోయి ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు.మేం తలుచుకుంటే నీ కంటే ఎక్కువ భాష మాట్లాడొచ్చు ప్రజలు అన్ని గమనిస్తున్నారు. అధికారం పోయి నీవు మాట్లాడుతున్నావు ప్రజాస్వామ్యంలో హుందాగా ఉండాలని



సూచిస్తున్నాము లేకపోతే నీకంటే ఎక్కువ మేము మాట్లాడగలమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధ్యక్షులు ఎలిమినేటి అభినయ్, అబ్దుల్ రహీం, వీరన్న నాయక్, రుద్రంగి రవి రుద్రంగి రవి, రెబల్ శీను, నాగుల వాసు, రావుల రాంబాబు, తంగేళ్ల కరుణాకర్ రెడ్డి, ఆలేటి మాణిక్యం, సిరివెళ్ల శబరినాద్,శకుంతల తదితరులు.

## వన్ నేషన్, వన్ ఎలక్షన్, జయంతి ఉత్సవాలు దిగ్విజయం చేయాలి, అటల్ బిహారీ వాజ్పేయి జయంతి.బిజెపి మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 20. భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ అధ్యక్షుడు శ్రీ బోళ్ల సుదర్శన్ ఆధ్వర్యంలో వన్ నేషన్ - వన్ ఎలక్షన్, మరియు శ్రీ మాన్య అటల్ బిహారీ వాజ్పేయి గారి శతజయంతి ఉత్సవాల సంబంధించి వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి గారు హాజరు కావడం జరిగింది. వారు మాట్లాడుతూ దేశంలో ఒకేసారి అన్ని ఎన్నికలు నిర్వహించడం ద్వారా ప్రజల పైన చాలా ఆర్థిక భారాన్ని తగ్గించవచ్చు అని, అదేవిధంగా ప్రభుత్వాలు ప్రజలకు అందించే సంక్షేమ ఫలాలు ఎలాంటి అవరోధాలు లేకుండా అందించవచ్చని వారు తెలియజేయడం జరిగింది. ఈ అంశాలను అందరు కార్యకర్తలు తమ తమ గ్రామాల్లో చర్చగోష్టులు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాల్సిందిగా తెలియజేశారు. అదేవిధంగా మాజీ ప్రధాని మాన్యశ్రీ అటల్ బిహారీ వాజ్పేయి గారి శతాజయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని కార్యకర్తలను కోరారు. వాజ్పేయి గారు చేసినటువంటి సేవలను ప్రజలకు తెలియజేసి, వారి పైన కళారూపాలను రూపొందించి జిల్లాలో జరిగే వర్క్ షాప్ లో ప్రదర్శించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అటల్ శతజయంతి జిల్లా కన్వీనర్ కొప్పుల యాదిరెడ్డి, వన్ నేషన్ వన్ ఎలక్షన్ మండల కో కన్వీనర్ మంద నరసింహ, అటల్ శతజయంతి మండల కన్వీనర్ లోడే లింగస్వామి, మాజీ ఉపసర్పంచ్ మైసొల్ల మచ్చ గిరి జిల్లా నాయకులు కందుల తానేష ,బచ్చు శ్రీనివాస్, మండల నాయకులు డోగి పర్తి సంతోష్, అప్పిశెట్టి సంతోష్, ఎదురుగట్ల వెంకటేశం, మందుల నాగరాజు, యువమోర్చా నాయకులు బుంగమట్లమహేష్, రే గురి అమరేందర్ ఆమనగంటిశివకుమార్, మోర్చాల అధ్యక్షులు పల్లెర్ల నరసింహ, కొత్త రామచంద్ర యాదవ్, పాతకోట నరేష్, జంగయ్య ,నాగేల్లి పాండు, కీర్తి వెంకటేశం, రావుల పద్మారెడ్డి తదితర కార్యకర్త బంధువులు పాల్గొన్నారు.

## మానవ అభివృద్ధి అంటే

# ఆర్థిక గణాంకాలే కాదు.. ధర్మార్జున్




సూర్యాపేట జిల్లా ప్రతినిధి మార్చి 20 (తెలంగాణ పత్రిక ) : మానవ అభివృద్ధి అంటే ఆర్థిక గణాంకాలే కాదు మనిషి సంతోష కర జీవితాన్ని పరిగణనలోకి తీసు కోవాలని తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మార్జున్ అన్నారు. భూటాన్ రాజదాని థింపు నగరంలో గురువారం అంతర్జాతీయ ఇంటర్నేషనల్ హ్యాపీనెస్ డే సందర్భంగా జరిగిన మానవాభివృద్ధి - హ్యాపీనెస్ ఇండెక్స్ అనే అంశంపై అంతర్జాతీ య సెమీనార్ లో ఆయన మాట్లాడుతూ వివిధ దేశాలు తమ దేశ అభివృద్ధి కొలమాణాలలో గాని ఐక్యరాజ్యసమితి చేసే కొలమానాలలో గాని మానవ అభివృద్ధి సూచికల్లో ఆర్థిక అంశాలనే కాకుండా మనిషి యొక్క సంతోష స్థాయి సూచికలు హ్యాపీ నెస్ ఇండెక్స్ కూడా పరిగణనలోకి తీసుకోవాలని ప్రతిపాదించి దశాబ్దాల పాటు ఐక్యరాజ్యసమితిలో కొట్లాడి ఐక్యరాజ్యసమితిలో ఆమోదింపజేసిన ఘనత భూటాన్ దేశానికి దక్కుతుంది అన్నారు.మానవ అభివృద్ధి కొలమానములో హ్యాపీనెస్ ఇండెక్స్ కూడా చేర్చాలనే ప్రతిపాదనను అంగీకరించి అంతర్జాతీ య హ్యాపీనెస్ డే ను జరపటానికి అంగీకరించి మార్చి 20 తేదీని ఇంటర్నేషనల్ హ్యాపీ నెస్ డే గా ప్రకటించడం జరిగింది . గౌతమ బుద్ధుని బోధనలు ఆదర్శంగా మానవతా విలువలు ఆదర్శంగావున్న భూటాన్ లో ఈ చర్చ జరగడం ఎంతో చారిత్రాత్మ కంగా భావిస్తున్నాం అన్నారు. గౌతమ జీవన పోరులో ప్రపంచీకరణ వస్తూ వ్యామోహ మార్కెటికరణ వెంట పరుగెడుతున్నారు ఈ క్రమంలో మనిషి సంతోషాన్ని కోల్పోతున్నారని అన్నారు . సెమినార్ ను భూటాన్ నోర్బులింగ్ యూనివర్సిటీ మరియు బుద్ధి స్ట్ సొసైటీ లు సంయుక్తంగా నిర్వహించిన ఈ సెమీనార్ లోఇంటర్నేషనల్ హ్యాపీనెస్డేలో కీనోట్ ను ప్రొఫెసర్ సుఖ్ దేవ్ తోరాట్ ప్రవేశ పెట్టగా నోర్బు లింగ్ యూనివర్శిటీ చైర్మన్ కుంజాంగ్ డ్రుక్ప, బుద్ధిష్ట్ టూర్ ఆపరేటర్స్అసోసియేషన్ అంజర్జాతీయ సమన్వయ కర్త మల్లెపల్లి లక్ష్మయ్య, బుద్దిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు చంద్రబోజీ పాటిల్, పరంధాములు ,బసు,మనిడ్యాక్ ,తెలంగాణ ఉన్నత విద్యామండలి మాజీ చైర్మన్ ప్రో. లింబాద్రి,కనకరాజు ,సంజీవ్ కొరివి వినయ్ కుమార్, కవిత వివిధ దేశాల ప్రతినిధులు పాల్గొని మాట్లాడారు.

## సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం మార్చి 20: కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేఖల ప్రభాకర్ గ్రామం,మీడియాతో మాట్లాడుతూ. దశబ్దాలుగా సుదీర్ఘమైన డిమాండ్లను పరిష్కరిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చరిత్రలో నిలిచిపోయే విధంగా నిర్ణయాలు తీసుకున్నారని ఎస్సీ వర్గీకరణ, బీసీ కుల గణనను అసెంబ్లీలో ఆమోదం తెలిపిన మంత్రి వర్గానికి కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు ధన్యవాదాలు తెలుపుతూ, మాదిగ జాతి సోదరుల చిరకాల డిమాండ్ అయిన ఎస్సీ వర్గీకరణ ఒకవైపు, బీసీలకు రాజకీయంగా లబ్ధి చేకూర్చేందుకు బీసీ కులగణన మరోవైపు నిర్వహించి.. సామా జిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని మరోసారి రుజువు చేసిందన్నారు. ఎస్సీ వర్గీ కరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు తీర్పు వెలువరించగానే తెలంగాణ ప్రభుత్వం ఏక సభ్య కమీషన్ ద్వారా సమగ్ర అధ్యయనం చేయించి అసెంబ్లీ వేదికగా ఎస్సీ వర్గీకరణకు శ్రీకారం చుట్టిందని వివరిం చారు. అన్ని వర్గాలకు సామాజిక న్యాయం అందించడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, అందుకు తగినట్లుగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయాలు తీసుకుంటూ బలహీనవర్గాల అభ్యున్నతి కోసం విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు, లోక్ సభ పక్ష నేత రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం నిలబెట్టుకుందన్నారు.. అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని ప్రజా ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నదని మీడియాతో మాట్లాడినారు.

## కాస్తాల శ్రావణ్ కుమార్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

హుజూర్ నగర్, నియోజక వర్గ ఇన్చార్జి,మార్చి 20 (తెలంగాణ పత్రిక) హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ కౌన్సిల్ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ కస్తాల శ్రవణ్ కుమార్ ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి ప్రార్థన కూడిక( పెద్దకర్మ ) కార్యక్రమంలో గురువారం మంత్రి పాల్గొని ఆయన చిత్రపటానికి పుష్పాలతో ఘనంగా నివాళు లర్పించినారు.ఇట్టి కార్యక్రమంలో కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి మీకు అండగా ఉంటామని తెలిపారు.





## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే



వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చ్ 20 తెలంగాణ పత్రిక: వనపర్తి పట్టణం 9వ వార్డ్ మాజీ కౌన్సిలర్ భాషా నాయక్ తల్లి ఆంగోత్ లక్ష్మి అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి గురువారం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రతి వ్యక్తి జీవితంలో మాతృవియోగం తీరని లోటనీ ఆ తల్లి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను అరికట్టండి



వనపర్తి జిల్లా చిన్నంబావి మండల ప్రతినిధి,తెలంగాణ పత్రిక20 చిన్నంబావి మండలంలోని మహిళాభివృద్ధి ,శిశు సంక్షేమ శాఖ వనపర్తి జిల్లా బాలల పరిరక్షణ విభాగం వారి ఆధ్వర్యంలో చిన్నంబావి మండల ఎమ్మార్వో ఆఫీసులో బాల్యవివాహలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసి బాల్యవివాహలు అదే విధంగా వివిధ రకాల బాలలకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఇక్బాల్ మాట్లాడుతూ మండల పరిధిలో గ్రామాలల్లో బాల్యవివాహం చేసిన చెయ్యాలని చూసిన ఎవరైతే ఈ చర్యకు పాల్పడుతారో వారి అందరిపైన బాల్యవివాహ నిషేధ చట్టం 2006 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. అత్యవసర సమయంలో బాలలకు సంబంధించిన ఎలాంటి సమస్యలకైనా చైల్డ్ హెల్ప్ లైన్ టోల్ ఫ్రీ నెంబర్ 1098,112,100 కు సమాచారాన్ని అందించవచ్చును అని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డి.సి.పి.యు సిబ్బంది ఎం.నరేందర్ సోషల్ వర్కర్ మరియు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం



ఊరుకొండ మార్చి 20 (తెలంగాణ పత్రిక) నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ నాయకులు , యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లును, బీసీ వర్గాలకు 42 శాతం బిల్లును అసెంబ్లీలో ఆమోదించిన సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఊరుకొండ మండల కేంద్రంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉరుకొండ మండలం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, యువజన విభాగం నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఇతర ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ల పనులు ప్రారంభం

ఊరుకొండ మార్చి 20 (తెలంగాణ పత్రిక)గురువారం రోజు నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని తిమ్మనపల్లి గ్రామంలో భారతీయ జనతా పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు పాలమూరు పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణమ్మ నిధుల ద్వారా 15 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణానికి మంజూరు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలకృష్ణ , భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్, జిల్లా కౌన్సిలర్ నెంబర్ లక్ష్మారెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు తిరుపతి, మండల అధ్యక్షులు రాజేంద్ర గౌడ్ మరియు జిల్లా నాయకులు మండల నాయకులు హాజరై సిసి రోడ్ల పనులు ప్రారంభించడం జరిగింది. జిల్లా నాయకులు, మండల ముఖ్య నాయకులు తిమ్మనపల్లి బిజెపి పెద్దలు కార్యకర్తలు అందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.



## రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ చరిత్రలో నిలిచిపోయే బడ్జెట్

### - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 20: రాష్ట్ర ప్రభుత్వం బుధవారం శాసనసభలో ప్రవేశపెట్టిన బడ్జెట్ చరిత్రలో నిలిచిపోయే బడ్జెట్ అని రాష్ట్ర రోడ్లు ,భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం ఆయన నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ అందరికీ ప్రతిఫలాలు అందించే విధంగా బడ్జెట్లో ప్రయత్నించడం జరిగిందని తెలిపారు. బడ్జెట్లో ఇరిగేషన్ పెద్దపీటవేయగా, అందులో నల్గొండ జిల్లా ముందుందన్నారు. నల్గొండ జిల్లాలో ఈ రబిలో లక్ష ఎకరాల ఆయకట్టు పెరిగిందని, దీని ద్వారా దాన్యం దిగుబడి పెరిగినప్పటికీ రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని త్వరలోనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు మంత్రి వెల్లడించారు. బ్రాహ్మణ వెళ్లెములకు బడ్జెట్లో రెండింతలు నిధులు పెంచడం జరిగిందని, బ్రాహ్మణ వెల్దములలో నీళ్లు నింపడం ద్వారా భూగర్భ జలాలు పెరిగాయని, కాలువలు, ప్రాజెక్టు పనులు పూర్తి చేసేందుకు గాను 37 కోట్ల రూపాయలను విడుదల చేయడం జరిగిందని, డిసెంబర్ నాటికి లక్ష ఎకరాలకు నీరివ్వాలన్న లక్ష్యాన్ని పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. ఎస్ఎల్ బి సీలో ప్రమాదం జరిగి 8 మంది చనిపోవడం బాధాకరమని అన్నారు. పాఠశాల విద్యలో భాగంగా 11 వేల కోట్ల రూపాయలతో 58 ఇంటిగ్రేటెడ్ పాఠశాలు ఒక్కొక్కటి 200 కోట్లతో నిర్మిస్తున్నామని, ఇందులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ అన్ని వర్గాల పిల్లలకు 6 నుండి 12వ తరగతి వరకు ఉచిత విద్యను అందించడం జరుగుతుందని, ధనవంతుల పిల్లలు చదువుకున్నట్లుగానే ఈ పాఠశాలల్లో పిల్లలు చదువుకోవచ్చని స్పష్టం చేశారు.వృత్తి విద్య, ఉపాధి అవకాశాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఏటీసీలను మంజూరు చేయడం జరిగిందని, నల్గొండ లో 75 కోట్ల రూపాయలతో నిర్మించిన ఏ టి సి లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు.యువతకు ఉద్యోగ అవకాశాలలో భాగంగా స్కిల్ యూనివర్సిటీ, జాబ్ మేళాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఆర్ అండ్ బి బడ్జెట్లో భాగంగా 5900 కోట్లతో 12,000 కిలోమీటర్ల రోడ్లకు వచ్చేనెల 2న టెండర్లు పిలువనున్నామని తెలిపారు.నూతన హైకోర్టు భవనాన్ని, 2700 కోట్లతో ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనాన్ని నిర్మించనున్నామని చెప్పారు. రుణమాఫీ కింద నల్గొండ జిల్లాలో 2400 కోట్లు మాఫీ చేయడం జరిగిందని అన్నారు.గతంలో ఎన్నడు లేనివిధంగా ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షనర్లకు ప్రతినెల ఒకటో తేదీన జీతాలు ఇస్తున్నామని చెప్పారు. గత ప్రభుత్వం నిర్మించిన మేడిగడ్డ, కాళేశ్వరం కృంగిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. బడ్జెట్లో ప్రస్తావించని అంశాలను సైతం తమ ప్రభుత్వం చేపడుతుందని, జిల్లాను అన్ని రంగాలలో మరింత ముందుకు తీసుకెళ్తామని, ఎస్ ఎల్ బి సి ని పూర్తి చేస్తామని చెప్పారు. గత ప్రభుత్వం జిల్లాలో 973 ఇండ్లు కట్టినప్పటికీ ఏ ఒక్క గృహ ప్రవేశం చేయలేదని , కానీ తాము అధికారంలోకి వచ్చిన తర్వాత నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ వేసవిలో ఒక ఎకరం పంట ఎండిపోకుండా రబి పంటలకు సాగునీరూ అందిస్తున్నామని, అలాగే తాగునీటికీ, విద్యుత్తు ఇబ్బందులేకుండా ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్ష నిర్వహించి చర్యలు తీసుకుంటున్నామని మంత్రి స్పష్టం చేశారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఈ ప్రెస్ మీట్ లో ఉన్నారు.





## తొలకరి... వర్షించనీ....

నిర్మల్ జిల్లా ప్రతినిధి– తెలంగాణ పత్రిక మార్చి 20:
గత కొన్ని రోజులుగా ఉష్ణతాపంతో అల్లాడిన జనాలకు చల్లని మేఘం సందేశం పంపినట్టు భగభగ మండుతున్న భానుడిని గురువారం కాస్త ముందే వెనక్కి నెట్టేసి ఉరుములు మెరుపులతో కూడిన మేఘాలనుండి తొలకరి చినుకులు నింగిని తాకుతూ చిందేసాయి.
ఆ ఉపశమనపు తొలకరి చినుకుల మట్టి వాసనను ఆస్వాదిస్తూ నిర్మల్ పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలో వాహనదారులు వెళ్తున్న చిత్రాన్ని చూడొచ్చు. మొదటి వర్షపు నీటి బిందువు తాకిన ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తుంటే వాహనదారులు సైతం అలా కాస్త చల్లని గాలులకి వారి వాహనాలతో సొంతూళ్ళకి తిరిగి ప్రయాణమవుతున్న సందర్భంలో "తెలంగాణ పత్రిక" కెమెరా తీసిన చిత్రమిది.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సంబంధిత శాఖలు సమన్వయంతో కృషి చేయాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,ఎస్పీ శరత్ చంద్ర పవార్



తెలంగాణ పత్రిక,నల్లగొండ మార్చి 20: గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ వాహనాలు నడిపే వారి నిర్లక్ష్యం ,అలాగే రోడ్లపై సరైన భద్రతా చర్యలు తీసుకోకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, దీనివల్ల విలువైన ప్రాణాలు పోతున్నట్లు చెప్పారు. రహదారులపై ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉన్న ప్రాంతాలను గుర్తించిన పోలీస్ శాఖ సూచనల మేరకు ఆయా ప్రదేశాల లో ప్రమాదాలు జరగకుండా జాతీయ రహదారులు, ఆర్ అండ్ బిశాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఉద్యోగ ధర్మం తో పాటు,సామాజిక బాధ్యతగా రోడ్డు ప్రమాదల నివారణకు కృషి చేయాలన్నారు.పంచాయతీ రోడ్ల పై మరమ్మతుల ను గ్రామ పంచాయతీల ద్వారా చేయిస్తామని తెలిపారు.ఆర్ అండ్ బి రహదారుల పై ప్రమాదాలు జరగకుండా ప్రస్తుతం చేస్తున్న పనులు కొనసాగించాలన్నారు.పోలీస్ శాఖ తీసుకున్న చర్యలు ఫలితంగా జిల్లాలో బ్లాక్ స్పాట్ లు 60 నుండి 40 కి తగ్గాయన్నారు.ఇందుకు పోలీస్ అధికారులను ఆమె అభినందించారు. జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. మిషన్ ఆధార్ పేరున రహదారుల దగ్గరలో ఉన్న గ్రామాలలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఈ అవగాహన సమావేశాలకు సంబంధిత శాఖలందరూ హాజరుకావాలని కోరారు.జిల్లాలో అధికారులందరు టీమ్ వర్క్ చేయడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గాయని తెలిపారు.మర్రిగూడ బై పాస్ ఫ్లై ఓవర్ వద్ద రోడ్డు పనుల వల్ల ట్రాఫిక్ జామ్ అవుతున్నదని, ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఉందని, అందువల్ల పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు.రోడ్లు భవనాల శాఖ ఎస్ ఈ జాతీయ రహదారుల సంస్థ ఇంజనీర్లు, పోలీసు అధికారులు,ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల నివారణకు కృషిచేసిన పోలీస్, ఆర్ అండ్ బి, జాతీయ రహదారుల సంస్థ అధికారులకు జిల్లా కలెక్టర్ ,ఎస్పీలు ప్రశంస పత్రాలను అందజేశారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన

### - రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డా.జిల్లెల చిన్నారెడ్డి



వనపర్తి జిల్లా ప్రతినిధి మార్చ్ 20 తెలంగాణ పత్రిక: రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో అత్యవసర వైద్య సేవలు పొందిన పేదలను ఆదుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ముఖ్యమంత్రి సహాయనిధి సీఎంఆర్ఎఫ్ 70 చెక్కులను 20 లక్షల 86 వేల రూపాయలను రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి, లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. సకాలంలో సీఎంఆర్ ఎఫ్ చెక్కులు అందజేసినందుకు లబ్ధిదారులు ప్రజా ప్రభుత్వానికి, చిన్నారెడ్డికి, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్. వనపర్తి మండల్ , రాష్ట్ర మైనార్టీ నాయకులు కమ్మర్ మియా, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, వనపర్తి జిల్లా మీడియా కమ్యూనికేషన్ అధ్యక్షుడు పురుషోత్తం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాబా, రాగి వేణు, కోళ్ల వెంకటేష్, వెంకటేశ్వర్ రెడ్డి, నాగార్జున,జానంపేట నాగరాజు, అబ్దుల్లా, గోవింద్, రాఘవేంద్ర రెడ్డి, గోవర్ధన్, విక్రమ్ రెడ్డి, భాజ శీను, తదితరులు పాల్గొన్నారు.

## పుల్గర్ చర్ల గ్రామ వాసులకు సిఎం సహాయనిధి చెక్కుల పంపిణి

### -మాజీ ఎంపీపీ నాగర్ల రఘునాథ్ రెడ్డి

వనపర్తి జిల్లా మార్చ్ 20 తెలంగాణ పత్రిక: వీపనగండ్ల మండలం పుల్గర్ చర్ల గ్రామం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మాదుగాని పురుషోత్తం 16500, రూపాయలు పోతుల రామకృష్ణ తండ్రి పోతుల వెంకటయ్య 42500 రూపాయలు, మంజూరు చేయడమైనది, పుల్గర్ చర్ల గ్రామంలో మాజీ ఎంపీపీ రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో బాధితులకు చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా నాగర్ల రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి, ప్రజల కోసం అహర్నిశలో కష్టపడుతూ సేవ చేయడం నా అదృష్టంగా భావిస్తున్నాను, పుల్గర్ చర్ల గ్రామ అభివృద్ధి మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సహకారంతో ఇప్పటివరకు గ్రామంలో చేపట్టిన పనుల్లో హెల్త్ సెంటర్, గ్రామపంచాయతీ, పనులు చివరి దశలో ఉన్నాయి, త్వరలో వాటి ప్రారంభోత్సవం చేయడం జరుగుతుంది, ఎస్సీ సబ్ ప్లాన్ కింద 40 లక్షల రూపాయలు మంజూరు కావడం జరిగింది, ఎస్సీ కాలనీలో సైడ్ డ్రైనేజీ సిసి రోడ్ల పనులు కూడా ప్రారంభమవుతాను అయితాయి అని అన్నారు, రామాలయ దేవాలయం కోసం దేవాలయం నిర్మాణం కూడా చేపట్టబోతున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు మాజీ ఉప సర్పంచ్ బిజ్జ నరేష్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే రాజు, కోఠి రెడ్డి, మావిళ్ళ శేఖర్,ఏడేలా సురేష్,యూత్ అధ్యక్షుడు సుభాన్, రవి, ఫోటో కృష్ణ, గిద్దల రామచంద్ర, దేవరాజు,వెంకటస్వామి,బర్కాలి వెంకటేశ్వర్లు, పోతుల రామకృష్ణ, మధుగం పురోషోత్తం, బత్తుల గోపాల్, తదితరులు పాల్గొన్నారు.




## పెబ్బేరు ప్రెస్ క్లబ్ పేరుపై అక్రమంగా రిజిస్ట్రేసన్ పేబ్బేరు పోలీస్ స్టేషన్లో ఎస్సై హరిప్రసాద్ రెడ్డికి ఫిర్యాదు.




### పెబ్బేరు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్

వనపర్తి జిల్లా మార్చ్ 20 తెలంగాణ పత్రిక: పెబ్బేరు ప్రెస్ క్లబ్ పేరుపై అక్రమంగా రిజిస్ట్రేసన్ చేసిన కొందరు వ్యక్తులపై పెబ్బేరు జర్నలిస్టులు గురువారం సాయంత్రం పెబ్బేరు పోలీస్ స్టేషన్లో ఎస్సై హరిప్రసాద్ రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బాలవర్ధన్ మాట్లాడుతూ బొడ్డుపల్లి రాజు అనే వ్యక్తి తన స్వప్రయోజనాల కోసం క్లబ్లో మెంబర్షిప్ ఉన్న ముగ్గురిని, మెంబర్షిప్ లేనటువంటి కొందరి పేర్లని చేర్చి పెబ్బేరు ప్రెస్ క్లబ్ పేరుపై కొత్తగా రిజిస్ట్రేషన్ చేసుకొని క్లబ్ను భ్రష్టు పట్టించాలని చూస్తున్నారని అన్నారు.
ప్రెస్ క్లబ్లో మొత్తం 56 మంది సభ్యులున్నారని చెప్పారు. ప్రెస్ క్లబ్ పెబ్బేరు పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిశ్చయించుకొని అందుకోసం అప్లికేషన్ కూడా పెట్టకున్నట్లు తెలిపారు.
అయితే అందులో కొన్ని మార్పులు చేర్పులు చేయాలని ఆఫీసు సిబ్బంది చెప్పడంతో అప్లికేషన్ సబ్మిట్ చేయడానికి కొంత ఆలస్యమైందని అన్నారు. ఈ క్రమంలో ప్రెస్ క్లబ్కు సంబంధం లేనటువంటి కొందరు తమకు తెలియకుండా, అధ్యక్షుడు, సభ్యుల అనుమతి లేకుండా పేరును రిజిస్ట్రేషన్ చేసుకున్నారని చెప్పారు. ప్రెస్ క్లబ్ వారిదే అనే విధంగా
ఇలాంటి పనులకు పాల్పడుతూ రిపోర్టర్లను గందరగోళానికి గురి చేసి అధికారులను ఇతరులను మోసం చేస్తున్నారు. ఈ విషయమై గురువారం మహబూబ్ నగర్ రిజిస్ట్రేషన్ ఆఫీసులోనూ ఆ రిజిస్ట్రేషన్ను క్యాన్సిల్ చేయాలని కంప్లైంట్ ఇవ్వడం జరిగిందని అన్నారు. అదేవిధంగా అతడిపై చర్యలు తీసుకోవాలని పెబ్బేరు పీఎస్ లోనూ ఎస్సై హరిప్రసాద్ రెడ్డికి సైతం ఫిర్యాదు చేశామని చెప్పారు.

## ఆర్థిక సంఘం నిధుల వినియోగంపై నిర్లక్ష్యం..!




భీమవరం:అన్ని పట్టణాలకు విడతల వారీగా కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం నిధులు మంజూరు చేస్తోంది. వీటిని సకాలంలో ఖర్చు చేయాల్సిన బాధ్యత పురపాలక సంఘాలదే. ఇప్పటికే ఆయా పట్టణాలకు విడుదలైన నిధులతో చేపట్టిన పనులు పూర్తి చేయలేదు. అయిదేళ్లపాటు కొనసాగే ఆర్థిక సంఘం ముగిసే వరకు సద్వినియోగం చేయరు. ఆఖరిలో హడావుడిగా చేపట్టి మధ్యలో వదిలేస్తారు. 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టిన పనులదీ ఇదే పరిస్థితి. తాడేపల్లిగూడెంలో వ్యర్థాల బదిలీ కేంద్రాలను నాలుగు చోట్ల నిర్మించాలని నిర్ణయించారు. రెండు చోట్ల పనులు ప్రారంభించగా అసంపూర్తిగా మిగిలాయి. పట్టణంలో నిత్యం సేకరించే చెత్తను ఈ కేంద్రాల ద్వారా తడి, పొడిగా వేరుచేసి డంపింగ్ యార్డుకు తరలించాలన్న లక్ష్యం చెత్తలో కలిసింది. 2020-21 నుంచి ప్రారంభమైన 15వ ఆర్థిక సంఘం నిధులు ఇప్పటికి మూడు విడతలుగా ఆయా పురపాలికల బ్యాంకు ఖాతాల్లోకి చేరాయి.